ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 354, పేజీలు : 10+6 వెల : 6.50

కేరళ రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ఇస్రో ఉద్యోగుల మృతి
రాహుల్ గాంధీతో కాశ్మీరీ పండిట్ల భేటీ
5లో

# సాగులో మనం బాగుబాగు!



## జాతీయ గుర్తింపు ప్రభుత్వ లక్ష్యం
## వ్యవసాయంలో విప్లవాత్మక సంస్కరణలు
## నిరాటంకంగా ఉచిత విద్యుత్తు : సిఎం జగన్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు, ఇ-క్రాపింగ్,బహుళార్ధక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి,మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది. 50 శాతం రాయితీపై కిసాన్ డ్రోనులను అందిస్తోంది. కేంద్రీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ది కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాలకోసం తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బంది లేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటు వంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు.ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది.అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు.గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం ≫2



# వేలాది ఐటి ఉద్యోగులు ఇంటికి!

### కొలువులకు భారీగా కోత పెట్టిన బడా సంస్థలు
### అమెజాన్ నుంచి 18వేలు, గూగుల్ ఆల్ఫాబెట్ నుంచి 12 వేల మంది తొలగింపు
### అదే బాటలో మైక్రోసాఫ్ట్, ట్విట్టర్, మెటా

**హైదరాబాద్, జనవరి 23:** ప్రపంచంలోని బడా కార్పొరేట్ కంపెనీలన్నీ కూడబలుక్కున్నట్లుగా తమ ఉద్యోగులకు షాకిస్తున్నాయి. ఇ కామర్స్ దిగ్గజం అమెజాన్ మొదలుకొని గూగుల్, మైక్రోసాఫ్ట్‌లాంటి టెక్ కంపెనీలు భారీగా ఉద్యోగుల తొలగింపును ప్రకటిస్తున్నాయి. దాంతో, ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. తమ సంస్థ నుంచి 18,000మందిని తొలగిస్తున్నట్లు అమెజాన్ ఇటీవలే ప్రకటించింది. గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ నుంచి 12,000 మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ఆ సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటిం ≫2

### రెండు ప్రతిష్టాత్మక ప్రపంచ సదస్సులకు
# త్వరలో విశాఖ వేదిక

### మార్చి 3, 4 తేదీల్లో గ్లోబల్ ఇన్‌వెస్ట్‌మెంట్
### అదే నెల 28 నుంచి 3 రోజులు జి-20
### భారీ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధుల భేటీలో మంత్రి అమర్‌నాథ్



సోమవారం భారీ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధుల భేటీలో మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త :** ఈ ఏడాది మార్చిలో విశాఖలో జరగనున్న రెండు అంతర్జాతీయ సదస్సులను విజయవంతం చేసేందుకు వివిధ పరిశ్రమల యాజమాన్యాలు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ విజ్ఞప్తి చేశారు అనకాపల్లి, విశాఖ జిల్లాలోని భారీ పరిశ్రమల ప్రతినిధులతో సోమవారం స్థానిక జిల్లాపరిషత్ సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన కన్సల్టెంట్ కం ఇంట్రాక్షన్ మీటింగ్లో మంత్రి అమర్నాధ్ మాట్లాడారు మార్చి మూడు, నాలుగు తేదీల్లో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు విశాఖలో నిర్వహించనున్నామని, అదేనెల 28, 29, 30వ తేదీల్లో భారతదేశం నాయకత్వం వహిస్తున్న జీ 20 సదస్సు విశాఖలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిచబోతున్నామని చెప్పారు. ఈ సమావేశానికి 45 దేశాలకు చెందిన సుమారు 250 మంది ప్రతినిధులు పాల్గొననున్నారని అని చెప్పారు. ఇటువంటి జి 20 సదస్సులు దేశంలోని 50 ప్రాంతాలలో నిర్వహించనున్నారని మౌలిక సదుపాయాల అంశంపై విశాఖ నగరంలో జి20 సదస్సు జరగబోతుందని మంత్రి అమర్నాధ్ తెలిపారు. ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన ఈ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అతిధ్యమివ్వడం మనమంతా గర్వంగా భావించాలని ఈ సదస్సును విజయవంతం చేయడం ద్వారా రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆయన చెప్పారు. ప్రపంచ ఆర్థిక రంగంలో 75 శాతం ఆదాయాన్ని సమకూర్చుతున్న దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావడం గమనార్హమని మంత్రి అమర్నాధ్ తెలియజేశారు.

గతంలో విశాఖ నగరంలో అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సులు జరిగాయిని ఆయా సదస్సులను దృష్టిలో పెట్టుకుని నగరంలో తాత్కాలిక సుందరీ కారణ పనులు చేపట్టారని ఈసారి ఆ విధంగా కాకుండా శాశ్వత ప్రాతిపాదికన పనులు జరగాలని మంత్రి అమర్నాధ్ విజ్ఞప్తి చేశారు. పనుల నాణ్యత కూడా అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని ఆయన సూచించారు. నగర సుందరీకరణకు సంబంధించి ఏ పనులు చేయాలో ఇప్పటికే ఒక జాబితా సిద్ధాం చేశామని వీటిలో ఏ పనులనైనా పరిశ్రమల యాజమాన్యాలు తీసుకుని పూర్తి చేయవచ్చని ఆయన సూచించారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు ఉన్న బీచ్ రోడ్డును అభివృద్ధి చేయడం నగరంలో ఉన్న పర్యాటక కేంద్రాలను విదేశీయులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దడం వంటి పనులు శరవేగంగా చేపట్టాలని ఆయన సూచించారు. అరకు కాఫీ మ్యూజియం వంటి అనేక పర్యాటక ప్రదేశా ≫2

## సిఐడి అదనపు డిజిగా ఐపిఎస్ అధికారి సంజయ్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సిఐడి అదనపు డీజీగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎస్.సంజయ్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సీఐడీ చీఫ్ ఉన్న సునీల్‌కుమార్ ప్రభుత్వం బదిలీ చేసింది. సునీల్ కుమార్ సాధారణ పరిపాలనా శాఖ (జీఏడీ)లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. సీఐడీ అదనపు డీజీగా నియమితులైన ఎస్.సంజయ్ ప్రస్తుతం విపత్తు నిర్వహణ డీజీగా విధులు నిర్వర్తిస్తున్నారు.అంతర్గ త బదిలీ భాగంగానే ఈ బదిలీ చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.

## జిఒ-1 ప్రజా ప్రయోజనకరమే: సిజె

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** జిఒ-1 విషయంలో హైకోర్టులో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. హైకోర్టు సిజెఐ ఈ కేసు విషయంలో తీవ్ర వ్యాఖ్యలు చేసారు.గత పది రోజుల కాలంలో పిటిషనరు ధర్నా చేసారా అని హైకోర్టు ప్రశ్నించింది.అసలు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయాల్సినంత అత్యవసరం ఏముందని హైకోర్టు సిజెఐ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రశ్నించారు. జిఒ నెంబరు1 విషయంలో ఏం జరుగుతుందో తమకు అంతా తెలుసన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబరు1 పూర్తిగా ప్రజాప్రయోజనమైందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.ఈ మేరకు దాఖలైన పిటిషన్‌పై సోమవారం విచారణ సంద ≫2

### చికాగోలో కాల్పులు:
## విజయవాడ విద్యార్థి మృతి
### తెలంగాణ యువకునికి గాయాలు

**చికాగో, జనవరి 23:** అమెరికాలోజరిగిన కాల్పుల్లో తెలుగు విద్యార్థుల్లో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. చికాగోలోని గవర్నర్ స్టేట్ యూనివర్సిటీలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో విజయవాడకు చెందిన దేవాన్ష్ అనే విద్యార్థి చనిపోగా, తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాకు చెందిన కొప్పాల సాయిచరణ్ గాయపడ్డాడు. సోమవారం మధ్యాహ్నం ఈ కాల్పుల ఘటన జరిగినట్లు తెలుస్తోంది. గాయపడిన సాయిచరణ్‌ని చికాగో యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌కు ≫2

## వివేకా హత్యకేసు విచారణ ముమ్మరం
### వైఎస్ భాస్కర్‌రెడ్డి ఆచూకీ కోసం గాలింపు

**కడప క్రైం, జనవరి 23, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సిఎం జగన్ మోహన్‌రెడ్డి చిన్నాన్న వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తు మళ్లీ వేగవంతమైంది. గత ఆరు నెలలకు పైగా ఎలాంటి విచారణ చేపట్టని సిబిఐ ఎట్టకేలకు సోమవారం మళ్లీ తమ విచారణను వేగవంతం చేసింది. ఆరు మందితో కూడిన సిబిఐ బృందం కడప నుంచి నేరుగా పులివెందులకు చేరుకొని అక్కడ వైఎస్.భాస్కర్‌రెడ్డి కోసం ఆరా తీయడంతో పాటు ఆయన పార్టీ కార్యాలయం, ఇళ్లలో సోదాలు ≫2

### 'శ్రీవాణి' విరాళాలతో
# ఆలయాల నిర్మాణం
### ట్రస్టు నిధులు రూ. 650 కోట్లు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు(శ్రీవాణి)కు ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఉందని, అందులోనే దాతలైన భక్తులు ఇచ్చే విరాళాలు జమ అవుతాయని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. శ్రీవాణి ట్రస్ట్‌కు సంబంధించి 50శాతం నిధులను జనరల్ అకౌంట్‌కు బదిలీ చేస్తున్నారనే ఆరోపణలు అవాస్తవమన్నారు. ఆదాయం కోసమే శ్రీవాణి దర్శన టిక్కెట్లు ఇస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం తీవ్రంగా తప్పుపట్టారు. ఈ నిధులు ప్రభుత్వానికి అందే ప్రసక్తేలేదని ఇఒ స్పష్టం చేశారు. శ్రీవాణిట్రస్ట్ నిధులపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అవాస్తవాల ప్రచారంపై సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మాం, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవితో కలసి మీడియాప్రతినిధుల సమావేశంలో పలు అంశాలపై స్పష్టతనిచ్చారు. 2019లో శ్రీవాణి ట్రస్ట్‌ను ప్రారంభించడం జరిగిందని, టిటిడిలోని మిగిలిన ట్రస్ట్‌ల్లాగే ఈ ట్రస్ట్‌నిర్వహణ ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల అభివృద్ధి, దూపదీపనైవేద్యాలు, ఆలయాల అధునీకరణ తదితర వాటికి ఖర్చు చేయడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు 650కోట్లు రూపాయలు ట్రస్ట్‌ద్వారా విరాళాలు అందినట్లు ఇఒ వెల్లడించారు. ఈ నిధులతో ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాలతోబాటు తెలంగాణా, పాండిచ్చేరి, కర్ణాటక రాష్ట్రాలలో మొత్తం 2,068 ఆలయాల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈపనులన్నీ వివిధదశల్లో ఉన్నాయన్నారు. హిందూ ధర్మప్రచారంలో భాగంగా లక్ష రూపాయలు లోపు 99వేలు రూపాయలు కూడా విరాళాలందించే దాతలకు ప్రయోజనాలు వర్తింపజేయాలనే ఉద్దేశ్యంతో శ్రీవాణి ట్రస్ట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. 10వేల రూపాయలు విరాళాలిచ్చిన దాతలకు ఒకబ్రేక్ దర్శనం టిక్కెట్ జారీచేస్తున్నామని, లక్ష రూపాయలు విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో ఒకరోజు వసతి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌కు సంబంధించి 50శాతం నిధులను జనరల్ అకౌంట్‌కు బదిలీ చేస్తున్నారని, ప్రభుత్వానికి అందజేస్తున్నారనే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. శ్రీవారి భక్తులు ఈ దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఇఓ ధర్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. నిరాదరణకు గురైన ఆలయాల్లో దూపదీప నైవేద్యాల కోసం ప్రతినెలాలయ కమిటీ బ్యాంకు అకౌంట్‌లో 5వేల రూపాయలు జమచేస్తున్నామన్నారు. ఇందుకోసం 12.50కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించిన ఆలయాల నిర్వహణకు నెలకు 2వేల రూపాయలు ఆలయ కమిటీ బ్యాంకు ఖాతాలో జమచేస్తున్నట్లు వివరించారు.

**శ్రీవాణి నిధులతో అభివృద్ధి పనులు ఇలా!:**

2019వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు 650కోట్ల రూపాయలు నిధులు విరాళాల రూపంలో సమకూరాయని ఇఓ ధర్మారెడ్డి మీడియాకు వెల్లడించారు. ఇందులో సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో 2019కి ముందు 502 ఆలయాలు నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం ఈ ఫౌండేషన్ సహకారంతో 320 ఆలయాల నిర్మాణానికి 32కోట్లరూపాయలు శ్రీవాణి నిధులు విడుదలచేశామన్నారు. వీటిలో 110 ఆలయాలు ఒకనెలలో, 210 ఆలయాలు ఆరునెలల్లో పూర్తవుతున్నాయని ఇఓ ప్రకటించారు. రాష్ట్ర దేవాదాయశాఖ సౌజన్యంతో వెనుకబడిన ప్రాంతాల్లో 932 ఆలయాల ≫2






రిపబ్లిక్‌డే వేడుకల్లో పాల్గొననున్న కర్ణాటక శకటం

# అండమాన్ దీవులకు వీరుల పేర్లు

## నామకరణం చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 23:** ప్రధాని నరేంద్రమోడీ సోమవారం అండమాన్ నికోబార్‌లోని 21 దీవులకు పేర్లు పెట్టారు. 21 మంది పరమ్‌వీర్ చక్ర గ్రహీతల పేర్లు వీటికి పెట్టారు. పరాక్రమ్ దివస్‌ను పురస్కరించుకొని పేర్లు లేని వాటికి తాజాగా పేర్లు పెట్టారు. అలాగే నేతాజీ గౌరవార్థం ఒక జాతీయ స్మారక నమూనాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా పాల్గొన్నారు. 'ఈ అండమాన్ గడ్డ మీదే మొదటిసారి మన త్రివర్ణపతాకం రెపరెపలాడింది. స్వతంత్ర భారత్‌కు చెందిన ప్రభుత్వం మొదట ఇక్కడే ఏర్పాటైంది. సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి. ఈ రోజును దేశం పరాక్రమ దివస్‌గా నిర్వహిస్తోంది. ఈ 21 మందికి దేశమే అన్నింటికంటే ముఖ్యం. ఈ పేర్లు పెట్టడం ద్వారా వారి త్యాగం ఎప్పటికీ నిలిచిపోయింది. అలాగే అండమాన్ అభివృద్ధి దిశగా ఎనిమిదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది' అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అండమాన్ దీవుల్లో పేరులేని పెద్ద దీవికి మొదటి పరమ్ వీర్ చక్ర గ్రహీత మేజర్ సోమ్‌నాథ్ శర్మ పేరుతో నామకరణం చేశారు. ఆయన నవంబర్ 3, 1947లో శ్రీనగర్ విమానాశ్రయం వద్ద పాక్ చొరబాటుదారులతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయారు. ఇలా మొత్తం 21 దీవులకు పేర్లు పెట్టారు. రియల్ లైఫ్ హీరోలకు సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రధాని అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. దానికి అనుగుణంగానే పేర్లు లేని 21 దీవులకు పరమ్ వీర్ చక్ర గ్రహీతల పేర్లు పెట్టాలని నిర్ణయించారని ప్రధాన మంత్రి కార్యాలయం వెల్లడించింది. 2018లో మోడీ, రాస్ ఐలాండ్స్‌కు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ద్వీప్‌గా పేరుపెట్టిన సంగతి విదితమే. ఇక్కడే ఇప్పుడు జాతీయ స్మారకాన్ని నిర్మించింది. అలాగే నీల్ ఐలాండ్, హేవ్‌లాక్ ఐలాండ్‌కు షహీద్ ద్వీప్, స్వరాజ్ ద్వీప్‌గా పేరు మార్చిన విషయం విదితమే.

# సాగులో మనం బాగుబాగు!

≫చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్లు బిగింపు, రైతులకు అవగాహన తదితరాంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు.. గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తూనే ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు. రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడే వారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పరిస్థితులను పాదయాత్ర సమయంలో తాను స్వయంగా చూసానన్నారు. ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు. అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. ఉచిత సరఫరా, మీటర్లు అమరిక తదితరాంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు, నాలుగు దశాబ్దాల పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేల మెగా వాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక, ఒప్పందం తదితరఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు, మోటారుల గురించి రైతులకు పేరుగా వివరించాలన్నారు.

వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రంచేత రైతులకు అదనంగా ఒక్క రూపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు. ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు.

నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికి మీటర్లు వ్యవస్థను ఉపయోగాలలోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థ మయ్యే విధంగా చెప్పాలన్నారు. రాష్ట్రంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు అనుగుణంగా వ్యవసాయరంగంలో సంస్కరణల అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆదాయ వనరుల్లో ప్రధానమైనదిగా వున్న వ్యవసాయం మరింత శక్తి వంతం కావాలన్నారు. రైతు భరోసా కేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్, యాంత్రీకరణాంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.



సోమవారం రాజ్‌భవన్‌లో జరిగిన నేతాజీ జయంతి ఉత్సవాల్లో ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్

# యువత నేతాజీ స్ఫూర్తితో సాహసవంతులు కావాలి

## స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ పాత్ర ప్రశంసనీయం: గవర్నర్ బిశ్వభూషణ్

**విజయవాడ, జనవరి23, ప్రభాతవార్తప్రతినిధి:** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శ్లాఘించారు. దేశ దాస్య విముక్తి కోసం నేతాజీ అత్యంత సాహసోపేతమైన రీతిలో ఉద్యమించారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని సాయుధంతోనే ఎదుర్కోవాలని భావించారన్నారు. రాజ్‌భవన్‌లో జరిగిన నేతాజీ 126వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు మరువలేమన్నారు. ఇప్పటికీ దేశంలోని అనేక మంది ప్రజల హృదయాల్లో నేతాజీ జీవించే ఉన్నారన్నారు. ముఖ్యంగా నేటి యువతకు నేతాజీ చరిత్ర ఆయన పడిన కష్టాలు, కష్టాలను ఎదుర్కోనేందుకు అవసరమైన ధైర్యాన్నిస్తోందన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా ఆయన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించారన్నారు. జర్మనీ, జపాను దేశాల సహకారంతో బ్రిటన్ ప్రతిఘటించారన్నారు. యువతలో నేతాజీ కొత్త ఉత్తేజాన్ని నిలిపారన్నారు. మహాత్మా గాంధీ పట్ల ఆయన అపార అభిమానం కలిగివున్నప్పటికీ, జాతీత అనుసరిస్తున్న శాంత మార్గం ద్వారా స్వాతంత్ర్యం రాదని అభిప్రాయపడ్డారన్నారు. నేతాజీ దేశ విముక్తికోసం ప్రాణ త్యాగం చేసారన్నారు. మీరు నెత్తురు చిందించండి. నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తానంటూ నేతాజీ యువతలో స్ఫూర్తిని నిలిపారన్నారు. మహాత్మాగాంధీని జాతి పితామహుడు అని పిలిచిన మొదటి నేత నేతాజీనేనని గుర్తు చేసారు. వేలగట్టలేని ఆయన సేవలకు గుర్తుగా ఇండియా గేట్ వద్ద ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో నేతాజీ విగ్రహాన్ని కట్టడం అపూర్వమన్నారు. యువత నేతాజీ మార్గంలో దేశం కోసం సాహసవంతులు కావాలన్నారు. గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి ఆర్పీసిసోడియా, సహకార్యదర్శి సూర్యప్రకాశ్, ఉపకార్యదర్శి నారాయణ స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణం

≫నిర్మాణానికి సుమారు 100కోట్లు రూపాయలు కేటాయించామని, దశల వారీగా ఇప్పటివరకు 25కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 150 ఆలయాల జీర్ణోద్ధారణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని, ఇందుకు 130కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. ఇందులో 71కోట్ల రూపాయలు విడుదల చేశామని ఇఓ ధర్మారెడ్డి వివరించారు. 1,402 ఆలయాలు ఆరునెలల్లో పూర్తవుతాయన్నారు. మరో 667 ఆలయాలకు విజ్ఞప్తులు పరిశీలనలో ఉన్నాయని, వీటిని త్వరలో ఖరారుచేసి నిర్మాణాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. సామాన్యభక్తులకు ఎక్కువమందికి స్వామివారి దర్శనం కల్పించేవిధంగా సులభదర్శనం కోసం శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో 750, ఆఫ్‌లైన్‌లో రేణిగుంట విమానాశ్రయంలోని కౌంటర్‌లో 250 టిక్కెట్లు జారీ చేస్తున్నట్లు ఇఓ తెలిపారు.

# త్వరలో విశాఖ వేదిక

≫లను సుందరీకరించాలని కోరారు. కలెక్టర్ మల్లి కార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవీఎంసీ కలిసి సుమారు 200 కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులు చేయబోతున్నామని అన్నారు. నగరం మొత్తం మీద సుమారు 148 కిలోమీటర్ల రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామని విద్యుదీకరణ, సుందరీకరణకు సంబంధించి సుమారు 150 పనులు చేపట్టనున్నామని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా విశాఖ సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో వివిధ పరిశ్రమల యాజమాన్యాలు నగరాభివృద్ధి పనులలో కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ మల్లికార్జున విజ్ఞప్తి చేశారు.

# విచారణ ముమ్మరం

≫ నిర్వహించినట్లు సమాచారం. అంతేకాకుండా ఆయనకు నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేకపోవడంతో సీబీఐ వెనుదిరిగి నట్లు తెలుస్తోంది. వివేకా కుమార్తె డా.సునీతారెడ్డి ఈ హత్యకేసులో విచారణ వేగంగా జరగకపో వడంతో పాటు ఏపీ పోలీసుల దర్యాప్తుపను సహక రించకుండా అడ్డుపడుతున్నారని అధికార పార్టీకి చెందిన కొందరి నేతల హస్తం ఉండటంతో కేసు దర్యాప్తు, విచారణను తెలంగాణ లేక ఇతర ఏ ప్రాంతానికైనా బదలాయించాలని ఆమె గత ఏడాది సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్ విచారించిన అత్యున్నత న్యాయ స్థానం కేసు విచారణలో తెలంగాణకు బదిలీ చేయడంతో పాటు విచారణ ముమ్మరం చేయాలని సిబిఐని ఆదేశించడంతో సిబిఐ అధికారులు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎట్టకేలకు సోమవారం రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. 2019మార్చి 15న వైఎస్. వివేకా పులివెందులలోని తన స్వగృహంలో దారుణంగా హత్య కాబడిన విషయం తెలిసిందే.

అప్పటి నుంచి ఆ కేసు దాదాపు 3 సంవత్సరాలకు పైగా విచారణ పూర్తి కాకపోవడంతో అసలు నిందితులెవరో గుర్తించే ప్రయత్నంలోనే సిబిఐ నిమగ్నమైంది. విచారణలో భాగంగా ఇప్పటికే వివేకా అత్యంత సన్నిహితుడు ఎర్రగంగిరెడ్డి, గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, యాదాటి సునీల్‌కుమార్ యాదవ్ లతో పాటు కడప ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి అత్యంత సన్నిహితుడు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. అయితే విచారణలో భాగంగా సిబిఐ మరికొంత మందిని విచారించాల్సి ఉండగా సిబిఐ అధికారులపై అధికారపార్టీవారు ప్రత్యక్ష దాడులకు పాల్పడడంతో పాటు వారిపై కేసులు కూడా పెట్టడంతో సిబిఐ అధికారులు ఒక దశలో విచారణను ఉన్న ఫలంగా నిలిపివేశారు. దీంతో పాటు ఈ కేసులో అత్యంత కీలకంగా మారిన వివేకా మాజీ కారు డ్రైవర్ దస్తగిరి అప్రూవర్‌గా మారడంతో కేసు విచారణ ఓ కొలిక్కి వచ్చినట్లే వచ్చి ముందుకు సాగలేదు. దీంతో వివేకా కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఎట్టకేలకు తాజాగా సిబిఐ అధికారులు రంగంలోకి దిగి విచారణ మొదలు పెట్టారు.

# విద్యార్థి మృతి

≫ తరలించి చికిత్స అందిస్తున్నారు. సాయిచరణ్ పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. సాయి చరణ్ సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం బిహెచ్ఇఎల్ కాలనీకి చెందిన శ్రీనివాసరావు, లక్ష్మి దంపతుల ఏకైక కుమారుడు. ఈ నెల 11న సాయి చరణ్ మాస్టర్ డిగ్రీ చదవడం కోసం అమెరికాకు వెళ్లాడని, ఇంతలోనే ఈ కాల్పుల ఘటన జరిగిం దని కుటుంబసభ్యులు వాపోతున్నారు.

## కడప ఎంపి అవినాష్‌రెడ్డికి

# సిబిఐ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి23:** సిఎం జగన్ సొంత బాబాయ్, మాజీ మంత్రి వైఎస్సార్సీ కీలక నేత వైఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. వివేకా హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ సోమవారం సాయంత్రం కడప ఎంపీ అవినాష్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. విచారణ నిమిత్తం 24న(మంగళవారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాల యానికి రావాలని నోటీసు ఇచ్చింది.

# ప్రజా ప్రయోజనకరమే: సిజె

≫ర్ఘంగా వాద, ప్రతివాదనలు తరువాత హైకోర్టు ఛీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలను అనుసరించి ప్రభుత్వం తెచ్చిన జిఒ-1 ప్రజల ప్రాథమికహక్కులకు సంబంధించినది. పూర్తిగా ప్రజా ప్రయోజనమైందని న్యాయస్థానం భావిస్తోంది. అదే విధంగా నడి రోడ్డుపై మిటింగ్ పెట్టడానికి ఎవరికి హక్కులేదు. నిజానికి ప్రభుత్వం ఏ బహిరంగ సభను అడ్డుకోలేదు. నడి రోడ్డు మీద కాదు, సౌకర్యమున్న చోట సభ పెట్టుకోమని చెప్పింది అని ఛీఫ్ జస్టిస్ గుర్తు చేసారు. రోడ్ షోల మీద, ర్యాలీలు మీద సర్కార్ ఎలాంటి నిషేదం విధించలేదన్నారు.

# వచ్చేఎన్నికల్లో పోటీచేయను

● బరిలోకి నా కుమారుడు ● రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు అధికారం ● 'జనసేన'తో పొత్తు మంచిదే ● జగన్ నాకు మంచి మిత్రుడు: మాజీ ఎంపి రాయపాటి

**అమరావతి, జనవరి 23, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లోతాను పోటీ చేయటం లేదని సీనియర్‌నేత, మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు అన్నారు. సోమవారం ఇక్కడి మీడియాతో ఆయన మాట్లాడారు.. తన కుమారుడికి టిక్కెట్ అడుగుతున్నామని, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఎక్కడ సీటు ఇస్తే అక్కడ తన కుమారుడు పోటీ చేస్తాడని అన్నారు. తాడికొండ నియోజకవర్గం టిక్కెట్ తోకల రాజవర్ధన్‌రావుకే నని, తాడికొండ నుంచి ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో పొత్తు ఉంటే మంచిదేనని రాయపాటి అభిప్రాయం వ్యక్తం చేశారు.

వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వంలో అధికారంలోకి వస్తామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కాగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తనకు మంచిమిత్రుడని అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించటం మంచిది కాదని అన్నారు. నాడు చంద్రబాబు అనుమతి ఇస్తేనే కదా జగన్ పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. అలాగే లోకేష్ పాదయాత్రకుకూడ అనుమతి ఇవ్వాలని రాయపాటి వ్యాఖ్యానించారు.

# వేలాది ఐటి ఉద్యోగులు ఇంటికి!

≫చారు. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఇప్పటికే 11,000మందిని తొలగించింది. ఆ సంస్థ మొత్తం ఉద్యోగుల్లో ఇది 13 శాతానికి సమానం. ఈ తొలగింపులు అమెరికాలో వెంటనే అమల్లోకి వచ్చాయి. మిగతా దేశాల్లో మాత్రం స్థానిక చట్టాల ప్రకారం తీసివేతలుంటాయని చెబుతున్నారు.

ఐటి దిగ్గజం మైక్రోసాఫ్ట్ 10,000మంది ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. అయితే, వారందరినీ ఒక్కసారే తొలగించకుండా దశలవారీగా తొలగించనున్నట్టు ఆ సంస్థ పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరం చివరి వరకల్లా ఆ తొలగింపులుంటాయని తెలిపింది. లేఆఫ్ పద్ధతిలో తొలగింపుల ప్రక్రియను చేపట్టింది. అయితే, మైక్రోసాఫ్ట్‌లో తొలగిస్తున్న ఉద్యోగుల సంఖ్య 5 శాతానికి తక్కువేనన్నది గమనార్హం. తొలగింపునకు గురయ్యే ఉద్యోగులను ఊరడించేందుకు ఆ సంస్థ భారీ ప్యాకేజీలను ప్రతిపాదిస్తోంది. అమెరికాలో తొలగించే ఉద్యోగులకు 60 రోజులముందే నోటీస్ ఇస్తుంది. అంతేగాక పలు సౌకర్యాలను ఆరు నెలలపాటు వారికి కల్పిస్తుంది. ఇతర దేశాల్లో తొలగించే ఉద్యోగుల విషయంలో ఆయా దేశాల కార్మిక చట్టాలను అనుసరిస్తామని ఆ సంస్థ పేర్కొంది.

అమెజాన్ సంస్థ తొలగిస్తున్న ఉద్యోగులకు ఐదు నెలల వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. కాగా, ఇటీవల రిక్రూట్ చేసుకున్నవారికి ఇచ్చిన ఫుల్‌టైం ఉద్యోగ ఆఫర్లను ఆ సంస్థ ఉపసంహరించుకుంది. మెటా సంస్థ కూడా ఉద్యోగ ఆఫర్లను రద్దు చేసింది. దీంతో, ఈ ఏడాదిలోనూ ఈ సంస్థల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ నెమ్మదిగా సాగేలా కనిపిస్తోంది. ఇక ఎలాన్‌మస్క్ సారథ్యంలోని ట్విట్టర్ మాత్రం తొలగించే ఉద్యోగుల విషయంలో ఇప్పటివరకు ఎలాంటి పరిహారాన్నీ ప్రకటించలేదు. ప్రస్తుత ఉద్యోగులకు కూడా జీతాల్లో కోత విధిస్తోంది. కాగా, ట్విట్టర్ ఇండియా మాత్రం తొలగించిన ఉద్యోగులకు రెండు నెలల వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది.

కరోనా మహమ్మారి కథ దాదాపు ముగిసినప్పటికీ..ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు అది కలిగించిన నష్టం నుంచి చాలా దేశాలు ఇంకా తేరుకోలేదు. శ్రీలంక, పాకిస్థాన్‌లాంటి దేశాలది కొంత స్వయంకృతం కూడా ఉంది. ఇదే సమయంలో రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం కూడా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపింది. దాంతో, త్వరలోనే ప్రపంచం మరో ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయాలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో కూడా ప్రపంచంలోని బడా కార్పొరేట్ కంపెనీలు తమ ఉనికికి ప్రమాదం రాకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించాయా..? అన్నది కూడా మరికొన్ని రోజుల్లో స్పష్టం కానున్నది.

## వారం - వర్జ్యం

**24-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
తదియ రా.08-18; శతభిషం తె.03-08
వర్జ్యం ఉ.11-20 ల 12-50
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది. చర్చలు వాయిదా.

**వృషభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రీడాకారులకు సన్మాన యోగం.

**మిథునం:** తీర్థయాత్రలు చేస్తారు. శత్రు వులు మిత్రులవుతారు.

**కర్కాటకం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృథా ఖర్చులుంటాయి.

**కన్య:** కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. క్రయ-విక్రయాలు లాభదాయకంగా వుంటాయి.

**వృశ్చికం:** స్త్రీలకు శుభ యోగం. ఆదాయానికి మించిన ఖర్చులు. సహనం అవసరం.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయం. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**మకరం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవు తుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

**కుంభం:** వృద్ధాశ్రమాలకు ఆర్థిక చేయూత నిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:23/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 435841
2nd Prize Rs.7000/- 99443
3rd Prize Rs.3500/-
06360 07866 20642 31620 35387
37299 50651 56326 82762 90447
4th Prize Rs.200/-
1795 3690 4379 5303 5684 6639 7151
7792 8813 9970
5th Prize Rs.100/-
0907 2087 2423 3992 4482 5070 5239
5625 7521 8618
6th Prize Rs.50/-
0023 1822 3076 4018 5435 7240 8584
0080 1922 3085 4039 5485 7300 8675
0110 2046 3209 4082 5542 7445 8687
0132 2097 3216 4132 5606 7489 8806
0168 2119 3244 4182 5750 7490 8886
0408 2122 3277 4658 6064 7574 8962
0546 2126 3295 4771 6213 7626 9040
0554 2175 3352 4844 6249 7697 9388
0567 2180 3404 4921 6268 7834 9613
0646 2340 3528 5036 6399 8072 9754
0703 2387 3548 5108 6402 8204
1036 2523 3603 5143 6467 8268
1473 2686 3694 5145 6936 8319
1488 2693 3855 5191 7025 8416
1796 3068 3899 5364 7208 8505

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 362326
2nd Prize Rs.7000/- 96042
3rd Prize Rs.3500/-
32747 34026 36937 44583 49757
55417 60322 69283 72034 92672
4th Prize Rs.200/-
2492 2704 4646 4782 5139 5475 6348
7635 7848 9230
5th Prize Rs.100/-
0325 1350 4124 6374 6949 7717 7834
7930 8460 9819
6th Prize Rs.50/-
0017 1990 3765 5206 6592 7823 9315
0113 2135 3903 5223 6707 7826 9341
0121 2139 4096 5721 6940 8008 9343
0447 2675 4101 5817 6988 8020 9634
0494 2925 4257 5871 7136 8088 9681
0526 2960 4400 5924 7141 8161 9768
0536 3032 4411 5926 7181 8296 9791
0821 3056 4466 5967 7186 8398 9879
1029 3072 4577 6010 7234 8611 9886
1121 3171 4630 6077 7341 8616 9937
1183 3386 4773 6225 7401 8739
1214 3387 4833 6270 7536 8937
1241 3418 4970 6285 7548 9022
1417 3464 5020 6450 7652 9118
1862 3488 5175 6475 7802 9224

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:23/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 145872
2nd Prize Rs.7000/- 71446
3rd Prize Rs.3500/-
10536 45465 45918 49918 52473
58745 63730 73443 73823 85062
4th Prize Rs.200/-
0961 1618 1802 2233 2571 2763 4287
6024 7270 8363
5th Prize Rs.100/-
2239 3903 4097 4100 5740 7326 8043
8273 9470 9481
6th Prize Rs.50/-
0078 1954 3327 4964 6482 7480 9203
0095 1981 3378 5123 6515 7489 9338
0576 2068 3647 5251 6746 7576 9379
0760 2130 3676 5325 6850 7745 9485
0790 2187 3783 5499 6891 8235 9635
0849 2218 3856 5572 6953 8272 9789
1010 2312 3868 5856 6965 8344 9820
1061 2465 3907 5888 6967 8642 9886
1141 2484 3956 5997 6983 8675 9937
1175 2595 3986 6095 7029 8850 9952
1215 2627 4268 6099 7113 8867
1357 3249 4286 6208 7174 8993
1370 3297 4369 6244 7202 9127
1611 3305 4763 6304 7379 9159
1941 3308 4913 6347 7465 9167

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 939568
2nd Prize Rs.7000/- 93720
3rd Prize Rs.3500/-
07451 11656 18631 19298 23247
39816 52731 53027 75737 94674
4th Prize Rs.200/-
1209 1651 1687 5861 6188 6516 6944
7462 9297 9892
5th Prize Rs.100/-
0948 1814 2025 3740 4471 4500 4845
5307 8561 9654
6th Prize Rs.50/-
0032 0910 1991 3598 5144 6161 8145
0083 0947 2014 3677 5211 6243 8652
0119 0955 2107 3693 5329 6244 9443
0122 1094 2135 3775 5425 6250 9504
0161 1111 2555 3804 5456 6348 9522
0403 1197 2751 3869 5500 6373 9583
0455 1227 2866 3907 5586 6395 9624
0566 1238 2908 4061 5623 6645 9642
0646 1370 2919 4224 5710 6909 9678
0666 1490 2960 4236 5869 6980 9783
0796 1601 2966 4300 5877 7086
0809 1619 3132 4368 5934 7317
0839 1678 3242 4641 6036 7671
0855 1754 3295 4832 6104 7795
0863 1983 3435 5042 6153 7955

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:23/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 575493
2nd Prize Rs.7000/- 55454
3rd Prize Rs.3500/-
14981 24955 33667 36248 50905
66613 66729 82901 87294 96676
4th Prize Rs.200/-
0196 0728 2710 2820 3002 4183 4817
5269 8303 8980
5th Prize Rs.100/-
2401 2475 2742 2838 3369 3561 7538
8220 9787 9806
6th Prize Rs.50/-
0003 2312 3869 4965 6544 7780 8933
0195 2436 3918 5214 6565 7913 8937
0429 2542 4010 5251 6617 7925 9132
0606 2555 4132 5284 6661 8124 9300
0695 2591 4172 5295 6751 8184 9326
0822 2624 4208 5358 6774 8194 9330
0898 2641 4237 5426 6806 8239 9333
0924 2686 4329 5462 6973 8267 9651
1245 2844 4459 5600 7027 8334 9923
1396 2864 4586 5616 7124 8407 9950
1646 2905 4593 6133 7178 8528
1817 2954 4598 6149 7353 8585
1972 3477 4740 6167 7481 8620
2069 3653 4847 6309 7612 8726
2231 3775 4895 6520 7655 8782

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 214685
2nd Prize Rs.7000/- 43476
3rd Prize Rs.3500/-
00656 07601 20678 22862 39582
40185 58216 75620 80687 96214
4th Prize Rs.200/-
1926 4036 4895 4915 5222 6068 7094
8705 9366 9626
5th Prize Rs.100/-
0174 1136 1263 2142 3245 4170 4730
5740 9139 9536
6th Prize Rs.50/-
0074 1667 3375 5432 6530 7439 8910
0086 1801 3522 5470 6541 7440 8976
0219 1806 3535 5591 6674 7532 9025
0270 1828 3564 5669 6696 7636 9159
0375 1850 3567 5766 6701 7739 9208
0702 2171 3612 5815 6714 8052 9261
0748 2244 3672 5919 6752 8066 9493
0795 2306 3771 6087 6905 8143 9733
0854 2394 4071 6100 6946 8318 9749
1168 2512 4271 6149 6986 8333 9857
1234 2649 4293 6158 7100 8467
1452 2948 4434 6166 7101 8760
1588 2971 4585 6168 7124 8806
1591 3019 5080 6512 7148 8850
1627 3056 5190 6526 7149 8852

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:23/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 329343
2nd Prize Rs.7000/- 49212
3rd Prize Rs.3500/-
08756 34577 40686 55729 59168
69183 79208 83627 86711 98381
4th Prize Rs.200/-
0906 1003 3529 5207 6495 8024 8094
8288 8905 9926
5th Prize Rs.100/-
0266 1424 1961 2945 3814 4132 5734
7353 7755 7993
6th Prize Rs.50/-
0009 2024 3068 4704 6092 7686 8853
0413 2446 3172 4827 6129 7707 8959
0781 2451 3295 4837 6329 7772 9128
0796 2519 3332 4850 6369 7813 9409
0881 2568 3353 5024 6504 7952 9614
1022 2613 3514 5083 6721 8090 9681
1174 2624 3691 5204 6743 8239 9710
1334 2633 3860 5267 6764 8312 9740
1359 2637 3964 5339 6979 8335 9748
1526 2703 3971 5578 7016 8342 9805
1563 2831 4389 5582 7230 8425
1803 2871 4461 5759 7282 8479
1914 2891 4511 5979 7304 8538
1934 2979 4646 5985 7365 8771
1995 3020 4696 6056 7370 8812

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 546821
2nd Prize Rs.7000/- 48692
3rd Prize Rs.3500/-
02263 15827 33192 47519 57441
70612 77385 80432 99297 99786
4th Prize Rs.200/-
0829 1065 1201 2673 3863 4347 7599
8680 9191 9975
5th Prize Rs.100/-
0276 1788 2350 4175 5410 5776 6957
7299 8051 8457
6th Prize Rs.50/-
0077 2587 3925 5435 6878 8083 9055
0141 2658 3971 5470 6939 8098 9060
0465 2675 4100 5508 6940 8154 9412
0723 2848 4145 5599 6955 8283 9417
0740 2863 4229 5791 6998 8331 9426
1116 2865 4307 5798 7006 8443 9557
1348 3067 4329 6090 7082 8464 9612
1506 3082 4395 6108 7220 8493 9634
1620 3163 4398 6219 7295 8551 9711
1811 3212 4576 6352 7430 8605 9957
1851 3390 4604 6394 7684 8611
1959 3540 4973 6605 7692 8632
1998 3557 5065 6619 7773 8731
2070 3775 5088 6843 7835 8815
2293 3783 5418 6867 7941 9050

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:23/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 627745
2nd Prize Rs.7000/- 33172
3rd Prize Rs.3500/-
02160 03407 07329 33885 34755
54048 62477 78921 86755 99963
4th Prize Rs.200/-
1339 1455 1616 1849 3873 5242 7838
9059 9467 9889
5th Prize Rs.100/-
1604 1919 2076 2581 3727 6626 7412
7573 9213 9785
6th Prize Rs.50/-
0033 1400 2901 4942 6431 7738 9245
0235 1461 2988 4956 6622 7847 9276
0506 1510 3226 4962 6669 7863 9326
0509 1552 3468 5133 6687 7887 9393
0559 1682 3475 5235 6716 8099 9454
0583 1819 3499 5305 6800 8117 9469
0683 1854 3500 5344 6805 8372 9558
0729 1880 3594 5464 6861 8453 9633
0788 1959 3611 5550 6917 8692 9892
0846 2280 3856 5796 7053 8763 9908
0890 2444 4013 6247 7318 8791
1186 2528 4348 6276 7459 8846
1296 2599 4529 6281 7615 8884
1302 2733 4577 6371 7644 8888
1328 2852 4893 6427 7718 9217

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 134541
2nd Prize Rs.7000/- 52342
3rd Prize Rs.3500/-
05002 22604 38685 42564 43086
59393 67598 77286 84080 98157
4th Prize Rs.200/-
0558 1990 2364 4147 4492 4796 4955
5301 7080 9886
5th Prize Rs.100/-
1547 2138 2876 3934 4042 4978 5151
5968 9479 9973
6th Prize Rs.50/-
0200 2304 3964 5210 6640 7875 9545
0234 2440 3993 5286 6645 8304 9608
0442 2470 4007 5441 6710 8395 9619
0606 2485 4039 5495 6717 8502 9684
0741 2494 4077 5544 6793 8575 9694
0812 3039 4190 5557 6795 8584 9733
1011 3324 4259 5586 6940 8608 9743
1415 3392 4357 5618 7060 8655 9850
1479 3432 4411 5632 7149 8891 9887
1680 3448 4697 5666 7281 9032 9986
1708 3489 4705 6225 7449 9059
1860 3718 4815 6365 7455 9102
1996 3883 4871 6366 7667 9117
2071 3894 4940 6397 7759 9320
2163 3910 5113 6573 7857 9437

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:23/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 952828
2nd Prize Rs.7000/- 74530
3rd Prize Rs.3500/-
17638 28710 39903 41528 52311
63334 74138 74715 85421 96534
4th Prize Rs.200/-
0124 1533 1672 3620 4457 4885 5222
7393 7781 9990
5th Prize Rs.100/-
0130 0546 0654 0830 2143 2724 3732
4257 9605 9920
6th Prize Rs.50/-
0200 1357 2493 4522 6508 7712 9097
0401 1690 2605 4613 6630 7835 9123
0488 1699 2829 4706 6653 7968 9249
0555 1783 3034 4711 6787 8177 9308
0589 1784 3052 4768 6808 8351 9366
0634 1796 3174 4901 6926 8365 9375
0693 1894 3296 5005 7001 8393 9395
0869 1911 3397 5434 7068 8555 9399
0882 2011 3731 5487 7097 8557 9705
0973 2090 3751 5710 7112 8687 9773
1011 2107 3780 5810 7214 8722
1154 2216 4157 5899 7379 8856
1155 2328 4244 6251 7466 8870
1285 2349 4346 6384 7482 8925
1332 2477 4514 6423 7545 9030

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 638557
2nd Prize Rs.7000/- 95742
3rd Prize Rs.3500/-
16951 27679 38206 38859 49279
49731 51597 62886 73973 84417
4th Prize Rs.200/-
1073 1771 2848 3502 3619 4907 6184
6634 8387 8478
5th Prize Rs.100/-
1179 1181 1626 3602 3833 4709 4758
4770 6877 7373
6th Prize Rs.50/-
0089 1864 3320 4509 6191 7315 8736
0256 1936 3445 4658 6210 7449 8759
0523 1946 3530 4823 6541 7497 8882
0593 2222 3673 4824 6567 7518 9302
0635 2315 3717 4856 6622 7702 9305
0639 2409 3734 4878 6785 7817 9375
0699 2473 3754 5018 6788 7891 9573
0801 2532 3760 5168 6809 7965 9630
1026 2660 3974 5335 6892 8183 9650
1339 2673 4028 5377 6935 8204 9961
1341 2690 4135 5408 7155 8268
1516 2896 4184 5643 7174 8461
1534 2971 4271 5895 7179 8484
1633 3042 4353 6055 7218 8575
1742 3168 4412 6186 7226 8667

# భక్తుల లగేజీలకు స్టేట్ ఆఫ్ ఆర్ట్ వ్యవస్థ!

**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** "ఏడుకొండలవాడా గోవిందా....వేంకటరమణా గోవింద"అంటూ నిత్యం దేశవిదేశాల నుంచి పలురకాలుగా తిరుమలకు చేరుకునే భక్తుల్లో కాలినడకన కొండకు వచ్చే భక్తుల లగేజీలను డిపాజిట్ చేసుకుని, సురక్షితంగా భద్రపరచి తిరిగి అప్పగించేందుకు విమానాశ్రయాల తరహాలో "స్టేట్ ఆఫ్ ఆర్ట్ వ్యవస్థ"ను టిటిడిలో అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. ఇందుకు ఆర్ఎఫ్ఐడి ట్యాగ్‌లు వినియోగిస్తామని, ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ విధానం వల్ల భక్తుల లగేజీ వాహనాలు ఎక్కడ వస్తున్నాయి, ఎంత సమయంలో భక్తులకు చేరవేసే అవకాశం ఉంటుందనేది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు.

భక్తుల లగేజీలకు మరింత భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ మాసం చివరివారానికి ఈ వ్యవస్థఅమల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులు తిరుపతి అలిపిరి మార్గం, శ్రీనివాసమంగాపురం శ్రీవారిమెట్టు మార్గంతోబాటు వైకుంఠం 1,వైకుంఠం2 క్యూ కాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోకూడా లగేజీలను డిపాజిట్ చేసుకుంటూన్నట్లు తెలిపారు. వీటన్నిటినీ సురక్షితంగా చేర్చడానికి విమానాశ్రయాల తరహాలో వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఇఓ తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం లక్షలాది మంది భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం, సేవా,ధార్మిక కార్యక్రమాలు చేపట్టడం వంటి వాటిపై సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహాకిశోర్, సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి మీడియాప్రతినిధుల సమావేశంలో పలు అంశాలపై వివరించారు. తిరుమలలో భక్తుల సందర్శనార్థం ఎస్వీ మ్యూజియంను టాటా సంస్థ సహకారంతో 150కోట్లతో అత్యాధునికంగా ఆధునీకరిస్తున్నామని, ఈ ఏడాది డిసెంబర్‌నాటికి తిరుమలలోని ఎస్వీ మ్యూజియం స్టేట్ఆఫ్ఆర్ట్మ్యూజియంగా సిద్ధం చేస్తామన్నారు. ఇక్కడ ఆలయంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనుభూతి కలిగించేలా 3డి వ్యవస్థ, పురాతన ఆభరణాలు, స్వామివారి బంగారు ఆభరణాలు వంటివాటిని ప్రదర్శనలో ఉంచడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా 396 కల్యాణమండపాలు ఉన్నాయని, భక్తుల కోరిక మేరకు వీటిలో 12 కల్యాణమండపాలను 2.8కోట్ల రూపాయలతో పూర్తిగా పునరుద్ధరించి, ఏసి, ఫర్నీచర్ వసతులు మెరుగ్గా కల్పించామన్నారు. తదనుగుణంగా మాత్రమే అద్దె పెంచామన్నారు. మిగిలిన 384 కల్యాణమండపాల అద్దె పెంచలేదన్నారు.

అదేవిధంగా 2019లో 13,025కోట్లుగా ఉన్న టిటిడి బ్యాంకు డిపాజిట్లు ఇప్పుడు 15,938కోట్ల రూపాయలు ఉందన్నారు. బంగారం డిపాజిట్లు 7,339కిలోల నుంచి 10,258కిలోలకు పెరిగాయన్నారు. ఇంకా విద్యాసంస్థల్లో పలుసంక్షేమ చర్యలు చేపట్టి, టిటిడి పాఠశాలలతోబాటు కళాశాలల్లో నాణ్యమైన విద్యాబోధన, సకల సౌకర్యాలు కల్పించామని ఇఓ ధర్మారెడ్డి వెల్లడించారు. ఇంకా స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో పేదలకు అత్యుత్తమ వైద్యసేవలను అందిస్తున్నామని,డిసెంబర్ నాటికి ప్రపంచస్థాయి క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటుకానుందని



తెలిపారు. వసతి కల్పన ద్వారా అదనపు ఆదాయం 109కోట్ల రూపాయలు గడించామన్నారు. తిరుమలలో 3కేటగిరిలలో అద్దెగదులు విభజించి సామాన్యభక్తులకు 132కోట్లతో కాటేజీలు ఆధునీకరించడం జరిగిందన్నారు. 50,100 రూపాయలు అద్దె గదుల ధరలను పెంచలేదని, ఈగదుల నిర్వహణకు 220రూపాయల వరకు భారం పడినా టిటిడి సామాన్యభక్తులకు భారం మోపలేదన్నారు.



## డ్రోన్ చిత్రీకరణపై టిటిడి అంగీకారం!

**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ భద్రత దృష్ట్యా కట్టుదిట్టంగా భద్రత వ్యవస్థ నిఘా ఉన్నప్పటికీ, డ్రోన్‌కెమెరాతో ఆలయాన్ని చిత్రీకరించడంపై సంచలనం రేకెత్తించిన విషయంపై ఎట్టకేలకు టిటిడి అధికారులు స్పందించారు. ఈ డ్రోన్ వినియోగానికి టిటిడి ఐఐసికి అనుమతినిచ్చిందని, అయితే అత్యుత్సాహంతో ఆలయాన్ని డ్రోన్‌తో చిత్రీకరించారని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి సోమవారం స్పష్టం చేశారు. డ్రోన్‌కు సంబంధించి ఐఐసికి అనుమతివ్వడం వాస్తవమేనని అన్నారు. అయినా ఆలయ భద్రత దృష్ట్యా, అసాంఘిక శక్తులకు అవకాశం లేకుండా చిత్రీకరించిన వీడియోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, యూట్యూబ్‌లో వీడియోను తొలగించామని ఇఓ వివరణ ఇచ్చారు. అయితే ఈ ఘటనపై పోలీసు కేసు నమోదు చేయించి, దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

ముందు ముందు ఎవరూ సప్తగిరుల్లో ,ఆలయం పరిసరాల్లో ఎక్కడా ఎలాంటి డ్రోన్లు వినియోగించకుండా యాంటీ డ్రోన్ సిస్టమ్‌ను తీసుకువస్తున్నామన్నారు. ఈ యాంటీ డ్రోన్ సిస్టమ్ కొనుగోలుపై భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్)తో చర్చలు కొనసాగుతున్నాయన్నారు.

## మొదటిఘాట్‌లో మినీవ్యాన్ బోల్తా

**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో సోమావారం సాయంత్రం ఓ మినీవ్యాన్ బోల్తా పడింది. డ్రైవర్ అజాగ్రత్తతో ఘాట్‌లో 9వ మలుపువద్ద జరిగిన ఈ ప్రమాదంలో వ్యాన్‌బోల్తా పడటంతో డ్రైవర్ యువరాజ్, మరొకరు చంద్ర తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగింది. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను రుయాకు తరలించారు.

## ఆరుగురు ఉద్యోగ సంఘం నేతలకు సంజాయిషీ నోటీసులు

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు, పెన్షన్లు కోసం ఆ సంఘ పూత సూర్యనారాయణ నేత గవర్నర్‌ను కలువడం వివాదంగా మారింది. ఈ విషయం ఏపీ ఉద్యోగుల సంఘానికి. ఎన్జీవోస్ సంఘానిరి నడమయ వివాదం తలెత్తింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని ఎన్జీవోస్ సంఘం నేత బండి శ్రీనివాసరావు ప్రకటించారు. కొంత అనుచిత పదజాలం ఉపయోగించారు. ఉద్యోగుల సంఘం రద్దవుతుందని ప్రకటించారు. బొప్ప రాజు వాదనను ఎన్జీవోస్‌లో కొందరు సీనియర్ ఖండించారు. ఇరు నాయకుల మధ్య సమన్వయానిరి చర్యలు ప్రారంబించారు. తమ మధ్య అభిప్రాయబేదాలు సహజమని జేఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాయని జెఏసీ అధ్యక్షుడు బోప్పరాజు వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఎన్జీవోస్ నేత దీన్ని టీ కప్పులో తుఫానుగా వర్ణించారు. ఈ నేపధ్యంలో ప్రభుత్వంపై గవర్నర్‌ను కలుసుకున్న ఆరుగురు లీడర్లకు నోటీసులను సంజాయిషీ కోరుతూ ఇచ్చింది.

## వెంకన్న సేవలో మంత్రి చెల్లుబోయిన

**తిరుమల, జనవరి 23 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం సమాచార పౌరసంబంధా లశాఖ వెనుకబడిన తరగతుల శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కుటుం బంతో కలసి దర్శించుకున్నారు.

---


Ref.B1/23/2023, dt.18-01-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారం – సి

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ)మండలం, పాత రామవరం గ్రామము నందు ఎ.6.57 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: పాత రామవరం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు | | | | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 44-1 | 5.50 | 5.50 | జిరాయితీ పుంజ | షేక్ లాల్ సాహెబ్ | 42 | 43 | 44/2, 51 | వామన పల్లి గ్రామం | గుంపన -3 ఆరి-1 మామిడి-2 రావి-4 వేప-38 నెమలి-1 సుబాబుల్-2 |
| 2 | 44-2 | 1.07 | 1.07 | జిరాయితీ పుంజ | షేక్ లాల్ సాహెబ్ | 44/1 | 44/1, 45 | 51 | 44/1 | |
| మొత్తం: | | | 6.57 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి.యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం



Ref.B1/25/2023, dt.18-01-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ) మండలం, కొండలంపాలెం గ్రామము నందు ఎ.5.93 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: కొండలంపాలెం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణ కుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు | | | | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 19-2 | 2.72 | 2.72 | AWD (డి-పట్టా) | చోడి చిన్న రామస్వామి దొర | 17 | 21 | 21 | 19/1, 21 | జీడిమామిడి-54 కరక-2 కుంకుడు-4 వేప-5 |
| 2 | 22-2 | 2.95 | 1.08 | బంజరు | ఇజ్జపు వెంకటరమణ | 22/1 | 17 | 17 | 17 | జీడిమామిడి (చిన్నవి)-46 |
| 3 | 27-2 | 2.13 | 2.13 | జిరాయితీ పుంజ | ఇజ్జపు వెంకటరమణ | 29 | 27/5 | 27/3 | 27/1 | జీడిమామిడి-32 వేప-1 రావి-2 నేరేడు-1 |
| మొత్తం: | | | 5.93 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం



Ref.B1/29/2023, dt.18-01-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారం – సి

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ)మండలం, రాజవరం గ్రామము నందు ఎ.1.58 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: రాజవరం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు | | | | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 28-5 | 3.16 | 1.58 | జిరాయితీ పుంజ | కురసం వెంకన్న దొర | 28/4 | 28/2,6 | 33 | 28/2 | టెండారు-3 మామిడి-1 రావి-6 వేప మొక్కలు-2 |
| TOTAL: | | | 1.58 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం



Ref.B1/26/2023, dt.18-01-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారం – సి

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ)మండలం, ఓజుబంద గ్రామము నందు ఎ.3.11 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: ఓజుబంద

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణ కుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు | | | | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 4-2 | 5.37 | 2.00 | జిరాయితీ పుంజ | బొమ్మిడి వీరరాఘవమ్మ | 3 | 5 | 14 | 4/1,2 | వం |
| 2 | 20-2 | 1.11 | 1.11 | జిరాయితీ పుంజ | మడకం మల్లు దొర | 11 | 20/3 | 20/3 | 13, 20/1 | వం |
| మొత్తం : | | | 3.11 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం



Ref.B1/27/2023, dt.18-01-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారం – సి

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ)మండలం, జియ్యంపాలెం గ్రామము నందు ఎ.23.01సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: జియ్యంపాలెం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణ కుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు | | | | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 8 | 12.36 | 12.36 | జిరాయితీ పుంజ | కారం అనసూయమ్మ | 2 | 7,10 | 9, జియ్యంపాలెం గ్రామం | జియ్యంపాలెం గ్రామం | జీడిమామిడి మొక్కలు-210 |
| 2 | 14-3 | 5.78 | 5.78 | జిరాయితీ పుంజ | కారం బాబూరావు దొర | 9 | 13,15 | 18 | 14/1 | మొక్క జొన్న రావి-10 |
| 3 | 15-1 | 0.19 | 0.19 | జిరాయితీ పుంజ | కారం బాబూరావు దొర | 13 | 15/4 | 15/2 | 14 | మొక్క జొన్న |
| 4 | 15-4 | 4.68 | 4.68 | జిరాయితీ పుంజ | కారం బాబూరావు దొర | 15/3 | 16 | 18 | 15/2 | మొక్క జొన్న రావి-8 కుంకుడు-2 |
| మొత్తం: | | | 23.01 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం



Ref.B1/28/2023, dt.18-01-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారం – సి

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ)మండలం, పోతన్నదొర పాలెం గ్రామము నందు ఎ.24.84 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: పోతన్నదొర పాలెం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణ కుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు | | | | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 12 | 5.03 | 3.50 | జిరాయితీ పుంజ | వనమర్తి వీర వెంకట సత్య రామకృష్ణ | 13 | 14 | ఓజు బంద గ్రామం | 11 | రావి-18 |
| 2 | 35-2 | 3.21 | 2.46 | జిరాయితీ పుంజ | కారం సింధు | 35/1 | 34 | 28 | 22 | -- |
| 3 | 35-2 | 3.21 | 0.73 | జిరాయితీ పుంజ | కారం అరుణశ్రీ | 35/1 | 34 | 28 | 22 | -- |
| 4 | 48-1 | 5.32 | 1.32 | జిరాయితీ పుంజ | కొమరం బుల్లియమ్మ | 46 | 48/2 | 50 | 49 | -- |
| 5 | 48-2 | 0.68 | 0.68 | జిరాయితీ పుంజ | కొమరం బుల్లియమ్మ | 48/1 | 46 | 47 | 48/1 | -- |
| 6 | 63-3 | 1.38 | 1.38 | జిరాయితీ పుంజ | కారం దుర్గా ప్రసాద్ దొర | 63/1 | 63/5 | 63/4, 5 | 63/2 | రావి -18 జీడిమామిడి-4 (4సం.లు) |
| 7 | 63-5 | 0.72 | 0.68 | జిరాయితీ పుంజ | కారం దుర్గా ప్రసాద్ దొర | 63/1 | 62 | 55 | 63/3, 4 | రావి -19 జీడిమామిడి-32 (4సం.లు) |
| 8 | 64-3 | 0.34 | 0.34 | జిరాయితీ పుంజ | కారం అరుణశ్రీ | 64/4 | 64/4 | 45 | 64/6 | – |
| 9 | 64-4 | 5.02 | 5.02 | జిరాయితీ పుంజ | కారం అరుణశ్రీ | 66 | 63 | 64/5 | 64/1, 6,3 | – |
| 10 | 68-1 | 4.66 | 4.66 | జిరాయితీ పుంజ | కారం అరుణశ్రీ | 69 | 67 | 68/2 | 42, 43 | -- |
| 11 | 69-3 | 0.91 | 0.91 | జిరాయితీ పుంజ | కారం లక్ష్మీనారాయణ దొర | 73 | 69/4 | 69/2 | 69/1 | వేప-3 |
| 12 | 71-2 | 3.16 | 3.16 | జిరాయితీ పుంజ | కంగల అబ్బాయిదొర | 73 | 73 | 61 | 71/1 | దూప తోట రావి-1 |
| మొత్తం | | | 24.84 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

24-1Pg4 :Layout 1 1/24/23 11:53 PM Page 1



వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విష ఫలితాలను లక్షలు, కోట్ల మంది ప్రజలు అనుభవించవలసి వస్తుంది.

-గోథే


# పోలవరానికి మోక్షమెప్పుడు?

ఆంధ్రప్రదేశ్ ప్రజల కలలపంట లక్షలాది ఎకరాల సాగునీరుతోపాటు మరెన్నో ప్రాంతాలకు తాగునీరు అందించే పోలవరం ప్రాజెక్టు ఏ ముహుర్తాన శ్రీకారం చుట్టారోకానీ అన్నీ అడ్డంకులే. ప్రారంభించినప్పటి నుండి ఏదో ఒక అడ్డంకి వస్తూనే ఉంది. దాన్ని అధిగమించేసరికి మరొక అడ్డంకి. ఇలా అడ్డంకుల మీద అడ్డంకులు దాటుకుంటూముందుకు వెళ్తున్నా అడ్డంకులు ఆగడం లేదు.ఇలా దశాబ్దాల తరబడి ఆటంకాలతో నత్తనడక నడుస్తున్నది.ఈ అడ్డంకులు దాటు కొని ఎప్పటికి పూర్తవుతుందో ఇతిమిథంగా తెలియని పరి స్థితి. కేంద్రానికి కూడా ఈ విషయంలో పూర్తి స్పష్టత లేదని చెప్పొచ్చు. గోదావరి నుండి సముద్రంలో వృధాగా కలిసిపోతున్న వేలాది టిఎంసిల నీటి నుండి కొంతయినా వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆనాటి పాలకుల ఆలోచనలకు 1941లోనే అంకురార్పణ జరిగింది. కానీ ఆనాటి నుండి ఏదోఒక అడ్డంకి వస్తూనేఉన్నది.ఒకదశలో పోలవరానికి మంగళం పాడినట్లేనని కూడా ప్రచారం జరి గింది. ముఖ్యంగా ఐదువందల కోట్లరూపాయల వ్యయం తో తాడిపూడి, పుష్కరం,ఎత్తిపోతల పథకాల నిర్మాణం జరిగిన తర్వాత ఇక పోలవరానికి మోక్షంలేదని అనుకు న్నారు. పోలవరం ఆయకట్టులోని దాదాపు ఏడులక్షల ఇరవైవేల ఎకరాల్లో పుష్కరం, తాడిపూడి ఎత్తిపోతల పథకాల ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు నీరుఅందించే కార్యక్రమానికి శ్రీకారంచుట్టి ఆగమేఘాలపై పూర్తి చేశారు. పోలవరం నిర్మాణం పరిశీలనలో ఉన్నప్పుడు ఆ రెండు ఎత్తిపోతల పథకాలు నిర్మించడం ఏమాత్రం సమంజసం కాదని ఇంజినీరింగ్ అధికారులు అప్పట్లో స్పష్టంగానే చెప్పారు. పోలవరం నిర్మాణం జరిగి ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందించే పరిస్థితులు ఈ రెండుఎత్తిపోతల పథకాల వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని అప్పట్లో ఇంజినీర్లు వాదించారు. కానీ కేవలం ప్రభుత్వాన్ని ఒప్పించగల సామర్థ్యం ఉన్న ఒకరిద్దరి అధికారుల ఒత్తిడి మేరకు ముందు, వెనుక ఆలోచించకుండా పోలవరం భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకోకుండా ఆనాటి పాలకులు ఆ రెండు ఎత్తిపోతల పథకాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇందుకు రాజ కీయాలు కూడా పెద్ద కారణంగా చెప్పొచ్చు. తెలంగాణలో దేవాదుల ఎత్తిపోతల పథకం చేపడుతున్నారు కనుక అక్కడ ఆంధ్రప్రాంతాల్లో ఈ రెండు ఎత్తిపోతల పథకాలు చేపట్టకపోతే ప్రాంతీయ వివాదాలు ప్రజ్వరిల్లే ప్రమాదం ఉందని, పాలకులను భయపెట్టి వీటిని మం జూరు చేయించారు. ఇందులో కొందరు కాంట్రాక్టర్ల హస్తం కూడా ఉందని చెప్పొచ్చు. అంతటితో పోలవరం కథ ముగిసిపోయిందనుకున్నారు. కానీ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పోలవరానికి మళ్లీ ప్రాణం పోశారు. చాలావరకు అడ్డంకులు దాటించారు. ఢిల్లీలో తనశక్తియుక్తులు అన్నీ ఉపయోగించి అనుమతులు తెచ్చారు. అప్పుడూ,ఇప్పుడు ప్రధానంగా ఉన్నది ముంపు సమస్యే. ఆ ముంపులో నష్టపోతున్నది ఎక్కువగా గిరిజ నులే.మామూలు పౌరుల జీవనానికి, గిరిజనులజీవనానికి చాలా తేడాఉన్నది.తొంభైశాతంపైగా నిరక్షరాస్యులు.అమా యకత్వం మూర్తీభవించిన అడవి బిడ్డలు.అడవితోనే వారి జీవనం పెనవేసుకుపోయింది.తరతరాలుగా ఆ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న ఆ ప్రదేశాలను వదిలి ఎక్కడికో వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోవడం అంటే ఒడ్డుకు విసిరివేసిన చేపపిల్లల వలే విలవిల్లాడిపోతారు. మన రాష్ట్రాలకు సం బంధించేకాదు ఈ సమస్య. ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు కూడా విస్తరించి ఉంది. దేశంలో అత్యధికభూమి ముంపు నకు గురయ్యేది, నిరాశ్రయులయ్యేది ఇక్కడే. దాదాపు మూడువందల డెబ్భైమూడు గ్రామాలకుపైగా లక్షాఐదువేల కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉంది. ఇప్పటి వరకు పదిహేను,ఇరవై వేల కుటుంబాలకంటే పునరావా సం పూర్తికాలేదనే చెప్పొచ్చు. వీరు కోల్పోయిన భూమికి పరిహారంగా గిరిజనులకు ప్రత్యామ్నాయభూమి ఇవ్వడం తోపాటు పునరావాసకాలనీల్లో అవసరమైన మౌలిక సదు పాయాలు కల్పించాల్సి ఉంటుంది.పునరావాస కాలనీలకు దాదాపు తొమ్మిదివేల ఎకరాలకుపైగా భూమిని సేకరించా ల్సి ఉండగా సగం కూడా పూర్తయినట్లు లేదు. ఇక భూ సేకరణ పునరావాసానికి దాదాపు ముప్పైఐదువేలకోట్ల రూపాయలు అంచనా వేస్తే ఇప్పటివరకు పదివేల కోట్లకు కూడా మించలేదనే చెప్పొచ్చు. 2022లోగా అన్ని పూర్తి చేసి ప్రాజెక్టునుండి నీటి విడుదల చేస్తామనేమాటలు కాగి తాలకే పరిమితమైపోయాయి.మరొకపక్క ప్రాజెక్టునిర్మాణ వ్యయం కూడా పెరిగిపోతున్నది.కేంద్రవనరుల మంత్రిత్వ శాఖ 2017-18 ధరలప్రకారం ఆమోదం తెలిపిన యాభై ఐదువేల ఆరువందలయాభైఆరు కోట్లతోపాటు 2013-14 ధరలప్రకారం ముప్పైవేల ఏడువందల పెద్దనిమిది కోట్లకు సంబంధించిన వివరాలను కూడా కేంద్రం పంపింది. ఈ అంచనాలను పరిశీలించడానికి కేంద్ర ఆర్థికశాఖ మరో కమిటీని నియమించింది.ఈ కమిటీ 2017-18 ధరలను నలభైఏడువేల కోట్లకుతగ్గించింది. తాగునీటి సరఫరా, విద్యుత్ ఛార్జ్ కాంపొనెంట్ వంటి వాటిని వేరు చేశారు. మొత్తానికి ఇలా వ్యయ అంచనాలను తగ్గిస్తూ కేంద్రం చర్యలు తీసుకుంటున్న సందర్భంలో ప్రాజెక్టు నిర్మాణం మరింత ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని నిధులు విడుదల చేస్తున్నా మొత్తం నిర్మాణానికి ఆటంకాలు ఏర్పడే అవకాశాలున్నాయి. పోలవరం నిర్మాణం మరింత ఆలస్యం అయ్యే అవకాశాలున్నాయని నిపుణులు అభిప్రాయపడుతు న్నారు.విభజన చట్టంప్రకారం కేంద్రం చొరవ తీసుకొని ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులుకేటాయించడమే కాదు ముంపునీటి సమస్యను మూడురాష్ట్రాల ప్రతినిధుల తో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయంతీసుకొనిప్రాజెక్టు ను పూర్తిచేసేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.



ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.

థామస్ ఫుల్లర్



మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.

రాబర్ట్ బ్రౌనింగ్

## ప్రజావాక్కు



### గ్రామీణ వలసలను నిరోధించాలి

నానాటికి మన ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలపై శీతకన్ను వేస్తూ, చిన్నతరహా నీటిప్రాజెక్టులను సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం, స్థానికసంస్థల బకాయినిధులు విడుదల చేయ కపోవడం, ఉపాధి హామీ పని దినాలను తగ్గించడం వంటి కారణాలతో తాగునీరు,సాగునీరు,ఉపాధిసక్రమంగా లభించక, కరవు కాటకాలతో గ్రామీణరైతులు, రైతు కూలీలు పట్టణబాట పట్టడం ఎక్కువైంది. ఈవారంలోనే ఒక్క కర్నూలు జిల్లా గ్రామాల నుండి పదివేల మంది బతుకు తెరువు కోసం పట్టణా లకు వలస వెళ్లారనే వార్తలు వెలువడ్డాయి.ఇక పట్టణాలు, నగ రాలు వలసల ప్రవాహంతో కిక్కిరిసి మురికివాడలు, జల, వాయు,కాలుష్యాల వంటి ఎన్నో సమస్యలకు తోడు కొత్తగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలతో పౌర సేవలను సక్రమంగా అందించలేక స్థానిక యంత్రాంగాలు సతమతమవుతున్నాయి. ఇకనైనాఅసంపూర్తిగా మిగిలిపోయినహంద్రినీవా,నగరి కాలేరు, వెలుగొండ, అన్నమయ్యవంటి చిన్న తరహా నీటి ప్రాజెక్టుల నైనా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

-తిరుమలశెట్టి, సాంబశివరావు, నరసరావుపేట

### కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీకి మోక్షమెప్పుడు?

కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ప్రతిపాదనకు ఇప్పటికి 43 సంవ త్సరాలు గడిచినా దానికి మోక్షం లభించకపోవడం బాధాకం. కాజీపేటలో కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తామని1980లోనే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ వాగ్దానం చేశారు. తర్వాత 14 ఎపి పునర్విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ అంశాన్ని పొందుపరిచినా ఇప్పటికీఏఒక్క బడ్జెట్‌లోఆమోదం లభించలేదు.విభజన చట్టం లోని హామీలను ఆరునెలల్లోపు అమలుచేయాల్సి ఉండగా రాజకీయ కారణాలవలన కేంద్రం పక్కన పడేసిందన్న విమర్శ లు వెల్లువెత్తుతున్నాయి. విచిత్రంగా 2021 జూన్ నెలలో ఇప్పుడున్న కోచ్ ఫ్యాక్టరీలతోనే దేశ అవసరాలు తీరుతాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజలను బికారులుగా మారుస్తున్న కేంద్రం

ప్రజలకు రోజూ అవసరపడే వస్తువుల ధరలను పెంచుతూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నది కేంద్రప్రభుత్వం. నోట్ల రద్దు, జిఎస్టీ నిర్ణయాలు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టయింది. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల మాట దేవుడెరుగు చేస్తున్న ఉద్యోగాలకే భరోసాలేకుండాపోయింది. ఇటీవల ప్రారంభించిన వందే భారత్ రైలు కూడా డబ్బులున్నవారి కోసమే అన్నట్టుగా ఉంది. తమది పేదలపార్టీ అంటారు. చేస్తున్న పనులేమో ధన వంతుల కోసమే అన్నట్టుగా ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

### కరోనా మింగిన విద్యాప్రమాణాలు

మనదేశంలో ప్రాథమిక విద్యాప్రమాణాలపై ఎప్పటికప్పుడు సర్వే చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థ ప్రథమ్ తాజాగా విడుదల చేసిన తాజా గణాంకాలు విద్యపై కరోనా దెబ్బ ఎంతబలంగా ఉందో తెలియచేస్తున్నాయి. రెండేళ్ల తర్వాత ఆరు వందల జిల్లా ల్లో ఏడు లక్షల మంది విద్యార్థుల్ని పరిశీలించి తయారు చేసిన ఆ నివేదిక ప్రకారం విద్యార్థుల్లో అభ్యసనం, గణితంలో ప్రతిభా సామర్థ్యాలు దశాబ్దకాలం నాటి స్థితికి దిగజారి వెనుకబడ్డాయి. రెండేళ్లు కరోనా కారణంగా మూతపడిన బడులు, అటకెక్కిన చదువులుఈదుస్థితికి కారణం.అయితే విద్యార్థులు ఎన్‌రోల్ మెంట్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో పెరగడం శుభసూచ కం. ఇప్పుడు అన్ని రాష్ట్రప్రభుత్వాలూ విద్యపై ప్రత్యేక దృష్టి సారిం చాలి. కోల్పోయిన విద్యాప్రమాణాలు త్వరగా సాధించేందుకు ప్రమాణాలు పెరిగేటందుకు కృషి చేయాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### డిగ్రీ తర్వాత నేరుగా పిహెచ్‌డి!

డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఇక నుండి పిహెచ్‌డిలో ప్రవేశం పొందవచ్చని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రకటించింది. అయితే సంప్రదాయ కోర్సులైన బి.ఎ. బి.కామ్, బియస్సీ లాంటి డిగ్రీ కోర్సుపూర్తి చేసిన వారికి ఈ అవకాశం ఉందా? లేదా? యూజీసీ ప్రకటించిన దాంట్లో దీని ప్రస్తావన లేదు. పిహెచ్‌డి కార్యక్రమాన్ని లోపరహితంగా తయారు చేయాల్సిన బాధ్యత యూజీసీ అధికారులపై ఉంది. యూజీసీ ప్రకటించిన దానిప్రకారం బిఈ, బిటెక్, ఆనర్స్ గ్రీ, బీ ఫార్మాసీ, ఫార్మా-డీ తదితర వృత్తి విద్యాకోర్సుల్లో విద్యార్థులు పీజీతో నిమిత్తం లేకుండానే పిహెచ్‌డికోర్సుల్లో చేరేందుకుఅర్హులని ప్రకటించింది. అయితే పీజి లేకుండా పిహెచ్‌డి చేసిన అభ్యర్థులు లెక్చరర్ పోస్టుకుఅర్హులేనా? అన్న విషయం కూడాయూజీసీ అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

### అన్నారంలో బస్టాండ్ నిర్మించాలి

వరంగల్ జిల్లా పార్వతీగిరి మండలంలో అన్నారం గ్రామంలో ఉన్న దర్గా దర్శనంకోసం ప్రతిరోజు ప్రయాణికులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి వస్తుంటారు.ప్రయాణికుల, యాత్రికుల, భక్తుల,సౌకర్యార్థం అన్నారంలో తప్పనిసరిగా బస్టాండ్ నిర్మించ వలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇక్కడి నుండి బస్సులు వరంగల్, వర్ధన్నపేట, తొర్రూర్, నర్సంపేట, బస్సుడిపోలకు వివిధమండలాలు వివిధ గ్రామాలనుండినడుస్తున్నాయి. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడికి వస్తుంటారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కోర్టులు ప్రాంతీయ భాషల్లోనే నడవాలి..

**జిల్లా, తాలూకా స్థాయి న్యాయమూర్తులు ప్రతి వాయిదాకు కేసును పిలిచినప్పుడు న్యాయవాదిని మాత్రమే కాకుండా సంబంధిత కక్షిదారులను కూడా కోర్టులోకి పిలిచే బాధ్యతను తీసుకోవాలి. చాలామంది కక్షిదారులు కోర్టులోకి వెళ్లే అనుమతి ఉండదనే అపోహలో ఉండి, కోర్టు ఆవరణలోని చెట్ల కింద తమ న్యాయవాది చెప్పే వాయిదా తేదీ కోసం నిరీక్షించడం పరిపాటి. కేసు వాయిదాకు, జరిగే జాప్యానికి కారణాలు వారికి తెలియవు. అలా కాకుండా న్యాయమూర్తులు వారిని కోర్టు లోనికి పిలిస్తే ఆ రోజుటి కేసు ప్రొసీడింగ్స్ తెలుసుకునే అవకాశం, తృప్తివారికి కల్పించినట్లవుతుంది. కోర్టులు క్రియాశీలకంగా వ్యవహరించినప్పుడే వాయిదాల కోర్టులు అనే అపోహ తొలగిపోతుంది. ప్రతిమనిషికి న్యాయవ్యవస్థ నిర్మాణం,రాజ్యాంగ ఆశయాలు, శాసన నిర్మాణం లాంటి ప్రాథమిక విషయాల్లో కనీస అవగాహన ఉండాలి.**



తడకమళ్ల మురళీధర్

ప్రామిసరీ నోటు విలువ మూడేళ్ల మాత్రమే ఉంటుంది. అంటే అప్పు పత్రం మీద రాసిన డబ్బు వడ్డీతో సహ తిరిగి చెల్లించకపోతే డబ్బు రాబట్టు కోవడానికి మూడేళ్లలోపుగా న్యాయ స్థానాన్ని ఆశ్రయించాలి. ఒక్క రోజు ఆలస్యమైనా దావా వేసే హక్కు కోల్పోతారు. ఒకవేళ గడువు చివరి రోజు న్యాయస్థానానికి అధికారిక సెలవు లేదా వేసవి కాలం సెల వులు లాంటివి ఉన్నట్లయితే తదుపరి పనిదినం రోజు దావా వేసుకునే అవకాశం ఉంది. ప్రామిసరీ నోటు రాసి ఇచ్చిన మూడేళ్ల లోపు కొంత డబ్బు చెల్లించినట్లయితే మిగతా డబ్బు రాబట్టుకోవ డానికి ఆ తేదీ నుండి మరో మూడేళ్ల గడువు లోపుగా దావా వేసుకోవచ్చు. డబ్బు రాబట్టుకోవడానికి విధిగా లాయర్ ద్వారా మాత్రమే నోటీసు పంపించాల్సిన అవసరం లేదు. డబ్బిచ్చిన వ్యక్తి స్వయంగా కూడా రాతపూర్వక నోటీసు పంపవచ్చు. మౌఖికంగా అడిగిన దానికి బలమైన సాక్ష్యం ఉండదు కాబట్టి రాతపూర్వక నోటీసు పంపటం ఉత్తమం. అడిగే వడ్డీ సహేతుకంగా ఉండాలి. చెక్కు ద్వారా లేదా ఆన్‌లైన్ ద్వారా ఇచ్చిన అప్పును కూడా ఇదే విధంగా రాబట్టుకోవచ్చు. తిరిగి చెల్లించవలసిన అప్పు చెక్కు రూపేణ ఇస్తే, ఆ చెక్కు బౌన్స్ అయినట్లయితే ముప్పైరోజుల్లో ఆ విషయం తెలియచేస్తూ అప్పు చెల్లించాలని నోటీసు ఇవ్వాలి. నోటీసు ముట్టిన 15రోజుల్లో అప్పు చెల్లించకపోతే మరో నెల లోపుగా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్రకారం క్రిమినల్ కేసు వేసుకోవచ్చు. దానితోపాటు చెల్లించిన అప్పు రాబట్టుకోవడానికి వ్యాజ్యం కూడా వేసుకోవచ్చు. ఏళ్లకొద్దీ ఒకరికే ఇల్లు అద్దెకిచ్చినా, ఏళ్ల కొద్ది ఒకరికే భూమిని కౌలుకిచ్చినా, కిరాయిదారు లేదా కౌలుదారు శాశ్వతంగా యజమాని అవుతాడనే అపోహ చాలా మందిలో ఉంది. ఇటువంటి సందర్భంలో యజమానికి ఉన్నటు వంటి యాజమాన్య హక్కులపై పూర్తి భరోసా ఉంటుంది. రాజు కంటే మొండి గొప్ప అనే సూక్తి పాటించి కిరాయిదారు లేదా కౌలుదారు మొండికేస్తే దావా వేసుకోవాలనేది వేరు విషయం. ప్రతి వ్యాజ్యానికి వేర్వేరు కాలపరిమితి విధిస్తూ చట్టాలు చేయబడ్డాయి. చట్టం నిర్ణయించిన కాల పరిమితిలోగా వ్యాజ్యం వేయకపోతే శాశ్వతంగా హక్కు కోల్పోయే ప్రమాదముంది. భూమి లో హక్కు నిర్ణయ దావా, అక్రమ స్వాధీనంలో ఉన్న భూస్వాధీన దావా, మోటార్ వాహన ప్రమాదానికి బీమా కంపెనీ నుండి నష్ట పరిహారం కోరేదావా, చికిత్సలో డాక్టర్ల నిర్లక్ష్యానికి పరిహారంకోసం వ్యాజ్యం, భార్యాభర్తల వైవాహిక జీవితానికి సంబంధించిన వ్యాజ్యం ఇలా ప్రతి దానికి కాల పరిమితి విధించబడింది. ఈ విషయాల్లో ప్రజలకు కనీస అవగాహన కల్పించడం కోసమే



దేశంలోని ప్రతిజిల్లా, తాలూకా స్థాయి న్యాయమూర్తి తన పరిధి లోని గ్రామాలు, పట్టణాల్లోని వాడవాడ సందర్శించి, ముందుగా ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక న్యాయవాదులు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, గ్రామ సర్పంచులు, ప్రభుత్వేతర సంస్థల సహ కారంతో న్యాయసేవాధికార సంస్థలచట్టానికి అనుగుణంగా న్యాయ అవగాహన సదస్సులు విరివిగా నిర్వహించి, ప్రజలకు న్యాయపర మైన విషయాలను తెలియచేయడమే కాకుండా, ఇతర శాఖలలో వారు ఎదుర్కొనే సమస్యలను రాతపూర్వకంగా తీసుకొని, పరిష్కా రానికి దోహదపడుతున్నారు. న్యాయమూర్తులు లేదా న్యాయవాదు ల కోసం కాకుండా కక్షిదారులను దృష్టిలో పెట్టుకొని చట్టాలు చేయబడ్డాయి. అయితే కొన్నిసార్లు పార్లమెంటు, శాసనసభల్లో సరైన చర్చ జరగకుండానే రాత్రికిరాత్రే హడావిడిగా చేసే చట్టాలు కోర్టుల న్యాయసమీక్షలో వీగిపోతున్నాయి.అవసరమైతే చేయబోయే చట్టం ముసాయిదాను నిపుణుల అభిప్రాయం కోరుతూ పబ్లిక్ డొమైన్‌కు విడుదల చేయాలి. బాధితులు చట్టాలు కల్పించిన హక్కును నిర్భయంగా వినియోగించుకున్న నాడే ప్రజల్లో చట్టాలపై అవగాహన ఉన్నట్లు భావించవచ్చు. ఊహాజనితమైన కేసులు వేసే వారి పనిని కోర్టులే దండిస్తాయి. జిల్లా,తాలూకాస్థాయి న్యాయ మూర్తులు ప్రతి వాయిదాకు కేసును పిలిచినప్పుడు న్యాయవాదిని మాత్రమే కాకుండా సంబంధిత కక్షిదారులను కూడా కోర్టులోకి పిలిచే బాధ్యతను తీసుకోవాలి. చాలామంది కక్షిదారులు కోర్టులోకి వెళ్లే అనుమతి ఉండదనే అపోహలో ఉండి, కోర్టు ఆవరణలోని చెట్ల కింద తమ న్యాయవాది చెప్పే వాయిదా తేదీ కోసం నిరీక్షిం చడం పరిపాటి. కేసు వాయిదాకు, జరిగే జాప్యానికి కారణాలు వారికి తెలియవు. అలా కాకుండా న్యాయమూర్తులు వారిని కోర్టు లోనికి పిలిస్తే ఆ రోజుటి కేసు ప్రొసీడింగ్స్‌తెలుసుకునే అవకాశం, తృప్తివారికి కల్పించినట్లవుతుంది. కోర్టులు క్రియాశీలకంగా వ్యవహ రించినప్పుడే వాయిదాల కోర్టులు అనే అపోహ తొలగిపోతుంది. ప్రతిమనిషికి న్యాయవ్యవస్థ నిర్మాణం,రాజ్యాంగ ఆశయాలు,శాసన నిర్మాణం లాంటి ప్రాథమిక విషయాల్లో కనీస అవగాహనఉండాలి. పాఠశాల స్థాయి నుండే విద్యార్థినీ విద్యార్థులను కోర్టు ముందస్తు అనుమతితో అక్కడి కార్యకలాపాలను వీక్షించేందుకు తీసుకెళితే వారితోపాటు ఉపాధ్యాయులకు చట్టం-న్యాయం అనే విషయాలపై కొంత పరిణతి పెరుగుతుంది. ఇదే రీతిన శాసనసభ కార్యకలాపా లను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పిస్తే యువతకు రాజ్యాంగ విలువలు అంటే ఏమిటోతెలుస్తుంది. ఓటేసి తామెన్నుకున్న నాయ కుల పనితీరు గ్రహించి భవిష్యత్తులో మంచి ప్రజా నాయకులుగా ఎదిగే ఆస్కారం ఉంది. విద్యార్థినీ విద్యార్థులు, యువత,సామాన్య కక్షిదారులు చట్టాలను లోతుగా అర్థం చేసుకునే రీతిలో కోర్టుల్లో ప్రాంతీయ భాషలకే ప్రాధాన్యతనిచ్చే చర్యలు చేపట్టాలి. కొన్ని దశాబ్దాల క్రితమే కోర్టు కార్యకలాపాల్లో తెలుగును అమలు చేయా లంటూ విడుదలచేసిన రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు వివిధ కారణాల చేత అమలుకు నోచుకోలేదు.ముందుగా ఆంగ్లంలో ఉన్న చట్టాలను ప్రాంతీయభాషల్లోకి తర్జుమా చేసేచర్యలు యుద్ధప్రాతిపదికనఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలి. సామాన్యకక్షిదారులే కాకుండా జూని యర్ న్యాయవాదులుకూడా ఆంగ్లంలో ఉన్నటువంటి చట్టాలను గ్రహించుటలో ఇబ్బందిపడుతున్నారనే వాస్తవాన్ని కాదనలేం.పౌరు లు ముందుడుగు వేయాలంటే ప్రభుత్వాల చేయూత అవసరం.●

(రచయిత: విశ్రాంత జిల్లా న్యాయమూర్తి)

# పతనం అంచున పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ

శ్రీరామ్

నాడు అఖండ భారతావనిలో భాగమై నేడు 24కోట్ల జనాభాతో ప్రపంచంలో ఐదవ అత్యధిక జనాభా గల దేశం పాకిస్థాన్ ఆర్థికసంక్షోభంలోకి జారుకుంటున్నట్లుగా కనిపిస్తుంది. ఆసియా ఖండంలో శ్రీలంక అఫ్ఘానిస్థాన్‌ల తర్వాత అత్యంత తీవ్రమైన ఆర్థికసంక్షోభాన్నిఎదుర్కొంటూ అంతర్జాతీయ సహకారం కోసం పాకిస్థాన్ ఆశగా ఎదురుచూస్తుంది.భారతదేశం కంటే ఒక రోజు ముందుగా బ్రిటిష్ వారు నుండి స్వాతంత్ర్యం పొందిన పాకిస్థాన్ ఆర్థికసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కానీ భారత్ మాత్రం ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థికవ్యవస్థగా ఎదిగి విశ్వగురువుగా ప్రపంచంలో అడుగులువేస్తూ తన ప్రస్థా నాన్ని బలోపేతం చేసుకుంటుంటే పాకిస్థాన్ మాత్రం ఉగ్రవాద స్థావరంగామారి రాజకీయ అస్థిరతతో అవినీతితో దివాలా తీసిన ఆర్థికవ్యవస్థతో దేశ ప్రజలకు కనీస అవసరాలుకూడా కల్పించ లేని దేశంగా ఆర్థికసంక్షోభంలోకి కూరుకుపోతున్న ఛాయలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. భారత ఉపఖండంలో శ్రీలంక ఆర్థికసంక్షోభాన్ని మరువక ముందే మరొకదేశం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొని విలవిల్లాడుతున్నట్లుగా కనిపిస్తుంది. రోజురోజుకీ అడుగంటిపోతున్న విదేశీ మారక ద్రవ్యనిల్వలు వేగంగా పతనమవుతున్న పాకిస్థాన్ రూపాయి విలువ హైపర్ ఇన్‌ఫ్లేషన్‌తో ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర వస్తువుల ధరలు పెద్దఎత్తున పెరిగి విదేశీ రుణభారంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ సంక్షోభం దిశగా పయనిస్తుంది. గత యేడాది 16.6 బిలియన్ డాలర్లుగా ఉన్న విదేశీ మారక ద్రవ్య నిలువలు ప్రస్తుతం 5.6 బిలియన్ డాలర్లకు చేరుకొని మూడు వారాల దిగుమతులకు మాత్రమే సరిపోయే స్థాయికి విదేశీ మారకద్రవ్య నిల్వలు పడిపోవడంతో గ్యాస్‌పెట్రోలియం ఇంధన వంటనూనె లు లాంటివస్తువులను దిగుమతి చేసుకోవడానికి తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటుంది. దేశంలో ద్రవ్యోల్బణం 42 శాతానికి చేరుకోవడంతో వంటనూనెలు గోధుమపిండి, నెయ్యి లాంటి నిత్యావసర వస్తువుల ధరలు పెద్దఎత్తున పెరిగిపోతు న్నాయి. వంటనూనెలను అత్యవసర వస్తువుల జాబితా నుండి తొలగించారు. ప్రస్తుతం వివిధ వస్తువులపైన ఇచ్చేటటువంటి సబ్సిడీలు తొలగించడం వలన వినియోగ వస్తువుల ధరలు ఆకా శాన్ని అంటుతున్నాయి.సబ్సిడీపైన ప్రభుత్వం ఇచ్చేగోధుమపిండి కోసం ప్రజలు పడిగాపులు కాయడమేకాదు మరికొన్ని చోట్ల తొక్కిసలాటలు కూడా జరుగుతున్న ఉదంతాలు పాకిస్థాన్‌లో కనపడుతున్నాయి.పాకిస్థాన్‌లో ఒకవైపు ఆర్థికసంక్షేమం మరొక వైపు ఆహారసంక్షోభం భవిష్యత్తులో తలెత్తే అవకాశం కనబడు తుంది.రష్యా నుండి నాలుగులక్షల 50వేల టన్నుల గోధుమల ను దిగుమతి చేసుకోవడంవలన ఆహారసంక్షోభాన్ని అధిగమిస్తా మని పాకిస్థాన్ భావిస్తుంది. కానీ రాబోయే రంజాన్ మాసం నాటికి ఆహారకొరత పాకిస్థాన్‌లో మరింత తీవ్రమయ్యే అవకాశా లు కనిపిస్తున్నాయి. డాలర్‌తో పాకిస్థాన్ రూపాయి మారకం విలువ 227 రూపాయలుగా రూపాయి విలువ పడిపోవవడం వలన దిగుమతులపై తీవ్రప్రభావం చూపెడుతుంది. ఇంధనం, పెట్రోలు, గ్యాస్ లాంటి కీలకమైన వినియోగ వస్తువులను దిగు మతి చేసుకోవడానికి విదేశీ మారక ద్రవ్యనిల్వలు అడుగంటి పోవడం వలన పాకిస్థాన్ ప్రభుత్వం ఇంధన పొదుపు చర్యలకు ఉపక్రమించింది. ఇంధన పొదుపు చర్యలలో భాగంగా రాత్రి ఎనిమినిదిన్నరగంటలకే మార్కెట్ల మూసివేత పది గంటలకే రెస్టారెంట్లు, ఫంక్షన్‌హాల్‌ల మూసివేత లాంటి చర్యలు చేపట్టిం దంటే పాకిస్థాన్‌లో పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. 2021 నాటికి పాకిస్థాన్ అప్పులు29 లక్షల 51వేల కోట్ల రూపాయలకి చేరుకోవడం వలన అంతర్జాతీయ ద్రవ్య సంస్థల నుండి మిత్ర దేశాలనుండి కొత్త అప్పులు పుట్టని స్థితిలోకి పాకి స్థాన్ వెళ్లిపోవడం వలన ప్రస్తుత పరిస్థితి నుండి గట్టేక్కే అన్ని మార్గాలు మూసుకుపోయినట్లుగానే కనబడుతుంది. ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్యనిధి లాంటి ద్రవ్యసంస్థలు అప్పు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. పాకిస్థాన్‌లో ఏర్పడిన పౌరప్రభుత్వాలున్నీ సైన్యం చెప్పుచేతల్లో వారి దయాదక్షిణ్యాలపైన ఆధారపడిపనిచేయడం వలనరాజకీయ అస్థిరత మూలంగా పాకిస్థాన్ భారీమూల్యాన్ని చెల్లించుకున్న ట్లుగా కనిపిస్తుంది.రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా పాకిస్థాన్ ఆర్థికసంక్షోభంలోకి నెట్టబడు తుంటే ప్రధానమంత్రి పదవిని కాపాడుకోవడానికి మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అధికారంలోకి రావడానికి, ప్రస్తుత ప్రధానమంత్రి షాబాష్ షరీఫ్ రాజకీయాలలో మునిగి తేలడం కూడా పాకిస్థాన్ ప్రస్తుత స్థితికి కారణంగానే భావించాలి. పాకిస్థాన్ పాలకుల అవినీతి కూడా పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థని పెద్దఎత్తున దెబ్బతీసింది అనేచెప్పాలి.పాకిస్థాన్ పాలకులు పాకిస్థాన్‌ని ఉగ్రవాదస్థావరంగా మార్చడం అఫ్ఘాన్‌పరిణామాలు ప్రతికూలంగా మారటం, కాశ్మీర్ ఉగ్రవాద ప్రేరిత కార్యకలాపాలకు ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక సహాయం చేయడం, భారత్ నుండి భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉంది అనేక అపోహలతో రక్షణ రంగంపై అవసరానికి మించి బడ్జెట్‌లో ఖర్చు చేయడం, చైనా నుండి పెద్ద ఎత్తున అప్పులు తీసుకోవడంతో పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థ తీవ్రసంక్షోభం లోకి నెట్టివేయబడింది అనేచెప్పాలి.ఇప్పటికైనా పాకిస్థాన్ పాల కులు భారత్‌పై తమ గుడ్డి వ్యతిరేకతను పక్కనపెట్టి భారత్‌తో వ్యాపార రక్షణశాంతి ఆర్థికపరమైన దౌత్యసంబంధాలను మెరుగు పరుచుకుంటే పాకిస్థాన్‌కి అంతర్జాతీయంగా కలిసివచ్చే అంశమే. ఉగ్రవాద కార్యకలాపాలకు స్వస్తి చెప్పి ప్రపంచ ఆర్థికవ్యవస్థతో స్నేహ సంబంధాలు మెరుగుపరచకపోతే పాకిస్థాన్ మరింత తీవ్రమైన ఆర్థిక సంక్షో భంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. పాకిస్థాన్ ప్రస్తుతం సంక్షోభంనుండి బయటపడటానికి 30బిలియన్‌డాలర్లు

# బయ్యారం ఉక్కు-విభజన చట్టం ఇచ్చిన హామీ

గౌని ఐలయ్య

రాష్ట్రమంత్రి, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ 12.1.2023న జిందాల్ యండి సజ్జన్ జిందాల్‌తో సమావేశమై బయ్యారంలో ఉక్కు పరిశ్రమను పెట్టమని ఆ సంస్థ ను ఆహ్వానించి, కావలసిన అన్నిరకాల సహాయ సహకారాలందిస్తా మని హామీ ఇచ్చారు. కేంద్రంలోని బిజెపిప్రభుత్వం బయ్యారంలో ఉక్కుపరిశ్రమ పెట్టబోమని తెగేసి చెప్పిన తర్వాత కెటిఆర్ స్వయంగా జిందాల్ కేంద్ర కార్యాలయానికి వెళ్లి మరీ కేంద్రం ముందుకు రానందున మీరైనా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టండని కోరటంతో వారు తెలంగాణ ప్రభుత్వ పనితీరును తెగ పొగిడి సానుకూలంగా స్పందించారు. షెడ్యూల్డ్ ఏరియాలో గిరి జన చట్టాలను ఉల్లంఘించిన జిందాల్ కంపెనీ ఇక్కడ ఉక్కు పరిశ్రమ ఎలా పెడుతుంది? పెడితే ఆ పరిశ్రమ వల్ల ఈ ప్రాంత ప్రజలకు, ఆదివాసీలకు, గిరిజనులకు కలిగే లాభమేమిటి? స్పష్టం చేయాల్సిన బాధ్యత కెటిఆర్‌పైన, రాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. గతంలో బయ్యారం ఉక్కును రక్షణ ప్రైవేట్ స్టీల్స్‌కు కేటాయిస్తే ఈ ప్రాంతప్రజలు పెద్దఎత్తున పోరాటాలు చేశారు.ప్రైవేట్ పరిశ్రమ వలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, జాతి సంపదను దోచుకెళతారని తెలంగాణలో పెద్దఎత్తున ఉద్యమాలు పెల్లుబుకటం తో నాటి రోశయ్య ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని రద్దు చేసింది. ఆనాడు ఈ ఉద్యమంలో టిఆర్‌ఎస్ పార్టీ కూడా పాల్గొన్నది. ఇదే టిఆర్‌ఎస్ నేడు అధికారంలో ఉండి బయ్యారం ఉక్కును జిందాల్ కు కట్టబెట్టడానికి పూనుకొంటున్నది. జిందాల్ దేశంలోనే పెద్ద కార్పొరేట్ కంపెనీ. అలాంటి జిందాల్ ప్రైవేట్ కంపెనీ ఇక్కడ ఉక్కు పరిశ్రమ పెడితే ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమీఉండదు. ప్రైవేట్ కంపెనీలో గిరిజనులకు,స్థానికులకు ఉద్యోగాలు లభించవు. రిజర్వేషన్లు అమలుకావు. అసలు ప్రైవేట్ పరిశ్రమలు షెడ్యూల్డ్ ఏరియా అయిన బయ్యారంలో పెట్టడానికి రాజ్యాంగం అంగీకరిం చదు.జిందాల్‌కిస్తే పరిశ్రమ షెడ్యూల్ ఏరియా అయిన బయ్యారం పరిసరాల్లో ఉండదు. ఇక్కడి ఖనిజాన్ని వారు ఎక్కడోపెట్టే పరిశ్ర మకు తరలిస్తారు. దీనివలన ప్రజలకు వీసమెత్తు ప్రయోజనం ఉండదు. ఈ విషయాలన్నీ కెటిఆర్‌కు, బిఆర్‌ఎస్‌పార్టీకి తెలియక కాదు. తెలిసి ఉద్దేశ్యపూర్వకంగానే ప్రైవేట్ వాళ్లను ఆహ్వానిస్తు న్నారు. తెలంగాణ ప్రజలు రక్షణ, ఆమోద కంపెనీలను వద్దన్నది జిందాల్‌కు కట్టబెట్టడానికి ఎంతమాత్రం కాదు. అసలు బయ్యారం ఇనుప ఖనిజంలో నాణ్యత లేదని,అందుకే ఇక్కడ ఉక్కు పరిశ్రమ పెట్టడానికి ముందుకు రావటం లేదని, ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం చెబుతూవచ్చింది. ఈ కారణం వల్లనే బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధ్యం కావడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటిం చారు. ప్రభుత్వ పరిశ్రమకు పనికిరాని ఖనిజం జిందాల్‌కెలా పనికొస్తుంది? ఖనిజంలో నాణ్యత ఉండబట్టే లాభాలే ధ్యేయంగా



పనిచేసే కార్పొరేట్ కంపెనీ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టడా నికి ముందుకొస్తుందనేది వాస్తవం. బయ్యారంలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమను పెడతామని 2014 విభజన చట్టంలో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన బిజెపి ఎనిమిదేళ్లు సాగదీసి ఖని జంలో నాణ్యత లేనందున బయ్యారంలో ప్రభుత్వ ఉక్కు పరిశ్రమ పెట్టలేమని తేల్చిచెప్పింది. విశాఖ ఉక్కులాంటి ప్రభుత్వరంగ పరిశ్రమలను తెగనమ్ముతున్న బిజెపి కొత్తగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టడానికి సిద్ధంగా లేదని అందరికీ తెలిసిందే. కాని బిఆర్‌ఎస్ పార్టీని పెట్టి దేశవ్యాప్తంగా బిజెపికి ప్రత్యామ్నాయంగా నిలబడతామంటున్న కెసిఆర్ గారు విభజన హామీ అయిన బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం కేంద్రంతో పోరాడటానికి పూనుకోలేదు. కనీసం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లి ప్రధానితో మాట్లాడే ప్రయత్నం కూడా చేయలేదు. పైపై ప్రకటనలు, రాజకీయ దీక్షలుతప్ప బయ్యారం ఉక్కుపై కెసిఆర్ చిత్తశుద్ధితో వ్యవహరించలేదు. కేంద్రం ఉక్కు పరిశ్రమపెట్టలేమన్నదే తడవుగా ప్రైవేట్ జిందాల్ కంపెనీకి ఇవ్వచూపడం బిఆర్‌ఎస్ కార్పొరేట్ అనుకూల విధానాలకు నిదర్శనం. కెసిఆర్ ప్రభుత్వం గత ఎనిమి దేళ్లలో నాలుగులక్షల కోట్ల అప్పులు తెచ్చింది. లక్షాపదివేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్, 60వేల కోట్లతో మిషన్ భగీరథలాంటి ప్రజలు అడగని పథకాలను తెచ్చిన ప్రభుత్వం 30వేల కోట్లతో బయ్యారంలో ప్రభుత్వ ఉక్కుపరిశ్రమను పెట్టడం సాధ్యంకానిదేమీ కాదు. ప్రభుత్వ ఉక్కుపరిశ్రమ ఏర్పాటుకు కావలసిన అన్నివన రులూ ఇక్కడఉన్నాయి.విశాఖ స్టీల్స్‌కంటే ఎక్కువ లాభాలుగడించే అవకాశాలు, అనుకూలతలున్నాయి. ప్రభుత్వ పరిశ్రమ అయితేనే బయ్యారంలో పెట్టడానికిగాని ఆదివాసీ, గిరిజన, స్థానికులకు, నిర్వాసితులకు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి వచ్చిన లాభాలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకో వడానికి అవకాశం ఉంటుంది.2015లోనే సెయిల్ ముందుకురాక పోతే జిందాల్‌కిస్తామని కెసిఆర్ చెప్పిన మాటను ఇప్పుడు కెటిఆర్ అమలు చేయనున్నారు. దీనిని తెలంగాణ ప్రజలు ఆమోదించరు. జిందాల్‌కివ్వటం వలన పార్టీకి లాభం ఉండవచ్చు కాని ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇది దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే నిర్ణయం తప్ప వేరుకాదు. బయ్యారం ఉక్కు ఎవరి భిక్షకాదు.సుదీర్ఘపోరాటాలతో విభజన చట్టంలోని 13వక్లాజు ద్వారా సాధించుకొన్న హక్కు.దానిని ప్రభుత్వాలు అమలు చేయక పోతే అందుకోసం పోరాడాలి. నిన్నటిదాకా రాష్ట్ర ప్రభుత్వమే వన రులు సమకూర్చటం లేదని కేంద్రం, కేంద్రమే ముందుకు రావడం లేదని రాష్ట్రం దొంగాట ఆడి ఇప్పుడు ఇద్దరూ ప్రజలనోట్లో మట్టి కొట్టి బయ్యారం ఉక్కును కార్పొరేట్‌కు కట్టబెట్ట చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి స్వతహాగా బయ్యారంలో ఉక్కుపరిశ్రమ పెట్టే పరిస్థితి లేకపోతే వదిలేయండి. భవిష్యత్తులోనైనా ప్రజల ప్రభుత్వ పరిశ్రమకోసం పోరాడి సాధించుకోవడానికి అవకాశం మిగిలి ఉం టుంది.అంతేతప్ప మీ స్వప్రయోజనాల కోసం ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా నిర్ణయం తీసుకకండి. ●

(రచయిత: కన్వీనర్ బయ్యారం ఉక్కుపరిశ్రమ సాధన కమిటీ)

# రాహుల్‌తో కాశ్మీరీ పండిట్ల భేటీ

## వారి టౌన్‌షిప్‌ను సందర్శిస్తానని రాహుల్ హామీ

**జమ్ము, జనవరి 23:** జమ్ములో భారత్ జోడో యాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కాశ్మీరీ పండిట్ల బృందం కలిసింది. సాంబా జిల్లాలో యాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా పండిట్ల ప్రతినిధుల బృందం రాహుల్‌తో భేటీ అయింది. రాహుల్‌తో సమావేశమైన వారిలో కాశ్మీర్ నుంచి వలస వెళ్లిన పండిట్లున్నారు. తమ సమస్యల గురించి వారు రాహుల్‌కు వివరించారు. తమను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు దాడులు జరుపుతున్న అంశం, బాధితులకు పరిహారంతోపాటు పలు సమస్యల్ని వారు రాహుల్ దృష్టికి తెచ్చారు. రాహుల్‌ను కలిసిన బృందంలో ఒకరైన సామాజిక కార్యకర్త అమిత్ కౌల్ మాట్లాడుతూ తాము రాహుల్‌ను జగ్తీ టౌన్‌షిప్ సందర్శించాలని కోరామన్నారు. కాశ్మీర్‌నుంచి వలస వెళ్లిన పండిట్ కుటుంబాల కోసం ఆ టౌన్‌షిప్‌ను జమ్ము, శ్రీనగర్ జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేశారు. కాశ్మీర్ వెళ్లే క్రమంలో టౌన్‌షిప్‌ను సందర్శిస్తానని రాహుల్ తెలిపారని ఆయన వెల్లడించారు.

యుపిఎ ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి ప్యాకేజీ కింద ఉద్యోగాలు పొందిన తాము గత ఆరు నెలలుగా నిరసన తెలుపుతున్నామని రాహుల్‌కు వివరించామని కౌల్ తెలిపారు. సమ్మె కారణంతో తమ వేతనాలను నిలిపివేశారని ఆయన పేర్కొన్నారు. యుపిఎ హయాం లో 2008లో 4000మంది పండిట్లకు వివిధ శాఖల్లో ఉద్యోగాలు కల్పించారు. గతేడాది హింసాత్మక ఘటనల అనంతరం కాశ్మీర్‌లోయలో పని చేస్తున్న వారిలో చాలా మంది ఉద్యోగాలు వదిలేసి వేరోచోట తలదాచు కుంటున్నారు. బుద్గాంజిల్లాలోని ఓ కార్యాలయంలో పని చేస్తున్న రాహుల్‌భట్ అనే పండిట్‌ను ఉగ్రవాదులు గతేడాది మే 12న కాల్చిచంపారు. ఆ తర్వాత మరికొన్ని హింసాత్మక ఘటనలు జరిగాయి. దాంతో, లోయలో పనిచేస్తున్న పండిట్లు తమను వేరేచోటికి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యల గురించి పార్లమెంట్‌లోనూ, బయటా ప్రస్తావిస్తానని రాహుల్ హామీ ఇచ్చారని కౌల్ తెలిపారు. తమ సమస్యల గురించి రాహుల్ ఎంతో ఓపికతో విన్నారని రాహుల్‌ను కలిసిన ప్రతినిధుల్లో మరొకరైన జితేంద్ర కచ్రూ తెలిపారు. తమ సామాజికవర్గం సమ స్యల్ని రాహుల్ దృష్టికి తెచ్చినపుడు హృదయపూర్వకంగా స్పందించారని జితేంద్ర తెలిపారు. బిజెపిపై జితేంద్ర విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ తమ సమ స్యల గురించి ఆలోచించకుండా మత విద్వేషాన్ని




వ్యాప్తి చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆయన విమర్శించారు. కాశ్మీర్‌లో మిలిటెంట్ చర్యలు ప్రారంభం కావడానికి ముందు హిందూ, ముస్లింలం ఎంతో సఖ్య తగా జీవించామని ఆయన గుర్తు చేశారు. తమ సం స్కృతి, వస్త్రధారణ, ఇంటి పేర్లు ఒకే విధంగా ఉం టాయని ఆయన తెలిపారు.

## నేతాజీకి నివాళులు అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని



**న్యూఢిల్లీ, జనవరి 23:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. నేతాజీ జయంతిని పురస్కరించుకొని ఇద్దరు నేతలు ట్విట్టర్ వేదికగా నివాళులర్పించారు. 'పరాక్రమ్ దివస్ సందర్భంగా భరతమాత ముద్దుబిడ్డ నేతాజీకి నివాళులు. ఆయన ధైర్యసాహసాలు, వీర పరాక్రమం, దేశభక్తి ఆదర్శనీయం. నేతాజీ నాయకత్వంలో లక్షలాదిమంది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనేందుకు ముందుకు వచ్చారు. ఆయనకు భారతీయులంతా ఎప్పటికీ రుణపడి ఉంటారు అని ద్రౌపది ముర్ము ట్వీట్ చేశారు. పరాక్రమ్ దివస్ సందర్భంగా నేతాజీకినివాళులు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన భాగస్వామ్యాన్ని స్మరించుకుందాం. బ్రిటిష్ పాలకులపై నేతాజీ వీరోచిత పోరాటం మరువలేనిది. ఆయన కలలుకన్న భారతాన్ని సాకారం చేసేందుకు కృషి చేస్తున్నా అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. జనవరి 23, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని కేంద్రం పరాక్రమ్ దివస్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే.



## నౌకాదళంలోకి ఐఎన్‌ఎస్ వగీర్!

**న్యూఢిల్లీ, జనవరి 23:** భారత నౌకాదళంలోకి మరో జలాంతర్గామి చేరింది. ఐఎన్‌ఎస్ వగీర్‌ను నౌకాదళానికి అప్పగించే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్ పాల్గొన్నారు. ఈ సబ్ మెరైన్‌తో భారతనౌకాదళ సామర్థ్యాలు మెరుగుపడతాయి. దేశ ప్రయోజనాలను ఇది శత్రువులనుంచి కాపాడుతుంది. అంతేకాకుండా సంక్షోభ సమయంలో కీలకమైన నిర్ణయాత్మకమైన ఇంటెలిజెన్స్, నిఘా, పర్యవేక్షణలను అందిస్తుంది' అని నౌకాదళం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రాజెక్టు 75 కింద నిర్మించిన ఐదో డీజిల్ ఎలక్ట్రిక్ సబ్‌మెరైన్ ఇది.' వగీర్' అంటే షార్క్ చేప. నిశ్శబ్దంగా, భయం లేకుండా పనిచేయడం దీని ప్రధాన సామర్థ్యం. ఈ పేరును 1973-2001 వరకు వినియోగించిన ఓపాత సబ్‌మెరైన్ నుంచి తీసుకొన్నారు. ఈ కొత్త సబ్ మెరైన్‌ను మాజీగావ్ డాక్ షిప్ బిల్డర్స్ నిర్మించింది. దీని కోసం ఫ్రాన్స్ నుంచి సాంకేతికత భారత్‌కు బదలీఅయింది. ఈ సబ్‌మెరైన్‌లో ప్రపంచంలోనే అత్యుత్తమ సోనార్లను అమర్చారు. అంతేకాకుండా దీనిపై వైర్ గైడెడ్ టార్పిడోలు కూడాఉన్నాయి. ఈ జలాంతర్గామి నుంచి సబ్ సర్ఫేస్ టూ సర్ఫేస్ క్షిపణులను ప్రయోగించవచ్చు. దీంతో ప్రత్యర్థి నౌకాదళంపై వేగంగా దాడి చేసే సామర్థ్యం లభిస్తుంది. స్పెషల్ ఆపరేషన్ల కోసం శత్రు స్థావరాల్లోకి మెరైన్ కమాండోలను పంపించే సామర్థ్యం ఈ జలాంతర్గామికి ఉంది. సముద్రం మధ్యలో, తీరాలకు అత్యంత సమీపంలో కడూఆ ఐఎన్‌ఎస్ వగీర్‌ను మోహరించవచ్చు. దేశీయంగా నిర్మించిన అత్యాధునిక సబ్‌మెరైన్లలో ఇదొకటి. దీనిని 2020 నవంబర్‌లోనే ఆవిష్కరించగా, నాటి నుంచి ఫిబ్రవరి 2022 వరకు సముద్రంలో ఆయుధాలు, సోనార్లు సహా వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు.

# హిజాబ్ నిషేధం కేసు అత్యవసర విచారణకు సుప్రీం ఓకే



**బెంగళూరు, జనవరి 23:** కర్ణాటకలో హిజాబ్ నిషేధం వివాదంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును అత్యవసరంగా విచారించాలని నిర్ణయించింది. ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానం సోమవారం దీన్ని అత్యవసర విచారణ జాబితాలో చేర్చింది. అలాగే ఈ కేసు త్రిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. కర్ణాటక హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది మీనాక్షి అరోరా, పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని అత్యవసరంగా విచారించాలని కోరారు. కర్ణాటకలోని ప్రభుత్వ కళాశాలల్లో హిజాబ్ కారణంగా చాలా మంది బాలికలు తరగతులకు హాజరు కావడం లేదన్నారు. ప్రాక్టికల్ పరీక్షల కోసం ప్రైవేట్ కాలేజీలకు షిఫ్ట్ అయ్యారని తెలిపారు. తలకు స్కార్ఫ్ ధరించడంపై ఆంక్షలు విధించిన కారణంగా ఒక సంవత్సరం నష్టపోయిన బాలికల ఉదంతాన్ని మీనాక్షి ప్రస్తావించారు. ఫిబ్రవరి 6న ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని ఆమె తెలిపారు.' చాలా మంది అమ్మాయిలు చదువు మానేయాల్సి వచ్చింది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 16న ప్రారంభమవుతున్నాయి. ఇంకో విద్యా సంవత్సరం నష్టపోకుండా ఈ విషయంపై అత్యవసరంగా ఆదేశాలు కావాలి అని మీనాక్షి వాదించారు. వాద నలు విన్న సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ కోర్టు దీనిని పరిశీలించి, అత్య వసర విచారణ జాబితాలో చేరుస్తుందన్నారు. ఈ కేసుకు ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్‌ను ఏర్పాటు చేస్తామని సిజెఐ అన్నారు.

## అమెరికాలో కాల్పులు జరిపిన వృద్ధుడు ఆత్మహత్య

### భార్యతో విడాకుల వల్ల మానసిక ఆందోళనతో ఘాతుకం



**లాస్ ఏంజెల్స్, జనవరి 23:** అమెరికాలోని మాంటెరీ పార్క్‌లోని బాల్‌రూమ్ డ్యాన్స్ స్టూడియోలో మారణహోమానికి కారణమని భావిస్తున్న వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. షాట్‌గన్‌తో తనకు తానే కాల్చుకున్నట్లుగా అతడి శరీరంపై గాయం ఉందని పోలీసులు తెలిపారు. అనుమానితుడు చైనా నుంచి వలస వచ్చిన హు కాన్ ట్రాన్(72)గా గుర్తించారు. ట్రాన్ కాల్పులకు పాల్పడిన తర్వాత కొందరు వ్యక్తులు అతడి ఆయుధాన్ని లాక్కున్నట్లు సమాచారం. అతడు గతంలో ట్రక్కు డ్రైవర్‌గా పని చేశాడు. కాల్పులు జరిపిన డ్యాన్స్ స్టూడియోకు తరచూ వచ్చేవాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అక్కడ అతడి మాజీ భార్యతో కలిసి కాలక్షేపం చేసేవాడని వారు తెలిపారు. అతడు 2006లో భార్య నుంచి విడాకులు పొందాడు. ఘటనా స్థలానికి సమీపంలోని సాన్ గ్యాబ్రియెల్‌లో అతడు నివాసం ఉండేవాడు. స్టూడియోలోని వ్యక్తులతో అతడికి పడేది కాదని స్థానికులు తెలిపారు. అతడికి కోపం ఎక్కువని కూడా వారు పేర్కొన్నారు. ఘటన జరిగిన రోజు మాజీ భార్యను వెతుక్కుంటూ అతడు డ్యాన్స్ స్టూడియోకు వచ్చాడని స్థానిక మీడియా పేర్కొంది. అక్కడ ఆమెను చూడగానే విచ్చలవిడిగా కాల్పులు జరిపినట్లు చెబుతున్నారు. లాస్‌ఏంజెల్స్‌లోని బాల్‌రూం డ్యాన్స్ క్లబ్ వద్ద శనివారం రాత్రి జరిగిన కాల్పుల ఘటనలో 10మంది చనిపోయిన విషయం తెలిసిందే. మెషీన్ గన్‌తో కాల్పులకు పాల్పడ్డది ట్రాన్ అనే వృద్ధుడిగా స్థానిక పోలీసులు గుర్తించారు. భార్యతో విడాకుల అనంతరం మానసికంగా ఆందోళనలో ఉన్న ఆ వృద్ధుడు విచక్షణ కోల్పోవడం వల్లే కాల్పులకు పాల్పడ్డట్టు భావిస్తున్నారు.

# చూస్తుండగానే బోల్తాపడిన క్రేన్: ముగ్గురు మృతి

**తిరువనంతపురం, జనవరి 23:** తమిళనాడులో ఘోరం జరిగింది. అరక్కోణం సమీపంలో నిర్వహించిన ఓ ఆలయ ఉత్సవాల్లో భక్తులపై క్రేన్ బోల్తా పడడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతూ ఒకరు చనిపోయారు. మరో 9 మందికి గాయాలయ్యాయి. చెన్నై సమీపంలోని నెమిలిలోని కిల్వీధి గ్రామంలో ద్రౌపతి అమ్మన్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ వేడుకలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు వచ్చారు. మైలేరు ఉత్సవాల్లో భాగంగా స్థానిక గ్రామానికి చెందిన వారు క్రేన్‌పై దేవతా విగ్రహాలను ఊరేగించారు. భక్తులు అందిస్తున్న పూలమాలలను అమ్మవారికి అలంకరించేందుకు 25 అడుగుల ఎత్తైన క్రేన్‌పై ముగ్గురు వ్యక్తులు నిలబడి ఊరేగింపు కొనసాగించారు. అయితే క్రేన్‌పై బరువు ఎక్కువవడంతో క్రేన్ ఒక్కసారిగా బోల్తాపడింది. దీంతో క్రేన్‌పైనున్న ముగ్గురు వ్యక్తులు కిందపడి అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. అయితే ఉత్సవాలను చాలా మంది తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. ఇలా క్రేన్ బోల్తా పడుతున్నప్పుడు కూడా విడియో తీశారు. ఈ విడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 93, మృతి ఒక్కరు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,82,015

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 93 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,015కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,346 మంది కోలుకోగా 1934మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,735కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,061కి చేరగా,79,88,517 మంది వరకు కోలుకున్నారు.1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,29,451కి చేరింది. అందులో 67,56,656 మంది కోలుకున్నారు.71,572మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,691 చేరింది.అందులో 40,32,231 మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,602కి చేరింది.అందులో 35,56,517 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## ఓ వృద్ధ టీచర్‌ను రోడ్డుపై లాఠీలతో కొట్టిన మహిళా కానిస్టేబుళ్లు

**పాట్నా, జనవరి 23:** బీహార్‌లోని కైమూర్‌లో అమానవీయ ఘటన జరిగింది. ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు 65 ఏళ్ల వృద్ధుడైన ఓ టీచర్‌ని విచక్షణారహితంగా కొట్టారు.నావల్ కిషోర్ పాండే అనే వృద్ధ టీచర్ డిపిఎస్ పాఠశాలలో ఇంగ్లీష్ బోధిస్తున్నారు.పాఠశాలనుంచి సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా ఈఘటన జరిగింది. ఆయన వెళ్లే మార్గంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. అది పట్టించు కోకుండా పాండే రోడ్డుదాటేందుకు యత్నించారు. ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు ఆయన్ని ఆపేందుకు యత్నించారు.వారిని అతడు పట్టించుకోకుండా ముందుకు వెళ్లేందుకు యత్నించారు. దాంతో, ఆగ్రహానికి గురైన కానిస్టేబుళ్లు ఆయన్ని రోడ్డుమీదే ఆపి లాఠీలతో కొట్టారు. అది గమనించిన ఓవ్యక్తి ఆ ఘటనను వీడియో తీసి, సోషల్ మీడియాలో పోస్టుచేశారు. దాంతో, అది వైరల్ అయింది. ఆ వీడియో చూసిన పోలీస్ అధికారులు ఆ ఇద్దరు కానిస్టేబుళ్లను 3 నెలలపాటు విధుల నుంచి తప్పించారు.

# దక్షిణాదికి త్వరలో మరో 3 వందే భారత్ రైళ్లు

**న్యూఢిల్లీ, జనవరి 23:** దక్షిణాదికి త్వరలో మరో మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాబోతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పటికే రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుపుతోన్న భారతీయ రైల్వే మరో మూడు సెమీ హైస్పీడ్ రైళ్లను పట్టాలెక్కిం చేందుకు ప్రణాళికలు రచిస్తు న్నట్లు అధికారిక వర్గాల పేర్కొం టున్నాయి. ఈ కొత్త రైళ్లు కాచి గూడ నుంచి బెంగళూరు. సికిం ద్రాబాద్ నుంచి



తిరుపతి. సికింద్రాబాద్ నుంచి పుణె నగరాల మధ్య సర్వీసులందించనున్నట్లు సమాచారం. దక్షిణ భారతదేశంలో తొలి వందే భారత్ రైలును చెన్నై, బెంగళూరు, మైసూరు మధ్య గతేడాది నవంబర్‌లో ప్రారంభించగా ఇటీవల సంక్రాంతి కానుకగా తెలుగు రాష్ట్రాల మధ్య మరో రైలు సర్వీస్‌ను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన విషయం తెలిసిందే. సికింద్రాబాద్, విశాఖప ట్నం మధ్యసర్వీసులు ప్రారం భమైనప్పట్నుంచి ఈ రైలు 100శాతం ఆక్యుపెన్సీతో నడుస్తోం దని అధికారులు చెబుతున్నారు. మరోవైపు కర్ణాటక, తెలంగాణలో ఈ యేడాది అసెంబ్లీ ఎన్నికలు ఉండటం, వచ్చే ఏడాదిలో ఎపి అసెం బ్లీ ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలు జరగ నుండటంతో కేంద్రప్రభుత్వం ఆయారాష్ట్రాలపై ప్రత్యేకంగాదృష్టి సారిస్తోంది. దక్షిణాదిపై పట్టుసాధించేందుకు బిజెపిశ్రేణులు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## కేరళలో ఘోర ప్రమాదం ఐదుగురు ఇస్రో ఉద్యోగుల మృతి



**తిరువనంతపురం, జనవరి 23:** కేరళలోని అలప్పుజ జిల్లాలో సోమవారం తెల్ల వారుజామున ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వెళుతున్న కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే చనిపోగా ఆసుపత్రికి తరలిస్తుండగా మరొకరు చని పోయారు. మృతులంతా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఉద్యోగులని పోలీ సులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను, క్లీనర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు వివరించారు. సోమవారం తెల్లవారు జామున బియ్యం బస్తాల లోడ్‌తో ఆంధ్రప్రదేశ్ నుంచి అలప్పుజ వెళుతున్న లారీ ఈ ప్రమాదానికి కారణమైందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో చనిపోయిన అయిదుగురూ తిరువనంతపురంలోని ఇస్రో క్యాంటిన్ ఉద్యోగులని వివరించారు. అలప్పుజ నుంచి తిరువనంతపురం వెళుతుండగా వాళ్లు ప్రయాణిస్తున్న కారును లారీ ఢీకొట్టిందని వివరించారు. కాగా మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం అలప్పుజ మెడికల్ హాస్పిటల్‌కు తరలించామని, ప్రమాదంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతామని పోలీసులు వివరించారు.

## చీకటిలో పాకిస్థాన్

### నేషనల్ గ్రిడ్‌లో భారీ వైఫల్యం



**ఇస్లామాబాద్, జనవరి 23:** తీవ్ర ఆర్థిక ఇక్కట్లు ఎదుర్కొంటోన్న పాకిస్థాన్‌కు సోమవారం ఉదయం మరో ఇబ్బంది ఎదురైంది. నేషనల్ గ్రిడ్‌లో భారీ వైఫల్యం చోటు చేసుకోవడంతో పాకిస్థాన్ ప్రజలు కరెంటు కోతలు చవిచూశారు. ఈ మేరకు అక్కడి ఎనర్జీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.' ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం, ఉదయం 7.34 గంటల సమయంలో నేషనల్ గ్రిడ్‌లో వైఫల్యం ఎదురైంది. వోల్టేజ్‌లో హెచ్చుతగ్గులు ఈ పరిస్థితికి దారితీసింది. ఇదేమీ పెద్ద సంక్షోభం కాదు. వెంటనే పునరుద్ధరణ చర్యలు ప్రారంభమయ్యాయి. కొన్ని గ్రిడ్స్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి' అని తన ప్రకటనలో పేర్కొంది. ప్రధాన నగరాలైన కరాచీ, ఇస్లామాబాద్, లాహోర్, పెషావర్‌లో ఈ ప్రభావం ఎక్కువగా కనిపించింది. 2021లో కూడా పాకిస్థాన్ ఈ తరహా గ్రిడ్ వైఫల్యాన్ని ఎదుర్కొంది. ఒకరోజు తర్వాత సాధారణ పరిస్థితికి చేరుకుంది. తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటోన్న పాక్, దేశవ్యాప్తంగా చాలా గంటల పాటు కరెంటు కోతలు విధిస్తోంది. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం తగ్గించేందుకు ఇప్పటికే ప్రభుత్వం పలు చర్యలకు ఉపక్రమించింది. ముఖ్యంగా ప్రభుత్వ అధికారుల పనివేళలను కుదించడంతో పాటు మాల్స్, ఫ్యాక్టరీలు కూడా తొందరగా మూసివేయాలని ఆదేశించింది. రాత్రివేళల్లో వేడుకలపైనా నిషేధం విధించింది. ప్రస్తుతం పాక్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయింది. అక్కడ మూడు వారాల దిగుమతులకు సరిపడా విదేశ మారక ద్రవ్యం మాత్రం మిగిలి ఉంది. కరోనా, ప్రకృతి విపత్తులు ఆ దేశాన్ని కుంగదీశాయి. దాంతో అక్కడ గోధుమ పిండి కోసం తొక్కిసలాట లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

# రాజీనామా చేయాలనుకుంటున్నా.. మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ

**ముంబయి, జనవరి 23:** మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ గవర్నర్ పదవి నుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు ఇటీవల ప్రధాని మోడీకి చెప్పానని వెల్లడించారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఈ విషయాన్ని ఆయన పేర్కొన్నారు. దీంతో, 80 యేళ్ల కోశ్యారీ తన పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.' ఇటీవల మోడీ ముంబయి పర్యటనకు వచ్చిన సమయంలో ఆయనతో ఓ విషయాన్ని పంచుకున్నా. అన్ని రాజకీయ బాధ్యతల నుంచి వైదొలగాలని అనుకుంటున్నట్లు చెప్పాను. నా శేష జీవితాన్ని పుస్తకాలు చదవడం, రాయడం, ఇతర వ్యాపకాలతో గడపాలనుకుంటున్నా. ప్రధాని మోడీ నాపై ఎప్పుడూ అభిమానం చూపిస్తారు. ఈ విషయంలోనూ అలాగే స్పందిస్తారని ఆశిస్తున్నా అని కోశ్యారీ వెల్లడించారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కోశ్యారీ అనేకసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. 2019లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్‌తో ముఖ్యమంత్రిగా తెల్లవారుజామునే ప్రమాణస్వీకారం చేయించడం, మహా వికాస్ అఘాడీ కూటమి ప్రభుత్వం నామినేట్ చేసిన 12మంది ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను తిరస్కరించడంలాంటి ఘటనలతో ఆయన వార్తల్లో నిలిచారు. ఇటీవల మరాఠా



యోధుడు ఛత్రపతి శివాజీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ఆ రాష్ట్ర నేతల నుంచి తీవ్ర విమర్శలనెదుర్కొన్నారు. శివాజీని పాతతరం నాయకుడంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆయణ్ని వెంటనే రీకాల్ చేయాలని మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే, ఎన్‌సిపి, కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.


## నేటి నుంచి ఉత్తరభారతంలో భారీ వర్ష సూచన..



**న్యూఢిల్లీ, జనవరి 23:** జనవరి 24 నుంచి ఢిల్లీతోపాటు ఉత్తర భారతంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. పర్వతాల్లో మంచు కురిసే అవకాశం ఉందని, పశ్చిమ హిమాలయాల్లో చలిగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వాతావరణం మేఘావృతమై తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండి శాస్త్రవేత్త సోమాసేన్ రాయ్ తెలిపారు. గత రెండు వారాలుగా కొనసాగుతున్న చలి కొంతమేర తగ్గుముఖం పట్టింది. కానీ ఉత్తరాది నుంచి వీస్తున్న గాలుల కారణంగా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో చలితీవ్రత కొనసాగుతోంది. నాసిక్, జల్గావ్, విదర్భలోని కొన్ని జిల్లాల్లో రానున్న రెండు రోజుల పాటు చలి వాతావరణం ఉండే అవకాశం ఉంది. కానీ వాతావరణ శాఖ ఇచ్చిన సూచన ప్రకారం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 2 మధ్య మరఠ్వాడా, విదర్భ, పరిసర ప్రాంతాల్లో తేలికపాటి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే 25వ తేదీ నుంచి మేఘావృతమైన వాతా వరణం కొనసాగే అవకాశం ఉంది. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. ఢిల్లీ సహా ఉత్తర భారతదేశం మొత్తం రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అందువల్ల జనవరి 23 నుంచి మళ్లీ చలి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశంఉంది. వచ్చేవారంనుంచి ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాం తాల్లో వర్షాలు, కొండప్రాంతాల్లో మంచు కురు స్తుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

# బ్యాంకు దోచి, ప్లాస్టిక్ సర్జరీ చేసుకుని పరార్

**బీజింగ్, జనవరి 23:** ప్లాస్టిక్ సర్జరీ చేసుకుని, బ్యాంకులో తాను చేసిన దొంగతనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసింది చైనాకు చెందిన మహిళ. తన నేరాన్ని దాచి, కొత్త జీవితాన్ని ప్రారంభించిన ఆమె చివరకు 25 ఏళ్లకు పోలీసులకు చిక్కింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం చైనాకు చెందిన ఆ మహిళ పేరు చెన్ వైల్. 1997లో ఆమె యెకింగ్‌లోని చైనా కన్‌స్ట్రక్షన్ బ్యాంకులో క్లర్క్‌గా విధులు నిర్వర్తించేది. ఆ సమయంలో ఒకరోజు బ్యాంకింగ్‌వ్యవస్థలోని ఒక లోపాన్ని గుర్తించింది. నగదును ఉపసంహరించుకునే ముందు డబ్బు మొత్తాన్ని ఎడిట్ చేసుకునే అవకాశం ఉందని గ్రహించింది. దానిని తనకు అనుకూలంగా మార్చుకోవాలని యోచన చేసింది. అందుకు తగ్గట్లే తన ఖాతాలో మొత్తం డబ్బును ఎడిట్ చేసి తనకు కావాల్సినంత జతచేసి, దానిని ఉపసంహరించుకోవాలనుకుంది. అందుకు తగ్గట్లే తన ప్రణాళికను అమలుచేసింది. ఆ డబ్బును డ్రా చేసిన వెంటనే ఆసుపత్రికివెళ్లి ప్లాస్టిక్ సర్జరీతో తన రూపురేఖలను మార్చుకుంది. ఆ తర్వాత తన పుట్టింటికి వెళ్లి, వారి కోసం కొంత డబ్బును అక్కడ దాచింది. వారు దానిని డ్రాచేసుకునే విధంగా ఖాతా పుస్తకాలను అక్కడ పెట్టింది.




తర్వాత ఆమె ద్వారా ఈ విషయం తెలు సుకు న్న కుటుంబ సభ్యులు ఇది సరికాదని వారించారు. వారు ఆ సొమ్ము ను బ్యాంకుకు తిరిగి ఇచ్చేశారు కూడా. ఆమె మాత్రం వారి మాట వినకుండా వేరే ప్రావిన్స్‌కు వెళ్లిపోయింది. అక్కడ పేరు మార్చుకుని, వేరే పెళ్లి చేసు

## 25 యేళ్లకు పోలీసులకు చిక్కిన మహిళ

కుంది. ఒక కుమార్తెకు జన్మనిచ్చింది. వ్యాపార వేత్తగానూ ఎదిగింది. అయితే ఆ దొంగతనానికి పాల్ప డక ముందు ఆమెకు వివాహం కావడం గమనార్హం. ఆమెను గుర్తించేందుకు పోలీసులు విశ్వప్రయత్నం చేశారు. 1997 నుంచి వారు దర్యాప్తు కొనసాగిస్తూనే ఉన్నారు. చివరకు ఇటీవల ఆమె పోలీసులకు చిక్కింది. అప్పటివరకు రెండో భర్త, కుమార్తెకు ఆమె గతం తెలియదని తెలుస్తోంది. ప్రస్తుతం అవినీతి, విడాకులు ఇవ్వకుండానే రెండో వివాహం, గుర్తింపు మార్చుకోవడం వంటి నేరాల కింద ఆమెపై కేసులు నమోదు చేశారు.

## గిరిజన విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు, తక్షణమే హెల్త్ అసిస్టెంట్లు నియమించాలి

### ఆదివాసి వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షులు బూడిదె చిట్టి బాబు -కొనసాగుతున్న 36వ రోజు రిలే నిరాహార దీక్షలు



**పాడేరు,జనవరి23,ప్రభాతవార్త**

పాడేరు ఐటీడీఏ గేట్ ముందు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష 36వ రోజుకు చేరుకుంది. ప్రజాసంఘాల వేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో కన్వీనర్ ప్రభుదాస్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు మరణాలు అరికట్టేందుకు, ఆశ్రమహాస్టల్లో తక్షణమే హెల్త్ అసిస్టెంట్ నియమించాలని, 260 మంది హెల్త్ అసిస్టెంట్లు తక్షణమే పునరుద్ధరించాలని వారికి నాలుగు నెలల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసి వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షులు బూడిదె చిట్టిబాబు మాట్లాడుతూ ప్రజాసంఘాల వేదిక నాయకులపై కొంతమంది ఉపాధ్యాయ సంఘం నేతలు అసత్య ఆరోపణలు చేయడం తగదని, చేతనైతే ప్రత్యక్ష ఉద్యమాల్లో పాల్గొవాలని లేకపోతే లేదు గాని తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, వరుసగా ఆరుగురు మంది విద్యార్థులు చనిపోతుంటే ఏ రోజు స్పందించని ఉద్యోగ సంఘ నాయకులు గిరిజన అమాయక ఉద్యోగుల పైన సస్పెన్షన్ చేస్తే నోరు మెదపని పెద్ద నాయకులు పీవోకు వత్తాసు పలుకుతూ మాట్లాడడం సరైనది కాదని, మీరు ఎవరు మెప్పు కోసం మాట్లాడుతున్నారో ఆదివాసి సమాజం గమనిస్తూనే ఉందని, ఇది మరిచిపోయి మీరు నోటికి వచ్చినట్లు మాట్లాడడం తగదని వారన్నారు. పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను తక్షణమే సరెండర్ చేయాలని కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష 36 రోజులకు చేరుతుందని, విద్యార్థుల వరస మరణాలు జరుగుతున్న, విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని గిరిజన ఆశ్రమ విద్యార్థులు మరణాలు అరికట్టేందుకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని, గిరిజనులు గిరిజన ఉద్యోగులు గిరిజన ప్రతినిధులపై అవహేళన చేస్తూ, గిరిజన ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్న, పెదబయలు తహశీల్దార్ ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించాలని, బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ పిఓ రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేసేంతవరకు ఉద్యమం ఆపేదిలేదని, ప్రభుత్వం స్పందించకపోతే, ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. సంగం నాయకులు అధ్యక్షులు వి మత్యలింగం, కాముడు రాజుబాబు, పి బుజ్జి సుందర్, ఎస్ కృష్ణవేణి జి.స్వప్న, సంఘాల వేదిక నాయకులు, చిన్నరావు, బత్తిరి నరేష్, కంబిడి లతకూమరి, స్వరూప, పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**పాడేరు, జనవరి23,ప్రభాతవార్త**



పాడేరు నియోజకవర్గం పాడేరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం, లోకేష్ ఈ నెల 27న చేపట్టనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని మోదకొండమ్మ ఆలయంలో, ప్రత్యేక పూజ నిర్వహించి కేక్ కటింగ్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాడేరు వైస్ ఎంపీపీ గంగపూజారి శివ కుమార్, మండల అధ్యక్షుడు కూడి రామునాయుడు, బుద్ధ జ్యోతి కిరణ్, రొబ్బి రాము, డిప్పల కుమారి, కొట్టగుళ్ళి రమేష్ నాయుడు, గబ్బడ సింహచలం, చీకటి మధు, బుక్క జగదీశ్, దూబేరు విశ్వనాధం, కిల్లు రాధ కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడేరు ఆర్ అండ్ బి, ఆర్టీసీ స్థలాలను గిరిజనులకు కేటాయించాలి



**పాడేరు,జనవరి23, ప్రభాతవార్త**

పాడేరు ఆర్ అండ్ బి ఆర్టీసీ స్థలానికి ఆనుకొని వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న గిరిజన నిరుద్యోగ చిన్న వ్యాపారస్తులకు ఆర్టీసీ స్థలంలో రెండు సెంట్లు స్థలం కేటాయించి గిరిజన నిరుద్యోగులకు ఐటీడీఏ అధికారులు షాపులు నిర్మాణం చేసి నిరుద్యోగ చిన్న చిరు వ్యాపారస్తులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని గిరిజన వర్తక సంఘం పాడేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, ప్రెసిడెంట్ జి.ప్రసాద్ రావు తెలిపారు. పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ కాంప్లెక్స్ ఆవరణంలో ఖాళీగా ఉన్న స్థలంలో వ్యాపార సముదాయం నిర్మించుటకు టెండర్లు అన్ని వర్గాల ప్రజలు పాల్గొవాలని ఇచ్చిన ప్రకటనను విరమించుకోవాలని, గిరిజన ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు ఆర్టీసీ టెండర్ లో ఎలా పిలిచారని వారు ప్రశ్నించారు. చాలామంది నిరుద్యోగ యువత ఏ ఉపాధి అవకాశాలు లేక ఖాళీగా ఉండిపోయారని అలాంటి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆర్టీసీ ఖాళీ స్థలాల్లో ఐటీడీఏ గిరిజన యువతకు అదేవిధంగా ఆర్ అండ్ బి స్థలంలో ఆనుకొని వ్యాపారం సాగిస్తున్న గిరిజనులకు రెండు సెంట్లు స్థలాలు కేటాయించి షాపులు నిర్మాణం చేసి యువతకు ఉపాధి కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. గిరిజన వర్తక సంగం పాడేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, ప్రెసిడెంట్ జి. ప్రసాద్‌రావు, ఉబ్బేటి మాణిక్యం, వై నాగేశ్వరరావు, పెనుమాల లింగమూర్తి సందడి గణేష్ వాసుదేవుడు, గబ్బడి మాలన్న, గిరిజన సమైక్య నాయకులు కూడా రాధాకృష్ణ ప్రభుదాస్ పాల్గొన్నారు.

## నిర్ణీత వ్యవధిలో స్పందన ఫిర్యాదులు పరిష్కరించాలి : ఆర్డీవో

**నర్సీపట్నం జనవరి 23 ప్రభాతవార్త**



నిర్ణీత వ్యవధిలో స్పందన ఫిర్యాదులు పరిష్కరించాలని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అధికారులను ఆదేశించారు. సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి వినతులు స్వీకరించారు. నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలో 12 మండలాల నుండి 25 వినతులు వచ్చాయి. ఇందులో అధికంగా భూసమస్యలపైనే ఫిర్యాదులు అందాయి. స్పందన వినతులు త్వరగా పరిష్కరించాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడు ఇంటి గోడ కూల్చివేత వ్యవహారంలో అధికారులపై ప్రైవేటు కేసులు

**నర్సీపట్నం జనవరి 23 ప్రభాతవార్త**



తమ ఇంటి గోడను ప్రభుత్వ అధికారులు అధ్యర్యంలో కూల్చడంపై తన కుమారుడు చింతకాయల రాజేష్ సోమవారం నర్సీపట్నం అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ కేసు వేసినట్టు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. 2022న సంవత్సరం జూన్ 19న నాయకులు చెప్పు చేతలలో ప్రభుత్వ అధికారులు ఇంటి గోడను కూల్చివేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రవర్తిస్తున్న తీరు సరైంది కాదన్నారు. భవిష్యత్తులో ఏ అధికారి కూడా ఇటువంటి చర్యలకు పాల్పడకూడదని ఉద్దేశంతోనే వారిపై కేసు వేయడం జరిగిందన్నారు. అప్పటి ఆర్డీవో గోవిందరావు, అప్పటి తహశీల్దార్ జయ, అప్పటి సీఐ ఏసీపీ మణికంఠ చందోల్, ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ కనకారావు, ఇరిగేషన్ ఇఇ మల్లికార్జునరావు, నీటిపారుదల శాఖ ఏఇ వెంకటరమణరావు, రూతుల భరతరావు, వీఆర్ఓ మినోల రాజేశ్వరి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బివిఎస్.హరిబాబు, విఆర్వో అల్లంపల్లి రమణ, వీఆర్వో రుపదాల చిన్న ముసలి, వీఆర్వో గవిశెట్టి లక్ష్మీనారాయణ, సర్వేయర్ లాలం అప్పారావు, లాలం గోవింద్ మొత్తం 14 మందిపై ప్రైవేటు కేసు వేయడం జరిగిందన్నారు. తాము ఏ తప్పు చేయలేదని, తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భద్రతా నియమాలు పాటించండి ప్రమాదాలు నివారించండి : జిల్లా రవాణాధికారి

**చింతపల్లి, జనవరి 23 ప్రభాతవార్త**



ఈ నెల 18వ తేదీ నుండి 24 వరకు నిర్వహిస్తున్న రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం డిగ్రీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డి.టి.ఓ. లీలాప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఎక్కడైనా ప్రమాదాలు సంభవించినప్పుడు మొదటి ఒక గంట చాలా ప్రభావం చూపుతుందని, ఆ సమయంలో అందించే సహాయం వల్ల మరణాలను నివారించ వచ్చని, అటు వంటి గోల్డెన్ అవర్లో సహాయం తప్పని సరిగా అందించాలని సూచించారు. ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారం ప్రమాదంలో సాయం అందించిన వ్యక్తిపై ఎటువంటి వేధింపులు, విచారణలు చేయటం జరగదని, అందువల్ల పోలీసుల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాలన్న భయం లేకుండా చేతనైన సహాయం అందించాలని సూచించారు. అంటే కాకుండా ప్రమాద బారిన పడిన వ్యక్తిని ఆస్పత్రికి రక్షకుడు ఇష్టపడి తన వివరాలు అందిస్తే అటువంటి రాక్షకుడికి ప్రభుత్వం ఐదు వేల రూపాయలు నగదు పారితోషికం కూడా అందిస్తుందని, ఒకవేళ ఒకరికంటే ఎక్కువ మంది రక్షణలో పాల్గొంటే ఆ మొత్తాన్ని సమ భాగాలుగా పంపిణీ చేస్తారని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 180 మంది పైగా ప్రమాదాల బారిన పడి మృత్యు వాత పడగా అందులో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులే మృతి చెందారని, ద్విచక్ర వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కే.వాసు మాటాడుతూ అర్హత ఉన్న విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్సులు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రమాద నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గుర్తు చేస్తూ సెల్ ఫోన్ డ్రైవింగ్, మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయరాదని ప్రమాదాలు నివారించ వచ్చని వివరించారు. అదేవిధంగా ఓవర్ రైడింగ్, స్పీడ్ డ్రైవింగ్, చేయరాదని, అత్యవసర వాహనాలైన అంబులెన్స్, పోలీస్, ఫైర్ మొదలగు వాహనాలకు దారి ఇవ్వాలని కోరారు. గోల్డెన్ అవర్ చేయాల్సిన ప్రక్రియను ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు నాడి పరీక్షను మెడ కింద రెండు వేళ్ళు పెట్టి చూడాలని, నాడి స్పందించకపోతే ప్రథమ చికిత్సగా సి.పి.ఆర్. చికిత్స అందించాలని ఈ లోగా అంబులెన్సుకు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పాత్రుడు, లెక్చరర్స్, డిగ్రీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా వెంకన్న పుష్కరిణి.. స్పందనలో గురుభవానీ ఫిర్యాదు



**నక్కపల్లి, జనవరి 23 ప్రభాతవార్త**

జిల్లాలో ప్రాచీన పుణ్య క్షేత్రమైన నక్కపల్లి మండలం ఉపమాక వేంకటేశ్వరస్వామి పుష్కరిణి అత్యంత అధ్వాన్నంగా, ప్రమాదకరంగా మారిందని, ఎన్నిసార్లు చెప్పినా టీటీడీ అధికారులు పట్టించుకోలేదని శ్రీదుర్గాభవానీ సేవా సొసైటీ సెక్రటరీ, గురుభవానీ దవరసింగి రాంబాబు ఆవేదన వెలిబుచ్చారు. ఈ మేరకు సోమవారం స్పందనలో ఎంపీడీవో డి. సీతారామరాజు, ఈవోఆర్డి వెంకట నారాయణలకు ఫిర్యాదు చేశారు. మరో 40 రోజుల్లో స్వామివారి వార్షిక కల్యాణోత్సవాలు జరుగుతాయని, భక్తులు ఈ పుష్కరిణిలో స్నానం కాదు కదా.. కనీసం జలాలను కూడా శిరస్సుపై చల్లుకునే వీలులేకుండా పోయిందన్నారు. చెరువంతా అనేక వ్యర్థాలు, నాచుతో పేరు కుపోయిందని, నీరు రంగుమారి దుర్వాసన వస్తోందని, ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే పుణ్యం మాట దేవుడెరుగు, అంటురోగాలు వ్యాపిస్తాయని ఫిర్యాదులో గురుభవానీ పేర్కొన్నారు. కార్తీకమాసంలో మొక్కుబడిగా రెండు రోజులు నాచు తొలగించి ఆ తరువాత చేతులు దులిపేసుకున్నారని చెప్పారు. భక్తులకు, ప్రజలకు ఇబ్బంది పడే స్వామివారి పుష్కరిణి పట్ల టీటీడీ చిన్న చూపుచూస్తోందని, అందుచేతనే ఎంతో పవిత్రమైన, చరిత్రగల పుష్కరిణి అధ్వాన్నంగా వుందని స్పందన ఫిర్యాదులో తెలిపారు.

## అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**యలమంచిలి, జనవరి 23 ప్రభాతవార్త**



యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంనందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు కేక్ కట్ చేసి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ యువనేత జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27 నుంచి తలపెడుతున్న యువగళం, పాదయాత్రను పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రజలంద రూ మద్దతు తెలుపుతున్నారని, ముఖ్యంగా యువత, రైతులు, మహిళలు వీరి యొక్క కష్టనష్టా లను తెలుసుకొని వారికి అండగా ఉండడానికి ఈ పాదయాత్రను చేస్తున్నారని రాబోయే రోజు ల్లో తెలుగుదేశం పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ప్రజల సమస్యలన్నీ తీరుస్తుందని హామీ ఇచ్చారు. ఈ జగన్ రెడ్డి చీకటి జీవో-1ను తెచ్చి లోకేష్ పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తుందని, ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి కుయుక్తులు వేసిన పాదయాత్ర ఆగేది లేదని, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంపై తెలుగుదేశం పార్టీ పూర్తి నమ్మకం ఉందని రాజ్యాంగం ద్వారా నడుస్తామని అన్నారు. జన్మదిన వేడుకల్లో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, జిల్లా పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, యలమంచిలి మున్సిపాలిటీ టిడిపి పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, అచ్చుతాపురం మండల పార్టీ అధ్యక్షులు జనపరెడ్డి నర్సింగరావు, రాంబిల్లి మండల్ పార్టీ అధ్యక్షులు వసంతవాడ దినబాబు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, దిబ్బపాలెం ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, క్లస్టర్ ఇన్చార్జిలు ఆడారి ఆదిమూర్తి, బొద్దపు రమణ, వై అప్పలనాయుడు, దిపాలెం మాజీ ఎంపీటీసీ లాలం రాజు, టౌన్ సెక్రటరీ ఆడారి రమణబాబు, రాంబిల్లి మండల మహిళా అధ్యక్షురాలు కొటారి దల్లమ్మ దేవి, బొద్దపు నాగేశ్వరరావు, నమ్మి రమణ,మల్ల చిన్నారావు, హరి, సుబ్బయ్యానాయుడు, గొర్లె బాబురావు, గుర్రాల రాము ఒమ్మి దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లమారమ్మ దేవత గ్రామ పండుగ



**యలమంచిలి, జనవరి 23 ప్రభాతవార్త**

యలమంచిలి మండలంలోని షేక్ కిల్లపాలెం గ్రామంలో నల్లమారమ్మ దేవత గ్రామ పండుగను సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నల్ల మారమ్మ తల్లి ఆశీస్సులు తీసుకునేందుకు వైఎస్ఆర్సిపి అనకాపల్లి నాయకులైన దాడి రత్నాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ పరిసర ప్రాంతాల్లో వివిధ సంస్కృతి కార్యక్రమాలు మరియు తీర్థమునకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అశేషంగా పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రూరల్ ఎస్సై సన్నీ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రీ శుభకృత్ నామ పంచాంగాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు

**యలమంచిలి, జనవరి 23 ప్రభాతవార్త**



శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ వేదపాఠశాల వారి ఆధ్వర్యంలో ప్రచురించిన శ్రీ శోభకృత్ నామ సంవత్సర గంటల పంచాంగాన్ని స్థానిక శాసన సభ్యులు ఉప్పలపాటి కన్నబాబు రాజు సోమవారం యలమంచిలిలో గల పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపిపి బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్‌చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపుగుప్తా, శ్రీ గాయత్రీ సేవా ట్రస్ట్ చైర్మన్ సీహెచ్.సోమేశ్వరరావు, ట్రస్ట్ కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణ మూర్తి, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొద్దపు యర్రయ్య దొర, నాయకులు, పి.త్రినాథ్, గోశాల చైర్మన్ ఆర్.పట్టాభిరామయ్య, ట్రస్టు సభ్యులు ఓలేటి సర్వేశ్వర్రావు, సాంబశివరావు పాల్గొన్నారు.

## ఎస్ఈబిలో వాహనాల వేలం పాట

**యలమంచిలి, జనవరి 23 ప్రభాతవార్త**

యలమంచిలి ఎస్ఈబిలో నాటు సారాయి, అక్రమ మద్యం కేసులలో పట్టుబడిన నాలుగు ద్విచక్ర వాహనాలను వేలంపాట వేసేందుకు ఏర్పాటు చేశారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో వారు 27న యలమంచిలి ఎస్ఈబి స్టేషన్ నందు వేలం వేయడానికి డిప్యూటీ కమి షనర్ నుండి అనుమతి లభించిందని, అనకాపల్లి వారి ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు తెలియ జేశారు. ఈ వేలంలో పాల్గొనేవారు రూ.3వేలు డిపాజిట్ కట్టవలసి ఉంటుందని తమ పేరును నమోదు చేసుకోవాలని యలమంచిలి స్టేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ జె.జనార్ధన్‌రావు తెలిపారు.

## 29న తక్షశిల ఐఏఎస్ అకాడమీ టాలెంట్ టెస్ట్

### అత్యుత్తమ విద్యార్థులకు అద్భుతమైన ఉపకారవేతనాలు



**మాధవధార, జనవరి 23 ప్రభాతవార్త**

భారత దేశంలోనే అత్యున్నత సర్వీసులైన ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్, అకాడమీ ఉద్యోగాలను సాధించాలనుకుంటున్న విద్యార్థులకు తక్షశిల ఐఎఎస్ అకాడమీ ఈ నెల 29న ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నట్టు సంస్థ నిర్వాహకులు జి.సాయిరాం పేర్కొన్నారు. ఈ పరీక్షను నగరంలోని సంపత్ వినాయక టెంపుల్ పక్కన, గోకిసన్స్ వెనుక ఉన్న తక్షశిల ఐఏఎస్ అకాడమీ క్యాంపస్‌లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తమ విద్యా సంస్థలో సివిల్స్‌తో పాటు ఐఐటీకి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఈ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యా ర్థులకు, ప్రథమ స్థానం పొందిన అభ్యర్థికి రూ.50వేలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి రూ.25వేలు, తృతీయ స్థానం సాధించిన అభ్యర్థికి రూ.15వేలు నగదు ప్రోత్సాహం ఇస్తామన్నారు. వీటితో పాటు ప్రతిభ చూపించిన విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్స్ ఇస్తామన్నారు. ఈఏడాది 10వ తరగతి చదువుతున్న, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ టెస్ట్ రాసేందుకు అర్హులుగా పేర్కొన్నారు. తమ అకాడమీలో ఇంటర్, డిగ్రీ కోర్సులతో పాటు సివిల్స్, ఐఐటీలకు ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నేడే తమపేర్లను రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు నిర్వాహకులను సంప్రదించాలని సాయిరాం కోరారు.

## అండర్-17 స్కేటింగ్ రోల్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు

## ఎంపికైన విద్యార్థులకు సంతోష్‌కుమార్ శిక్షణ



**మాధవధార, జనవరి 23 ప్రభాతవార్త**

అండర్ 17 స్కేటింగ్ రోల్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు తిరుపతిలో శని, ఆదివారాల్లో చిత్తూరుకి, విశాఖపట్నంకి మధ్య రన్నర్‌గా విశాఖపట్నం, మురళీనగర్ వైశాఖీ స్కేటింగ్ పార్క్ కోచ్ సంతోష్‌కుమార్ సమక్షంలో శిక్షణ తీసుకుంటున్నారు. కర్ణాటక రాష్ట్రంలో బెల్గంలో ఈనెల 31జరగబోయే నేషనల్స్‌కి విశాఖపట్నం నుండి సుధ్విక్ (అబ్బాయి) దీక్షిత (అమ్మాయి)సెలెక్ట్ అయ్యారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌కరణకు వ్యతిరేకంగా సిపిఐ రిలే నిరాహార దీక్ష



**చోడవరం, జనవరి 23 ప్రభాతవార్త**

చోడవరం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. భారత్ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఆరోజు పోరాటం చేసి 36 మంది బలిదానం కూడుకున్న 65 మంది ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ఐదుగురు ఎంపీలు రాజీనామాలతో పోరాటం చేసి సాధించుకున్నదని నేడు బిజెపి గవర్నమెంట్ ప్రైవేటు చేయడానికి కమ్యూనిస్టు పార్టీలు ఖండిస్తున్నాయని ఇప్పటికైనా ప్రధానమంత్రి తన ఆలోచన మార్చుకొని ప్లాంట్ ప్రైవేట్‌కరణను విరమించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌కరణను గూర్చి కేంద్రంతో పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. రాజాన దొరబాబు, ఎం.మన్మధరావు. జి గురుబాబు, వైఎన్ భద్రం, గోవాడ కనకమహాలక్ష్మి, బొబ్బిలి మనీ విస్సరుపు నాగూరు. కోన లక్ష్మణ్, జీ ఫణీంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ కార్మికులను ఆదుకోండి



### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

**మాధవధార, జనవరి 23 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫ్లెక్సీ కార్మికులను సహృదయంతో ఆదుకోవాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఫ్లెక్సీ రంగంపై నిషేదం విధించడం వలన లక్షలాది మంది కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. ఈ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న యజమానులు, ఉద్యోగులు, కార్మి కులకు ప్రభుత్వం ప్రత్యాయమ్నాయం చూపించాలని మూల వెంకట్రావు కోరారు. కోవిడ్ కార ణంగా వ్యాపారం లేక రెండున్నరేళ్ళు పాటు తీవ్ర సంక్షోభాన్ని ఫ్లెక్సీ కార్మికులు ఎదుర్కున్నారని అన్నారు. ఇప్పుడిప్పుడే కుదుటు పడుతున్న సమయంలో ఫ్లెక్సీ నిషేదం కార్మికులు ఉపాధిని దెబ్బతీస్తుందని అన్నారు. ఈ రంగంపై దాదాపు 7నుంచి 8లక్షల మంది ఆధారపడి బ్రతుకు సాగిస్తున్నారని అన్నారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీ నిషేధం అమలులోకి వస్తే ప్రస్తుత మిషన్లు ఎందుకూ పనికి రావని, ఇప్పుడున్న మిషనరీలో ప్రభుత్వమే సాంకేతికంగా మార్పులు చేయిస్తే కొంత వెసులు బాటుగా ఉంటుందని అన్నారు. కొత్త మిషన్ల కోసం ప్రభుత్వం సబ్సిడీతో కూడుకున్న రుణాలను బ్యాంక్ లనుండి ఇప్పించాలని, లేదా ప్లాస్టిక్ బ్యానర్‌పై నిషేధం కొంతకాలం పాటు వాయిదా వేయాలని ఈ విషయంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సహృదయంతో ఆలోచన చేసి కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ తరుపున ఏపీస్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరారు.

## ప్రమాదాల నియంత్రణకు సహకరించండి

**మాధవధార, జనవరి 23 ప్రభాతవార్త**



వాహనదారులు రహదారి భద్రతపై దృష్టిపెట్టి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరడమైందని ఉప రవాణా కమిషనర్ జిసి రాజారత్నం తెలిపారు. సోమవారం కొమ్మాదిలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్‌లో రహదారి పద్ధతిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతివేగం, రాంగ్ రూట్లో వెళ్లడం వలన 70శాతం పైగా ప్రమాదాలకు జరుగుతున్నాయని యువతి ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడపరాదని, సెల్‌ఫోన్లో మాట్లాడుతూవాహనం నడిపూ ప్రమాదానికి గురి కాకూడదని, రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బుచ్చిరాజు మాట్లాడుతూ కాలేజీ విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రమాదాలు బారిన పడుతున్నారని బీచ్‌రోడ్డులో రేసింగ్ నిర్వహణ, ట్రిపుల్ రైడింగ్ మైనర్లు వాహనం నడపడం చేస్తున్నారని అట్టి వారిపై ప్రత్యేక తనిఖీలను చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. రోడ్ సేఫ్టీ ఎస్సై రాజు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం ట్రిపుల్ రైడింగ్ వంటి కారణాల వలన ప్రమాదాలకు గురైతే అట్టి విద్యార్థులపై కేసు నమోదు చేయడం వలన వారి ఉపాధి కోల్పోతారని కనుక రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోటార్ తనిఖీ అధికారులు గణేష్ రెడ్డి, శ్రీ చైతన్య కాలేజ్ సిబ్బంది సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## హార్బర్ అండ్ పోర్ట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం



**మాధవధార, జనవరి 23 ప్రభాతవార్త**

హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ము ఖ్య కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈనెల 29న జరగబోయే జనరల్ బాడీ మీటింగులో చర్చించ వలసిన ఎజెండా, కార్యనిర్వహణపై చర్చించారు. ఈ సం.కు హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ అసోసియేషన్ డైరీని చైర్మన్ సనపల బంగార్రాజు విడుదల చేసి కార్యవర్గ సభ్యులందరికి అందజేశారు. ఈ సమావేశానికి పులిశివ ప్రకాశరావు, సెక్రటరీ కె.గణేష్, ఎ.నారాయణరావు, ఎం.ఎల్లయ్యరెడ్డి హాజరయ్యారు.

## చిత్రకళా నిలయం వ్యవస్థాపకులకు అపూర్వ గౌరవం

**చోడవరం, జనవరి 23 ప్రభాతవార్త**



లెజెండరీ అవార్డ్ 21న నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో అవార్డ్‌తో పాటు మెమెంటో, శాలువ రూ.5 వేలు అందుకున్నారు. అదే రోజు రెండో బొమ్మకి బంగారు పతకం, సర్టిఫికేట్, శాలువ, జ్ఞాపిక అందుకున్నారని ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్క్ ప్రసాద్, ప్రసాద్‌రాజు, తిరుపతిరావు దేముడు మాస్టర్, కొండలరావు, ప్రకాష్ మాస్టారు, పోస్ట్ మాస్టర్ కృష్ణ, కన్నయ శెట్టి, గణేష్ పాల్గొన్నారు.

## రైతుల వ్యవసాయ మోటార్లకు అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందన కార్యక్రమంలో రైతుకూలీ సంఘం వినతి



**చోడవరం, జనవరి 23 ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా, చోడవరం మండలం, దుడ్డుపాలెం గ్రామంలోని సర్వేనెంబర్-205లోని డి-పట్టా భూములు సాగు చేస్తున్న రైతుల మోటార్లకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో రైతుల సంతకాలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత నాలుగేళ్లుగా కేవలం ఒకే ట్రాన్స్‌ఫార్మర్‌పై 21 విద్యుత్ కనెక్షన్లు ఆధారపడి ఉండటంతో, పదే పదే ఫ్యూజులు పోయి పంటకు నీరందక దిగుబడులు తగ్గిపోతున్నాయని కావున తక్షణమే సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా కార్యదర్శి కోనమోహన్‌రావు డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు పైలా రమేష్, గ్రామ రైతులు గుమ్మడి పైడిరాజు, పైలా గంగరాజు, నారిపిన్ని యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**చోడవరం, జనవరి 23 ప్రభాతవార్త**



చోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రాజు కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఆంధ్రప్రదేశ్‌కు పట్టిన దరిద్రం పోతుందని రాష్ట్రం 20సం.ల వెనక్కి పోయిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు, మాజీ మార్కెట్ చైర్మన్ పూతి కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, సరగడం రామ్ నాయుడు, పట్టణ అధ్యక్షులు దేవరపల్లి అప్పారావు, సర్పంచ్ దొడ్డి కిషోర్, లీగల్ సెల్ అధ్యక్షులు గూనూరు లక్ష్మీనారాయణ, కొల్లి శ్రీనివాసరావు, ఎక్స్ ఎంపీటీసీ కోటేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మార్గమధ్యంలో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

**గూడెంకొత్తవీధి జనవరి 23 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలం దామనపల్లి పంచాయితీ పరిధిలో గొడుగు మామిడి గ్రామానికి చెందిన సిందేరి సత్తిబాబు భార్య సిందేరి బేబీ 28కి పురిటినొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కి సంప్రదిం చారు. స్పందించిన అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆస్పత్రికి తరలించడానికి అంబులెన్స్‌లో ఎక్కించి ఆసుపత్రికి తరలించసాగారు. మార్గమధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అందుబాటులో ఉన్న ఈఎమ్టీ సిబ్బంది హరి సహాయంతో సుఖప్రసవం చేయడం జరిగింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని మెరుగైన వైద్యం కోసం చింతపల్లి సిహెచ్సికి తరలించినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

## కాఫీ పండ్లు సేకరిస్తుండగా గిరిజన మహిళలకు పాముకాటు

**గూడెంకొత్తవీధి జనవరి 23 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలం రింతాడ పంచాయితీ పరిధిలో రాయమానుపాక లు గ్రామానికి చెందిన సాగిన లక్ష్మమ్మ కాఫీ పండ్లు సేకరిస్తుండగా పాము కాటుకు గురైంది. గమనించిన స్థానికులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించారు. అంబులెన్స్ రావడంతో హుటాహుటిన చింతపల్లి సిహెచ్‌సికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించామని చింతపల్లి వైద్యులు తెలిపారు.

## రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో కంటి చూపు లేని వారిని ఆసుపత్రిని తరలింపు



**గూడెంకొత్తవీధి జనవరి 23 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలం దారకొండ పంచాయితీ పరిధిలో గుమ్మిరేవుల గ్రామంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన రెడ్ క్రాస్ సంస్థ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కంటి సమస్య ఉన్నటువంటి వారిని గుర్తించి 9 మందిని రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో విశాఖ పట్నం తరలించడం జరిగిందని గూడెంకొత్తవీధి ఎంపీడీవో ఉమామహేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మిరేవుల సెక్రటరీ ముక్కలి వెంకట్రావు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి రహదారులపై సమీక్ష

**మాడుగుల జనవరి 23 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రోడ్లు భవనాలు శాఖ వారి రహదారులు భవనాలు తీరుతెన్నులపై సోమవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఆర్‌ఎంపీ రోడ్లు పరిస్థితిని, తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించి అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేసినట్టు డిప్యూటీ సిఎం బూడి ముత్యాల నాయుడు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రి దాడిసెట్టి రాజ పాల్గొన్నారు.

## చోడవరంలో పాలకలశాలతో
# పంచామృతాభిషేకం



**చోడవరం, జనవరి 23, ప్రభాతవార్త**

వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో చోడవరం కపుల్స్ క్లబ్ వారు 102 పాల కలశములతో పంచామృత సహిత అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్, వాసవి క్లబ్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కలగర్ల శేషగిరిరావు, ట్రెజరర్ పూసర్ల శంకర్రావు, జిల్లా ఇన్‌చార్జి బలబద్దుని రాజేష్, రీజనల్ చైర్మన్ కందుకూరి నాగేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు, కపుల్స్‌క్లబ్ ప్రెసిడెంట్ విన్నకోట నాగేశ్వరరావు, సెక్రటరీ అసం శ్రీనివాసరావు, ట్రెజరర్ అసం శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కందుకూరి కృష్ణ కిషోర్, సభ్యులందరూ దంపతులుగా పాల్గొన్నారు.

# యువ నటుడు ఆత్మహత్య

*సినిమా రంగంలో చాలామంది నటీనటులు రకరకాల కారణాలతో ఆత్మహత్య బాట పడుతున్నారు. తొందరపడి క్షణికావేశంతో బలవన్మరణాలకు పాల్పడుతున్నవారు అధికంగా ఉన్నారు. ప్రేమ విఫలం, అవకాశాలు లేకపోవడం, ఒత్తిడి తట్టుకోలేక, ఇంకా సరైన విజయాలు దక్కకపోవడంతో తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇదే తరహాలో తాజాగా టాలీవుడ్ యువనటుడు సుధీర్ వర్మ ఆర్థిక బాధలతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.*

**- హైదరాబాద్‌లో విషం సేవించిన వైనం**

**- విశాఖలోని ఎల్వీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**- ఆర్థిక బాధలే కారణాలంటున్న స్నేహితులు..?**

**- హీరో సుధీర్ వర్మ మరణంపై అనుమానాలు..!**

**- కుందనపు బొమ్మ, సెకండ్ హ్యాండ్, షూటౌట్ ఎట్ అలేరు చిత్రాల్లో నటన**



11లో

## టీడీపీ నారా లోకేష్ జన్మదిన సందర్భంగా రక్తదానం శిబిరం





**విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్‌బాబు జన్మదిన సందర్భంగా దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గండి బాబ్జీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నియోజకవర్గం నాయకులు ముఖ్య నాయకులు కార్పొరేటర్‌తో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రక్తదాన కార్యక్రమానికి అన్ని వార్డుల నుంచి యువతీ యువకులు పాల్గొనడం జరిగింది. సుమారు ఎన్టీఆర్ ట్రస్ట్ వారికి 53 యూనిట్ల బ్లడ్ దక్షిణ నియోజకవర్గం నుంచి ఇవ్వడం జరిగింది. నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని రాష్ట్రానికి మంచి చేయాలని సదుద్దేశంతో ఆయన తలపెట్టిన యువకులం పాదయాత్ర అత్యంత విజయవంతం అవుతుందని కనీ వినీ ఎరుగని రీతిలో ఈ పాదయాత్ర ఉంటుందని గండి బాబ్జీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పసుల ప్రసాద్, 27వ వార్డు కార్పొరేటర్ గొల్లగాని వీరారావు, 38వ వార్డు కార్పొరేటర్ బోడె విజయలక్ష్మి నరసింహచారి, అన్ని వార్డు అధ్యక్షులు పోటీ చేసిన అభ్యర్థులు, క్లస్టర్ ఇన్చార్జిలు రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు, దక్షిణ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కేదార్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ జి-20 సదస్సులు

**- అంతర్జాతీయ స్థాయిలో నగరాన్ని తీర్చిదిద్దాలి - ఈ సదస్సులు రాష్ట్రానికి ఎంతో ఉపయోగకరం**

**- భారీ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధుల భేటీలో మంత్రి అమర్నాథ్ వెల్లడి**





**విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త**

ఈ ఏడాది మార్చిలో విశాఖలో జరగనున్న రెండు అంతర్జాతీయ సదస్సులను విజయవంతం చేసేందుకు వివిధ పరిశ్రమల యాజమాన్యాలు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు అనకాపల్లి, విశాఖ జిల్లాలోని భారీ పరిశ్రమల ప్రతినిధులతో సోమవారం స్థానిక జిల్లాపరిషత్ సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన కన్సల్టెంట్ కం ఇంట్రాక్షన్ మీటింగ్లో మంత్రి అమర్నాథ్ మాట్లాడారు మార్చి మూడు, నాలుగు తేదీల్లో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు విశాఖలో నిర్వహించనున్నామని, అదేనెల 28, 29, 30వ తేదీల్లో భారతదేశం నాయకత్వం వహిస్తున్న జీ 20 సదస్సు విశాఖలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిచబోతున్నామని చెప్పారు. ఈ సమావేశానికి 45 దేశాలకు చెందిన సుమారు 250 మంది ప్రతినిధులు పాల్గొననున్నారని అని చెప్పారు. ఇటువంటి జి 20 సదస్సులు దేశంలోని 50 ప్రాంతాలలో నిర్వహించనున్నారని మౌలిక సదుపాయాల అంశంపై విశాఖ నగరంలో జి20 సదస్సు జరగబోతుందని మంత్రి అమర్నాథ్ తెలిపారు. ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన ఈ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అతిధ్యమివ్వడం మనమంతా గర్వంగా భావించాలని ఈ సదస్సును విజయవంతం చేయడం ద్వారా రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆయన చెప్పారు. ప్రపంచ ఆర్థిక రంగంలో 75 శాతం ఆదాయాన్ని సమకూర్చుతున్న దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావడం గమనార్హమని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు గతంలో విశాఖ నగరంలో అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సులు జరిగాయిని ఆయా సదస్సులను దృష్టిలో పెట్టుకుని నగరంలో తాత్కాలిక సుందరీ కారణ పనులు చేపట్టారని ఈసారి ఆ విధంగా కాకుండా శాశ్వత ప్రాతిపాదికన పనులు జరగాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

పనుల నాణ్యత కూడా అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని ఆయన సూచించారు. నగర సుందరీకరణకు సంబంధించి ఏ పనులు చేయాలో ఇప్పటికే ఒక జాబితా సిద్ధాం చేశామని వీటిలో ఏ పనులనైనా పరిశ్రమల యాజమాన్యాలు తీసుకుని పూర్తి చేచవచ్చని ఆయన సూచించారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు ఉన్న బీచ్ రోడ్డును అభివృద్ధి చేయడం నగరంలో ఉన్న పర్యాటక కేంద్రాలను విదేశీయులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దడం వంటి పనులు శరవేగంగా చేపట్టాలని ఆయన సూచించారు. అరకు కాఫీ మ్యూజియం వంటి అనేక పర్యాటక ప్రదేశాలనుసుందరీకరించాలని కోరారు. కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి తెలిసే విధంగా సుందరీకరణ పనులు జరగాలని పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జీవీఎంసీ కలిసి సుమారు 200 కోట్ల రూపాయలతో ఈ సుందరీకరణ పనులు చేయబోతున్నాయని అన్నారు. నగరం మొత్తం మీద సుమారు 148 కిలోమీటర్ల రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామని విద్యుదీకరణ, సుందరీకరణకు సంబంధించి సుమారు 150 పనులు చేపట్టనున్నామని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా విశాఖ సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో వివిధ పరిశ్రమల యాజమాన్యాలు నగరాభివృద్ధి పనులలో కీలకపాత్ర పోషించాలలని కలెక్టర్ మల్లికార్జున విజ్ఞప్తి చేశారు.

## బీచ్‌రోడ్డులో మరమ్మతులు చేపట్టేందుకు మేయర్ ఆదేశం



11లో


## స్పందన అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున**





11లో



ప్రతీ గిరిజన విద్యార్థికి వైద్యపరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యసేవలు అందించాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల కృష్ణ ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి, అదనపు జిల్లా వైద్యాధికారి, జిల్లా క్షయ నివారణాధికారి, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు, ఐటిడిఎ పరిధిలోని 11 మండలాల వైద్యాధికారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులతో సోమవారం ఆయన కార్యాలయం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. (ప్రభాతవార్త, పాడేరు)

## జయహో జనగణమన ప్రోమో ఆవిష్కరించిన ఏయూ వీసీ పివిజిడి ప్రసాదరెడ్డి

**విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త**

స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహిస్తున్న జయహో జనగణమన వారోత్సవాలు ప్రోమోను ఏయూ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణమన గీతారాపన ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. గతంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ గ్రౌండ్స్‌లో ఏయూ ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ సంయుక్త భాగస్వామ్యంతో జనగణమన శత వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ యునైటెడ్ నెట్వర్క్ చేపడుతున్న జయహో జనగణమన కార్యక్రమం అభినందనీయమని అన్నారు. డా.బిఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆచార్య కె పల్లవి మాట్లాడుతూ జనగణమన గొప్పతనం విద్యార్థులు తెలిసేలా వారోత్సవాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత ప్రభుతవ ం విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన జనగణమనను జాతీయ గీతంగా అమోదించి జనవరి 24కు 73 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారం రోజుల పాటు జిల్లాలో జనగణమన గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని ఫిబ్రవరి ఒకటో తేదీన ముగింపు కార్యక్రమం ప్రభుత్వ మహిళా కళాశాల ఎదురుగా సెంట్రల్ పార్కు వద్ద నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు జనగణమన రవీంద్రానాథ్ ఠాగూర్ అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గొల్లప్రధీప్ రాజ్, మహమ్మద్ ఇషాక్, కర్రి నరేష్, కొయ్య రామకృష్ణ, సుధాకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పేరుమార్చని పాఠశాలలు

**- తికమకపడుతున్న విద్యార్థులు - ఉపాధ్యాయుల నిర్లక్ష్యం.. అయోమయంలో విద్యార్థులు**

**పాయకరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త**



ఒకప్పుడు విశాఖ జిల్లాలో ఉన్న పాయకరావుపేట అనకాపల్లి జిల్లాలోనికి వచ్చింది. అనకాపల్లి జిల్లా పేరుమార్చి సుమారు 9 నెలలపైన కావస్తున్నప్పటికీ పాయకరావుపేటలో చాలా పాఠశాలలలో జిల్లాపేరు మార్చలేదు. ఇది ఆయా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి తార్కాణంగా చెప్పుకోవచ్చు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట పాఠశాలలో ప్రవేశించవలసిన విద్యార్థులు విశాఖ జిల్లా పేట పాఠశాలలో ప్రవేశించవలసిన దుస్థితి ఉపాధ్యాయులు కల్పించారు. విచిత్రం ఏంటంటే 50 శాతంనకు పైగా విద్యార్దులకు అనకాపల్లి జిల్లాలో పాయకరావుపేటలో ఉన్నట్లు తెలియదు. చాలామంది పాయకరావుపేట విశాఖ జిల్లాలో ఉందని అనుకుంటున్నారు. విద్యార్దులకు ఎలాంటి తప్పులు లేకుండా అక్షరజ్ఞానం కల్పించే ఉపాధ్యాయులు వీరే తప్పుదారిలో నడిస్తే విద్యార్దులు ఎవరికి చెప్పుకోవాలి. ప్రతిరోజూ ఉదయం పాఠశాలలకు వచ్చే విద్యార్దులు పాఠశాల ఎంట్రన్సులో ఉన్న బోర్డుచూసి తమ ఊరు తమ పాఠశాల విశాఖ జిల్లాలో ఉందని చాలామంది విద్యార్దులు అనుకుంటున్నారు. విద్యార్దులను కన్ఫ్యూజ్ చేస్తున్న పాఠశాలలు ఎంట్రన్సులో ఉన్న స్కూలు బోర్డులో విశాఖ జిల్లాపేరు తీసేసి అనకాపల్లి జిల్లా పేరుచేర్చాలని పలువురు విద్యార్దులు కోరుతున్నారు. రేపు ఉదయం విద్యార్దులకు ఇచ్చే క్వచ్చిన్‌పేపర్‌లో పాయకరావుపేట ఏ జిల్లాలో ఉందని ఒక బిట్‌క్వోచిన్ వేస్తే విద్యార్థులు తమ పాఠశాల బోర్డు మీద ఉన్న విశాఖ జిల్లా పేరే నిజం అనుకుని ఆపేరు రాస్తే నష్టపోయేది ఎవరు,, విద్యార్థులా,, ఉపాధ్యాయులా. ప్రభుత్వం నాడు నేడు కింద పలు పాఠశాలలను అభివృద్ధి చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ప్రతిపాఠశాల మరమ్మత్తులతో పాటు స్కూలు ఎంట్రన్సు బోర్డు కూడా చక్కగా అందంగా పాఠశాల పేరు ఊరు జిల్లా పెట్టారు. పాతబోర్డులో విశాఖ జిల్లా అని అప్పట్లో పెట్టారు. అనకాపల్లిజిల్లాగా పాయకరావుపేట పాఠశాలలు మారి 9నెలలు కావస్తున్నా ఇంకా చాలా పాఠశాలల్లో జిల్లాపేరు మార్చలేదు. ఇంకా విశాఖ జిల్లాపేరిట బోర్డులతోనే పాఠశాలలను నడుపుతున్నారు. రోడ్డునపోయే ప్రతిఒక్కరూ జిల్లాపేరుమారి 9 నెలలు అయింది. ఇంకా ఉపాధ్యాయులు జిల్లాపేరు మార్చకపోవడం ఏమిటని ఉపాధ్యాయుల్లో ఇంతనిర్లక్ష్యమా అని చర్చించుకుంటున్నారు. రోజూ పాఠశాలకు వెళ్ళే ఉపాధ్యాయులు విశాఖ జిల్లాపేరు స్కూలుఎంట్రన్సు బోర్డులో తొలగించకపోవడంపై ఇంకా జిల్లాపేరు అనకాపల్లి జిల్లాగా మారలేదేమో త్వరలోనే మారుస్తారేమో అనే సందేహంతో ఉన్న విద్యార్దులు లేకపోలేదు. నాలుగురోజుల క్రితం అనకాపల్లిజిల్లా కలెక్టర్ రవిసుభాష్ పాయకరావుపేటలో పాఠశాలలకు విజిట్‌కు వచ్చారు. రెండుపాఠశాలలను విజిట్ చేశారు. ఆ సమయంలో గర్ల్సు హైస్కూలులో ఉన్న విశాఖ జిల్లాపేరు తొలగించారు. గర్ల్సు హైస్కూలుకు ఆనుకుని ఉన్న నాగనరసింహాపాఠశాల ఎంట్రన్సు బోర్డులో ఇంకా విశాఖ జిల్లా అనేపేరు ఉంది. జిల్లాకలెక్టర్ ఈ స్కూలుదాటి పక్కన ఉన్న గర్ల్సు హైస్కూలుకు వెళ్ళారు. ఓవర్‌లుక్‌లో నాగనరసింహాపాఠశాల ఎంట్రన్సు బోర్డులో విశాఖ జిల్లాపేరు ఉన్న విషయం చూడనట్లు ఉంది. చూస్తే ఆరోజే ఉపాధ్యాయులకు క్లాసు పీకేవారు. ఇప్పటికైనా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి విశాఖ జిల్లా పాఠశాలగా ఉన్న పాయకరావుపేట పాఠశాలను అనకాపల్లిజిల్లా పాఠశాలగా మార్చి ఇటు విద్యార్దులు అటు విద్యార్దుల తల్లిదండ్రులు సామాన్యప్రజల నుండి వస్తున్న విమర్శలకు బ్రేక్ వేయాలని పలువురు కోరుతున్నారు. ఇంకా కొంతమంది విద్యార్దులలో పెట్టిన విశాఖ జిల్లా బోర్డులు చూసి విద్యార్దులు ఇంకా కన్ఫ్యూజ్‌లోనే ఉండి పాయకరావుపేట విశాఖ జిల్లాలోనే ఉందని చాలామంది విద్యార్దులు భావిస్తున్నారు. జిల్లాబోర్డులు మార్చి విద్యార్థులు అనకాపల్లి జిల్లా విద్యార్థులుగా తీర్చిదిద్ది వారిలోని కన్ఫ్యూజన్ తొలగించాలని పలువురు కోరుతున్నారు. ఉన్నతవిద్యాశాఖ అధికారులు జిల్లా బోర్డులు మార్చేవిషయంలో తక్షణం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అగ్నిప్రమాద బాధితురాలికి చెట్టి వికాస్ ఆర్థిక సహాయం

అరకులోయ, జనవరి 23, ప్రభాతవార్త



మండలం లోని పెదలబుడు గ్రామంలో గత ఏడాది ప్రమాదవశాస్తు గ్యాస్ సిలెండర్ పేలిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన గిరిజన మహిళ వంతల గంగమ్మ కు మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెట్టి వికాస్ పది వేల రూపాయిల ఆర్ధిక సహాయం చేసి తన మంచి మనసును చాటుకున్నారు. దీనిలో బాగంగా సోమవారం మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ, పెదలబుడు గ్రామంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రతినిదులు, పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, వైకాపా నాయకులతో చేరుకుని గంగమ్మ ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. అనంతరం తమ వంతు సహాయం గా పది వేల రూపాయిలు ఆర్ధిక సహాయం ను స్టేట్ బ్యాంకు ఇండియా ప్రతినిదులు, ప్రజా ప్రతినిదులుతో కలిసి అందజేసారు. అలాగే రెండు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులను అందజేసి తన వితరణను చాటుకున్నారు. కాగా అల్లూరి జిల్లాలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి గిరిజనులకు చేదోడు వాదోడుగా నిలుస్తున్న మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ సేవలను మండల వాసులు కొనియాడుతున్నారు. ఆపదలో ఉన్న వాళ్ళకి ట్రస్ట్ చైర్మన్ చెట్టి వికాస్ అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27న విశాఖ కార్మిక మహాగర్జన విజయవంతం చేయాలి

**సిపిఐ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పొట్టిక**

కొయ్యూరు, జనవరి 23, ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపిప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల27న విశాఖపట్నంలో సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్మిక మహాగర్జనను వియవంతంచేయా లని సిపిఐ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ కోరారు. సోమవారం మండలపార్టీ కార్యదర్శి ఇరువాడదేవుడు, నేతలు గండేపల్లినూకరాజు, మొల్లా నాగరాజు, మాదలసత్యనారాయణ, నానాజీ తదితరులతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ మహాగర్జనకు మద్దతుగా ఈనెల 23, 24 తేదీల్లో రెవెన్యూడివిజన్ కార్యాలయాలవద్ద దీక్షలు చేపట్టనున్నట్టు, అలాగే 25న కలెక్టర్ కార్యాయాల ఎదుట నిరశనలు చేపట్టనున్నట్టు ఆయన వివరించారు. కార్మికులు, సిపిఐ, ఎఐటియుసి కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐనేతలు కోరారు.

## సంక్షేమ సంస్కరణలతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**అదే సిఎంజగన్ లక్ష్యం -'గడపగడప'లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి -ఎస్టీ, ఎస్సీ సబ్‌ప్లాన్ పొడిగింపుపై సిఎం చిత్రపటానికి పాలాభిషేకం**

కొయ్యూరు, జనవరి 23, ప్రభాతవార్త



'సంక్షేమ' సంస్కరణలతోనే రాష్ట్రంలోని పేదల ఆర్థికపురోభివృద్ధి తద్వారా రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని కొండ గోకిరి సచివాలయపరిధిలోని కొత్తపాడి, పాతపాడి, కొత్తరత్నంపేట,పాతరత్నంపేటగ్రామాల్లో నిర్వహించిన గడపగడపకూ మనప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నఆమె ఇలా అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గడువును మరోపదేళ్లపాటు పొడిగించిన సిఎంజగన్‌ను కొనియాడిన ఆమె స్థానికనేతలతో కలిసి సిఎంజగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అటుపై గడపగడప కార్యక్రమంలో పాల్గొన్న ఆమెకు గ్రామాల్లో దారిపొడవునా చీరలుపర్చి, పూలవర్షం కురిపించి గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ఆమె 265 గడప గడపలకు వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న, చేసిన, చేయబోతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో సిఎంజగన్ అందిస్తున్న సంక్షేమపాలనకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రసంశలు కురిస్తున్నాయన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమపాలన అందిస్తూ నిరుపేదల అభ్యున్నతికి కృషిచేస్తున్న సిఎంజగన్‌ను రానున్న 2024 ఎన్నికల్లో కూడా మరలా సిఎంగా గెలిపించి సంక్షేమ పథకాలను కాపాడుకోవాలని కోరారు. ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, సర్పంచ్‌లు రేగటిముసిలినాయుడు, పాటినూకరత్నం, ఎంపిటిసి సద్దామల్లేశ్వరి, బిసిడైరెక్టర్ గాడినాగమణి, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైసిపి మండలాధ్యక్షులు జల్లిబాబులు, వైసిపిసీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, దౌనూరు ఎంపిటిసి బిడిజాన అప్పారావు, పలువురు సర్పంచులు సుర్లచంద్రరావు, జంపారాజకుమారి, పొట్టిక‌శ్రీను, అలాగే తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ మేరీరోజ్, ఎంఇఒ బోడంనాయుడు, మండల ఇంజనీరింగు అధికారులు, తదితర మండలస్థాయి అధికారులు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రతో మారనున్న రాజకీయ సమీకరణాలు

**లోకేష్ జన్మదినోత్సవంలో జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి**

కొయ్యూరు, జనవరి 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న ఆరాచక, అల్లకల్లోల, అన్యాయ, అధర్మ,అక్రమపాలనకు వ్యతిరేకంగా త్వరలో రాష్ట్రటిడిపినేత నారాలోకేష్ చేపట్టనున్న ప్రతిష్టాత్మకపాదయాత్రతో రాష్ట్రంలో రాజకీయసమీకరణాలు పూర్తిగా మారనున్నాయని టిడిపినేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ అభిప్రాయపడ్డారు. సోమవారం లోకేష్ జన్మదిన సందర్భంగా కొయ్యూరులో కేక్‌కటిచేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంవివిప్రసాద్ మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రవల్ల ఇప్పటికే అధికారపార్టీనేతలు ఉలిక్కిపడుతున్నారని, వారి గుండెల్లో గుబులు ప్రారంభమైందన్నారు. ఇటువంటి జన్మదినాలు లోకేష్ మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సింహం మాకాడాబాలరాజు, పీటాసింహాచలం, ఖాన్, మేడిబోయినసన్ని, జిలకర్రశ్రీను, నొండ్రుశ్రీను, మొల్లపవిర్చయ్యదొర, అన్నవరంసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందిద్దాం

**లోకేష్ పాదయాత్రకు మద్దతిద్దాం-'ఇదేమిఖర్మ'లో గిడ్డిఈశ్వరి**

కొయ్యూరు, జనవరి 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న అరాచకపాలనను అంతమొందించాలంటే జగనున్న టిడిపిరాష్ట్రనేత నారా లోకేష్ పాదయాత్రకు మద్దతివ్వాలని టిడిపిపాడేరు ఇన్‌ఛార్జ్, మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి కోరారు. సోమవారం మండలంలోని కొమ్మిక, కంఠారం, బాలారం, బకులూరు పంచాయితీల్లో నిర్వహించిన 'ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వైసిపిపాలనపట్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. లోకేష్ పాదయాత్ర చేపడుతుంటే వైసిపినాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. ఇప్పటికే పాదయాత్రకు అనుమతివ్వకపోవడాన్ని ఆమె తప్పుబట్టారు. ఇటువంటి అనవసర భయ భ్రాంతులు, అసమర్ధ ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదన్నారు. రాష్ట్రంలో నిత్యావసరధరలు పెరిగి, వివిధ ఛార్జీలు పెరిగిపోయి ప్రజలు అనేకఇబ్బందులు పడుతున్నారు. రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి పరమగతం పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపినేతలు వల్లంగిలక్ష్మణరావు, పాడేరు నియోజకవర్గ పరిశీలకులు నారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటబోరకులు, టిడిపినేతలు కొర్రరామమూర్తి, బోసంగిసత్యవతి, పోటుకూరి సన్యాసిరావు, ఏలూరిరత్నం, సాంబశివరావు, బంటులక్ష్మణ్, మాతొళేష్, పనసలరామ తదితరులు పాల్గొన్నారు.

## గౌరివమ్మకు ఘనంగా చీర, సారె..

గొలుగొండ జనవరి 23, ప్రభాతవార్త



గౌరీపరమేశ్వర్లు ఊరేగింపు విస్సయ్యపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న మహిళలు,పెద్దలు భారీగా తరలివచ్చి గౌరమ్మకు చీర సారెతో బయలుదేరారు. దీంతో గౌరమ్మ మేళ్ళ భక్తులతో నిండి ఊరేగింపు మండుకుపోయారు. అలాగే ప్రతి ఇంటి నుండి కావిడిక్కులతో పిండివంటలు మేళాలు మంగళా,ఆడపాట అమ్మవారికి చీరలు సమర్పించుకుని పేటలు తీరారు. ప్రతీ ఏటి సంక్రాంతి అనంతరం నిర్వహించే గౌరీవమ్మ జాతరే ఈ ఏడాది ఘనంగా సాగింది. గౌరీ పరమేశ్వర్లు వెంట గ్రామపెద్దలు అనేకుల గ్రామస్తులు పిండివంటలతో సారె సమర్పించుకుని తరలివచ్చారు. మాపరాలు కనులారా వీక్షించారు. ప్రతి ఇంటి నుండి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఊరుమొత్తం గౌరీ పరమేశ్వర్లుకు ఊరేగింపు చేసి అనంతరం బోడ్డేరుకుచెరువులో అనుపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పెద్దలు,మహిళలు, పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్ధి మృతి.. ఇద్దరికి గాయాలు

మాకవరపాలెం జనవరి 23 ప్రభాతవార్త



అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన హాస్టల్ విద్యార్థులకు జరిగిన రోడ్డు ప్రమాదంలో లంకె తరుణ్‌బాబు మృతిచెందగా మరో విద్యార్థి తీవ్రగాయాలు అయ్యారు.ఈమేరకు ఆదివారం రాత్రి సమయంలో జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్ ఢీకొట్టడంతో వీరి ప్రమాదం సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వీరిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా వీరిలో చికిత్స పొందుతూ లంకె తరుణ్‌బాబు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.కాగా సింగారెడ్డి దినేష్ రావాడ లోకేష్ చికిత్స పొందుతున్నారు. ద్విచక్రవాహనంపై వెళుతున్న వారు తాపరం సమీపంలో మలుపు తిప్పుతున్న సమయానికి ముందే రామున్నపాలెం ఏ అప్పలనాయుడు చెందిన ట్రాక్టర్ గ్రావెల్ వేసుకొని కరడంతో వేళ్ళే సమయంలో ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. అవంతి కళాశాలలో హాస్టల్లో ఉన్న విద్యార్థులు అనుమయంలో ఎందుకు రోడ్డుపై వెళుతున్నారనేదని తెలియాల్సిఉంది. కాగా మృతి చెందిన విద్యార్థి తూర్పుగోదావరి జిల్లా రాజోలు మండలం పోడముర గ్రామానికి చెందిన వ్యక్తిగా చెబుతున్నారు.దీనిపై స్థానికులు ఎస్సై రామకృష్ణారావు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహం శవపరీక్షకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి తరలించి కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎన్టీపిసి యుపిఎల్ ఆధ్వర్యంలో సైకిళ్లు, కుట్టుమిషన్ల పంపిణీ

పరవాడ, జనవరి 23, ప్రభాతవార్త

తమ యుటిలిటి పవర్ టెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సమీప గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టనున్నామని యుపిఎల్ ఆపరేషన్ ఆఫ్ ప్రమానిక్ అన్నారు. సోమవారం స్థానిక జెడ్పి హైస్కూల్ ఉన్నత పాఠశాల్లో జరిగిన ఒక కార్యక్రమంలో ఎన్టిపిసి సింహాద్రి భాగంగా యుపిఎల్ సామాజిక నిధులతో మహిళలకు కుట్టు మిషన్లు, బాలికలకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి, సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, రాష్ట్ర వైసిపి సిఈసి సభ్యులు పైల శ్రీనువాసరావు, ఉపసర్పంచ్ బండారు రామారావు, వార్డు మెంబర్లుపోతల అప్పలనాయుడు, ఈశ్వరరావు, రాజేష్ తదితరులతో పాటు యుపిఎల్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఎల్‌పురంలో బిఎస్ఎన్ఎల్ మూగనోము

గొలుగొండ జనవరి 23,ప్రభాతవార్త

ఎఎల్‌పురంలో బిఎస్ఎన్ఎల్ సేవలు మూగనోము. గత వారం రోజులుగా సేవలు అందక వినియెగదారులు అవస్థలు పడుతున్నారు. సెల్ సేవలు నిత్య కృత్యం కావడంలో వినియెగ దారులు అవస్థలు వర్ణాతీతంగా మారాయి. ఏజెన్సికి ముఖద్వారం కావడంతో ఏనోన్న వసరాలు,మరెనోన్న ముఖ్యమైన సమాచారాలల్లో అవాతరాలకు ఏనలేని అంతర్యం ఏర్పడిదని అందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే సేవలు నిలిచిపోవడంపై ఫిర్యాదు చేసినా పట్టించుకోనే నదుడే కరువయ్యారని ఏళ్ల తరబడి వాడుతున్న సెల్ సేవలు ఇన్ని రోజులు నిలిచిపోవడంతో మరో నెల్‌వర్కును ఏందచుకోవాలనే అలోచన వ్యక్తం చేసారు. ఒక్కప్పుడు కేవలం బిఎస్ఎన ఎల్ సేవలు అందుబాటులో ఉండేవి. ఇప్పుడు వినియెగంలో ఉన్న అన్ని నెట్‌వర్కులు ఎఎల్ పురంలో అందుబాటులో ఉన్నాయి. అయినా ఏప్పటి నుండో వినియెగంలో ఉన్న సేవలు సేవను అదులు కోలేక..సేవలు అందక అందోళనలో ఉన్నారు. తక్షణం సేవలు వినియెగంలోకి తేవాలని కోరుతున్నారు.

## విద్యుత్ బకాయిలు రూ.10 లక్షలు వసూలు చేయాలి : సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, జనవరి 23, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో రూ.10 లక్షలు విద్యుత్ బకాయిలు వసూలు చేయడంపై ప్రాంచైజీవర్కర్లు, సచివాలయ గ్రేడ్ 2 ఎనర్జీ అసిస్టెంట్లు కృషి చేయాలని రాజవొమ్మంగి ట్రాన్స్‌కో సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్ సూచించారు. సోమవారం రాజవొమ్మంగి ట్రాన్స్‌కో కార్యాలయంలో విద్యుత్ బకాయిలు, అదనపు విద్యుత్ వినియోగం నమోదుపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో 250 మంది ఎస్టీ, ఎస్సీల ప్రభుత్వ విద్యుత్ రాయితీలను పొందకపోవడానికి భూమి ఎక్కువగా ఉండటం, రేషన్ కార్డులో ప్రభుత్వ ఉద్యోగులు ఉండటం, నాలుగు చక్రాలు వాహనాలను కలిగి ఉండటం వంటి కారణాలు వలన లబ్ధి పొందలేకపోతున్న విషయాన్ని అవగాహన కల్పించాలన్నారు. అక్రమ విద్యుత్ వినియోగాలపై దృష్టి సారించాలన్నారు లైన్‌మెన్లు బాపూజీ, రాంబాబు, ప్రాంచైజీవర్కర్లు, ఎనర్జీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ మస్టర్లను ఆన్‌లైన్ చేసే బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిదే : ఎంపిడిఓ బాపన్నదొర

రాజవొమ్మంగి, జనవరి 23, ప్రభాతవార్త

ఉపాధిహామీ పథకంలో పని ప్రదేశం వద్ద రోజుకు రెండు సార్లు ఫోటోలను ఎన్.యం.యం.యస్ యాప్‌లో అప్‌లోడ్ చేయకపోతే వేతనదారులకు దినసరివేతన సొమ్ములు రావని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర తెలిపారు. ప్రతీరోజూ మొదటి ఫోటో ఉదయం 6గం., రెండో ఫోటో 10.30 గం.లోపు తీసి ఫోటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. రెండు ఫోటోలను ఒకే సెల్ అప్‌లోడ్ చేయడానికి వినియోగించాలని అన్నారు. హాజరుకూడా ఇదేపద్ధతిని పాటించాలన్నారు. మస్తరు హాజరు కీలకమని తెలిపారు. మస్తరు పేమెంట్ సంధ్బంలో ఎడిట్ ఆప్షన్ ఇవ్వలేదని హాజరే కీలకమన్నారు. మస్తరు డౌన్‌లోడ్ చేసుకోవడానికి ఒకే మొబైల్‌ను వినియోగించాలన్నారు. నిబందనలను ఖచ్చితంగా పాటించాలన్నారు.

## వెలుగు ఉపాధి కార్యాలయాలు వద్ద నీటి సమస్య పరిష్కారానికి బోరు ఏర్పాటు

రాజవొమ్మంగి, జనవరి 23, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయం వద్ద మండల పరిషత్ నిధులుతో బోరు ఏర్పాటుకు యంపిడిఓ బాపన్నదొర పూజలను చేసిన పిదప డ్రిల్లింగ్ పూర్తి చేసారు. రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్యన కార్యాలయం, ఉపాధిహామీ కార్యాలయాల్లో నిత్యావసరాలు, కాలకృత్యాలు, త్రాగునీటి కోసం ఇప్పటివరకూ ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ నెలా మండల సమైఖ్య కార్యాలయంలో నెలకు నాలుగు సమావేశాలు, ఉపాధిహామీ కార్యాలయంలో ఇదే తరహాలో సమావేశాలు జరుగుతాయి. బోరుకు మోటార్‌ను ఏర్పాటు చేసి నీటి సమస్యను పూర్తిగా పరిష్కరించడం జరుగుతుందని యంపిపి గోము వెంకటలక్ష్మి తెలిపారు. నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన యంపిపి వెంకటలక్ష్మి, యంపిడిఓ బాపన్నదొర, మండలపరిషత్ పాలకవర్గ సభ్యులు అందరికీ మండల సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి, ఏపిఓ సురేష్‌కుమార్, ఏపియం ఆదినారాయణ, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేసారు..

## పరవాడలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

పరవాడ, జనవరి23, ప్రభాతవార్త



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పరవాడ గ్రామంలో నాయకులు, కార్యకర్తల అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పరవాడలో తెలుగుదేశం నాయుకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజి మంత్రి బండారు సత్య నారాయణమూర్తి, బండారు తనయుడు రాష్ట్ర టిడిపి కార్యదర్శి బండారు అప్పలనాయుడులు పాల్గొని కేక్ కట్‌చేసి లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్బంగా అన్న ప్రసాద వితరణ,పేద విద్యార్ధులకు బ్యాగులు పంపిణీ వంటి కార్యక్రమాలు చేసారు. ఈకార్యక్రమంలో మాజి జెడ్పిటిసి పైల జగన్నాధరావు,79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనువాసరావు,నాయకులు అట్టా సన్యాసి అప్పారావు,గొర్లి కనకారావు,నూకరత్నం,బాలాజి, తాతారావు,గోవింద్, అభినాయుడు,స్థానిక నాయకులు బండారు సత్యనారాయణ,పైల బుజ్జి,పైల కృష్ణ,వర్రి చంద్ర శేఖర్,గండి మహేష్, చుక్క వెంకటరావు,పోతల గోపి,ఈశ్వరరావు, సతీష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేషెంట్లు పస్తులతో ఉంటున్నారు

**వారికి కాస్త తిండిపెట్టించండయ్యా -జిల్లా కలెక్టర్‌కు అప్పలరాజు వినతి**

నక్కపల్లి, జనవరి 23 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రభుత్వ వైద్యాసుపత్రినందు గత రెండేళ్ళుగా ఆసుపత్రిలో చేరిన పేషెంట్లకు ఉదయం టిఫెన్, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో భోజనం పెట్టడంలేదని దీంతో పేషెంట్ల ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నట్టు సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో సమస్యను జిల్లాకలెక్టర్‌కు వినతిపత్రం ద్వారా వివరించారు. ఆసుపత్రిలో చేరే పేషెంట్లకు టిఫెన్ భోజన సదుపాయం కల్పించాలని కోరారు. అదేవిధంగా ఆసుపత్రిలో తాగునీటిసౌకర్యం లేకపోవడంతో పడుతున్న ఇబ్బందులు తొలగించాలన్నారు. బాతురూమ్‌లలో నీటిఇబ్బందులు ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రి స్థాయిని 30 నుంచి 50 పడకల వరకూ పెంచారని పెంచిన 50 పడకల స్థాయికి తగ్గట్లుగా సౌకర్యాలు కలుగచెయ్యాల్సిందిగా జిల్లాకలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎం.మహేశ్‌బాబు, బి.అప్పలరాజు ఉన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పాయకరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పాయకరావుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువనాయకులు చెంచలపుపద్దు, పెదిరెడ్డిపండు వీరు కేక్‌కట్‌చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పిహెచ్‌సిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా టిడిపిమండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ ఈనెలలో లోకేష్‌బాబు చేపట్టనున్న పాదయాత్రకు టిడిపి నాయకులంతా మద్దతు తెలిపి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. యువనాయకులు పద్దు, పండు వీరు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రకు ప్రభుత్వం సహకరిస్తే రోడ్డుమీద నడుచుకుంటూ పోతామని పాదయాత్రను అడ్డుకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. టిడిపి పట్టణశాఖ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, టిడిపి ఉపాధ్యక్షులు చిరుకూరిపేర్రాజు, నాయకులు జూరెడ్డిప్రసాద్, యాళ్ళ వరహాలబాబు, రమాకుమారి, విలియం కేరి, లెక్కల గోవిందు, గారాకృష్ణప్రసాద్, పిన్నింటి సూరిబాబు, మలిపెద్దివెంకటరమణ, ఆది, గంపలరాజు, బోడపాటి శ్రీను, గొర్లలక్ష్మీనారాయణ, ఏడిదసురేష్, మంజులూరి దుర్గాప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

**నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు**

పాడేరు,జనవరి 23,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, మాజీ మంత్రి నారాలోకేష్ జన్మదినోత్సవం వేడుకలు పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, పాడేరు మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి అధినేత,మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు తనయుడు నారాలోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం పాడేరు మేజర్ పంచాయితీ పరిధిలో ఉన ఏన గుడివాడ, లోచలిపుట్టు, గడ్డికాలనీ గ్రామాల్లో అంగరంగ వైభవంగా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మత్స్యరాసమణికుమారి,జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,ఉమ్మడి విశాఖ జిల్లా టిడిపి మాజీ రూరల్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు,పాడేరు మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర ముఖ్యఅతిధులుగా హాజరై నారాలోకేష్ బర్త్‌డే కేకును ప్రజలు సమక్షంలో కట్ చేసి అందరికి పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాలోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తూ ఉన్నత శిఖరాలను అదిరోహించాలని మణికుమారి, కాంతమ్మ, సుబ్బారావు,ఉషారాణి,ముత్యాలమ్మ,వర్తన పిన్నయ్యదొర,7వ వార్డు మంబర్ కొట్టగుల్లి రమేష్‌నాయుడు పేర్కొన్నారు.మాజీ మంత్రి లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా పేవలకు దుప్పట్లను పంపిణీ చేసి అనంతరం వృద్ధులకు నాయకులు శాలువాలను కప్పిఘనంగా సన్మానించారు.లోకేష్ జన్మదినోత్సవ వేడుకల్లో టిడిపి బిసిసెల్ మాజీ అధ్యక్షులు పూసర్ల గోపి,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వారం వినూత్ నాయుడు,పూడిరమణ,పూడి మత్స్యరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

పాయకరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త

పాయకరావుపేటలో సోమవారం టిడిపి రాష్ట్రప్రధానకార్యదర్శి మాజీమంత్రి నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీజిల్లా రూరల్‌పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాజబాబు పార్టీకార్యాలయం వద్ద కేక్‌కట్‌చేసి అంతా ఆనందంలో పాలుపంచుకున్నారు. నారా లోకేష్‌కు ఈసందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నట్లు గొర్రెల రాజబాబు తెలిపారు.

## తూర్పులో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ఆరిలోవ, జనవరి 23, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడకలు సోమవారం తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానుల మధ్య ఎమ్మెల్యే వెలగపూడి రామక ృష్ణబాబు కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం కాయమన్నారు. రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు నాయకత్వం కోసం ఆశగా ఎదురుచుస్తున్నారని తెలిపారు. చెత్తకు పన్ను వేసిన ప్రభుత్వాన్ని చెత్త ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, బుడుమూరి గోవింద్, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోలరావు, బాదరు బాలరాజు పాల్గొన్నారు.

## బీచ్ రోడ్డులో 'వైజాగ్ ఆటో ఫెస్ట్'

ఆరిలోవ, జనవరి 23, ప్రభాతవార్త



వచ్చే నెల 11, 12 తేదీల్లో రెండు రోజుల పాటు 'వైజాగ్ ఆటో ఫెస్ట్ -2023' ఆర్కేబీచ్‌లో నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా విహాన్ ఎలక్ట్రిక్స్ నేతృత్వంలో సోమవారం వైజాగ్ ఆటో ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వహాకులు మాట్లాడుతూ సుమారు 20పైగా స్టాల్స్ ఏర్పాటు చేయునున్నట్లు తెలిపారు. అద్భుతమైన విస్తృత శ్రేణి వాహనాలు ఈ ఆటో షోలో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహాస్ ఎలక్ట్రిక్స్ నల్లిమిల్లి వెంకటరెడ్డి, స్కావ్ డిజైన్స్ డైరెక్టర్ ప్రశాంత్, చిరంజీవి ఆటోటెక్ కె.సి.పి సోమేశ్వరరావు, సూరిరెడ్డి బాబు విద్యాసాగర్, కొమకి, డిఏఓ వెంకటహరికుమార్, సుధాకర్ నాగలపాటి, ఎథర్, ఎస్ఎన్ ఆటో, వినయ్, గ్రావిటి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదినం ఘనంగా నిర్వహించిన నాగజగదీష్

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ ఈశ్వరరావు, బొడ్డేడ నూకరాజు, కర్రి కళ్యాణ్ షేక్ ఖాదర్ మద్దాల వర, కర్రి ప్రసాద్, పిలా శ్యామ్, పెంటకోట శివరాం, బుద్ధ ఈశ్వరరావు వానపల్లి కోటేశ్వరరావు కోరుకొండ అప్పారావు, కాండ్రేగుల రాము దానబోయిన గంగాధర్, బుద్ధ మహాలక్ష్మీనాయుడు, నూకరాజు, లక్ష్మీ అప్పారావు, రేఖ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్న్‌షిప్ మేనేజ్మెంట్‌పై అధ్యాపకులకు శిక్షణ

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త



కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్న్‌షిప్ మేనేజ్మెంట్ పై అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. డాక్టర్ విఎస్ కృష్ణప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో ఇంర్నిప్, అప్రెంటిషిప్ నిర్వహణ, లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టంపై మూడు రోజుల రెండవ దశ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభోత్సవ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సోమవారం 23 నుంచి 25 జనవరి వరకు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం నోడల్ రిసోర్స్ సెంటర్ అయినటువంటి కృష్ణ డిగ్రీ కళాశాల అటానమస్‌లో జరుగును. ఈ నోడల్ రిసోర్స్‌సెంటర్ పరిధిలోని 12 కళాశాల నుంచి అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డా.ఐ విజయబాబు పాల్గొని మాట్లాడుతూ విద్యార్ధులలో నైపుణ్యాలను పెంపొందించుటకు ఇంటెన్షిప్ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ డా.పి శ్రీవాణి, వైస్ ప్రిన్సిపల్ డా.పి జయ, నోడల్ ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్, మాస్టర్ ట్రైనర్ డా.జి రాజశేఖర్, మాజ్టర్ సి హెచ్ వి సాయికృష్ణ,డాక్టర్ జి గీతాంజలి, డా. శంకర్ డాక్టర్ పి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## సీఐ సోమశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నగర మేయర్

ఆరిలోవ, జనవరి 23, ప్రభాతవార్త



ఆరిలోవ సీఐగా బాధ్యతలు స్వీకరించిన సోమశేఖర్‌ను సోమవారం నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాం అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం మేయర్ స్థానికంగా ఉన్న సమస్యలను సీఐ సోమశేఖర్‌కు వివరించారు. శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి శాంతిభద్రలకు భంగం కలిగిస్తున్న ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐను కోరారు.

## 26న జ్ఞానాపురం యాదవుల వనభోజనాలు

జ్ఞానాపురం, జనవరి 23, ప్రభాతవార్త

జ్ఞానాపురంలో యాదవులు ఏటా నిర్వహించే వార్షిక వనభోజన కార్యక్రమాన్ని ఈనెల 26 రిపబ్లిక్ దినాన నిర్వహించనున్నట్టు యాదవ సంఘం అధ్యక్షులు శ్రీముసిరి రాజేష్ తెలిపారు. స్థానిక శివాజీపాలెంలో ఉన్న శివాజీ పార్కులో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. దీనికి సంబందించిన బ్రోచర్‌ను స్థానిక యాదవ పెద్దలు, సంఘ నాయకులు విడుదల చేశారు. గత పాతికేళ్ళుగా ఏటా యాదవ సంఘం అధ్వర్యంలో వనభోజన ఉత్సవాన్ని నిర్వహించి యాదవ ఐక్యతను పెంపొందించుకుంటున్నారు. విశిష్ట అథిదులుగా మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎంఎల్‌సి చిని న్నబోయిన వంశీకృష్ణ, మాజీ ఎంఎల్‌ఏ పల్లా శ్రీనివాసరావు, డాక్టర్ వై.ఎస్.ఆర్. యూనివర్సిటీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పి.శ్యామ్‌ప్రసాద్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు, పోర్టుట్రస్ట్ సీనియర్ డిఎంఎం జోగా కృష్ణమూర్తి, విశాఖజిల్లా యాదవ యువత అధ్యక్షులు పల్లా దుర్గారావు తదితరులు పాలో గ్గనేందుకు ఆహ్వానాలు అందజేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కడుపుకొట్ల లియోజీరావు, నూనెల జోజిబాబు, దుక్క మరియదాసు, పాత్రపల్లి రాజేష్‌లను సన్మానించనున్నట్టు రాజేష్ తెలిపారు.41వ వార్డు జ్ఞానాపురంలో ఉన్న యాదవులంతా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పెద్దలు, అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు ఉరిమిటి రమేష్‌బాబు కోరారు. ఆదివారం బ్రోచర్‌ను రాజేష్, నమ్మి మరియదాసు, గొలగాని మోహన్‌కృష్ణ, లియోజీరావు, ఉప్పులరాజు, రమేష్, యలమంచిలి దివాకర్, దుక్కా ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త

జివిఎంసి 33వ వార్డు సాయిబాబా వీధిలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గండిబాబ్జి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, వార్డు క్లస్టర్ ఇన్‌చార్జ్, టిడిపి రాష్ట్రబిసి సాధికారక సమితి గవర సామాజిక వర్గం మెంబర్ విల్లూరి తిరుమలదేవి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీ, జాతీయ పార్టీ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ 40వ జన్మదినవేడుకలను ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల ఆధ్వర్యంలో జన్మదిన కేక్‌నుకట్‌చేసి ఒకరికి మరొకరు తినిపించుకుని నారాలోకేష్‌కు బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపారు.అనంతరంయువగళంపేరుతో పాదయాత్ర ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా 400రోజులు 4000 కిలోమీటర్ల కుప్పం నుండి ఇచ్ఛాపురంవరకుపాదయాత్ర జైత్రయాత్రకావాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా యువగళం పోస్టర్‌ను విడుదల చేసారు.సమావేశంలో గంధ సత్య, సిగంపల్లి మాధవి, సూరిసెట్టిశంకర్రావు, ఎల్లాజీ,తరుణ్, వెంకట్రావు,రాజు,ప్రభు, వెంకటావురాజు, ప్రభు, పొట్నూరి మీనాక్షి, లంకా కనకదుర్గ, గోకా రాణి, శ్రీలక్ష్మి, ఎండి శర్మ, పి.ఈవ్వరమ్మ, పెనగాడి లక్ష్మి,ఈ.శ్రీదేవి, ద్రాక్షాయణి,రాజాం సత్యవతి,రాజం తులసి, బొడ్డేటిబిందు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏటికొప్పాక షుగర్ ప్యాక్టరీ కార్మికుల బకాయిలు చెల్లించండి

అనకాపల్లి, జనవరి 23, ప్రభాతవార్త

ఏటికొప్పాక షుగర్ ప్యాక్టరీ కార్మికులకు గత 4 సంత్సరాలుగా బకాయి ఉన్న వేతనాలు 8కోట్లురూపాయలు చెల్లించాలని కోరుతూ సోమవారం అనకాపల్లి జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్దకార్మికులుధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరఖు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు గుండుబోగుల గోవిందరావు, కరెడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా జీతాలు అందక కార్మికులు పస్తులతో జీవిస్తున్నామని తెలిపారు.

## గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

అనకాపల్లి, జనవరి 23, ప్రభాతవార్త

ఈనెల 26వ తేదీన గురువారం జరిగే తణతంత్ర దిన్సోవాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి ఆదేశించారు.

## నేతాజీ 126వ జయంతి సందర్భంగా పుస్తకాలు, పలకలు పంపిణీ

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త



నేతాజీ 126వ జయంతి సందర్భంగా విద్యార్థులకు పుస్తకములు పలకలు పంపిణీ కార్యక్రమం నరనరాల్లో దేశభక్తిని పెంపొందించుకున్న నేతాజీ అని బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ తెలిపారు. రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో పద్మనాభ మండలం ఇసుకల పాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకములు పంపిణీ కార్యక్రమం చేశారు. ముందుగా నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారని ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండలం అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పాలూరు కృష్ణారావు, మహంతి అప్పలరమణ యువమోర్చా మండల అధ్యక్షుడు హంస మహేష్, పాఠశాల సిబ్బంది, విద్యామోహన్,మహేశ్వరావు, విద్యాకమిటి వైస్ చైర్మన్ బి రత్నాలు, హంస లక్ష్మీ హంస బంగారు నాయుడు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పలకలు పెన్నులు స్వీట్స్ పంచారు.

# చేతిలో చెయ్యేసి చెబుతున్నా-నీ సమస్య నేను పరిష్కరిస్తా

## బాధితుడికి భరోసా ఇచ్చిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



తమ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన బాధితుల గోడు వినడానికి కూడా చాలామంది నాయకులు ఇష్టపడరు. జనం చెప్పుకునే సమస్యలు విన్నా, పరిష్కారం చూపకుండా, మాట్లాడితే అంటూ వెనుదిరిగే నేతలు లేకపోలేదు. బాధితుల సమస్యలను పరిష్కరిస్తానని చేతిలో చెయ్యేసి చెప్పి భరోసా ఇచ్చే నాయకులు ఎంతమంది ఉంటారు, నేటి తరం నాయకుల్లో ఇటువంటి నాయకులను వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. అందులో గుడివాడ అమర్నాథ్ ఒకరు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి రూరల్ మండలం అక్కిరెడ్డిపాలెం మెట్టమీద కాలనీలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను అందచేస్తున్న అమర్నాథ్‌కు సాలు పెంటయ్య అనే వ్యక్తి ఆయన తనగోడును మంత్రి అమర్నాథ్‌కు వెళ్లబోసుకున్నాడు. పెంటయ్య తల్లిదండ్రుల నుంచి విడిపోయి భార్యాబిడ్డలతో గ్రామంలోని మెటకొండమ్మ గుడి సమీపంలో జీవనం సాగిస్తున్నాడు. చాలాకాలం కిందట పెంటయ్యకు ప్రభుత్వం మూడ సెంట్ల స్థలాన్ని మంజూరు చేసింది. ఆ స్థలానికి పక్కనే కళ్యాణమండపం నిర్మిస్తున్నందువలన స్థానిక పెద్దలంతా కలిసి పెంటయ్య స్థలాన్ని కూడా కళ్యాణమండపానికి ఇవ్వమని కోరారు. దాంతో పెంటయ్య స్థలాన్ని కళ్యాణమండపానికి ఇచ్చేశాడు. అప్పటి నుంచి స్థలం లేక, సొంత ఇల్లు లేక అత్తవారి ఇంటివద్ద జీవనంసాగిస్తున్నాడు. తమ గ్రామంలో ఏర్పాటుచేస్తున్న జగనన్న కాలనీలో తనకు కనీసం సెంటున్నర స్థలమైనా ఇవ్వమని పెంటయ్య చాలాకాలంగా అధికారులను వేడుకుంటున్నాడు. ఇంటిస్థలంకోసంఎదురుచూస్తునే ఉన్నాను.దరఖాస్తు ఆర్జీలు దగ్గరికి వెళ్ళేటప్పటికిరిజెక్ట్అవుతోందని ఆయన మంత్రి అమర్నాథ్‌వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే అమర్నాథ్, పెంటయ్య చేతిలో చేయివేసి నీసమస్య తక్షణం పరిష్కారం అయ్యేలా చూస్తా అని హామీ ఇచ్చారు. ఈ సన్నివేశం చూసి అక్కడున్న స్థానికులను ఆకట్టుకుంది. ఇదిలా ఉండగా గ్రామ ప్రజలకు రక్షిత నీటిని అందించే కార్యక్రమంలో భాగంగా 10.30 లక్షల రూపాయలతో నిర్మించే ఓవర్ హెడ్ ట్యాంక్‌కు మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి మంజూరైన పథకాలు సంబంధించిన లబ్ధి పత్రాలను మంత్రి అమర్నాథ్ లబ్ధిదారులకు అందచేశారు. గ్రామంలో కాలువల ఏర్పాటుకు తక్షణం చర్యలు తీసుకుంటామని ఆయహామీ ఇచ్చారు. ఈ గ్రామంలో చాలా మందికి సాంకేతిక పరంగా పథకాలు అందకపోవడం పట్ల మంత్రి అమర్నాథ్ సచివాలయ సిబ్బందిని పిలిచి ఆరా తీశారు. వీలైనంత వరకు ప్రజలకు సహకరించడానికి సచివాలయ సిబ్బంది పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా వికలాంగుడికి ఎలెక్ట్రికల్ చక్రాల బండి ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఒకవికలాంగురాలు ఇంటిస్థలం కోసం మంత్రిని కోరగా, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాపాలన కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఉన్న సమస్యలతో పాటు, ప్రభుత్వపరంగా పరిష్కారంకాని వ్యక్తిగత సమస్యలను కూడా పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లెసూరిబాబు, అక్కిరెడ్డిపాలెం సచివాలయ కన్వీనర్, నారాయణస్వామి, మామిడి ధనలక్ష్మి, సీరంరెడ్డి అప్పలరాజు, సాలపు అప్పలనాయుడు, మాజీ రెసిడెంట్ బోయినపల్లివెంకటరఘు, ఎ.రాజశేఖర్, బొండా అప్పారావు, ఆర్ గోపి, పి.శ్రీనివాస్, కలగా గున్నయ నాయుడు, సాలపు నందిబాబు, బోడి గోవింద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# భోగాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

## ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలం భోగాపురం సచివాలయం బోగాపురం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు) మాజీ డీసీసీబీ చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ జగనన్న పరిపాలనలో వాళ్ల కుంటుంబాలకు అందిన సంక్షేమ పథకాలు ద్వారా వారికి చేకూరిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైనా పథకాలు అందని కుటుంబాలకు తక్షణమే వారికి ఆ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయం సిబ్బందిని, ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం అనంతరం సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే చేతులమీదుగా వారి సొంత నిధులతో కొనగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్‌ను వాలంటీర్లకు చిరుకానుకగా తేజ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం ప్రజాప్రతి నిధులు నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ డ్రైవర్ల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

## ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్



విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ డ్రైవర్లకు కేటాయించిన ఇళ్లస్థలాలకు సంబంధించి తలెత్తిన సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ది విశాఖపట్నం డిస్ట్రిక్ట్ ఏపీ స్టేట్ గవర్నమెంట్ డ్రైవర్స్ మ్యూచివల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ విజ్ఞప్తి చేశారు. పరదేశిపాలెంలోని డ్రైవర్ల కాలనీలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సోమవారం సొసైటీ చైర్మన్ జె.సత్యనారాయణ, సెక్రటరీ కె త్రినాధరావు, వైస్ చైర్మన్ పి ఎల్లయ్యలు ఇక్కడ వివరించారు. త్వరలో జేసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఇక్కడికి రానున్నారని తామంతా కలిసి ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశానికి 120 మంది ప్రభుత్వ డ్రైర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో 2021-22 ఆర్థిక సంవత్సర ఆడిట్ నివేదిక, జమా ఖర్చులను ఆమోదించినట్టు తెలిపారు. సొసైటీ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని పాలకవర్గం నిర్ణయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ శ్రీనివాసరావు, హాజరు కాగా మహాజన సమావేశంలో ప్రధాన కార్యదర్శి వై.నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు వై.సత్యనారాయణ, పి.శేషగిరిరావు, డి.వెంకటరావు, కె వీ రాజు, పి.నారాయణరావు, బి ప్రకాశరావు, ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ 126వ జయంతి వేడుకలు



విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

శ్రీగాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో ప్రకృతి చికిత్సలయ మహారాణిపేట ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎస్ లక్ష్మినారాయణ ముందుగా నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేతాజి 1897జనవరి 23న కటక్‌లో జన్మించారని పసిప్రాయం నుంచే నరనరాల్లో దేశభక్తిని పెంపొందించుకున్నారని అన్నారు. చిరుప్రాయంలోనే జాతీయ కాంగ్రెస్ అద్యక్షుడిగా పనిచేశారని, ఆజాద్ హిందూ ఫౌజ్ స్థాపించి, యువతకు శిక్షణ ఇచ్చి స్వరాజ్య సంగ్రామంలో పాల్గొనేందుకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్ శ్రీలక్ష్మి, జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, ఎస్ మహేష్, చాతుర్య, క్షీరాబ్ది దుతి, గేదెల శ్రీహరి, శ్రీనివాస్, డా.వైలక్ష్మణరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం జిల్లా బాక్సింగ్ క్రీడాకారులకు మూడు బంగారు పతకాలు

విశాఖపట్నం జనవరి 23, ప్రభాతవార్త

ప్రకాశం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులో జరిగిన బాక్సింగ్ క్రీడా పోటీల్లో ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ తరుపున విజయనగరం జిల్లా బాక్సింగ్ క్రీడాకారులు మూడు బంగారు పతకాలు సాధించడం జరిగింది. ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి చేతుల మీదుగా సర్టిఫికేట్లు బంగారు పతకాలు అందజేశారు. పతకాలను సాధించిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.





# గీతంలో పురూలియా చాహు నృత్యప్రదర్శన

## అద్యంతం ఆకట్టుకున్న బెంగాలీ కళాకారులు



రుషికొండ, జనవరి 23, ప్రభాతవార్త

ప్రపంచ వారసత్వ సాంస్కృతిక నృత్యంగా యునెస్కో గుర్తింపు పొందిన ప్రసిద్ధ బెంగాలీ కళాకారుల నృత్యం పురూలియా చాహు నృత్య ప్రదర్శన గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయంలో సోమవారం అధ్యాపకులను విద్యార్థులను అద్యంతం మంత్రముగ్ధులను చేసింది. గీతం హెరిటేజ్ క్లబ్, స్పిక్‌మేక్ సంస్థ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో బెంగాలీ కళాకారుల బృందం తమాల్ కాంతి రజాక్ నేతృత్వంలో సంప్రదాయ వేషధారణ, సంగీతంతో పురూలియా చాహు నృత్యాన్ని ప్రదర్శించింది. దుర్గాదేవి వేషధారణతో పాటు శివుడు, రాక్షసులు, అడవి మృగాలను వేదికపై ఆవిష్కరిస్తూ చేసిన నృత్యం ఆహుతులను మైమరపింప చేసింది. భారతీయ ఇతిహాసాలలోని ఘట్టాలను తమ అభినయంతో బెంగాలీ కళాకారులు ప్రదర్శించిన తీరు ప్రశంసలను అందుకుంది. కార్యక్రమాన్ని ముఖ్యఅతిధిగా ప్రియదర్శిని ఘోష్ ప్రారంభించగా గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్, గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమనిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి నళిని, గీతం స్పిక్‌మేకే కోఆర్డినేటర్ డాక్టర్ అముక్తమాల్యద తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాలు

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం తెలుగు విభాగం చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్లు, నెహ్రూ యువజన కేంద్రం సయుక్తంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై.లక్ష్మి నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనం చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కెన్ ఫౌండేషన్ సొసైటీ ఫౌండర్, ప్రెసిడెంట్ పి సంతోష్ పాల్గొని మాట్లాడుతూ నేతాజీ గొప్పతనాన్ని విద్యుర్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువజన కేంద్ర జిల్లి యువజనాధికారి జి.మహేశ్వరరావు, కళాశాల ఏజీఓ డా.కె సుధ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఏ డి.పుష్పలత, ఎన్‌వి పద్మకుమారి, సిహెచ్ తేజస్విని, అనురాధ, తెలుగు అధ్యాపకురాలు బి.రాధమ్మ, అధ్యానకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పతకాలు సాధించిన గండి సత్యనారాయణ, కార్తికేయ





విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

ఆగ్రా ఏకలవ్య స్టేడియంలో జరిగిన కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సన్సద్ ఖేల్ స్పర్ధ క్రీడా పోటీలు ఈనెల జనవరి 19 నుంచి 22 వరకు ఆగ్రాలో నిర్వహించారు. క్రాస్ బౌ రైఫిల్ షూటింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరుపున పాల్గొనడానికి ఏడు రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు పోటీపడ్డారు. నేషనల్ లెవెల్ బాలురు అండర్ 14, అండర్ 20, క్రాస్ బౌ రైఫిల్ షూటింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ గొర్రిపూడికి చెందిన గండి సత్యనారాయణ యు-20, (585/600) గండి కార్తికేయ యు-14 (592/600) రికార్డ్ స్థాయిలో ప్రధమ స్థానం సాధించారు. కేంద్ర నాయ్యశాఖమంత్రి ఎస్ పి సింగ్ బఘెల్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందుకున్నారు.

# చిత్రకళలో జాకబ్‌రాజుకు గోల్డెన్ అవార్డు

గోపాలపట్నం, జనవరి 23, ప్రభాతవార్త



స్థానిక ప్రశాంత్‌నగర్‌కు చెందిన విశ్రాంత ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ జాకబ్‌రాజు చిత్రకళలో ప్రతిష్టాకరమైన గోల్డెన్ అవార్డును అందుకున్నారు. కోనసీమ చిత్రకళా పరిషత్తు నిర్వహించిన 33వ అంతర్జాతీయ ఆర్ట్ కాంపిటీషన్లో ఆయన ప్రధమ స్థానంలో నిలిచారు. రాష్ట్ర దృశ్యకళల అకాడమీ చైర్ పర్సన్ కుడిపూడి సత్య శైలజ భరత్, తూర్పు, పశ్చిమ పట్టభద్రుల శాసనమండలి సభ్యుడు ఇల్లా వెంకటేశ్వరరావులు అవార్డును అందించారు. కిషోర్ ఫైన్ ఆర్ట్స్‌కు చెందిన చిన్నారులు పి.జశ్వంత్ రుహాన్, కె.సిద్ధులు కూడా తమ కేటగిరీలలో బంగారు పతకాలు సాధించారు.

# 98వ వార్డులో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

సింహచలం, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారలోకేష్ జన్మదినం వేడుకలు 98వ వార్డు సింహచలంలో ఘనంగా వార్డు కార్పొరేటర్ పి.వి. నరసింహం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు వంగళపూడి అనిత తొలిపావంచా వద్ద ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న యువతను ప్రోత్సహించేందుకు యువగళం పేరుతో చేపట్టిన 400 రోజుల పాదయాత్రను విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం మాట్లాడుతూ పాదయాత్రను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం బ్రిటిష్ కాలంనాటి చట్టాలను తీసుకొచ్చి జివో నెంబరు 1ను విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పంచదర్లా శ్రీనువాసు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సతివాడ శంకరరావు, గుసిడి అవినాష్, జి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించినా డా.బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే నారా లోకేష్ యువగళం పాదయాత్ర నిర్వహిస్తామని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. లోకేష్ పాదయాత్ర చేస్తుంటే జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి అని అన్నారు. సోమవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా అనకాపల్లి పట్టణంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరము పాదయాత్ర విజయవంతం కావాలని 101కొబ్బరి కాయలు కొట్టారు. 200 మంది మహిళలతో లోకేష్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రింగ్ రోడ్డులోని ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి బెలూన్లు గాలిలోకి వదిలారు. అనంతరము భీముని గుమ్మంలోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు, మహిళలకు చీరలను, దుప్పట్లను, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, కాయల మురళి, బివిఎంకె జోగినాయుడు, కోణతాల శ్రీనివాసరావు, పోలారపు త్రినాధ్, సంకర్ల పద్మలత, కర్రి బాబీ, రెబాక ప్రసాద్, ఎంపిటిసి తోటాడ విజయ్, సాయి రాజు, అక్కిరెడ్డి రమణాబాబు సురేష్,సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో సుభాష్ చంద్రబోస్ చిత్రకళాప్రదర్శన



విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి పురష్కరించుకొని విశాఖలో శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులు నేతాజీ జీవిత ఘట్టాలను విరిస్తూ చిత్రీకరించిన 125 చిత్రాలను ప్రదర్శించడం జరిగింది. శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ కాపులుప్పాడలో జనవరి 23, నుంచి 25వ తేదీ వరకూ ఈ ప్రదర్శన జరుగుతుంది. నాలుగవ తరగతి నుంచి పన్నెండవ తరగతి వరకు గల 75 మంది విద్యార్థులు పాల్గొని ఈ చిత్రాలను ఎంతో అద్భుతంగా చిత్రీకరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముఖ్యఅతిధులుగా రిటైర్డ్ ప్రొ.వి రమేష్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, ప్రముఖ చిత్రకారుడు ఆర్టిస్ట్ రిటైర్డ్ ప్రొఫెసర్ జి రవీంద్రరెడ్డి, పాల్గొని జ్యోతిప్రజ్వలన అనంతరం ముఖ్యఅతిధులు మాట్లాడుతూ ఆర్ట్ అనేది ఒక అలవాటుగా మలచుకోవాలని అని అన్నారు. శ్రీ ప్రకాష్ విద్యార్థులకు లభించిన చక్కటి అతిధులు మాట్లాడుతూ ఆర్ట్ అనేది ఒక అలవాటుగా మలచుకోవలని ప్రకాష్ విద్యార్థులకు లభించిన చక్కటి అవకాశం అని దీనిని వినియోగించుకోని విద్యార్థులు అభివృద్ధి చెందాలని రమేష్ అన్నారు. రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ఆర్ట్ అనేది విద్యలో భాగంగా విద్యార్థులు నేర్చుకోవాలని పాఠశాల ఈ అవకాశం కల్పించడం చాలా అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించిన పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ ముఖ్య అతిధులు అభినందించారు. ఈ సందర్భంగా వాసుప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ సృజనాత్మకతను జోడించి 6నెలలుగా ఎంతో కష్టపడి వివిధ రకాలైన కలర్స్ వాటిని ఉపయోగించి కడురమ్యంగా నేర్పుగా చిత్రాలను చిత్రీకరించారని ఓర్పు అనేది విజయానికి తొలి మెట్టు అని అది విద్యార్థులు సాదించారని తెలిపారు. గతంలో తమ పాఠశాలలో ఉంచిన ఈ చిత్రకళా ప్రదర్శనలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, నగరంలోని పలువురు ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొని ప్రదర్శనను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల దేశభక్తిని సృజనత్మకతను ప్రశంసించారు.

# పేద ప్రజలకు ఆర్థిక స్వాలంబన చేకూర్చడమే ముఖ్యమంత్రి లక్ష్యం..

## 46వ వార్డు కొండవాలు ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కె కె రాజు

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డు మధుసుదననగర్ సచివాలయం మధుసుదన్ నగర్, డిఎల్‌డి కోటర్స్, కొండవాలు ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆర్థిక స్వాలంబన చేకూర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూన్నారని అన్నారు. ప్రతి గడపలోనూ ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, 14వ వార్డు కార్పొరేటర్ అనిల్‌కుమార్ రాజు వార్డు అధ్యక్షులు కె పి రత్నాకర్, 46వ వార్డు నాయకులు బలిరెడ్డి గోవింద్ చిన్నా, యన్ క్రిష్ణ, యన్ వి రమణ, నరసింగరావు, యస్ రామారావు కె రామారావు, లావణ్య, ఈశ్వరరావు, జి అప్పారావు, అప్పల రెడ్డి, జె రమణ, సీతయ్య రెడ్డి, శ్రీనుదేవి, బాల, ఎన్ ఈశ్వరరావు, సీనియర్ నాయకులు, వసంతల అప్పారావు, బోగవల్లి గోవింద్, షేఖ్ బాబ్జి, వై వి ఎన్ రాజు, కృపా ముక్క రమణ, వై సిందార్థ, సొండి, సురేష్, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సిబ్బంది పాల్గొన్నారు.




యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తగరపువలస బ్రాంచ్

ప్లాట్ నెం.36, దుర్గా ప్యాలెస్, సంతపేట, భీమిలి రోడ్డు, తగరపువలస, విశాఖపట్నం-531162

**స్వాధీనత ప్రకటన**

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 24/08/2022వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 11,33,031.49 (అక్షరాల పదకొండు లక్షల ముప్పై మూడు వేల ముప్పై ఒక్క రూపాయలు మరియు నలభై తొమ్మిది పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీమతి బండారు వరలక్ష్మి మరియు శ్రీ బండారు మధుబాబు** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **21-01-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తగరపువలస బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 11,33,031.49 (అక్షరాల పదకొండు లక్షల ముప్పై మూడు వేల ముప్పై ఒక్క రూపాయలు మరియు నలభై తొమ్మిది పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**(డాక్యుమెంట్ నెం.6599/2015, భీమునిపట్నం ఎస్ఆర్ఓ, శ్రీ బండారు మధుబాబు పేరునగల ఆస్తి):** విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, భీమునిపట్నం మండలం, భీమునిపట్నం మున్సిపాలిటీ పరిధి, చిట్టివలస గ్రామం, వెలమపేట, వార్డు నెం. 13, బ్లాక్ నెం. 59, సి.జె. మిల్స్ రోడ్డు దగ్గర, ఎస్.నెం. 34/4, అసెస్‌మెంట్ నెం. 1089007003, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం. 2858 & 7822, ఇంటి డి.నెం. 4-59-137, మొత్తం 116 చ॥గ॥ లేదా 97.44 చ॥మీ॥ స్థలంలో **77.32 చ॥గ॥ స్థలం మరియు అందులోని 1వ అంతస్తు 935 చ॥అ॥, 2వ అంతస్తు 170 చ॥అ॥ గల ఆర్‌సిసి శ్లాబ్ ఇల్లు. మొత్తం ఆస్తికి హద్దులు:** తూర్పు: శీల రమేష్ యొక్క శ్లాబ్ ఇల్లు, దక్షిణం: 2 అ॥ రస్తా, పడమర: 3 అ॥ రస్తా మరియు 1వ అంతస్తుకి వెళ్ళే మెట్లు, ఉత్తరం: సి.జె. మిల్స్‌కు వెళ్లే రోడ్డు.

తేది: 21.01.2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



APGVB

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

రీజనల్ ఆఫీస్, ఎమ్.ఆర్.ఓ ఆఫీస్ దగ్గర, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం

ఇ-మెయిల్ : rmvisakhapatnam@apgvbbank.in

**స్వాధీనత ప్రకటన**

రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, ఎమ్.ఆర్.ఓ ఆఫీస్ దగ్గర, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13 (2) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : శ్రీ కాగితాల గోపాల్ రెడ్డి, తండ్రి. అప్పల రెడ్డి,** డి.నెం.44-18-31, తాటిచెట్లపాలెం, విశాఖపట్నం-530016 **(టి ఎల్ & వి ఎల్ ఖాతా నెం. 73149736448 & 73128158154** రైల్వే న్యూ కాలనీ బ్రాంచి) వారి బకాయి సొమ్ము **తేది.26.05.2021** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.13,94,056/- (అక్షరాల పదమూడు లక్షల తొంభై నాలుగు వేల యాభై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.27.05.2021** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా వారిని కోరుతూ **తేది.27.05.2021 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.20.01.2023 న నిర్మాణాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.26.05.2021 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.13,94,056/- (అక్షరాల పదమూడు లక్షల తొంభై నాలుగు వేల యాభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు తేది.27.05.2021** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ మరియు అన్ని సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి తో సహా **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, ఎమ్.ఆర్.ఓ ఆఫీస్ దగ్గర, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 30 రోజులలోపు సదరు ఋణాన్ని తిరిగి బ్యాంకుకు చెల్లించుటలో విఫలమైనచో ఋణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడం జరిగింది. ఋణగ్రహీత క్రింద పేర్కొన్న ఆస్తిని రూల్ 8లోని సబ్-రూల్ (5) లో పేర్కొన్న విధంగా విక్రయిస్తారు మరియు సెక్యూరిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 & 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ నోటీసును పరిగణించడం జరుగుతుంది.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ కాగితాల గోపాల్ రెడ్డి గారిచే తనఖా ఉంచబడిన స్థిరాస్తి**

విశాఖపట్నం, జి.వి.ఎమ్.సి పరిధి, సర్వే నెం.25/16 లోని దొండపర్తి గ్రామం నందు 203 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలంలోని 1680 చ॥అ॥లులోని గ్రౌండ్ ఫ్లోర్, 1680 చ॥అ॥లులోని మొదటి అంతస్తు, 1680 చ॥అ॥లులోని రెండవ అంతస్తు, కొత్త అసెస్‌మెంట్ నెం.1086197470, ఆస్తి పన్ను నెం.58649, డి.నెం.44-18-31 తో కలదు. **మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు** : కొయిలాడ జగన్ జ్యోతి యొక్క ఆస్తి, **పడమర** : బి. భాస్కర రావు యొక్క ఆస్తి, **ఉత్తరం** : 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : షేక్ యాకుబ్ మరియు ఇతరుల యొక్క ఇల్లు. **కొలతలు : తూర్పు** : 61 అ॥లు లేదా 18.60 మీ॥లు, **పడమర** : 63 అ॥లు లేదా 19.20 మీ॥లు, **ఉత్తరం** : 30 అ॥లు లేదా 9.14 మీ॥లు, **దక్షిణం** : 30 అ॥లు లేదా 9.14 మీ॥లు.

తేది : 20.01.2023 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

## పాడేరులో ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



### ఆలయంలో ప్రత్యేక పూజలు

పాడేరు, జనవరి23,ప్రభాతవార్త

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 216బ రీజియన్ 6 జోన్ 2 వాసవి క్లబ్ పాడేరు హిల్స్, వనిత మోద మాంబ పాడేరు హిల్స్ క్లబ్ సభ్యులు సోమవారం వాసవి మాత ఆత్మార్పణ రోజు సందర్భంగా పాడేరులో గల అయ్యప్ప స్వామి ఆలయం దగ్గర ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి క్షీరాభిషేకం, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ శ్రీనాథ్ శ్రీను, ఇమీడియట్ పాస్టర్‌గా ఉన్నారు. జోన్ చైర్‌పర్సన్ శ్రీనాథ్ మని వాసవి క్లబ్ పాడేరు హిల్స్ ఫాస్ట్ ప్రెసిడెంట్ కొండా జి 2023 క్లబ్ ప్రెసిడెంట్ సంతోష్ సెక్రటరీ రమేష్ ట్రెజరర్ అప్పారావు అలాగే వనితమోదం అమ్మ పాడేరు వీల్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్ మనీ సెక్రటరీ బి.గౌతమి ట్రెజరర్ ఎస్ శ్రావణి క్లబ్ సభ్యులందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## యూనియన్ సభ్యుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

పాడేరు, జనవరి23,ప్రభాతవార్త



మోద ఉమానీలకంఠేశ్వర యూనియన్ సభ్యులు సీనియర్ కీ.శే.పొట్నూరి వెంకటరమణ (చింతల వీధి రమణ) దశ దినాసంస్మరణ సభను సోమవారం కుటుంసభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొంత ఆర్థిక సహాయాన్ని చెక్ ద్వారా రూ.3వేలు వ్యక్తి గతంగా మరో రూ.5వేలు మొత్తం రూ.8 వేలు కుటుంబసభ్యులకు అందజేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, ప్రధాన కార్యదర్శి సందడి దామోదరం, పట్నాయక్ శేకర్, కోట సన్యాసిరావు(చిన్న), మఠం స్వామి నాయుడు, గొకడ కృష్ణారావు, సరమండ వరప్రసాద్, వంతల అర్జున్, ఒలిబిరి బాలరాజు, కొర్రా రాజా, ఒలినిరి సతీష్, అరికిరెడ్డి మధు, మత్స్యరాజు, చంటిబాబు, సింహాద్రి, బబ్లూ, ఎరికిరెడ్డి అనిల్, శంకర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మరో పదేళ్లు పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం

పాడేరు, జనవరి23,ప్రభాతవార్త



ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మరో పదేళ్లు పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం తీసున్న నిర్ణయంతో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి వైసిపి ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌కి గిరిజన ప్రజలు ఎప్పుడు అండగా ఉంటామని సంతోషం వ్యక్తపరిచారు. పాడేరు మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, ఎఎంసి చైర్మన్ కూతంగి సూరిబాబు, మాజీ ఎంపీపీ సీదరి మంగ్లన్న, సర్పంచులు వంతాల రాంబాబు, వనుగు బసవన్న దొర, గబ్బాడ చిట్టిబాబు, కుర్రబోయిన సన్నిబాబు ఎంపి టిసిలు లకే రామకృష్ణ పాత్రుడు, తూపురు ఎర్రయమ్మ, దూసురు సన్యాసిరావు, కుంతూరు నరసింహమూర్తి, సీనియర్ నాయకులు పసుపుల సత్యనారాయణ, మినుముల కన్నా పాత్రుడు, పలసి రామారావు, బడ్నాయిని రాజారావు, ముదిలీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## 1/70 చట్టాన్ని రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై ఇన్‌ప్లీడ్ కావాలి

### అఫిడవిట్ దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్‌కి గిరిజన సంఘం విజ్ఞప్తి

పాడేరు, జనవరి23,ప్రభాతవార్త



1/70 చట్టాన్ని రద్దు చేయాలని సుప్రీంకోర్టులో గిరిజనేతరుడు దాఖలు చేసిన పిటిషన్‌పై అల్లూరి జిల్లా గిరిజనుల తరుపున పాడేరు ఐ.టి.డి.ఏ ఇన్ ప్లీడి కావాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కి గిరిజన సంఘం వినతిపత్రాన్ని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పల నరస సమర్పించారు. సోమవారం పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అప్పలనర్స మాట్లాడుతూ 1/70చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతం గిరిజన చట్టాలను చిత్తశుద్ధితో అమలు చేయాలనీ, గిరిజనలు సాగులో ఉన్నా భూములకు పట్టాలివ్వాలని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతంగా అనుభవిస్తున్న గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన సూరెడ్డి రమణారెడ్డి 1/70 చట్టంకు రద్దు చేయాలని దాఖలు చేసిన పిటిషన్ను గిరిజన సంఘం ఖండిస్తోందన్నారు. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నేటికీ స్పందించలేదని తెలంగాణ రాష్ట్రానికి చెందిన సురెడ్డి రమణారెడ్డి అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని దశాబ్దాల ఉద్యమాలు ఫలితంగా గిరిజన ప్రాంతంలో కొన్ని చట్టాలు వచ్చాయని ఆ చట్టాలు తెలియని వారే భూమి, ఉద్యోగం ఖనిజ సంపదాలు దోసుకోవడం కోసం 1/70 చట్టం ఆటంకంగా ఉందని దీనిని రద్దు చేయాలని పిటిషన్ దాఖలు చేశారని అన్నారు. ఇప్పటికే గిరిజన సలహా మండలి (టీఏసి) తీర్మానం ప్రకారంగా సుప్రీంకోర్టులో దాఖలైన జిఒ నెంబర్ 3పై రివ్యు పిటిషన్ నేటికీ విచారణ పూర్తి చేయలేదని ఐదవ షెడ్యూల్ క్లాజ్ టూ ప్రకారంగా చట్టబద్ధత కల్పిస్తామని టిఏసీలో తీర్మానం చేసి న్యాయ సలహా పేరుతో అడ్వకేట్ జనరల్ అభిప్రాయాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసి రెండు సంవత్సరాలు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వ చొరవ చూపించకపోవడంతో గిరిజన ప్రాంతంలో గిరిజన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయిందన్నారు. కావున తమరు పరిశీలించి సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేయాలని గిరిజన సంఘం కోరుతుందని అప్పలనర్స అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఐ.టి.డి.ఏ తరుపున ఇన్ ప్లీడ్ అవుతామని పేర్కొన్నారని ఆయన తెలిపారు. విచారణ నివేదిక ప్రకారం ఎల్.టి.ఆర్ కేసు నమోదు చేస్తామని, 1/70 చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని తహాశీల్దార్లకు ఆదేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి అప్పలనరస, హుకుంపేట మండలం 1/70 చట్టం పరిరక్షణ కమిటీ కన్వీనర్ టి.కృష్ణారావు, వైస్ ఎం.పి.పి ఎస్. కొండలరావు, మండల కో కన్వనర్ పట్టం పంచాయితీ సర్పంచ్, వైసిపి నేత పాడి పోతురాజు, మత్స్యపురం సర్పంచ్ సుబ్బారావు, డి.ఎల్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు పి.రంజిత్ కుమార్, టి.డి.పి నాయకులు పి.కామేశ్వరరావు, రాప ఎం.పి.టి.సి లక్ష్మమ్మ య్యా, కొట్నపల్లి ఎం.పి.టి.సి స్వామిబాబు, జన సేన నాయకులు సురేష్, బి.ఎస్.పి నాయకులు పాంగి కొండన్న, ఆదివాసీ సేన సిహెచ్. రాజు బాబు, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కె.రామారావు, సిపిఎం మండల కార్యదర్శి కె.లక్ష్మణతో పాటు హుకుంపేట మండలంలో 33 పంచాయితీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

నర్సీపట్నం జనవరి 23 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు నర్సీపట్నంలోని పెద బొడ్డేపల్లిలో ఉన్న నిరాశ్రయ వసతి గృహంలో మాజీ వార్డు సభ్యుడు, జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (బుజ్జి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నిరాశ్రయులైన పేదలకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నారా లోకేష్ నిండు నూరేళ్ళ సుఖసంతోషాలతో జీవించాలని, ఈ నెల 27న లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని, నర్సీపట్నం నియోజవర్గంలో మాజీ మంత్రి అయ్యన్న ఆధ్వర్యంలో తెలుగుదేశం జెండా రెపరెపలాడాలని, మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నానన్నారు. రెడ్డి నాని, దేవి, సంతోషిమాత శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పొడిగింపుపై సీఎంకి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పుష్పలత

చింతపల్లి జనవరి 23 ప్రభాతవార్త



ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పొడిగించడం రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరో 10 ఏళ్లపాటు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పొడిగించి ఆర్డినెన్స్ జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. దళిత, గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసం పది సంవత్సరాలు కాలపరిమితిలో ప్రతిభావంతంగా ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందటానికి, రిజర్వేషన్లు పొందటానికి ఈ ఆర్డినెన్స్ దోహదపడుతుందన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



చింతపల్లి జనవరి 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలు లోకేష్ బాబు పాదయాత్ర కోసం ప్రజలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. నారా లోకేషబాబు పుట్టినరోజు సందర్భంగా తన స్వగృహంలో కేక్ కోసి ఘనంగా పుట్టినరోజుని జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకేష్ బాబు యువగళం పాదయాత్ర విజయ విజయవంతం కావాలని కోరుకుంటున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడానికి ఈ పాదయాత్ర దోహదపడుతుందన్నారు వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి కానరావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లని లక్ష్మణరావు బంధ రమణ, జర్రా కోటి, పల్లమెంట్ మహిళా కార్యదర్శి సేవా ఈశ్వరమ్మ, మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, గంగాధర్, సుదర్శన్, దేవర గెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు ప్రాధాన్యతపై వ్యాసరచన పోటీలు



నక్కపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ప్రాధాన్యత అనే అంశంపై మండలస్థాయిలో వ్యాస రచన, వక్తృత్వం పోటీలను ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి డిప్యూటీ కలెక్టర్ రామలక్ష్మి ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ డి.సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో ఎన్నికల డి.టి.టి. తాతాచార్యులు సారథ్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు విద్యార్థులు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ పోటీలను హైస్కూల్ హెచ్.ఎమ్. రాణీలలిత, ఎపిక్ సీనియర్ అసిస్టెంట్ ఎస్.బి.పాప పరిశీలించారు. డిడి తాతాచార్యులు మాట్లాడుతూ 25న జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా నక్కపల్లి హైస్కూల్‌లో నిర్వహించిన పోటీలలో విజేతలకు ఉన్నతాధికారులు చేతులమీదుగా ప్రశంసాపత్రాలు బహుమతులు అందజేస్తామన్నారు. ఎన్.వి.ఎస్.ఆచార్యులు, పాఠశాలల ఉపాధ్యాయులు జె.నిర్మల పాల్గొన్నారు.

## లోకేష్‌ను దేవుడు ఆశీర్వదించాలి : కొప్పిశెట్టి

### నక్కపల్లి లోకేష్ పుట్టినరోజు వేడుక



నక్కపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి ఎమ్మెల్సీ నారా లోకేష్ పుట్టిన రోజు కార్యక్రమానికి మండలంలోని టీడీపీ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ కేక్ కట్ చేసి సోమవారం నారాచంద్రబాబు, లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని, టీడీపీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ముందుగా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాహసోపేతమైన నిర్ణయంతో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి-మన రాష్ట్రాన్ని కాపాడుకోవాలి ప్రజలకు అండగా ఉండాలంటూ నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని, ఆ దేవుడు ఆశీర్వదించాలని కొప్పిశెట్టి వెంకటేష్ పూజలనంతరం స్థానిక విలేకరులకు తెలిపారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ వైయిబోయిన వెంకటరమణ, మండల మహిళా టీడీపీ అధ్యక్షురాలు అకేటి శాంతి, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, ఉపమాక ఉపసర్పంచ్ ప్రగడ వీర్రాజు, సీనియర్ పార్టీ నాయకులు అల్లాడ రాము, సన్యాసిరావు, తాతారావు, పెదిరెడ్డి రమేష్, కొప్పి శెట్టి వీరబాబు, డా.గణేష్, పచ్చిపులుసు నాగేశ్వరరావు, మీగడ సత్తిబాబు, అకేటి సత్యనారాయణ, నడిగట్ల వెంకటరమణ, అడ్డూరి లోవరాజు, అల్లు చంటి, కొప్పిశెట్టి జగదీష్, మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), జిల్లా వాణిజ్య విభాగపు నాయకులు నున్నా కాశీ విశ్వనాథ్, కక్కిరాల సురేష్, కొత్తా శ్రీను, కోసూరి శ్రీను (సెల్ పాయింట్) ఉన్నారు.

## గొడిచెర్లలో లోకేష్ పుట్టిన రోజు వేడుక... పండ్లు పంపిణీ



నక్కపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

మండలంలోని గొడిచెర్లలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక పిహెచ్‌సిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైయిబోయిన వెంకటరమణల ఆధ్వర్యంలో సోమవారం పార్టీ సీనియర్ నాయకులు నల్లల దొరబాబు, కొయ్యి రాజబాబు, బొండా రవి, జగదీష్‌లు ఉన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆందోళన

### నక్కపల్లి డిగ్రీ కళాశాలకు అధ్యాపకులను నియమించండి -తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా







నక్కపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

నక్కపల్లి నూతన డిగ్రీ కళాశాలకు తక్షణమే అధ్యాపకులను నియమించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ అనకాపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. భోజన విరామ సమయంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.నాగరమణ, రమణల నాయకత్వంలో కళాశాల నుంచి జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి నినాదాలు చేశారు. పేరుకు డిగ్రీ కళాశాల మంజూరైందని, కాని అవసరమైన సబెక్టులకు అధ్యాపకులు లేరని, తరగతులు ఎలా జరుగుతాయని, పరీక్షలు దగ్గర పడుతున్నాయి. ముగ్గురు అధ్యాపకులతో ఏమి వ్రాయాలని ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. తక్షణమే అధ్యాపకులను నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సరిపడ్డ ఫర్నీచర్ లేదని, నాడు-నాడు ద్వారా పనులు చేపట్టిన నూతన కళాశాల భవనం ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రికి మెమోరాండం సమర్పించారు. స్పందించిన శర్మ తక్షణమే జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బాజ్జీ, భువనేశ్వరి, శ్రావణి, శివలు ఉన్నారు.

## నేడు ఉద్దండపురం ఆంజనేయస్వామి తీర్థం

### ఘనంగా ఉద్దండపురంలో తాడిపెద్దు అబ్బు పెళ్లిరాట కార్యక్రమం





నక్కపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురంలో ప్రతిష్టాత్మకంగా ప్రతీ ఏటా నిర్వహించే అభయాంజేయస్వామి తీర్థంలో భాగంగా ముందుగా తాడిపెద్దు అబ్బులో నిర్వహించిన పెళ్లిరాట కార్యక్రమాన్ని సోమవారం ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం తాడిపెద్దు హబ్బులో భాగంగా ఈ పెళ్లిరాట కార్యక్రమంలో వేదమంత్రాల నడుమ నిర్వహించడంతోపాటు మంగళవారం జరిగే ఆంజనేయస్వామి తీర్థం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ఘనంగా ఆలయ కమిటీ చేస్తోంది. ఈ తీర్థం జాతీయ రహదారిని ఆనుకొని ఉండడం వల్ల ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఎస్ఐ శిరీషా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పండుగను రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు వచ్చే అవకాశాలున్నాయి. తెల్లవార్లు తీర్థం, తప్పిడగుళ్ళు, కోలాటాలు జరుగుతాయి. ఇప్పటికే స్వామివారిని భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున అలంకరించారు. క్యూలైన్లల్లో దర్శించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు.

## సమాజానికి సేవచేద్దాం : జాన్ డేవిడ్


### మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులుగా మసారాజు

నక్కపల్లి, జనవరి 23 ప్రభాతవార్త



సమాజానికి సేవ చేసే విధంగా ప్రతీ ఒక్కరూ ముందడుగు వేసినప్పుడు అనేక పరిస్థితుల మధ్య నలిగిపోతున్న వారిని ధైర్యపర్చిన వాళ్లమవుతామని, తద్వారా అభివృద్ధి సహకరించిన వారిమవుతామని మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు జాన్‌డేవిడ్ అన్నారు. సోమవారం మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ విస్తృతస్థాయి సమావేశం నక్కపల్లి మండల జి.జగన్నాధపురంలో జరిగింది. ముందుగా ఫాస్టర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి అనంతరం జాన్ డేవిడ్ మాట్లా డుతూ సమాజంలో ప్రతీ ఒక్కరితో స్నేహపూర్వకమైన వాతావరణంలో ప్రేమను పంచే విధంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు. మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్‌గా జాన్‌డేవిడ్ (జిజేపురం)తో పాటు అధ్యక్షులుగా మసారాజు (కాగిత), ప్రధాన కార్యదర్శిగా రంగంలోరాజు (సిహెచ్ఎల్‌పు రం), కోశాధికారిగా కె.ఇస్సాకు (సీతంపాలెం), ఉపాధ్యక్షులుగా కె.పాల్ (డొంకాడ), సహాయ కార్య దర్శిగా జి.జోసెఫ్ (జానకయ్యపేట), మరో కోశాధికారిగా దానియేలు (చినతీనార్ల), ముఖ్య సలహా దారులుగా యెహెూషువా (చినదొడ్డిగల్లు), జి.వినయ్ (వేంపాడు)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఘనంగా నక్కపల్లిలో వాసవీమాత ఊరేగింపు



నక్కపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

వాసవీ కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మ హుతిని పుర స్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నక్కపల్లి పట్టణంలో సోమవారం ఓంకారం, సుప్రభాతం అష్టోత్తరం పూజలు నిర్వహించి, మహానగర సంకీర్తన కార్యక్రమాన్ని చేపట్టారు. కొత్తా సందీప్ అమ్మవారి చిత్రపటాన్ని పట్టుకొని ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం వాసవి కళ్యాణమండపంలో ప్రత్యేక పూజలు, మహాహారతి కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య పెద్దలు మామిడి తాతాజీ, నున్నా నర్సింహమూర్తి, గణేష్, గుప్తా, కొత్తారాము, కొత్తా శ్రీను, భగవాన్ (బంకుశ్రీను), నున్నా వాసు, నున్నా మణ్యాం, పెను గొండ భగవాన్, మహిళ ప్రతినిధులు కొత్తా సుబ్బారావు, సత్తికొండలు ఉన్నారు.

## ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

హుకుంపేట, జనవరి 23 ప్రభాతవార్త



మండల కేంద్రంలో సోమవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొర్ర తులసిరావు మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం ఆధ్వర్యంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా అరకు నియోజకవర్గ ఇన్‌చార్జ మాజీమంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ పాల్గొని స్థానిక మోదకొండమాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేకును కట్ చేసి వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న యువగలం మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సాగర సుబ్బారావు బాకూరు సర్పంచ్ బి వెంకటరమణ దారెల సర్పంచ్ పాండురంగ స్వామి అండి బసర్పంచ్ తామర్ల సత్యనారాయణ తాడిపుట్టు సర్పంచ్ సోమరి సత్యవతి తెలుగు యువత అధ్యక్షుడు పల్టాసింగ్ కామేష్ కొండూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



అడ్డతీగల,జనవరి23, ప్రభాతవార్త

గడపగడపలో వున్న లబ్ధిదారుల యొక్క సంక్షేమమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. సోమవారం అడ్డతీగల మండలం డి.భీమవరం పంచాయితీలో సర్పంచ్ చెక్కా శంకర్‌బాబు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. డి.భీమవరం గ్రామంలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ధనలక్ష్మి ని గ్రామస్తులు కోరారు. డి.భీమవరం గ్రామం నుండి అడ్డతీగల మండల కేంద్రం వరకు గల రహదారి చాలా అధ్వానంగా ఉందని వెంటనే రోడ్‌ను మంజూరు చేయాలని గ్రామస్తులందరూ ముక్త కంఠంతో అభ్యర్థించారు. గ్రామంలో ఉన్న ప్రతి గడపను చేరుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల ఎంపిపి బొడ్డపాటి రాఘవ, డి.భీమవరం సర్పంచ్ చెక్కా శంకర్ బాబు, సోమన్నపాలెం సర్పంచ్ కె.పెద్దబ్బాయి రెడ్డి, ఎంపీటీసీ నడింపల్లి లోవరాజు, మాజీ ఎంపీటీసీ, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మూలస్వామి, డి.భీమవరం పంచాయితీ సెక్రటరీ అన్నపూర్ణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నక్కా మోహన్, అడ్డతీగల మండల యువజన విభాగం అధ్యక్షుడు సామిదాల రాజా రమేష్, సోమన్నపాలెం వైస్ ప్రెసిడెంట్ తీగల వెంకన్న, నాగరత్నం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సన్యాసమ్మ చెరువు వద్ద పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

యలమంచిలి, జనవరి 23 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార వర్మ సోమవారం పట్టణంలో సన్యాసమ్మ చెరువు వద్ద పనులను పరిశీలించారు. అనంతరం మార్నింగ్ ట్రాక్‌గా తీర్చిదిద్దుతున్న ఈ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వృద్ధులు, అందరికీ అందుబాటులో ఉండేటట్లు ఈ చెరువును మార్నింగ్ ట్రాక్‌గా అభివృద్ధి చేయుటకు, పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే యువిరమణమూర్తి రాజు ఆదేశించారు. చెరువు అభివృద్ధి, నిర్మాణంలో ప్రమాణాలను పాటించాలని ఎటువంటి అలసత్యం వహించిన అధికారులను ఊరుకునేది లేదని తెలిపారు. ఎంపీపీ బోధపు గోవిందు, వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి డీఈ వీరయ్య, టిపి ఓ లక్ష్మి, యలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షుడు దొర, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు



మాధవధార, జనవరి 23 ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రహదారి భద్రతా అవగాహన సదస్సులో భాగంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.రవిశంకర్ ప్రసాద్ (ఎంవిఐ), డా.సాయి కుమార్ (రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్) సబ్ ఇన్‌స్పెక్టర్ త్రినాథ్‌రావు, ఆర్ అండ్ బి (జెఈ) విశాల్ గుప్తా పర్యవేక్షణలో జరిగింది. రోడ్డు ప్రమాదాల్లో యువత మృతి చెందుతున్నారని, హెల్మెట్, సీటు బెల్టు ధరించక పోవడం, రహదారి నియమాలు పాటించకపోవడం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఈ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ రహదారి ప్రమాదాలకు గురికావడం వల్ల తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని కలిగిస్తుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓ ఎన్.సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ పరుగుల పోటీలకు ఎంపికైన అరకు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని

అరకులోయ, జనవరి 23 ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రాస్ కంట్రీ 10 కిలోమీటర్లు పరుగు పోటీలో తృతీయ స్థానాన్ని సాధించి జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థిని కిల్లో ధనలక్ష్మిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అరకు వ్యాలీ ప్రిన్సిపల్ డా.సిహెచ్ రామకృష్ణ అభినందించారు. ఈనెల 20న విశాఖపట్నంలో జరిగిన ఈ పోటీల్లో 10 కిలోమీటర్ల విభాగంలో మహిళ కేటగిరిలో తృతీయ స్థానాన్ని సాధించి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు అర్హతను ధనలక్ష్మి సాధించింది. విద్యార్థిని అభినందిస్తూ మరింతమంది ఇలాంటి పోటీలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటాలని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్. అప్పారావు, కళాశాల అధ్యాపకులు సూరిబాబు, అంబేట్ కుమార్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేరుపురం గడపలో ధర్మశ్రీకి ఘన స్వాగతం

### గడపగడప ద్వారా సమస్యలు పరిష్కారం : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం జనవరి 23 ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం చోడవరం మండలం అంబేరుపురం గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకి ఘన స్వాగతం లభించింది. పెద్దఎత్తున మహిళలు ఆయనకు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. తొలుత ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ఆయన అనంతరం గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అలాగే గడిచిన మూడేళ్ల కాలంలో ప్రభుత్వపరంగా ప్రతి ఇంటికి చేకూరిన లబ్ధిని వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు లభిస్తాయన్నారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ గడప కార్యక్రమంలో సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేకూరాలంటే మరల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని దీవించాలని కోరారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

భీమునిపట్నం, జనవరి 23, ప్రభాతవార్త



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భీమునిపట్నం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు ఆర్థిక సాయంతో తగరపువలసకు చెందిన ఓ వికలాంగురాలికి రూ.20 వేల విలువైన అధునాతన వీల్ చైర్‌ను వేములవలస పంచాయితీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ సోమవారం అందించారు. జీవీఎంసీ రెండో వార్డు తగరవు వలస ఆదర్శనగర్ చెరుకూరు నానాజీ, సత్య దంపతుల కుమార్తె రమణమ్మ(32) పోలియో కార ణంగా కాళ్ళు చచ్చుబడిపోయి నడలేని పరిస్థితిలో ఎక్కడికి వెళ్ళలేక ఇబ్బంది పడుతున్న విష యాన్ని తెలుసుకున్న కోరాడ నాగభూషణరావు, కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ మానవ దృక్పథంతో రూ.20వేలు విలువైన అధునాతన వీల్‌చైర్‌ని తగరపువలస పట్టణ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో సోమవారం అందించారు. అలాగే రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.



మండలంలోని అడ్డురోడ్డు జంక్షన్‌లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన టిడిపి శ్రేణులు గుర్రం రామకృష్ణ, అమలకంట అబద్ధం, నల్లల వెంకటరాజు, వంగలపూడి గోవిందు, కోన అప్పలరాజు, అల్లు నరసింహమూర్తి, నాగరాజు, కర్రి చందు (ఎస్.రాయవరం-ప్రభాతవార్త

## బీచ్‌రోడ్డులో మరమ్మత్తులు చేపట్టేందుకు మేయర్ ఆదేశం

**విశాఖపట్నం, జనవరి23 ప్రభాతవార్త**

విశాఖలో ప్రతిష్టాత్మక జి-20 సదస్సు నేపథ్యంలో నగర సుందరీకరణపై అధికారులు దృష్టి సారించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె బీచ్ రోడ్‌లోని వరుణ్ బీచ్ పార్క్ తదితర ప్రాంతాలలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మార్చి నెలలో జి-20 సదస్సు జరుగుతున్నందున నోవాటెల్ హెూటల్‌లో ప్రముఖులు బస చేయనున్న నేపథ్యంలో ఆ ప్రాంత రోడ్లపై జివిఎంసి దృష్టి సారించాలన్నారు. గతంలో ఇక్కడ గోడ కూలిపోయిన విషయం తెలిసిందే. తక్షణమే ఆయా ప్రాంతాల్లో మరమ్మత్తులతోపాటు పెయింటింగు, సుందరీకరణ పనులు చేయించాలని అందుకు అంచనాల తయారు చేసి స్థాయి సంఘం ఆమోదం కొరకు పంపించాలన్నారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రావు, కార్యనిర్వాహక ఇంజనీరు బివి రమణ, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున**

**విశాఖపట్నం, జనవరి 23 ప్రభాతవార్త**

స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి ముఖ్య మంత్రి అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. దీనిపై జిల్లా అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన సమాచారాన్ని అర్జీదారునికి నిర్ణీత గడువులోగా అందించి, మరల అదే సమస్యపై అర్జీలు తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. రీఓపెన్ పిటీషన్లు ఎందుకు వస్తున్నాయో చూసుకొని, పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మున్సిపల్ శాఖకు సంబంధించి వీధి లైట్లు, కుళాయి మంజూరు, చెత్త తరలింపు, ట్రేడ్ లైసెన్సు కొరకు అధికంగా అర్జీలు వస్తున్నందున వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

**ప్రతి ఉద్యోగికి ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి**

ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులందరూ ముఖ ఆధారిత హాజరు యాప్ నందు తమ వివరాలు నమోదు చేసుకొని, ప్రతి రోజు తప్పకుండా ఆ యాప్ నందు హాజరు వేయాలన్నారు. ప్రతి శాఖ విభాగాధిపతులు ఉద్యోగుల యొక్క హాజరు వివరాలను యాప్ నందు నమోదు చేసేటట్లు చూడాలని అన్నారు.

**ఉద్యోగుల ఆధార్ మార్పులు చేర్పులకు ప్రత్యేక కేంద్రం**

ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఆధార్‌లో మార్పులు చేర్పులు చేసుకోవటానికి కలక్టరేట్ నందు నేటి నుండి 3రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్ ప్రత్యేక డ్రైవ్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ ప్రారంభించారు. ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలలో ఓటర్ల ప్రతిజ్ఞ తప్పక నిర్వహించాలని ఆదేశించారు. రిపబ్లిక్ డే సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు గావించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సంజీవని - డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు విరాళం రూ.25 వేల చెక్కును జిల్లా పరిషత్ కార్యాలయం తరపున ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీరామమూర్తి జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జునకు అందజేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 175 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, మున్సిపల్, పోలీస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారా లోకేష్‌కు జన్మదిన వేడుకలు



**గూడెంకొత్తవీధి జనవరి 23 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకను మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంటా బుజ్జి బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో టిడిపి జెండా ఎగరవేస్తామని ఆశాభవం వ్యక్తం చేశారు. టిడిపి కార్యకర్తలను సన్నతమై పార్టీ గెలుపుకు అహర్నిశలు శ్రమించాలని కోరారు. ఈనెల 27వ తేదీ నుండి యువగళం పేరుతో 400 రోజులు 4000 కిలోమీటర్ల పాదయాత్రకు తెలుగు తమ్ముళ్లం దరూ విజయవంతం చేయాలని అన్నారు. టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, బాబురావు పాల్గొన్నారు.

## యువనటుడు ఆత్మహత్య

**(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)**

విశాఖలో విషాదం చోటుచేసుకొంది. యువ నటుడు సుధీర్ వర్మ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఓ యంగ్ హీరో ఆత్మహత్యకు పాల్పడటంతో టాలీవుడ్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. యువ హీరో సుధీర్ వర్మ కుందనపు బొమ్మ, సెకండ్ హ్యాండ్, షూటౌట్ ఎట్ ఆలేరు చిత్రాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. విశాఖలోని మాధవధార, తెన్నేటి నగర్‌కి చెందిన హీరో సుదీర్ వర్మ ఈ నెల 10న రాత్రి సమయంలో హైదరాబాద్‌లో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యు లు గమనించి అతనిని హైదరాబాద్ కొండాపూర్లోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. అనంతరం ఈ నెల 18న మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా మెరుగు పడకపోవడంతో విశాఖలోని కేజీహెచ్ దగ్గర ఉన్న ఎల్‌జీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు ఎల్జీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ హీరో సుధీర్ వర్మ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్టు ఆస్పత్రి వర్గాలు, బంధువులు తెలిపారు. సుధీర్‌వర్మ మృతదేహానికి ఆది మానులు, బంధువుల సందర్శన అనంతరం దహన సంస్కారాలు నిర్వహించారు. విషం తీసుకొని సుధీర్ వర్మ చనిపోయినట్టుగా ఎల్జీ ఆసుపత్రి వర్గాలు నిర్ధారించాయి. సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో చనిపోయినట్టు మరణ నివేదికలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా హీరో సుధీర్ మరణంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నప్పటికీ పోలీసులకు ఫిర్యాదు లేకపోవడంతో అటు హైదరాబాద్ పోలీసులు ఇటు విశాఖ పోలీసులు ఎటువంటి యాక్షన్ తీసుకోలేనట్టు తెలుస్తుంది.

**పోలీసులకు సమాచారం లేదు..!**

యువనటుడు సుధీర్ వర్మ మరణంపై బంధువులు పోలీసులకు ఎటువంటి సమాచారం అందివ్వలేదు. విషం సేవించింది హైదరాబాద్‌లో కావడం చనిపోయింది విశాఖలో అన్నడంతో ఇది రెండు రాష్ట్రాల సమస్యగా మారింది. నటుడు సుధీర్‌వర్మ మరణంపై అనుమానాలు ఉన్నాయని పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు లేకపోవడంతో పోలీస్ యాక్షన్ లేకుండాపోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి.

**హీరో సుధాకర్ కొమాకుల సోషల్ మీడియాలో పోస్ట్..**

సుధీర్ మరణం జీర్ణించుకోలేకపోతుంటూ అతని సహనటుడు, హీరో సుధాకర్ కొమాకుల సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. సుధీర్ ఆత్మహత్యకు కారణాలు ఏమైనప్పటికీ మంచి స్నేహితుణ్ని కోల్పోయానని సోషల్ మీడియా వేదికగా విచారం వ్యక్తం చేశారు. సుధీర్ వర్మ సినిమాలతో పాటు పలు వెబ్ సిరీస్‌లో కూడా నటించారు. మరోవైపు అతని అకాల మరణంతో సన్నిహితులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. సుధీర్‌తో పనిచేసిన వారంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కుందనపు బొమ్మ సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం..**

యువనటుడు సుధీర్ వర్మ 2016వ సం.లో కుందనపు బొమ్మ సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. వర ముళ్ళపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సర్వాదరణ పొందింది. ఈ సినిమాలో సుధీర్ వర్మతో పాటు సుధాకర్ కొమ్ముకుల, బేతా సుధాకర్, చాందిని చౌదరి కలిసి నటించడం జరిగింది. ఆ తర్వాత 2020వ సం.లో షూట్ అవుట్ ఎట్ ఆలేరు అనే వెబ్ సిరీస్‌లో నటించాడు. కుర్రవయసులోనే సుధీర్‌వర్మ బలవన్మరణానికి పాల్పడటం ఇండస్ట్రీలో సంచలనం రేపింది.

## మాడుగుల ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

**మాడుగుల జనవరి 23 ప్రభాతవార్త**



ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను సోమవారం మాడుగుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత ఆలయంలో తెల్లవారుజామున అమ్మవారికి క్షీరాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఇచ్చే సామూహిక కుంకుమ పూజలు చేపట్టారు. మధ్యాహ్నం ఆలయంలో వాసవి పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో అమ్మవారి పల్లకి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పుర ప్రజలకు ఉచిత ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వాసవి మహిళలు పాల్గొన్నారు.

## ఎన్ని ఆటంకాలు ఎదురైనా లోకేష్ పాదయాత్ర ఆగదు

**- మాడుగుల టిడిపి పైలా ప్రసాదరావు, ఇన్‌చార్జి పివిజి కుమార్**

**మాడుగుల జనవరి 23 ప్రభాతవార్త**



వైసిపి ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించిన తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఆగదని మాడుగుల టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు, ఇన్‌చార్జ్ పివిజి కుమార్ స్పష్టం చేశారు. మండల కేంద్రం దేవరపల్లిలో సోమ వారం లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఉమామహేశ్వరి దేవి ఆలయంలో లోకేష్ పేరుతో అర్చనలు చేయించి, ప్రత్యేక పూజలు జరిపారు. ఆయురారోగ్యాలతో లోకేష్ పాదయాత్రను పూర్తి చేయాలని వారు కాంక్షించారు. ఆలయం బయట భారీగా కేకు కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పి.వి.జి, పైలా విలేకరులతో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆటంకాలు సృష్టించడం హాస్యాస్పదమన్నారు. టీడీపీ నాయకులు పోతల పాత్రునాయుడు, పి.సత్యవతి, చల్లా నాగాజీ, దొగ్గ దేముడు బాబు, కొమర బాబూరావు, గట్రెడ్డి కొండలరావు, కడిమి నాగేశ్వరరావు, స్థానిక నాయకులు గుల్లిపల్లి అర్జునరావు, గొర్లె దేవుళ్ళు, బండారు అప్పలనాయుడు, జి.శంకర్రావు పాల్గొన్నారు.

## శ్రీవారికి సన్ రైజ్ బియ్యం విరాళం



**మాడుగుల జనవరి 23 ప్రభాతవార్త**

మాడుగుల మండలం ఎం కోడూరు గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కొత్తగా ఏర్పాటుచేసిన సన్‌రైజ్ మిల్లర్ ద్వారా మొదటిసారిగా ఆడిన బియ్యాన్ని దేవుళ్లకు అన్నదాన కార్యక్రమానికి అందజేస్తున్నట్లు సంజీవరావు సోమవారం తెలిపారు. తిరుపతి శ్రీవారి సన్నిధికి, బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధికి, సింహాచలం లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధికి ఈ బియ్యాన్ని విరాళంగా అందజేసినట్టు చెప్పారు. రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లవిల్లి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజివిబి బ్యాంకు సేవలు ఖాతాదారులు వినియోగించుకోవాలి : ఆనందపురం బ్రాంచి మేనేజర్ లోవరాజు

**మాడుగుల జనవరి 22 ప్రభాతవార్త**

మాడుగుల నియోజవర్గ పరిధిలోగల కె.కోటపాడు మండలంలోని ఆనందపురంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అందిస్తున్న (ఏపీ జివిబి) సేవలను ఖాతాదారులు రైతులు వినియోగించుకోవాలని బ్రాంచ్ మేనేజర్ ఎం లోవరాజు కోరారు. సోమవారం ఆయన తమ బ్యాంకు అందిస్తున్న సేవలు వివరాలు గురించి స్థానిక విలేకరులతో మాట్లాడుతు ఒక గ్రాము బంగారానికి రూ.3950 రుణం ఇవ్వడమే కాకుండా అతి తక్కువ వడ్డీకే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు స్కీమ్ లో సీనియర్ సిటిజన్లకు 777 రోజులకు 8.0శాతం 444 రోజులకు 7.6 శాతం ఒక్క సంవత్సరానికి 6.45శాతంతోపాటు జనరల్ డిపాజిట్లకు 777రోజులకు 7.5 శాతం 444 రోజులకు 7.1 ఒక సంవత్సరానికి 5.95 ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అతి తక్కువ పెట్టుబడితో అటల్ పెన్షన్ యోజన అందుబాటులో ఉందన్నారు. రూ.436లతో ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యువజన ద్వారా రెండు లక్షల జీవిత బీమా వర్తిస్తుందన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్‌లో సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీ8.0 శాతం ఇస్తున్నట్లు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వ రంగ బ్యాంక్ (ఏపీజివిబి) బ్యాంకేనని ఖాతాదారులు అందరూ వినియోగించుకోవాలని బ్రాంచ్ మేనేజర్ కోరారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయానికి విరాళం

**మాడుగుల జనవరి 23 ప్రభాతవార్త**



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కే కోటపాడు మండలంలోని ఏ గ్రామంలోనైనా దేవాలయాలతో పాటు గ్రామదేవతులైన అమ్మవారి గుడి నిర్మాణాలకు తనకు తోచినంత సహాయం చేయడమే ఆయన హాబీ. ఆయనే డేన్ ఫౌండేషన్ అధినేత దొగ్గ అచ్చం నాయుడు తను చౌడువాడ గ్రామంలో డేన్ ఫౌండేషన్ నిర్మించి దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని రామాలయాలకు అమ్మవారి గుడిలకు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాలకు పేద విద్యార్థుల చదువు కొరకు ఇలా ఎన్నో కార్యక్రమాలకు తనవంతు విరాళాలు అందజేస్తున్నారు. దీనిలో భాగంగా ఆర్‌వై అగ్రహారం గ్రామపంచాయితీ శివారు ఉగ్గిని వలస గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కొరకు డేన్ ఫౌండేషన్ అధినేత అచ్చం నాయుడు రూ.20వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. లెక్కల దేవుడు బాబు బోని సత్యనారాయణ బొడ్డు మహేశ్వరరావు గేదెల రమణ డేన్ ఫౌండేషన్ ప్రతినిధులు కిర్ల వెంకటరమణ సిరికి జగదీశ్వరరావు పాల్గొన్నారు.

## యువగళాన్ని విజయవంతం చేయాలి



**మాడుగుల జనవరి23 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం టీడీపీ యువ నేత నారా లోకేష్ చేపట్టనున్న యువ గళం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గం సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం కే కోటపాడు టీడీపీ కార్యాలయంలో మాడుగుల ఇన్‌చార్జి పివిజి కుమార్‌తో కలిసి పైలా కేక్ కట్ చేశారు. మండల టిడిపి అధ్యక్షులు రొంగలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పైలా మాట్లాడుతూ ప్రజా సేవ చేసే అవకాశం లోకేష్‌కు ఇవ్వాలని, ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. తెలుగు యువత అనకాపల్లి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పూడి శ్రీనివాసరావు, మాడుగుల నియోజకవర్గ అధ్యక్షులు యడ్ల రమేష్, నాయకులు బత్తి వెంకటరమణ, కశిరెడ్డి అప్పలనాయుడు, సబ్బవరపు రామునాయుడు బొడ్డు అక్కు నాయుడు, బండారు నరసింహనాయుడు, కన్నూరు సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



**మాడుగుల జనవరి 23 ప్రభాతవార్త**

ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా మాడుగుల మండలంలో గల వివిధ వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో ఆత్మబంధు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏం కోడూరు గ్రామంలో వాసవి వనితలు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఏం కోడూరు వాసవి క్లబ్ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అలాగే జంపినలో గల వాసవి మాతా ఆలయంలో గాదిరాయి కింతలి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి క్షీరాభిషేకం పంచామృతాభిషేకం కుంకుమ పూజ లు నిర్వహించారు. చైర్మన్ పి.మోహన్‌రావు, మహిళలు పాల్గొన్నారు. అలాగే కేజీపురం జంక్షన్‌లో గల వాసవి మాతాలయంలో కేజే పురం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి క్షీరాభిషేకం కుంకుమ పూజలు నిర్వహిం చారు. అలాగే చీడికాడ మండలం జి కొత్తపల్లి వాసవి మాత ఆలయంలో చీడికాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

## బీజేపీలోకి పలువురి గిరిజనులు చేరిక

**ముంచంగిపుట్టు, జనవరి 23 ప్రభాతవార్త**



మండలంలోని కిలగాడ పంచాయితీలో గల కొత్తుల బయలు, పడాల్ పుట్టు గ్రామాలకు చెందిన పలువురు గిరిజనులు బిజెపిలో చేరారు. బిజెపి మండల అధ్యక్షుడు వంతాల లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో కిలగాడ పంచాయితీలోని ఆయా గ్రామాల్లో ఆదివారం బిజెపి నేతలు పర్యటించారు. ఈ పర్యటనలో బిజెపి అరకు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పార్టీలో చేరిన వారికి ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలతో పాటు బిజెపి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు శరబ వేమనబాబు, జిల్లా కార్యదర్శి ఆర్.మత్యరావు, బిజెపి నాయకులు కె.నాగేష్, రమణ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ముంచంగిపుట్టు, జనవరి 23 ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మ దిన వేడుకలను మండల టీడీపీ సీనియర్ నాయ కులు అధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఆర్గ నైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో యువ కెరటం నారా లోకేష్ హవ్వ మొదలైందని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా ఉండి ఎన్నో ఎన్నె న్నో పదవులు అధిరోహించాలని 27నుండి చేపట్టబోయే యువ గళ్ళం విజయవంతం కావాలని కోరారు. అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రీ బాబు, మాజీ మండల అధ్యక్షులు నీలకంఠం పాత్రో, మండల టిఎన్ఎస్ఎఫ్ చిరంజీవి, ధనుంజయ, వెంకట్రావు జయరాం ఆనందరావు పరుశురాం, సహదేవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టూర్నమెంట్ కమ్ స్టేట్ సెలక్షన్ పోటీలలో లకే అనురాధకు ద్వితీయ బహుమతి



**ముంచంగిపుట్టు, జనవరి 23 ప్రభాతవార్త**

ఈనెల 21,22న శ్రీకాకుళంలో జరిగినటువంటి ఎస్‌జిఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టూర్నమెంట్ కమ్ స్టేట్ సెలక్షన్ పోటీలలో అండర్-17 షాట్ పుట్ గర్ల్స్ విభాగంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలికలు-1లో 10వ తరగతి చదువుచున్న విద్యార్థిని లకే అనురాధ ద్వితీయ బహుమతి పొందిన సందర్భంగా పాఠశాలలో అభినంద సభ ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయురాలు కె.లక్ష్మి, కె. నరసింహామూర్తి ఫిజికల్ డైరెక్టర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె. ఈశ్వరమ్మ అలాగే మిగతా ఉపాధ్యాయ సిబ్బంది ప్రశంసించారు. భవిష్యత్తులో రాబోయే నేషనల్ మీట్‌లో కూడా సత్తా చాట్టాలని ఆకాంక్షించారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న ఐసిడిఎస్ అధికారులు

**ముంచంగిపుట్టు, జనవరి 21 ప్రభాతవార్త**



మండలంలో గల దార్రెల పంచాయితీ గన్నేడ గ్రామంలో సోమవారం జరుగుతున్న బాల్య వివాహాన్ని ఐసిడిఎసు అధికారులు అడ్డుకున్నారు. గన్నేడ గ్రామానికి చెందిన కొర్రా సింహాచలం (25) కించాయిపుట్టు పంచాయితీ రాముల గ్రామానికి చెందిన మఠం లక్ష్మి అనే 15 ఏళ్ల బాలికను వివాహం చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా ఈ విషయాన్ని తెలుసుకున్న ఐసీడీఎస్ సీడిపివో ఎస్. రాజేశ్వరి సూపరువైజర్లు సిహెచ్ వరహాలమ్మ, పార్వతమ్మ, లక్ష్మి, జయభారతి, సత్యానారాయణమ్మ, సిబ్బంది గన్నేడ గ్రామానికి హుటాహుటిన చేరుకుని బాల్య వివాహాన్ని అడ్డుకుని పెళ్లి కూతురు, పెళ్లి కూమారుడి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. దీంతో పెళ్లి కూతురు వారి తల్లిదండ్రులు, పెళ్లికొడుకు వారి తల్లిదండ్రుల నుంచి అంగీకర పత్రాలను పోలీసులు సమక్షంలో ఐసిడిఎస్ అధికారులు తీసుకున్నారు.



## బాధితులకు వంటసామగ్రి వితరణ

**ముంచంగిపుట్టు, జనవరి 23 ప్రభాతవార్త**

గృహం దగ్ధమైన, మండి బాపన్నకు, వైసీపీ నేతలు పాంగి మల్లికార్జునరావు, సర్పంచ్ వి.రమేష్, జోలాపుట్ సర్పంచ్ దొర, నిలకంఠం, ఎంపిటీసీలు బి.కమల, ఏం.సుబ్బలక్ష్మి, నేతలు, తిరుపతి, దేవా, తదితరులు పాల్గొన్నారు, బియ్యం బస్తా, కూరగాయలు, రగ్గు, సర్టు, తదితర సామగ్రి అందజేశారు.

## దేశభక్తి దినోత్సవం



**భీమునిపట్నం, జనవరి 23, ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్ట వచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడని,సుభాష్ చంద్రబోస్ 1897లో, భారతదేశంలోని ఒడిషాలోని కటక్ పట్టణంలో ఒక ధనిక కుటుంబంలో జన్మించాడని అతని తండ్రి జానకినాథ్ బోస్ లాయరని జివిఎంసి ఒకటవ వార్డు ప్రాథమిక పాఠశాల బంగ్లా మెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయిందని తెలియజేశారు. ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడని దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డాడని, ఇతని ప్రేరణతో ఎంతోమంది స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని మీ రక్తాన్ని ధారపోయండి.. మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను వంటి నినాదాలతో యువతను ప్రేరేపించారని తెలియజేశారు. 1920లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ స్థానంలో నిలిచాడని ఇంగ్లీషులో అత్యధిక మార్కులు సాధించాడని అయినా 1921 ఏప్రిల్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనరాంభించాడని భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్ర నిర్వహించాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ పూడికల మానసా దేవి, ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి, నాంది టీచర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురం రెవెన్యూ పరిధిలో సమగ్ర భూ సర్వే డ్రోన్ ఫ్లయింగ్



**ఆనందపురం జనవరి 23 ప్రభాతవార్త**

మండలంలో ఆనందపురం ఎల్.వి.పాలెం రెవిన్యూ పరిధిలో సమగ్ర భూ సర్వే డ్రోన్ ఫ్లయింగ్ పనులు సోమవారం మొదలుపెట్టారు. అందులో భాగంగా ఆనందపురం హై స్కూల్ దగ్గర డ్రోన్ ఫ్లేయింగ్ చేశారు. ఒకటి రెండు రోజుల్లో ఈ ఫ్లయింగ్ పనులు పూర్తికాగానే సర్వేర్లతో ఫీల్డ్‌కి వెళ్లి సర్వే చేస్తారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ జగనన్న భూ రీ సర్వే వలన సర్వే చేయించుకోలేని పేదలందరికీ ఇది ఒక చక్కని అవకాశాన్ని రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చందక లక్ష్మి, లొడగల రమణ, ఎంపిటీసీ రౌతు వెంకట్రావు, షినగం. చిన్న రామారావు, పాండ్రంకి అప్పారావు, వైస్ సర్పంచ్ కంచుబోయిన శ్రీను, మెంబర్ పైడ్రాజు, దొంతల వెంకటనారాయణ, శంకర్రావు, విఆర్ఓ అప్పలరెడ్డి, సెక్రెటరీ శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నమ్మివానిపేటలో రోడ్డు, కాలువలకు నిధుల మంజూరు

**మాట నిలబెట్టుకున్న భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు**

**భీమునిపట్నం, జనవరి 23, ప్రభాతవార్త**

నమ్మివాని పేట గ్రామంలో గత 20 సంవత్సరాలుగా స్మశాన వాటికకు వెళ్లే దారి సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలు. గత ప్రభుత్వ హయాంలో అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోని వైనం. 2019 ఎన్నికల సమయంలో అవంతి శ్రీనివాసరావు గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ 17లక్షల రూపాయలు మంజూరు చేసి కొద్ది రోజుల క్రితం శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం రోడ్లు కాలువల పనులను 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షులు చిల్లా భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నమ్మి వాని పేట సచివాలయ కన్వీనర్ నమ్మి మాధవ్ చేతుల మీదుగా పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ జనరల్ సెక్రటరీ చిప్పాడ వెంకటేష్, జనరల్ సెక్రెటరీ శిల్లా వంశీ రెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్ పీతల వెంకటప్పారావు, స్థానిక నాయకులు నమ్మి శ్రీరాములు, బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచు బోయిన వెంకట్రావు, వార్డు ప్రెసిడెంట్ గడిదీసి సూరిబాబు, సరగడ నాగిరెడ్డి, చిల్లా సూర్యనారాయణ, నమ్మి గోపి, సరగడ శివాంజనేయరెడ్డి, బోర రామారావు, పీతల రాజారావు, సచివాలయ కన్వీనర్ నమ్మి రమణ, మునకాల ఆది నారాయణ, స్థానిక యువత మహిళలు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**భీమునిపట్నం, జనవరి 23, ప్రభాతవార్త**

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం సూచనల మేరకు మంగళవారం 11కేవీ తగరపువలస ఫీడర్ పరిధి మరమ్మత్తుల నిర్వహణను చేపట్టాలని ప్రతిపాదించబడిందని బొట్ట రవి, సహాయ కార్య నిర్వాహక అధికారి, చిట్టివలస తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతుందని రాములమ్మ థియేటర్ ఏరియా, బాలాజీ నగర్, తాత థియేటర్ ఏరియా, బంగ్లా మెట్ట ఏరియా, కొండపేట ఏరియా, జూట్ మిల్ కోటర్స్, గణేష్ థియేటర్ ఏరియాలకు విద్యుత్తు ఉందని ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలు

**-భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి కోరాడ రాజబాబు**



**భీమునిపట్నం, జనవరి 23, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నేత మాజీ మంత్రి ఎమ్మెల్సీ నారా లోకేష్ బాబు జన్మదినం పురస్కరించుకొని భీమిలి నూకాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి డి.ఏ.ఎన్.రాజు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనంద్‌బాబు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు రాష్ట్ర బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ వానరాసి అప్పలరాజు, మాజీ ఉడా డైరెక్టర్ గన్రెడ్డి స్వామి నాయుడు (సోంబాబు) పద్మనాభం మండల పార్టీ ప్రెసిడెంట్ కోరాడ రమణ విశాఖ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ బోయి వెంకటరమణ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ట సురేష్, కార్యదర్శి సోడిపిల్లి నారా యణరావు, భీమిలి నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు తాట్రాజ్ అప్పా రావు, ఉపాధ్య క్షులు యరబాల అనిల్ ప్రసాద్, భీమిలి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయ రమాదేవి, కురిమిన లీలావతి, నాలుగో వార్డ్ అధ్యక్షులు పాసి నర్సింగరావు, భీమిలి నియోజకవర్గం యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్, జనరల్ సెక్రెటరీ దంతులూరి సిద్ధార్థ వర్మ, నియోజక వర్గ ఐటీడీపీ అధ్యక్షులు మరుపల్లి రాజేంద్రప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు, లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు తుపాకుల సంతోష్ రాజా, విశాఖ పార్లమెంట్ సెక్రటరీ పిల్ల రాజేష్, పద్మనాభం ఎంపిటీసీ కంటుబోతు లక్ష్మి ఎర్రి నాయుడు, నాగోతి సూర్య ప్రకాష్, కనకల అప్పలనాయుడు, మారోజు సంజీవ్ కుమార్, కొక్కిరి అప్పన్న, కాసరపు ఎల్లాజీ, వాడమోదుల సత్య రావు, గద్ద ప్రసాద్, మోటూరి కనకరత్నం కారప్పారావు, ఈగల రవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మచ్చలేని రాజకీయాలకు ఆదర్శం అప్పలనరసింహారాజు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**

**భీమునిపట్నం, జనవరి 23, ప్రభాతవార్త**



రాష్ట్ర రాజకీయాలకే వన్నెతెచ్చిన నైజం మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ నేత ఆర్.ఎస్.డి.పీ. అప్పలనరసింహారాజు సొంతమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. అప్పలనరసింహారాజు 77వ జన్మదినం సందర్భంగా పాండ్రంగిలో ఉన్న ఆయన నివాసానికి గంటా నూకరాజు వెళ్లి శాలువ, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. గంటా నూకరాజు మీడియాతో మాట్లాడుతూ సుదీర్ఘకాలం భీమిలి శాసనసభ్యునిగా ఎన్నికై, మంత్రిగా ఈ ప్రాంతానికి విశిష్ట సేవలందించారని అన్నారు. మచ్చలేని రాజకీయాలకు, ఆదర్శవంతమైన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం రాజు రాజ కీయ జీవితం అని అన్నారు. పార్టీలకతీతంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో గాని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరవేయడంలో గాని ఆయన ఎంతో ఆదర్శవంతం అని అన్నారు. అందుకే భీమిలి నియోజకవర్గం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. భీమిలిలో కళాశాలను ఏర్పాటు చేయడంలో గాని, ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసి సామా న్యులకు వైద్య సేవలు అందించడంలోగాని మకుటంలేని మహారాజులా వ్యవహరించేవారని అన్నారు. నేడు భీమిలి తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా ఉందంటే రాజు ఈ ప్రాంతానికి చేసిన సేవలు అని అన్నారు. రాజుగారి సేవలు తెలుగుదేశం పార్టీకి చాలా అవసరమని, ఇంకా సుదీర్ఘ కాలం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని గంటా నూకరాజు ఆకాంక్షించారు. అప్పల నరసింహారాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో భీమిలి ఆదర్శ హిందీ ప్రేమిమం డలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కృష్ణారావు, భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొక్కిరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు



**సాలూరు, జనవరి 23 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా, ఆయన తలపెట్టిన పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని పట్టణ మెయిన్ రోడ్డు పక్కన ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు గుమ్మిడి సంధ్యారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం సంధ్యారాణి టిడిపి శ్రేణులతో కలిసి ఆలయానికి చేరుకుని శివలింగానికి లోకేష్ పేరు మీద అర్చన చేయించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నారా లోకే ష్ 400 రోజులు 4000 కిలోమీటర్ల పాదయాత్రలో ఆయురారోగ్యాలు, శక్తిని ప్రసాదించాలని ఆ దేవుని కోరామ న్నారు. జగన్ అరాచక పాలనలో సృష్టిస్తున్న అడ్డంకులు తొలగించాలని ఆ దేవదేవుడు సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపించామన్నారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్, నిమ్మాది తిరుపతి రావు, పప్పల మోహన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత అవకాశాలు అందిపుచ్చుకోవాలి

### – ఎస్పీ ఆనందబాబు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
మన దేశంలో యువతకు అన్ని రంగాల్లో తమ ప్రతిభకు సరిపోయే అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని వాటిని అందుకో వడానికి యువత సిద్ధం కావాలని జిల్లా పోలీసు ట్రైనింగ్ కళాశాల ఎస్పీ ఆనంద బాబు అన్నారు. గుంటూరు సుజాత విద్యాసంస్థల ఆధ్వర్యంలో బెస్ట్ జూనియర్ కళాశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ పరీక్షల నిర్వహణ బహుమతి ప్రదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు, దేశంలో ఏ రంగంలో నయినా విజయం సాధించిచాలంటే కృషి, పట్టుదలతో విద్యార్థులు అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వెయ్యాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు పడుతున్న కష్టాల్ని గుర్తించి పిల్లలు చదువుకోవడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు, విజయం సాధించే వరకు సినిమా, సెల్‌ఫోన్లు, సీరియళ్లుకి దూరంగా ఉంటే త్వరగా విజయం సాధిస్తారన్నారు. చదువు మనిషి జీవితానికి పెద్ద ఆభరణమని హితవు పలికారు. జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులు చదువుతో పాటుగా సామాజిక బాధ్యతను మరచిపోకూడదని, గురజాడ, ఆదిభట్ల, గిడుగు, ద్వారం, అంబేద్కర్, ప్రకాశం, అబ్దుల్ కలాం, అల్లూరి లాంటి మహోన్నత వ్యక్తుల జీవిత చరిత్రలతో పాటు తెలుగు సాహిత్యంపై అవగాహన పెంచుకోవాలని కోరారు, గొప్ప చదువులు ఉన్నా సమాజంపై అవగాహన, ప్రేమ లేకపోతే వృధా అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 900 మంది ఈ టేలెంట్ పరీక్షలకు హాజరవ్వడం గొప్ప విషయమన్నారు. విజయనగరంలో బెస్ట్ జూనియర్ కళాశాలకు ఒక ప్రత్యేకత ఉందని, యాజవాన్యం, ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తారన్నారు, టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి పొందిన కె.భరత్ చంద్ర(నారాయణ ఈ టెక్నో)కి 10 వేల రూపాయలు, గోల్డ్ మెడల్, ద్వితీయ బహుమతి పొందిన అల్లు పవన్ కుమార్‌కి 7,500 రూపాయలు, సిల్వర్ మెడల్ (జెడ్పీ హైస్కూలు గంట్యాడ) తృతీయ బహుమతి పొందిన వి.గాయత్రికి 5 వేల రూపాయలు (జెడ్పీ హైస్కూలు మరడాం)లకు బహుమతులు అందజేశారు. టెస్టుకు హాజరైన ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ తమ విద్యాసంస్థకి అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల మనోవికాస నిపుణులు అన్వర్ కాలేజి డైరెక్టర్ బి.ఏ.రావు, కాలేజీ ప్రిన్సిపాల్స్ విజయ్, పైడిరాజు, అనిల్, ఉమామహేశ్వర్ గీతాంజలి విద్యాసంస్థలు అధినేత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు





**డెంకాడ (ప్రభాత వార్త) :**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనాయకులు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా డెంకాడ మండలం మాజీ ఎంపిపి కంది చంద్ర శేఖరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం అక్కివరం పరమేశ్వర ఆలయం వద్ద నారా లోకేష్ పేరున డెంకాడ మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ 111 కొబ్బరి కాయలతో అభిషేకాలు నిర్వహించారు. యువగళం పాదయాత్ర జయప్రదం కావాలని కోరుకుంటూ, కోనాడ జంక్షన్ వద్ద కేంపస్ చాలెంజ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పేద విద్యార్థుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జి పతివాడ నారాయణస్వామి నాయుడు, విజయనగరం పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ శివరామవిద్య సాగర్ నాయుడు, నెల్లిమర్ల నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు చిల్ల పద్మ, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ విధానవర్క్ షాపులో పాల్గొన్న ఎమ్మెల్సీ రఘురాజు



**శృంగవరపుకోట, జనవరి 23 ప్రభాతవార్త :**
రాష్ట్రాల ఆర్థిక వనరులు అనే అంశంపై న్యూఢిల్లీలో సోమవారం నుంచి రెండు రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయ విధాన వర్క్‌షాప్‌లో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటిరోజు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పన్నుల రాబడి, కేంద్ర ప్రభుత్వ పరిధిలో పన్నుల రాబడిలో వాటాలు, రెవెన్యూ లోటుకింద చేసేసహయం, స్థానిక సంస్థల పన్నులు, విపత్తుల నిర్వహణ గ్రాంటు, పెట్టుబడుల ఖర్చులు, రుణాల చెల్లింపులు, జీతభత్యాలు, పెన్షన్లు, స్థానిక సంస్థలకు నిధుల విడుదల తదితరవాటిపై విధివిధానాలు, వాటినిర్వాహణకు అనుసరించవలసిన వ్యూహాలు గురించి ఈసందర్భంగా ఆర్థిక వేత్తలు వర్క్‌షాప్‌లో పాల్గొని సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజుతో పాటు జిల్లా నుంచి మరో ఎమ్మెల్సీ పి.వి.వి సూర్యనారాయణరాజు, దేశంలోని పలు రాష్ట్రాల నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, జనవరి 23 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో యువ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మ దినోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు అక్కే న. మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో గరుగు బిల్లి షిరిడి సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరము కేక్‌కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా షిరిడిసాయి మందిరంలో మండల పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంనకు విరాళం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధికార ప్రతినిధి ఎం.పురుషోత్తమ నాయుడు. అంబటి రాంబాబు. పెద్దింటి పూర్ణచంద్రరావు. ఎడ్ల శ్రీనివాసరావు, ఆరినపల్లి గంగాధర్ నాయుడు. బచ్చ జగదీష్. ఎం.నారాయణస్వామి. ఎం.రామారావు, వల్లర గొడబా సర్పంచ్ ఆర్.గోవింద నాయుడు, సి.హెచ్.దామోదర్ నాయుడు, జి.సీతమ్మనాయుడు, ఎడ్ల హరి తదితర నాయకులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలం హద్దులు నిర్ధారించండి



**కురుపాం, జనవరి 23 ప్రభాతవార్త :**
మేజర్ పంచాయతీ కురుపాం పరిదిలో మంతిన వలస గదబ కులస్తులు సుదీర్ఘ కాలంగా తమ ఆధీనంలో ఉన్న స్మశాన వాటిక కు హద్దులు నిర్ధారించి. సంపూర్ణ హక్కు మంజూరు చేయాలని కోరుతూ తహశీల్దార్ ఆర్.రమేష్ కుమార్‌కు సోమ వారం పలువురు కోరారు. స్మశానవాటిక లో స్థలం అక్రమలకు గురౌతుందని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి. నాగేశ్వరరావు ,ఉపసర్పంచ్ షేక్ ఆదిల్ ,మాజీ వైస్ ఎంపీపీ వంజరాపు కృష్ణలతో కలిసి వినతిపత్రం అందజేశారు.

## పాఠశాలల నిర్మాణానికి ముందుకురావడం అభినందనీయం

### – నగర మేయర్ విజయలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :**
నగరంలో రౌండ్ టేబుల్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల భవన నిర్మాణాలకు ముందుకు రావడం అభినందనీయమని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. సోమవారం స్థానిక 12వ డివిజన్లోని బుంగవీధిలో పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ నగరంలో అనేక ప్రాంతాలలో రౌండ్ టేబుల్ సంస్థ పాఠశాల భవన నిర్మాణాలను చేపట్టడం అభినందినీయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం తద్వారా విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం శుభసూచికమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యతిస్తున్నారన్నారు. నాడు నేడు అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాలల్లో సంపూర్ణ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పెద్దపీట వేస్తున్నారన్నారు. అదే పరిస్థితుల్లో రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సంస్థ నగరంలో వివిధ చోట్ల పాఠశాలల భవనాలను నిర్మించడం గొప్ప విషయం అన్నారు. రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ రవి వర్మ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేద విద్యార్థులకు అవసరమైన పాఠశాల భవన నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. 12వ డివిజన్లోని బూడివీధిలో 16 లక్షల రూపాయలతో రెండు తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. విద్యా ప్రమాణాలను ఉన్నత స్థాయికి చేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం అక్కడ ఉన్న మరో పాఠశాల ను మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, రేవతి దేవి తదితరులు సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహార లోపం లేకుండా ఆహార పదార్థాలను అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతి దేవి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, స్థానిక కార్పొరేటర్ రేగాన రూపాదేవి, వైసీపీ నాయకులు కాళ్ల సూరిబాబు బొంగ బాను మూర్తి, రౌండ్ టేబుల్ సంస్థ ప్రతినిధులు సత్యదేవ్, వినీత్, అవినాష్, విరన్ రెడ్డి, సతీష్, భావన తదితరులు పాల్గొన్నారు.

## భూములు రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**గుర్ల, జనవరి 23 ప్రభాతవార్త :**
మండలంలో పాలవలస గ్రామంలో భూములు రీ సర్వే కార్యక్రమాన్ని ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్తుగా ప్రవేశపెట్టిన భూ సర్వేను రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పరస్పర అంగీకారంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లూరు రాము, గ్రామ వైసిపి నాయకులు బి. శ్రీనివాసరావు, అప్పల నాయుడు, మండల సర్వే శివ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అప్పలరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెలోనూ లోకేష్ జన్మదిన వేడుకలు



**పూసపాటిరేగ, జనవరి 23 ప్రభాతవార్త :**
మండలంలోని పేరాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవ సందర్భంగా మండల టిడిపి నాయకులు కేకు కటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మహంతి శంకర్రావు పతివాడ తమ్మి నాయుడు బొంతు వెంకట.రమణ రెల్లివలస సర్పంచ్ ప్రతినిధి ఈశ్వరరావు కనిమెట్ట సర్పంచ్ ప్రతినిధి కొనిశెట్టి గోవిందరావు కనిమల్ల మాజీ ఎంపీటీసీ దుర్గాసి సూర్యారావు చందక ఆనంద్ మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాలు జాగ్రత్తగా నడపాలి : ఎస్ఐ



**రామభద్రపురం, జనవరి 23 ప్రభాతవార్త :**
మండల పరిధిలో గల ఆరికతోట గ్రామ జంక్షన్‌లో సోమవారం మండల ఎస్.ఐ బి.సురేంద్రనాయుడు, సిబ్బంది ముమ్మ రంగా వాహన తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ మైనర్లకు వాహనాలు నడుపుటకు ఇవ్వరాదన్నారు. అ జాగ్రత్తగా దురుసుగా అధికలోడుతో నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి



**నెల్లిమర్ల, జనవరి 23 ప్రభాతవార్త :**
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 నుంచి చేపట్ట నున్న యువగళం పాదయాత్ర విజయ వంతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారాయణస్వామి నాయుడు పిలుపునిచ్చారు. పాదయాత్ర విజయవంతం అవ్వాలని కోరుకుంటూ టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే దేవస్థానం మెట్ల వద్ద 501 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడుతో పాటు రవిశేఖర్, కడగల ఆనంద్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాలు లేక యువత ఎంతో నష్టపోయారని అన్నారు. అలాగే ఉపాధి లేకుండా పోయిందన్నారు. యువత జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో యువగళం పేరుతో ఈ నెల 27 నుంచి 400 రోజులు పాటు 4000 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేపట్టేందుకు లోకేష్ సన్నద్ధం అవుతున్నారని అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ ఆశీస్సులు అందజేయడంతో పాటు పాదయాత్రను విజయవంతం చేసేందుకు బాగస్వాములు కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఎస్.సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, రైతు విభాగం జల్లా నాయకులు బొంతు వెంకటరమణ పాల్గొన్నారు.

**ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు :**
టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో రామతీర్థంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దకేక్‌ను తీసుకొచ్చి పతివాడ, రవిశేఖర్, ఆనంద్‌లు కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు కేక్‌ను తినిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు జేజేలు నడుమ గడపగడపకు ఎమ్మెల్యే



**బొబ్బిలి, జనవరి 23 ప్రభాతవార్త :**
శంబంగి నాయకత్వం వర్ధిల్లాలని అప్పయ్యపేట ప్రజలు బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో 8వ సచివాలయం 14వ వార్డుకు చెందిన కార్యకర్తలు జేజేలు పలికారు. కౌన్సిలర్లు, వార్డు బాధ్యులు రెడ్డిదామోదరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇంటిగోపాలరావు, మండలపార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ, ఎఎంసివైస్ చైర్మన్ తెంటు పార్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి చిన వెంకటప్పలనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమం ఫలాలు అందేవిదంగా చర్యలుతీసు కొంటుందన్నారు. ప్రజలు అన్నివర్గాలకు సమన్యాం చేయడమే లక్ష్యంగా చేసుకొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి మీ అభిమానం చూపించి ఓట్లువేసి గెలిపించాలని పిలిపునిచ్చారు. పలువురు అధికారులు, కమీషనర్ ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years
మంగళవారం, 24 జనవరి 2023

## శంబర సిరిమానోత్సవం కోసం సర్వం సిద్ధం





**మక్కువ, జనవరి 23 ప్రభాతవార్త :**
ఉత్తరాంధ్ర కల్పవల్లిగా పేరొందిన శంబర పోలమాంబ అమ్మవారి సినిమానోత్సవం నేడు జరగనుంది. అమ్మవారి సినిమాను పూజారి అయిన జన్నిపేకాపు రామారావు సిరిమానును అవరోహించనున్నారు. సిరిమాను ను దర్శించుకోవడానికి చుట్టుపక్కల ప్రాంతం వారే కాకుండా అంతర రాష్ట్ర భక్తులు కూడా సిరిమానును దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులను పొందరున్నారు. గత ఏడాది ఆ ముందు ఏడాది కరోనా ఆంక్షలు ఉండటం వలన చాలామంది భక్తులు జాతరకు రాకుండా ఇబ్బంది పడ్డారు. ఈ సంవత్సరం ఎటువంటి కరోనా ఆంక్షలు లేనందున భక్తులు లక్ష నుండి లక్షాయాభై వేల భక్తులు అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉందని ఈవో రాధాకృష్ణ తెలిపారు. అంత మంది భక్తులు వచ్చిన ఎటువంటి ఇబ్బందులు భక్తులకు కలగకుండా తగిన ఏర్పాట్లన్నీ చేశామని తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు మొత్తం సీసీటీవీ లను ఏర్పాటు చేశామని డ్రోన్ కెమెరాల ద్వారా కూడా మొత్తం పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు.

**ఘనంగా తొలేళ్ల ఉత్సవం:**
సోమవారం నాడు అమ్మవారు ఘటాలతో తిరువీధి తిరిగిన అనంతరం ఘటాలను చదురు వరకు తీసుకుని వెళ్లి అక్కడనుండి గద్దె వరకు మేళతాళాలతో అమ్మవారి ఘటాలను గద్దె వరకు తీసుకుని వచ్చి గద్దె దగ్గర ఘటాలను దించుతారు. అనంతరం ఘటాలకు ఎదురుగ రైతులు పండించిన ధాన్యాన్ని అమ్మవారి ఘటాల దగ్గరకు తీసుకుని వచ్చి ఆ ధాన్యాన్ని అమ్మవారితో తొక్కించం జరుగుతుంది అట్టి ధాన్యాన్ని రైతులందరూ తమ తమ విత్తనాల్లో కలిపి చల్లితే పంటలు బాగా పండుతాయి అని నమ్మకం.

**శంబర జాతరకు మొట్టమొదటి సారిగా విశాఖ రేంజ్ డిఐజి:**
విశాఖ రేంజ్ డీఐజీ ఎస్ హరికృష్ణ మొట్టమొదటిసారిగా శంబర జాతరకు విచ్చేయడం జరిగింది జాతర పనులను స్వయంగా పరిశీలించారు. డీఐజీని పండితులు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అమ్మవారి చరిత్రని ఆలయ చైర్మన్ కు అడిగి తెలుసుకున్నారు అనంతరం సిరిమాను తిరిగే ప్రదేశం అంతా చూసారు. 700 మంది బందోబస్తు ఉండగా 850 మంది కి పెంచుతూ పెంచిన విషయాన్నితెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఓ దిలీప్ కిరణ్ డీఎస్పీలు పాల్గొన్నారు.

**ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీ:**
అమ్మవారి ప్రసాదమును ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటరమణ తనిఖీ చేసి ధృవపత్రాన్ని కార్యనిర్వాహక అధికారి రాధాకృష్ణకు అందజేశారు.

**అమ్మవారికి వెండి వడ్డానం బహుకరణ:**
కేవల్ పురంకి చెందిన రామనాయుడు రమాదేవి దంపతులు అమ్మవారికి వెండి వడ్డానం బహుకరించారు.

## అశోక్ బంగ్లాలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా విజయనగరం పేర్లవారి వీధిలో గల చెవిటి మూగ పాఠశాలలో ఆరుగురు విద్యార్థులను ఒక సంవత్సరం దత్తత తీసుకున్నారు. ఇందు నిమిత్తం ఒక్కో విద్యార్థికి రూ. 6,000 చొప్పున మొత్తం 42,000 రూపాయలు పాఠశాల యాజమాన్యానికి అందించడం జరిగింది. సదరు పాఠశాలలో విదార్థులకు మధ్యాహ్నం భోజనం కంది మురళీనాయుడు ఏర్పాటు చేశారు. విద్యార్థులను దత్తత తీసుకున్న వారిలో మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, టీడీపీ నాయకులు ప్రసాదుల రామకృష్ణ, కరణం శివరామకృష్ణ, బొద్దుల నర్సింగరావు, గంటా పోలినాయుడు, వేచలపు శ్రీను, రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం అయ్యేటట్లు చూడాలి



**గంట్యాడ, జనవరి 23 ప్రభాతవార్త :**
పేద ప్రజలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో జగనన్న కాలనీలలో పేద ప్రజలకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందని వాటిని తక్షణమే నిర్మించుకునేలా అధికారులు అందరూ కృషి చేయాలని ఎంపీపీ హైమావతి అన్నారు. మండల కేంద్రమైన గంట్యాడలోగల ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో రేషన్ కార్డుల విభజన, గృహ నిర్మాణాలు వేగవంతం పై అవగాహన కార్యక్రమం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం లబ్ధిదారులకు ఇసుక సిమెంటు పుష్కలంగా ఉందని అలాగే విద్యుత్ మీటర్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తొందరగా ఇల్లులు నిర్మించుకోనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయాల్లో రేషన్ కార్డుదారుల్లో ఎవరికైనా పెళ్లి అయిపోతే వారికి వేరొక కొత్త కార్డు మంజూరు చేసేందుకు స్ప్లిటింగ్ ఆప్షన్ వచ్చిందని వాలంటీర్లు ఆయా లబ్ధిదారులకు తెలియజేసి స్ప్లిట్టింగ్ చేసుకునేలా చూడాలని జడ్పిటిసి వర్రీ నరసింహమూర్తి అన్నారు. అలాగే గ్రామస్థాయిలో గృహ సారథులు నియమించడం జరిగిందని వారి సహకారంతో ప్రతి లబ్ధిదారుడికి వారి అవసరాలకు తగ్గట్టు సేవలు అందించాలని ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భానుజీరావు, ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ స్వర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డుగుమ్మ గెడ్డకు మినీకాజువే నిర్మించాలి



**పాచిపెంట, జనవరి 23 ప్రభాతవార్త :**
మండలంలో పెద్దవలస పంచాయతీ లో గల వెలగవలస గ్రామంలో బొడ్డు గుమ్మ వద్ద మినీ కాజువే నిర్మించాలని స్థానిక గిరిజనులు డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా గిరిజన నాయకులు సంజీవరావు కొర్ర అప్పారావు వెంకటమ్మ ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామానికి బొడ్డు గుమ్మి గడ్డ వద్ద వెలగవలస గ్రామానికి సంబంధించి సబటా నిర్మాణం చేపట్టి మా గిరిజనులకు రాకపోకల సమస్య పరిష్కారం చేసి అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. చిన్నపాటి వర్షం వస్తే కొండ వాగుల వద్ద ఉన్న మూడు గడ్డలు నీరు మా గ్రామం వద్ద కలుస్తుందని దీనివలన నాలుగైదు రోజులపాటు మండల కేంద్రమైన పాచిపెంట రావడం కష్టంగా ఉందని వాపోయారు. నిత్యవసర వస్తువులు తెచ్చుకోలేకపోతున్నామని వైద్యానికి వెళ్లలేకపోతున్నామని ఇటువంటి పరిస్థితుల్లో అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మాకు మినీ కాజ్‌వే నిర్మించి న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వీరికి మద్దతుగా సిఐటియు నాయకులు చింత పోలిరాజు. కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా గిరిజనుల ప్రాంతాల్లో మౌలిక సమస్యల పట్ల ప్రభుత్వాలు దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకరమని ఈ గ్రామంలో కష్టపడి సొంతంగా రోడ్డు వేసుకున్న పరిస్థితి కూడా ఉందని వారికి ఈ గడ్డ వద్ద సబటా నిర్మాణం చేయాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడం ఎన్నో కష్టాలు పడుతున్నారని దీనిపైన ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి సమస్య పరిష్కరించాలని వారు కోరారు.

### తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో

## ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం కార్పొరేషన్‌లో తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేమలి చైతన్య బాబు, గొలగాన సురేంద్ర, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మాదుగుల భానుప్రకాష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ముందుగా బీసీ హాస్టల్లో విద్యార్థులు మధ్య కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో ఉన్న పేదలకు అల్పాహారం అందజేశారు. పైడితల్లి అమ్మవారి ఆలయంలో 101 కొబ్బరి కాయలతో పూజలు నిర్వహించి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా ద్విగ్విజయంగా పూర్తి కావాలని, రాష్ట్ర భవిష్యత్తుకి దిక్సూచిగా మారాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు రాష్ట్ర కన్వీనర్ కంది మురళీ నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి కనకల మురళీ మోహన్, విజయనగరం నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రసాదుల ప్రసాద్, అల్తి బంగారుబాబు, మాజీ అధ్యక్షులు కర్రోతు నర్సింగ్ రావు, న్యాయ విభాగం పార్లమెంట్ అధ్యక్షులు ఉపాధ్యాయుల రవి శంకర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొద్దుల నరసింగరావు, గంటా పోలీనాయుడు, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు కొండ్రు శ్రీను, నియోజకవర్గ న్యాయ విభాగం అధ్యక్షులు రాజేష్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు మైలపల్లి వాసు, పార్టీ నాయకులు మైలపల్లి పైడిరాజు, కుటుంబరావు, తెలుగు యువత నాయకులు చిప్పాడ స్వామి, రాజునాయుడు, పెదిరెడ్ల సత్యన్నారాయణ, సంతోష్, ప్రవీణ్, కోదండరాం, ఇమ్రాన్, రాజేష్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత్, పికెఎల్ రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**శృంగవరపుకోట, జనవరి 23 ప్రభాతవార్త :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.కేశవరావు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ గొప్ప స్వాతంత్ర సమరయోధుడు, పోరాటపటిమ గల ధీరుడని ప్రతీ భారతీయుడు దేశంకోసం సైనికుడై ఉధ్యమించాలని తెలిపారు. నేతాజీ దేశ స్వాతంత్ర్య కోసం అహర్నిశలు శ్రమించారని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్ కుమార్,కో ఆర్డినేటర్ రవీంద్రనాథ్, అధ్యాపకులు షేక్ వల్లీఖాన్, ఆర్.లక్ష్మీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లపై సభలు సమావేశాలు నిలుపుదల తప్పేమిటి!



**బొబ్బిలి, జనవరి 23 ప్రభాతవార్త :** రోడ్లపై ర్యాలీలు సమావేశాలు నిర్వహించడంపై తప్పేమిటని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన్నలనాయుడు అన్నారు. సోమవారం విలేకర్లసమావేశం స్థానిక పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా ప్రభుత్వం ఇచ్చిన జిఒ నెంబర్ 1ను కోర్టులుకూడ తప్పుపట్టడం ఏమిటోతెలయరాలేదన్నారు. ప్రజలకు రోడ్ల సమావేశాలు నిర్వహించడంతో ఇటీవల జరుగుతున్న పరిణామాలు చూస్తూన్నాం కదాని అన్నారు. ప్రతిపక్షం ఏచట్టం చేసినా ఆదేపనిగా నిలుపుదల చేయడానికి కోర్టులు చుట్టుతిగడం చూస్తే అబద్రతొ ఇలా చేస్తున్నారన్నారు. గతంలో ప్రజలకు చేసిన సేవలు ఎంతో వారికితెయదాలని అన్నారు.ఎన్ని ర్యాలీ చేసిన ప్రజలకు కోరుకొన్నది మరో పదికాలాలు వైఎస్ఆర్ ప్రభుత్వంపైనే మగ్గుచూపుతానికి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులు శంబంగి వేనుగోపాలనాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నంపేరంటాల ఉత్సవాలు



**సంతకవిటి, జనవరి 23 ప్రభాతవార్త :** మండలంలో రెండు రోజులుగా అన్నం పేరంటాల ఉత్సవాలు జరుగుతున్నాయి ఆ తల్లిని దర్శించడానికి చుట్టుపక్క గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులుగా వస్తున్నారు. ఇక్కడ యాత్ర చాలా బాగా ఘనంగా జరుగుతుంది. అమ్మవారిని దర్శించడానికి మాజీ మంత్రి,టిడిపి ఇన్‌ఛార్జి కోండ్రు మురళీమోహన్ వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కొల్లఅప్పలనాయుడు, మండల అధ్యక్షుడు గట్టి భాను, బొద్దుర్ ఎంపిటిసి కొల్లూరు గణేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ క్షేమమే కుటుంబానికి రక్షణ

### మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జెవిఎస్ఎస్ ప్రసాద్



**సాలూరు, జనవరి 23 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా స్వచ్ఛత పక్వాడ 2023 రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జెవిఎస్ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాలతో రహదారిపై ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సోమవారం ఉదయం ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మీ మీద మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని అందువలన వాహనాలలో ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించి గమ్యానికి చేరుకోవాలని అన్నారు. రహదారి భద్రతపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని అలాగే కారులో సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. వాహనాలను ఓవర్ టేక్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నిదానమే ప్రధానమని అదే మనకు రక్షణ అని వాహనదారులందరూ గుర్తించాల న్నారు. అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.సత్యనారాయణ, ఎ.వరప్రసాద్, ఆర్టీసీ డిఎం భాస్కర్ రెడ్డి, డిప్యూటీ సూపర్నెంట్ జి.మల్లేశ్వరరావు, ఆర్టీసీ సిబ్బంది, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**బాడంగి, జనవరి 23 ప్రభాతవార్త :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా బాడంగి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఆర్.దుర్గాప్రసాద్, రవి మాస్టర్, రిటైర్ టీచర్ జగన్నాథరావు మాస్టర్ స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి ఘన నివాళులు అర్పించారు గ్రంథాలయాధికారి మాట్లాడుతూ ఆ మహనీయుడు చేసిన సేవలను కొనియాడుతూ నేతాజీని అందరూ ఆదర్శంగా తీసుకుని కోరారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, పెద్దలు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు



**శృంగవరపుకోట, జనవరి 23 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఎస్ కోట నియోజకవర్గ టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి నివాసం లక్కవరపు కోటలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించారు. ఈసంధర్బంగా కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ త్వరలో లోకేష్ బాబు నిర్వహించనున్న యువగళం పాదయాత్రను విజయవంతంగా కొనసాగాలని అందుకు ప్రతీఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్,నియోజకవర్గ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెదిరింపులు.. వేధింపుల నుంచి కాపాడండి

### ఎస్పీ ఎం. దీపికకు మొర పెట్టుకున్న బాధితులు



**విజయనగరం క్రైం జనవరి 23 ప్రభాతవార్త :** భూఆక్రమణలు.. బెదిరింపులు.. దౌర్జన్యాలు.. వేధింపులకు సంబంధించిన వినతులే ఎస్పీ ఎం. దీపిక నిర్వహించిన స్పందనలో వెల్లువెత్తుతున్నాయి.ప్రతీ వారం ఈ తరహా వినతులతోనే బాధిత కుటుంబాలు ఎస్పీ దీపికను ఆశ్రయించి మొర పెట్టుకుంటున్నారు. సోమవారం నిర్వహించిన స్పందనలో 44 ఫిర్యాదులను స్వీకరించారు. ఒకటి, రెండు కుటుంబ తగాదాల మినహా మిగతా ఫిర్యాదులన్ని ఆక్రమణలు, బెదిరింపులకు సంబంధించినవే. గంట్యాడ మండలం లక్కిడాంకు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేస్తూ ఒక మహిళ కు భూమి మీద రూ. 3 లక్షలు ఇవ్వడం జరిగిందని, ఆ డబ్బులు ఇవ్వకపోగా ఆ భూమిలో వ్యవసాయం కూడా చేయనివ్వడం లేదని న్యాయం చేయాలని కోరారు. విజయనగరం పట్టణానికి చెందిన ఓ దుకాణదారుడు ఫిర్యాదు చేస్తూ తన షాపు భద్రత కోసం సిసి కెమెరా లు అమర్చాలని రూ. 10వేలు ఇవ్వడం జరిగిందని, ఇంతవరకూ పనిచేయకపోగా డబ్బులు కూడా ఇవ్వలేదని వాపో యారు. ఇలాంటి వినతులే ఎక్కువగా వచ్చాయి. వీటిని ఎస్పీ కుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కా రానికి సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో విజయనగరం ఇన్చార్జి డిఎస్పీ ఆర్.శ్రీనువాసరావు, డిసిఆర్ బిసిఐ జె.మురళి, స్పెషల్ బ్రాంచ్ సీఐలు రాంబాబు, వాసుదేవ్, రుద్రశేఖర్ పాల్గొన్నారు.

## తూర్పు కాపులను బిసిఎలోకి మార్చాలి



**నెల్లిమర్ల, జనవరి 23 ప్రభాతవార్త :** తూర్పు కాపులను బిసిడి నుంచి మార్పు చేసి బిసిఎలోనికి మార్చాలని ఏపి తూర్పు కాపు సంక్షేమ ప్రదాన కార్యదర్శి థాట్రాజు రాజారావు డిమాండ్ చేశారు. నెల్లిమర్లలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తూరుప కాపులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, బిసిడిలో ఉంచడం వలన యువత ఉద్యోగావకాశాలు, రిజర్వేషన్లు కోల్పోతున్నారన్నారు. తూర్పుకాపుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. తూర్పు కాపులందరూ ఐక్యంగా ఉండాలని ఆయన సూచించారు తూర్పు కాలపు సమస్యలను చర్చించేందుకు, మున్ముందు బలోపేతానికి తసీఉకోవాల్సిన చర్యలుపై విజయ నగరంలో తోటపాలెంలోని సింహాద్రి కల్యాణ మండపంలో ఈ నెల 29వ తేదీన ఆత్మీయ మ్మేళనం ఏర్పాటు చేసినట్లు రాజారావు వివరించారు. ఈ సమావేశానికి జిల్లాలోని తూర్పు కాపులందరూ హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి ఇజ్జిపురపు శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మగంటి రామ్మోహనరావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు జి.మోహనకుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో...

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**గజపతినగరం, జనవరి 23 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ సోమవారం గజపతినగరంలో ఘనంగా నిర్వహించారు. తొలిత కేక్ కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీ నుంచి కుప్పం నుంచి లోకేష్ యువ గళం పేరిట చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. 400 రోజులు పాటు నాలుగు వేల కిలోమీటర్లు వరకు సాగనున్న ఈ పాదయాత్ర ఇచ్ఛాపురం వద్ద ముగియనున్నట్లు తెలిపారు .ఈ పాదయాత్ర అధికార వైకాపా పార్టీలలో వణుకు పుట్టిస్తుంది అన్నారు.

**వృద్ధులకు రగ్గులు దుప్పట్లు పంపిణీ :**

లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని శివరామకృష్ణ సుమారు నాలుగు వందల మంది వృద్ధులకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనుకున్న దానికన్నా ఎక్కువమంది రావడం తో దుప్పట్ల, రగులు కొరత ఏర్పడింది. దీంతో మిగిలిన వారికి తరువాత అందజేస్తామని శివరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లెంక సత్యనారాయణ, లెంక చిన్నమనాయుడు, మిత్తిరెడ్డి వెంకటరమణ జగ్గీనేని సత్తిబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి జనసేనతోనే సాధ్యం

### - పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి లోకం మాధవి



**నెల్లిమర్ల, జనవరి 23 ప్రభాతవార్త :** రాష్ట్రం అభివృద్ధి కేవలం జనసేనతోనే సాధ్యమని ఆ పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ నాయకురాలు లోకం మాధవి అన్నారు. నెల్లిమర్లలోని మొయిద జంక్షన్లఓ ఏర్పాటు చేసిన పార్టీ కార్యాల యాన్ని ఆమె సోమవారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. అంతకుముందు అదే జంక్షన్లఓ ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం ఆమె మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలోనూ, సమస్యలు పరిష్కరించడంలోనూ, వైసిపి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన విజయానికి యువత కష్టించి పని చేయాలని అన్నారు. పార్టీ పటిష్టానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అన్నారు. అన్నింగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దందుకు జనసేన తగిన ప్రణాళిక సిద్ధం చేసిందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుపాంలో లోకేష్ జన్మదిన వేడుకలు



**కురుపాం, జనవరి 23 ప్రభాతవార్త :** కురుపాం నియోజకవర్గంలో తెలుగు దేశం యువనాయకులు, పార్టీ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కురుపాం కేంద్రంలో పార్టీ కార్యాలయం వద్ద పార్టీ కన్వీనర్ కొండయ్య, కె8కిమిడి రామరాజు, గుమ్మలక్ష్మిపురం లో పార్టీ ఇంచార్జి తోయక జగదీశ్వర్, ఇరిడీ గ్రామములో పార్టీ తిక్కట్ ఆశిస్తున్నా బిద్ధికపద్మావతిలు పలు గ్రామాలలో కార్యకర్తలు పాల్గొని కేకు కట్ చేసి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## 'వాసవీ క్లబ్' ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** 'వాసవీ క్లబ్' ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా విజయనగరం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 214ఎ జిల్లా గవర్నర్ ఆత్మకూరి సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి శేషవస్త్రంతో జిల్లా ఆర్యవైశ్యుల సంఘం అధ్యక్షులు కుమ్మరిగుంట శ్రీనివాసరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్, కార్యదర్శి సముద్రాల నాగరాజు, కోశాధికారి ఏ.వి.ఎస్.కుమార్, రీజనల్ సెక్రటరీ గుంపిన నారాయణరావు, కట్టమూరి రత్నారావు వనితవాసవీ క్లబ్ సభ్యులు పెంటపాటి కుమారి, పేర్ల అమృతశ్రీ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేత్స సత్యనారాయణమూర్తి, పేర్ల సీతారామయ్య శెట్టి, విజ్జపు వెంకట శ్రీనివాసరావు, ఉపేంద్ర, మండవిల్లి వెంకటరాజు, ఆకి సూర్య ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ తేజం నేతాజీ సుభాష్ చంద్రబోస్

### - జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్దనున్న గురాన అయ్యలు కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి జనసేన నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకరమైన ఇండియన్ సివిల్ సర్వీసును తృణప్రాయంగా వదిలి భరతమాత ద్రాస్యశృంఖాలను విడిపించుటకై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న దేశభక్తుడు నేతాజీ అని అన్నారు. జయంతి కలిగి, వర్ధంతి లేని మహనీయులు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఆయన ధైర్యసాహసాలను అభివర్ణించారు. అటువంటి మహనీయులు నేతాజీని ప్రతీ భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు, రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి కాటం అశ్విని, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), యువ నాయకులు ఎంటి రాజేష్, లోపింటి కళ్యాణ్, పవన్ కుమార్, మహేష్, శ్రీనివాస్, పట్నాయక్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంచలనం కాబోతున్న యువగళం పాదయాత్ర

### - నారా లోకేశ్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



**విజయనగరం (ప్రభాత వార్త) :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు సోమవారం విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మీసాల గీత మాట్లాడుతూ నాలుగు రోజుల్లో నారా లోకేశ్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర రాష్ట్రంలో సంచలనం కాబోతోందన్నారు. కార్యక్రమానికి ఎవరెన్ని అడ్డంకులు సృష్టించాలని చూసినా జరిగి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ అధ్యక్షులు సైలాడ త్రినాథ్, మాజీ కౌన్సిలర్లు రొంగలి రామారావు, కెల్లా సూరిబాబు, కార్యకర్తలు ఎర్ర ఎర్రినాయుడు, అంబళ్ళ సూర్యప్రకాష్, గుప్త, సుంకరి శ్రీను, రాజు, రవి పాల్గొన్నారు.

### ఉమ్మడి విజయనగరం జిల్లాలలో

## నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

### - జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు




**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో నిర్ధేశించుకున్న లక్ష్యం ప్రకారం ఇప్పటి వరకు 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని, మిగిలి వున్న ధాన్యాన్ని కూడా తప్పని సరిగా కొనుగోలు చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సభలు, సమావేశాల్లో ప్రాణ భద్రత కల్పించేందుకే జిఒ నెంబర్-1ను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయనగరం జిల్లాలో 2.64 లక్షలు, పార్వతీపురం జిల్లాలో 1.86 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున ఈ ఏడాది మొత్తం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయాల్సి వుండగా 90 శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని చెప్పారు. మునుపెన్నడూ లేనంతగా కొనుగోలు చేసిన 21 రోజుల్లోపే బిల్లులు చెల్లించామని పేర్కొన్నారు. మిగిలివున్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉందన్నారు. టిడిపి నాయకుడు లోకేష్ పాదయాత్రను ఎవరు అడ్డుకోవడం లేదని, అడ్డుకోవాల్సిన అవసరం కూడా ప్రభుత్వానికి లేదన్నారు. పాదయాత్ర వివరాలను డిజిపి కోరితే, అసలు పర్మిషనే తీసుకోమంటూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు చెప్పడం బాధ్యతా రాహిత్యమన్నారు. ఆయనకు ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై చిత్తశుద్ధి లేకపోవడం వల్లే అలా మాట్లాడుతున్నారన్నారు. అచ్చెన్నాయుడి మాటలను తాను పూర్తి ఖండిస్తున్నానని చెప్పారు. జగన్ పాదయాత్రతో లోకేష్ పాదయాత్రను పోల్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పలాస వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణరాజు (పులిరాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, పశుగణాభివృద్ధి చైరన్‌బెల్లాన బంగార్రాజు, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**గరివిడి (చీపురుపల్లి), జనవరి 23 ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న లోకేష్‌కు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజయనగరం జిల్లా టీడీపి అధ్యక్షులు కిమిడి నాగార్జున కోరారు. లోకేష్ పుట్టిన రోజు సందర్బంగా సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా నాగార్జున మాట్లాడుతూ లోకేష్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలు వర్ధిల్లాలిని కోరారు. రాష్ట్రంలో అరాచక పాలనపై లోకేష్ రాజీలేని పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై గళం వినిపించేందుకే పాదయాత్ర చేస్తామంట్టే అనుమతి ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, దన్నాన రామ చంద్రుడు, వెన్నె సన్యాసి నాయుడు, తిరుమల రాజు కిరణ్ కుమార్ రాజు, చనమల మహేశ్వర రావు,గవిడి నాగరాజు, ముల్లు రమణ, కెంగువ ధనుంజయ, అరతి సాహు, వెంపడాపు రమణమూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ నరేంద్ర వర్ధంతి



**గజపతినగరం, జనవరి 23 ప్రభాతవార్త :** ప్రముఖ వైద్యులు స్వర్గీయ డాక్టర్ బెల్లాన నాగ నరేంద్ర ప్రథమ వర్ధంతి సోమవారం స్థానిక శ్రీనివాస్ నర్సింగ్ హోమ్‌లో ఘనంగా జరిగింది. బెల్లాన హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. వర్ధంతిలో జడ్పిటిసి గారు తౌడు, సర్పంచ్ త్రినాధరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ ,మండల సురేష్ పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జడ్పిటిసి గార తౌడు ప్రారంభించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 33 మంది రక్తదాతలు రక్త దానం చేశారు. వైద్యులు డాక్టర్ బి ఎస్ ఆర్ మూర్తి, డాక్టర్ సతీష్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ అనిల్, డాక్టర్ విశ్వేశ్వరరావు పర్యవేక్షణలో ఈ రక్తదాన శిబిరం జరిగింది. విజయనగరం ప్రేమ సమాజంలోని 250 మంది అనాధలకు అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యుల డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి, నరేంద్ర సతీమణి బెల్లాన లక్ష్మీనరన్, గేదెల జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గంట్యాడలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**గంట్యాడ,జనవరి 23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గంట్యాడలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కొండపల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రస్తుత పాలక ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు యువగళం కార్యక్రమాన్ని ఈనెల 27 నుండి ప్రారంభిస్తున్నారన్నారు. ఎన్ని ఆటంకాలు ఏర్పరిచిన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల దేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు, మాజీ జెడ్పిటిసి కొరుపాలు రమేష్ కుమార్,అల్లు విజయ్ కుమార్, రంధి చిన్న రామునాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విక్టరీ వెంకటేష్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు
# వెంకీ 75 అనౌన్స్‌మెంట్

ఎఫ్3 బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్నవిక్టరీ వెంకటేష్, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్‌ పై వెంకట్ బోయనపల్లి నిర్మించనున్న హైబడ్జెట్ చిత్రం కోసం హిట్ . ఫ్రాంచైజీ వరుస విజయాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలనుతో చేతులు కలపనున్నారు. వెంకటేష్ ల్యాండ్‌మార్క్ 75వ చిత్రం , నిహారిక ఎంటర్‌టైన్‌మెట్ మంచి ప్రొడక్షన్ నెం2గా రాబోతుంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ శ్యామ్ సింగరాయ్‌తో నిర్మాణంతో విజయవంతంగా అడుగుపెట్టింది.. ప్రొడక్షన్ హౌస్ ఈ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టును భారీస్థాయిలో రూపొందించనుంది..



వెంకటేష్‌తో ఇది అత్యంత భారీ బడ్జెట్ సినిమా కానుంది.. సక్సెస్‌ఫుల్ నుంచి వస్తున్న ఈసినిమాపై సహజంగానే భారీ అంచనాలు ఉన్నాయి.. ప్రీలుక్ పోస్టర్‌లో వెంకటేష్ చేతిలో ఏదో పట్టుకున్న సిల్హౌట్ ఇమేజ్ కన్పిస్తు ంది,, అది గన్ కాదు. మరి అదేంటో అనే విషయం ఈనెల 25న తెలుస్తుంది.. భారీ పేలుడు, దట్టమైన పొగతో కూడిన ప్రీలుక్ పోస్టర్ వెంకటేష్ ఇంటెన్స్ రోల్, సినిమా యాక్షన్ జానర్‌ను సూచిస్తుంది. విన్నంగ్ స్క్రిప్టును రాసిన శైలేస్‌కొలను, వెంకటేష్‌నుమునుపెన్నడూ చూడని సరికొత్త పాత్రలోప్రజంట్ చేయనున్నారు.. ఈచిత్రంలో పలువురు ప్రముఖ నటీనటులు నటించనునానరు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేయనున్నారు.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో మేకర్స్ అనౌన్స్ చేయనున్నారు.

## విష్ణువిశాల్ మూవీ అనౌన్స్‌మెంట్

డైనమిక్ హీరో విష్ణు విశాల్ వైవిధ్యమైన కథలుఎంచుకుంటూ వరుస విజయాలతో అలరిస్తున్నారు. ఇటీవలే మట్టికుస్తీతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న విష్ణు విశాల్ హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిల్మ్స్ పతాకంపై సక్సెస్‌ఫుల్ రామ్‌కుమార్ దర్శకత్వంలో తాజాగా కొత్త ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. విష్ణు విశాల్ , రామ్‌కుమార్‌లది సాత్‌బ్రేకింగ్ కాంబినేషన్..మండనుపట్టి, రాత్స సన్ వంటి విజయాల తర్వాత ఈ కలయికలో రూపొందనున్న మూడో చిత్రమిది.. రాత్స సన్ పలు భాషల్లో రీమేక్ అయి దేశవ్యా ప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. విష్ణు విశాల్ ఎఫ్ఐఆర్, మట్టి కుస్తీతోసహా బ్యాక్‌టుబ్యాక్ కమర్షియల్ హిట్‌లతో తన వైవిధ్యమైన కథల ఎంపిక ద్వారా, నిర్మాతలు



డిస్ట్రిబ్యూటర్లు, ట్రేడ్ సర్కిల్‌లో ప్రస్తుతం మోస్ట్ బ్యాంకబుల్ స్టార్‌గా నిలిచారు.. దర్శకుడు రామ్ కుమార్ మాస్టర్ ఆఫ్ ఆల్ జానరర్స్‌గా ప్రశంసలు పొందారు.. తన తొలి చిత్రం ముండానుపట్టి కామెడీ కేపర్ అయితే,, తన రెండోచిత్రం రాత్స సన్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు.. వెన్నులో వణుకుపుట్టించిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది.. సత్యజ్యోయి ఫిలింస్ తమ గత సినిమాకు పూర్తి భిన్నంగా ఉండే సినిమా కోసం ఈ సాత్‌బ్రేకింగ్ కాంబినేషన్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది.. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈచిత్రం బిగ్ కాన్వాస్‌పై కామెడీ అంశాలతో కూడిన ఫాంటసీ లవ్ డ్రామా ఆధారంగా అందమైన ఇంటెన్స్, కథంగా ఉంటుంది.. ఈ సక్సెస్‌ఫుల్ కాంబోలో వచ్చిన రెండు సినిమాలు బ్లాక్‌బస్టర్ హిట్ స అవ్వటంతో ఈసినిమాహ్యాట్రిక్ స్పెల్ పూర్తిచేయటం ఖాయం అంటున్నారు. సత్యజ్యోతి ఫిలింస్ టిజి త్యాగరాజన్ సమర్పిస్తున్న ఈచిత్రాన్ని సింథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ ప్లాన్స్, నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

## కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ 'వేద'



ప్రస్తుతం శివరాజ్‌కుమార్ చేసిన చిత్రం వేద..ఈచిత్రం ఆయనకు చాలా ప్రత్యేక మైంది.. ఇది ఆయన 125 చిత్రాల మైలురాయిని గుర్తించటమే కాకుండా అతని భార్య గీతా శివ రాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్ అయిన ఆయన హోం బ్యానర్‌లో ఇది మొదటి వెంచర్‌గా కూడ రావటం విశేషం..ఇటీవలే కన్నడలో విడుదలై సంచలనం సృష్టించిన ఈసినిమా త్వరలో తెలుగు రిలీజ్‌కు సిద్ధమవుతుంది. కంచి కామాక్షి , కలకత్తా కాళీ క్రియేషన్స్ ద్వారా ఈసినిమా తెలుగులోరిలీజ్ కానుంది.. దీనికి సంబంధించిన టైటిల్, ఫస్ట్‌లుక్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఎ.హర్ష దర్శకత్వం వహించిన ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామా చిత్రం కన్నడలో డిసెంబర్ 23న విడుదలైంది.. శివన్న, ఘనని లక్ష్మణ్ , అదితి సాగర్,శ్వేత చంగప్ప, ఉమాశ్రీ , తదితరులు నటించారు.

## 'చిత్తం మహారాణి' కి అనూహ్య స్పందన



ఇతరభాషల్లో హిట్ అయిన సినిమాను తెలుగుప్రేక్షకులకు అందిస్తున్న ఆహా ఫ్లాట్‌ఫామ్‌లో కొన్ని అపుడపుడు అరు దైన చిత్రాలు వస్తుంటాయి.. అచ్చం అలాంటి సినిమానే సుకుమార్ శిష్యుడు ఆకుల కాశీవిశ్వనాథ్ తెర కెక్కించినచిత్రం మహారాణి. ఈసినిమా నుంచి విడుదలైన టీజర్, పోస్టర్స్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈసినిమా టీజర్‌ను మాస్ కా దాస్ విశ్వక్‌సేన్‌చేతులమీదుగా విడుదల చేశారు. ఒక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో లవ్ అండ్ రొమాంటిక్ జోనర్‌గా తెరకెక్కిన ఈసినిమాలో యజుర్వేద్ గుర్రం, రచన ఇందర్‌హీరోహీరోయిన్లుగానటించారు.. చిత్తం మహారాణికి ఇపుడుఅద్భుతమైన స ్పందన లభిస్తోంది.. ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సాన, సుధీర్ వరమ లాంటి పలువురు సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ప్రేక్షక దేవుళ్లందరికీ కృతజ్ఞతలు: బాలకృష్ణ

గాడ్ ఆఫ్ మాసస్, నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన చిత్రం వీరసింహారెడ్డి.. ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు.. తాజాగా ఈచిత్రం విజయోత్స వ సభను ఘనంగా నిర్వహించారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, ముందుకు తనకు జన్మనిచ్చిన తండ్రి ఎన్టీఆర్‌కు శతజయంతి అభినందనలు తెలియ జేస్తున్నానని అన్నారు. దర్శకుడు గోపీచంద్‌మలినేని వచ్చినపుడు చెన్నకేశవరెడ్డి గుర్తొస్తుందని చెప్పానని అన్నారు. తెలుగు సినిమా ప్రేక్షకులతోపాటు సినిమా అభిమానులు వీరసింహారెడ్డి అద్భుతంగా ఉందని ప్రశంసించారన్నారు.. వీరసింహారెడ్డి లార్జన్ దెన్ లైఫ్ మూవీ అన్నారు.. తొడగొట్టి చెబుతున్నా.. వీరసింహారెడ్డిలో సీమ వాసన కన్పించిందన్నారు. రామజోగయ్యశాస్త్రి అదుభతమైన సాహిత్యంఅందించారని, సాయిమాధవ్ బుర్రా పదునైన మాటలు రాశారన్నారు. ఇన్నిరకాల పాత్రలుచేశానంటే అది నా అదృష్టం అన్నారు.. ఇంకా కుర్రాడిలా ఉండటానికి నా రహస్యం అదే అన్నారు.. సినిమా, నా హాస్పిటల్ హిందూపురం నియోజకవర్గం గురించి తప్పా నాకుమరో ఆలోచన లేదని అన్నారు. అన్నివిభా గాలు చక్కగా పనిచేశాయన్నారు. మైత్రీ



మూవీ మేకర్స్‌కు సినిమా అంటే ప్యాషన్ అన్నారు..అందరి హీరోలతో సినిమాలుచేస్తున్నారని అన్నారు.. మా వెన్నుతట్టి ఇంకా ఇలాంటి మంచిసినిమాలు ఇవ్వండి అంటూ మమ్మల్ని ప్రోత్స హిస్తున్న ప్రేక్షకదేవుళ్లందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు అని అన్నారు. దర్శకుడు గోపీచంద్ మలినేనిమాట్లాడుతూ, బాలకృష్ణ గారితో వీరసింహారెడ్డి సినిమా చేసిన అవకాశం రావటం నా అదృష్టం అని అన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, ఇంత గొప్పసినిమాను ఇచ్చిన బాలకృష్ణగారికి, దర్శకుడు గోపీచంద్‌గారికి కృతజ్ఞతలు అని అన్నారు. కార్యక్రమంలో తమన్ , విశ్వక్‌సేన్, సిద్దు జొన్నలగడ్డ, హనీరోజ్, అనిల్‌రావిపూడి, హరీశ్‌శంకర్, హను రాఘవపూడి , శివ నిర్వాణ మాట్లాడారు.




**నైట్రోస్టార్ సుధీర్‌బాబు హీరోగా భవ్యక్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత వి.ఆనంద ప్రసాద్ నిర్మించిన సినిమా హంట్.. మహేష్ దర్శకత్వం వహించారు.. ఇందులో శ్రీకాంత్, తమిళ హీరో భరత్ ప్రధానపాత్రల్లో నటించారు. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా మహేష్ మీడియాతో మాట్లాడారు.**

## సుధీర్‌బాబు ఎప్పటికీ గుర్తుపెట్టుకునే సినిమా

**హంట్ సినిమా ఎలా మొదలైంది?**

ముందు భవ్య క్రియేషన్‌స సంస్థలో సినిమాచేయటం ఫిక్స్ అయ్యింది. వాళ్లకునేను కథలుచెబుతున్నాను.. తొలుత ఓ ప్రేమకథ అనుకున్నాం.. కానీ స్క్రిప్టు స్టేజీలోనే పక్కన పెట్టేశాం..తర్వాత స్పై థ్రిల్లర్ అనుకున్నాం.. అది కంప్లీట్ యాక్షన్‌ఫిల్మ్.. హీరోలకు కథలు చెబుతున్న సమయంలో అనుకోకుండా ఓ రోజు హంట్ ఐడియా చెప్పా. స్పై థ్రిల్లర్ కంటేముందు కథ రాశా... స్క్రిప్టు రెడీగా ఉండటంతో వెంటనే స్టార్ట్ చేయొచ్చని,సుధీర్‌బాబు అయితే బావుంటుందని చెప్పారు.. ఆయనకు కథ చెప్పా... రెండు రోజుల్లో సినిమా ఒకే అయ్యింది..



**హంట్ కథకు స్ఫూర్తి ఏమైనా ఉందా?**

హీరోకి మెమరీ లాస్ అనేది కొన్నిసినిమాల్లోచూశారు. గతంమర్చిపోవటానికి ముందు, వెనుక ఏం జరిగింది? అనేది డ్రామా.. మా హంట్ సినిమాలో ఆ డ్రామా కంప్లీట్ డిఫరెంట్ ,కొత్తగాఉంటుంది.. చాలా మంది హాలీవుడ్‌సినిమాలు , బార్న్ అల్టిమేటమ్ అనిచెబుతారు.. హీరో గతం మర్చిపోయి, తెలుసుకునే ప్రాసెస్ చాలా సినిమాల్లో ఉంది..

**మెమరీ లాస్ అంటేచాలా మంది ఫన్నీగా ఆలోచిస్తారు. మీరుయాఓన్ ఎలా కనెక్ట్‌చేశారు?**

హీరో మిస్టర్ సాల్వ్ చేయాల్సివస్తే.. సిట్యువేషన్ స సీరియస్ అవుతాయి.. దూఆర్డై సిట్యువేషన్ ఎదురైనపుడు డ్రామాలో సీరియస్ సన్నివేశాలు వస్తాయి. మేం ఓ కొత్త పాయింట్ చెబుతున్నాం.. థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రేక్షకుడు , క్లైమాక్స్ చూసి ఎంజాయ్ చేస్తాడు.. అప్పటి వరకు పడిన టెన్షన్‌కు సరిపడా శాటిస్‌ఫా క్షన్ ఉంటుంది..

**హీరో సుధీర్‌బాబు మీకు ఎలాంటి సపోర్ట్ ఇచ్చారు?**

ఆయన వెరీ కమిటెడ్ పర్స న్ మనస్ఫూర్తిగా చెబుతున్నా.. సుధీర్‌బాబు నిజాయితీగా ఉంటారు. నాకు ఈ విధంగా అన్పిస్తుంది..ఫైనల్ డెసిషన్ నీదే.. అని మనసులో ఉన్నదిచెప్పేస్తారు.. టైమ్, డిసిప్లిన్ అయితే నెక్స్ట్‌లెవల్‌లో ..ఈ కథలో హీరోయిన్ లేదు.. అదొక రిస్క్ ఎలిమెంట్ .కమర్షియల్‌సినిమాలుచేసే హీరోలు కొన్ని కొన్ని ఆలోచిస్తారు. ఆయన అటువంటివి అన్నీ పక్కనపెట్టి నాకు ఎంతో సపోర్ట్ చేశారు..

**సినిమాలో ఒక్కటే పాట ఉన్నట్టుంది కదా?**

అవును.. ఉన్న ఒక్కపాట కూడ న్యూఇయర్ పార్టీసాంగ్ తరహాలో ఉంటుంది. పాటలు పెడితే డైవర్షన్ అవుతారేమో అన్పించింది.. ఈ రోజుల్లో పాటలు కూడా అవసరం లేదనిపిస్తుంది.. ఖైదీ కథంతా రాత్రిలోజరుగుతుంది.. ఒక్క లేడీ క్యారెక్టర్ కన్పించదు.. విలన స, డ్రగ్స్, లారీ ఓ చోట నుంచి మరో చోటకు వెళ్లటం అంతే కదా.. అయినా ప్రేక్షకులు ఆదరించారు.. విక్రమ్ చూడండి.. ఆ సినిమాలో కూడ హీరోయిన్ లేదు.. నిడివి 2.50 గంటలు . ప్రేక్షకులు చూశారు. ఆ సినిమాలు కాన్ఫిడెన్స్ ఇచ్చాయి..

**ప్రేమిస్తే...ఫేమ్ భరత్‌చాలా రోజుల తర్వాత తెలుగుప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.. ఆయన్ని తీసుకోవటానికి కారణం ఏంటి?**

సినిమాలో ఆయనది చాలా ఇంపార్టెంట్ రోల్. భరత్ కంటేముందు కొంత మంది తెలుగు నటులను కూడ పరిశీలించాం.. అయితేసుధీర్‌బాబు,భరత్ కాంబినేషన్‌కొత్తగా ఉంటుందని అన్పించింది.. ఆయన తమిళంలో వరుసగాసినిమాలుచేస్తున్నారు. ఆయనకు కథ బాగా నచ్చింది.ఆసమయంలో తెలుగుసినిమా చేయాలిన బలంగా ఉన్నారు.

**సీనియర్ హీరో శ్రీకాంత్‌ను తీసుకోవటానికి కారణం?**

సినిమాలోసుధీర్‌బాబుకు ఒక మార్గదర్శి లాంటి రోల్ ఉంది.. హీరోకి సలహాలు ఇస్తూ..మోరల్ సపోర్ట్ ఇచ్చే క్యారెక్టర్ ఉంటుంది.. ఆ పాత్ర ఎవరు చేస్తే బావుంటుంది? అన్పించినపుడు శ్రీకాంతగారు గుర్తొచ్చారు.. ఆయన్ని స్క్రీన్‌పైచూస్తే బావుంటుంది. లుక్స్, స్క్రీన్ ప్రెజెన్స్ కోసం తీసుకున్నా.. ఆయన్ని ఇపుడు ఓల్డ్ ఏజ్ క్యారెక్టర్‌లో చూపిస్తున్నారు.. అలా కాకుండా మంచిగా, 40ఇయర్స్ ప్లస్ ఏజ్‌లోచూపించాను.

**మేకర్స్‌నుంచి ఎలాంటి సపోర్ట్ లభించింది?**

నేను తేజగారి వద్ద డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో చేశా. నా తొలి చిత్రం భవ్యక్రియేషన్‌సలోనే... అప్పటి నుంచి ఆనంద ప్రసాద్‌గారు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత అన్నే రవిగారితో నాతో సినిమాచేయాలని ఫిక్స్ అయిపోయారు. హిట్ దర్శకుడిని చూసుకున్నట్టు చూసుకున్నారు. హీరో ఎవరనే డిస్కషన్ మాత్రమే జరిగేది.. వాళ్ల వల్లే హంట్ వచ్చింది.. దర్శకుడిగా నా తొలి సినిమా బాక్సాఫీసు వద్ద ఫెయిల్యూర్ అయినా సరే ఇంత భారీ తారాగణం ,నిర్మాణ వ్యయంతో సినిమా తీశానంటే ఆనంద ప్రసాద్‌గారు,రవిగారే కారణం, వాళ్ల వల్లే ఈ రోజు నేను ఇలా నిలబడగలిగా..

## కృష్ణగారిచ్చిన ధైర్యంతో 'హంట్' చేశా: సుధీర్‌బాబు

నైట్రోస్టార్ సుధీర్‌బాబు తాజాగా నటిస్తున్నచిత్రం హంట్.. ప్రముఖ నిర్మాత వి.ఆనంద ప్రసాద్ నిర్మిస్తున్నారు. శ్రీకాంత్, భరత్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి మహేష్ దర్శకత్వం వహించారు. ఈనెల 26న ఈచిత్రం విడుదలకానుంది. ఈసందర్భంగా సోమవారం హీరో సుధీర్‌బాబు మీడియాతో మాట్లాడారు. కృష్ణగారు మనల్ని వదిలివెళ్లిన తర్వాత విడుదల అవుతున్న నా తొలిచిత్రమిదని అన్నారు. ఇది నా తొలి ప్రెస్‌మీట్ అన్నారు. ఆయన లేకపోవటం నాకు వెలితి అన్నారు. సినిమా విడుదలయ్యాక మార్నింగ్‌షో తర్వాత కృష్ణ గారి నుంచి నాకు ఒక ఫోన్ వచ్చేది.. ఇపుడు నేను అది మిస్ అవుతున్నా అన్నారు.. కృష్ణగారు వేలతారల్లో ఒక్కరిగా వెలిగిన సూర్యుడు



అన్నారు..ఆయన ఒక కాగడాను వెలిగించి వెళ్లారన్నారు.. ఇపుడు దాన్నిపట్టుకుని నడవాల్సిన బాధ్యత మాకుటుంబానిది అన్నారు. మన అందరిదీ అన్నారు. కృష్ణగారు మృతిచెందటానికి 20 రోజపుల ముందు సినిమా ఏదైనా చూస్తారా? అని ఆయన్ని అడిగితే నేను ఎవరిసినిమాలు చూడను.. మహేష్, సుధీర్‌సినిమాలు మాత్రమే చూస్తానని అనుకుంటున్నా..అని చెప్పారన్నారు. వందల సినిమాలు చేసిన సూపర్‌స్టార్ నాసినిమాలు చూడాలని ఎంచుకోవటం కంటే ఏం కావాలిజజ ఎంత దూరం వెళతానో నాకే తెలియదు అన్నారు.. ఈ ప్రయాణం మామయ్యగారికి అంకితం అన్నారు.. జన్మజన్మలు ఆయనకు రుణపడి ఉంటానని అన్నారు. కృష్ణగారు నాకు జ్ఞాపకాలు మాత్రమే ఇచ్చివెళ్లలేదని, ఆయనలో ధైర్యాన్ని కూడ ఇచ్చి వెళ్లారన్నారు.. ఆయన ఎవరూ చేయని ప్రయోగాలు చేశారని, ఆ ధైర్యంతోనే హంట్ సినిమా చేశానన్నారు. భవ్య క్రియేషన్స్ అధినేత చిత్ర నిర్మాత వి.ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ, ఈనెల 26న మా సంస్థలోనిర్మించిన హంట్‌ను ప్రేక్షకులముందుకు తీసుకొస్తున్నామని అన్నారు. ఇంగ్లీష్ టైటిల్‌తో వస్తున్న తెలుగు చిత్రమిది అన్నారు.. కార్యక్రమంలో సీనియర్ హీరో శ్రీకాంత్, భరత్, నటుడు గోపరాజు రమణ, ఎగ్జిక్యూటివ్ నిర్మాత అన్నేరవి, నటి మౌనికా రెడ్డి తదితరులు మాట్లాడారు.

## నిర్మాత సూర్యనారాయణకు ఘననివాళి

ప్రముఖ నిర్మాత ఎ.సూర్యనారాయణ అనారోగ్యంతో కన్నుమూశారు.. సీనియర్ ఎన్టీఆర్ నటించిన అడివిరాముడు వంటి బ్లాక్‌బస్టర్ సినిమాకు సూరయనారాయణగారు నిర్మాతగా వ్యవహరించారు.. సూర్యనారాయణ సంతాప సభను సోమవారం ఫిల్మ్‌ఛాంబర్‌లో నిర్మాతలమండలి , ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంతాప సభను ప్రముఖ నిర్మాతలు సి.కల్యాణ్‌గారు కెఎస్ రామారావు, ప్రసన్నకుమార్‌తో పాటు దామోదర్‌ప్రసాద్, భరద్వాజ తమ్మారెడ్డి,నిర్మాత వహీం, శివరామ్‌కృష్ణతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా సూర్యనారాయణ కు ఘనంగా నివాళులర్పించారు.. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, సూర్యనారాయణతో ఉన్న అనుబంధం 30ఏళ్లు కొనసాగిందని అన్నారు. ఇవాళ నేను ఈస్థాయిలో ఉన్నానంటే అది ఆయన పెట్టి బిక్షే అన్నారు.. కెఎస్ రామారావు మాట్లాడుతూ, 70వ దశకంలో చలనచిత్ర పరిశ్రమ ముఖ్యు లు అందరూ మన మధ్య నిష్క్రమించటం చాలా దురదృష్టకరమని అన్నారు. ఎన్టీఆర్ నటించిన అడివిరాముడు తెలుగు ఇండస్ట్రీకే అతిముఖ్యమైన సినిమా అని, అలాంటి సినిమాను సూర్యనారాయణగారు నిర్మించారని అన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ఫిల్మ్‌ఛాంబర్‌కు ఉన్నప్రతి ఇటుకలో సూర్యనారాయణగారి భాగస్వామ్యం ఉందన్నారు. ఛాంబర్ కోసం ఆయన ఎంతోకష్టపడ్డారన్నారు..



## హైదరాబాద్ బ్లాక్ హాక్స్‌.కు సహయజమానిగా విజయ్ దేవరకొండ

యువ హీరో విజయ్ దేవరకొండ ఇపుడు దేశంలో అగ్రగామి ప్రొఫెషనల్‌టీమ్‌ల్లో ఒకటైన హైదరాబాద్ బ్లాక్ హాక్‌కు సహయజమానిగా మారారు. తెలుగు రాష్ట్రాలకు ప్రతినిధ్యం వహిస్తున్న ఒకే ఒక్క టీమం ఇది.. దీనికి విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు.. లీగ్ మ్యాచ్‌లకు ఆయన ప్రచారం చేయటంతోపాటు అంతర్జాతీయంగా వీక్షకుల ముందుకు విభిన్నంగా ఈ టీమ్‌ను ప్రదర్శించనున్నారు. ఈసందర్భగా జరిగిన కార్యక్రమంలో బ్లాక్‌హాక్స్ ముఖ్య యజమాని అభిషేక్ రెడ్డి కనకాల, విజయ్ దేవరకొండ తదితరులు మాట్లాడారు.



## సంతానం హీరోగా కొత్త చిత్రం

గూఢచారి వంటి బ్లాక్‌బస్టర్ చిత్రంతో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పలు విజయాలను అందుకుంది.. తెలుగు ఇండస్ట్రీలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటిగా నిలిచింది.. తమిళచిత్ర రంగంలోకి అడుగుపెట్టి అక్కడ కూడ తనదైన ముద్ర వేసుకుంది. ఇపుడు వడక్కుపట్టి రామస్వామి పేరుతో తమిళంలో మూడో చిత్రానికి శ్రీకారం చుట్టింది.. ఈచిత్రం కోసం డిక్కిలోన తో బ్లాక్‌బస్టర్ జోడీగా పేరుతెచ్చుకున నటుడు సంతానం, దర్శకుడు కార్తీక్ యోగితో చేతులు కలపటం విశేషం. పీపుల్ మీడియాఫ్యాక్టరీ క్రియేటివ్ ప్రొడ్యూసర్ వి.శ్రీనటరాజ్ మాట్లాడారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో టీజీ విశ్వప్రసాద్, కోప్రొడ్యూసర్ వివేక్ కూచిభొట్ల వంటి దూరదృష్టిగల నిర్మాతలు ఉన్నారన్నారు. నటుడు సంతానంతో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.అనుకోకుండా ఆయననటించిన డిక్కిలోన సినిమాచూసి చిత్ర దర్శకుడు కార్తీక్ యోగిని కలిశామన్నారు. ఆయన ఒక అద్భుతమైన కథ చెప్పారన్నారు. పీరియాడిక్,కామెడీ డ్రామాగా తెరకెక్కనున్న వడకుపట్టి రామస్వామి తనదైన శైలిలో ప్రేక్షకులను అలరిస్తుందని మేం బలంగా నమ్ముతున్నామని అన్నారు. ఈచిత్రానికి సంబంధించి పేరుతో కూడిన ప్రచార చిత్రాన్ని విడుదల చేసిన నిర్మాతలు పూజాకార్యక్రామలతో ఈచిత్రం షూటింగ్ ఈనెల 24న ప్రారంభం కానుందని తెలిపారు. ఈఏడాది సమ్మర్‌కు ఈచిత్రాన్నివిడుదల చేయటానికి ప్లాన్‌చేస్తున్నారు.



# ఘనంగా నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి



పలాస, జనవరి 23 ప్రభాతవార్త :

పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ఆవరణలో గల నేతాజీ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు అని, ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టినవాడు. దాదాపు 11సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించబడ్డాడని అన్నారు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైనప్పుడు ఆంగ్లేయులను దెబ్బ తీయడానికి దీన్ని ఒక సువర్ణ అవకాశంగా బోసు భావించి యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయులపై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశ్యంతో రష్యా, జర్మనీ, జపాన్ దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. నేతాజీగా మన అందరి హృదయాల్లో నిలిచారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు ఆధ్వర్యంలో జరగగ్గా పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, ఎస్.వి.రమణారావు, కొయ్యల శ్రీనివాసరావు, జనార్ధనరావు, పద్మ, శివప్రసాద్, యామిని, వాసంతి, అరుణకుమారి, కృష్ణవేణి, లక్ష్మీభాయి, రాజేశ్వరి, విష్ణు ఆచారి, రామన్నా యుడు, రవితేజ, కోటేశ్వరరావు, తులసీరాణి, సునీల్ పాల్గొన్నారు.

# ఎంజీఆర్ సమక్షంలో లోకేష్‌బాబు జన్మదిన వేడుకలు



పాతపట్నం, జనవరి 23 ప్రభాతవార్త :

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు జన్మదినం సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో వేలాది మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, ఎంజీఆర్ కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ముందుగా ఈ నెల 27న లోకేష్‌బాబు చేపట్టనున్నట్లు వంటి యువగళం పాదయాత్రకు సంఘీభావంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి నీలమణి దుర్గమ్మ ఆలయం వరకు సుమారు 3వేల మంది అభిమానుల నడుమ భారీ ర్యాలీగా దుర్గమ్మ సన్నిధికి చేరుకున్న ఎంజీఆర్ లోకేష్ బాబు పాదయాత్రలో ఎటువంటి అవాంతరాలు జరగకుండా విజయవంతం కావాలని 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లక్ష్మినర్సుపేట మండల పార్టీ అధ్యక్షులు వెలమల గోవిందరావు, మాజీ ఎఎంసి చైర్మన్ కాగాన మన్మధరావు, పట్టుపురం ఎంపిటిసి ప్రతినిధి నంబాల వెంకటరావు, కోవిలాపు కృష్ణమాచార్య, ఎంజీఆర్ యువసేన అధ్యక్షులు పోతురాజు శ్రీధర్, మిరియాబెల్లి భగవాన్‌దాస్, కొల్లి కృష్ణమూర్తి మాస్టారు, బిల్లింగి భాస్కరావు, సిరిపురం బాబూరావు, బోను వెంకటరమణ, నియోజకవర్గంలోని ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంజీఆర్ అభిమానులు తదితరులుపాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు



సంతబొమ్మాళి, జనవరి 23 ప్రభాతవార్త :

సంతబొమ్మాళి మండలంలోని సంత బొమ్మాళి, నౌపడ శాఖ గ్రంథాలయాల్లో సోమవారం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంత బొమ్మాళి గ్రంథాలయంలో గ్రంథాలయాధి కారి రామకృష్ణ ఆధ్వర్యంలో చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భవిత ఉపాధ్యాయులు భాస్కర్, ఎంపిపి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. నౌపడ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి బి.రూపావతి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ విద్యానికేతన్ స్కూల్ హెచ్ఎం కె.జ్యోతి ఉపాధ్యాయులు, లలిత సంతోషి, నాగమణి, కళ్యాణి, విద్యార్థులు, గ్రంథాలయ సహాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

# పౌష్టికాహారం కోసమే జగనన్న గోరుముద్ద

## – మండల సంక్షేమాధికారి కూర్మారావు



ఆమదాలవలస, జనవరి 23 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న బాల, బాలికలకు పౌష్టికాహారాన్ని అందించే ఉద్దేశ్యంతోనే జగనన్న గోరుముద్ద పథకం అమలు పరుస్తున్నట్లు మండల విద్యా సంక్షేమాధికారి పైడి కూర్మారావు తెలిపారు. పిల్లలు మంచిగా విద్యను అభ్యసించడానికి వారు చదువుకుంటున్న పాఠశాలలో మౌలిక వసతులను కల్పించే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా సరే నాడు నేడు పథకం ద్వారాప్రతిపాదనలను ఉన్న స్థాయి నుంచి ఉన్నతస్థాయికి తీసుకు వచ్చే ఉద్దేశ్యంతో పిల్లల తరగతి గదులలో గ్రీన్‌బోర్డులు, కన్సీల్డ్ కరెంట్ సౌకర్యంతో లైట్లు, ఫ్యాన్లు, ఫర్నీచర్ చక్కని ఆటస్థలం, బాలబాలికలకు వేర్వేరుగా చక్కని ఆటస్థలం, బాలబాలికలకు వేర్వేరుగా నిత్యం నేటి సరఫరాతో మరుగుదొడ్లు సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. సోమవారం చీమలవలస గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల మిడ్‌డేమీల్ ఇన్‌స్పెక్షన్‌ను నాన్ అకడమిక్ ఎంఇఓగా ఎపిఎం కూర్మారావు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసంఘం ప్రతినిధులు గురువుబెల్లి హరికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డేపల్లి గోవిందరావు, సహోపాధ్యాయులు కృష్ణారావుతో పాటు మధ్యాహ్న భోజన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు

కొత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త :

కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలో సంక్రాంతి పండగ సందర్భంగా వస్తున్న రద్దీ దృష్ట్యా కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్ ముందస్తు చర్యలో భాగంగా ట్రాఫిక్ అంతరాయం దృష్ట్యా తన సిబ్బందిని సంసిద్ధం చేశారు. శనివారం రోజంతా తానే స్వయంగా తన సిబ్బందితో నాలుగు రోడ్ల కూడలిలో ఎక్కడా విక్రయదారులకు వాహన చోదకులకు, పాదచారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు కూడలిలోని నాలుగు రోడ్లలో పోలీస్ సైరన్‌తో హోరెత్తించారు. పోలీస్‌వాహనంలో తానే స్వయంగా సిబ్బందితో తిరుగుతూ ఎక్కడికక్కడ ఎటువంటి అసౌకర్యాలు లేకుండా విక్రయదారులు సజావుగా తమ కార్యకలాపాలు జరిగేలా చేయడం నిజంగా విశేషమనే చెప్పాలి. భోగి పండగ పూట విక్రయదారులు పోలీసుల తీరు బేషుగ్గా ఉందని సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎంఈఓ



మందస, జనవరి 23 ప్రభాతవార్త :

10వ తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారి మఠ్రిపాటి లక్ష్మణరావు పలు సూచనలు చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయం సందర్శించిన ఆయన ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల హాజరు పట్టిక, ఉపాధ్యాయుల పనితీరు, జగనన్న గోరుముద్ద రికార్డులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఇష్టంతో కష్టపడి చదవాలని సూచించారు. విద్యాలయంలో వాటర్ ప్యూరిఫై మరమ్మతులకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆర్.సుభాషిణితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



గార, జనవరి 23 ప్రభాతవార్త :

నారా లోకేష్ 40వ జన్మదిన వేడుకలు గారలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సోమవారం జరిగాయి. తొలుత గారలో మాజీ సర్పంచ్ బడగల వెంకటప్పారావు, కొంక్యాన రమణమూర్తి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఆ తర్వాత బల్ల రాజీవ్ ఆధ్వర్యంలో మండల దేశం పార్టీ ఆధ్యక్షులు ఎల్.రాధాకృష్ణారెడ్డి (చిన్న) కేక్ కట్‌చేసి మిఠాయి పంచారు. అలాగే లోకేష్ పాదయాత్రకు అందరు సహకరించాలని కోరారు. మళ్లీ చంద్రబాబు సిఎం అయ్యే వరకు ప్రతి కార్యకర్త శ్రమించాలని కోరుతూ బద్దిగారమ్మకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పొట్నూరు కృష్ణమూర్తి, వైకుంఠరావు, మార్పు రామ్మోహనరావు, వజ్జ సూరిబాబు, మల్లా అబ్బాయినాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ప్రజల లోగిళ్లకు..



ఆమదాలవలస, జనవరి 23 ప్రభాతవార్త :

సిఎం వైఎస్ జగన్ పరిపాలన జనం మెచ్చిన పాలన అని జన సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మూడేళ్ల జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ జనం ఆనందంగా ఉన్నార న్నారు. సోమవారం ఆమదాలవలస మండల పరిధిలోని చీమలవలస గ్రామంలో 93వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి మూడేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని తెలియజేస్తూ లబ్ధి పత్రాలను స్పీకర్ అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు ప్రజానీకంతో ముఖా ముఖిగా మాట్లాడారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, స్థానిక నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటిసి కూటికుప్పల సన్యాసిరావు, వైస్ ఎంపీపీలు మానుకొండ వెంకట రమణ, సోమరాజు జగన్నాధం, సర్పంచులు, ఎంపిటిసిలు, ఎన్ని రామచంద్ర రావు, చిలకలపల్లి సురేష్, సైలాడ దాసునాయుడు, మొండేటి కూర్మారావు, దశరథ, పొన్నాడ కృష్ణారావు, రాయి చిన్నారావు, గురుగుబెల్లి చంద్రయ్య, గురుగుబెల్లి చలపతి, టి.రామారావు, గురుగుబెల్లి నీలారావు, పొన్నాడ రాము తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# సిసిరోడ్డుకు శంకుస్థాపన



కంచిలి, జనవరి 23 ప్రభాతవార్త :

కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామంలో 5లక్షల రూపాయల ఎంపి నిధులతో సిసి రోడ్డుకు శంకుస్థాపన జరిగింది. జిల్లా ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే అశోక్‌బాబు చేతుల మీదుగా ఎంపిటిసి మాదిన విమల చేతుల మీదుగా జరిగింది. ఎంపి మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో ప్రతి గ్రామంలో, ప్రతి వీధికి రోడ్లు వేయడం జరిగిందని జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లు మాటే మర్చిపోయారన్నారు. కార్యక్రమంలో మాదిన రామారావు, బంగారు కురయ్య, బుడ్డెపు కామేష్‌రెడ్డి, జగదీష్ పట్నాయక్ పాల్గొన్నారు.

# భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కలిగించాలి



నరసన్నపేట, జనవరి 23 ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయిలో భూముల రిజిస్ట్రేషన్లు మంద కొడిగా సాగుతున్న నేపథ్యంలో నరసన్న పేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును డిఐజి పి.విజయ లక్ష్మి, జిల్లా రిజిస్టర్ కె.మన్మధరావు సందర్శించి రికార్డులు పరిశీలించారు. అనంతరం బ్యాంకు ఉద్యోగులు రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో ప్రజలలో భూ రిజిస్ట్రేషన్‌లపై పూర్తి అవగాహన కల్పించాలని, రిజిస్ట్రేషన్‌ల ద్వారా ప్రభుత్వ ఆదాయ వనరులను వృద్ధి చేయాలని సూచించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి చెందారు. రిజిస్ట్రేషన్లు మందకొడిగా జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో డిఐజి పి.విజయలక్ష్మి, జిల్లా రిజిస్టర్ కె.మన్మధరావు, నరసన్నపేట సబ్ రిజిస్ట్రార్ సాయి మాధవరావు, రిజిస్ట్రార్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి నేతలు పరామర్శ



సంతబొమ్మాళి, జనవరి 23 ప్రభాతవార్త :

మండలంలో గోవిందపురం పంచాయతీ పరిధిలో ఏదూరు బొడ్డపాడు గ్రామం వైసీపీకి చెందిన కంబాల ఈశ్వర్‌రెడ్డి తల్లి ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి గోవింద్ (జగన్నాయకులు), వైస్ ఎంపిపి ప్రతినిధి నక్క భీమారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట గోవిందపురం సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ మోడీ భాస్కర్‌రెడ్డి, నకిట్ల నరేష్ ర్నాగుల జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దౌర్జన్య పాలన జరుగుతోంది

## – ఎంపీ రామ్మోహన్‌నాయుడు

కంచిలి, జనవరి 23 ప్రభాతవార్త :

రాష్ట్రంలో దౌర్జన్య పాలన జరుగు తుందని జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. సోమవారం కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చూస్తుంటే రాష్ట్ర ప్రజలు అప్పుల బారిన పడ్డారని అన్నారు. సంక్షేమ పథకాలు, నవరత్నాలు అని ప్రగల్భాలు పలుకుతున్నారని కేవలం కొంత మందికి మాత్రమే ఇచ్చి ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరని చెప్పారు. రైతుల పాలన అని చెప్పి రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేదని రైతులు ధాన్యం అంతా కళ్లాల్లో, రోడ్లుపైన కనబడుతుందని అన్నారు. జిల్లాలో వరిధాన్యం 9లక్షల మెట్రిక్ టన్నులు పండిందని ప్రకటనలిచ్చి 4లక్షలు మాత్రమే రైతులు నుంచి కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారని, మిగతా 5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఏమి చేస్తారో తెలియడం లేదని చెప్పారు. ఒక పక్క అమ్మఒడి ఇస్తున్నారని చెబుతూ మరోపక్క నాన్న బుడ్డికి డబ్బులంతా లాక్కుంటున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వ పరిపాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేవారని ప్రస్తుత పరిస్థితి అధిక ధరలు ప్రతి వస్తువు కూడా రెండింతలు ధర పెరిగిందని చెప్పారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసరాలు ధరలు విపరీతంగా పెంచడం వలన ప్రజల నెత్తిన భారం మోపిందని చెప్పారు. కొద్దిరోజుల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఘంటాపథంగా నొక్కి చెప్పారు.

**లోకేష్ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్:**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శ్రీరాంపురం గ్రామంలో భారీస్థాయిలో పాల్గొన్న కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టారు. లోకేష్ యువజన కాలం పాదయాత్ర చేస్తున్నట్లు ప్రకటించిన వెంటనే వైఎస్సార్‌పార్టీ నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఎనలేని ఆదరణ లభిస్తుందని, ఎక్కడ సమావేశాలు పెట్టినా ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారని ఇది చూడలేని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంక్షలు పేరిట అడ్డుకుంటున్నారని చెప్పారు.

**ఎంపీకి వినతిపత్రం అందజేసిన రైతులు:**

ఎంపీ రామ్మోహన్‌నాయుడుకు పోలేరు పంచాయతీ రైతులు ధాన్యంను మిల్లర్లు కొనుగోలు చేయడం లేదని దీని వలన ఎక్కడ పడితే ధాన్యం నిల్వలు ఉండిపోయి నానా ఇబ్బందులు పడుతున్నామని వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ఎంపీ వెంటనే జెసితో ఫోన్‌లో మాట్లాడి కంచిలి మండలంలో రైతుల ధాన్యంను ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా మిల్లులకు తరలించి రైతులకు న్యాయం చేయాలని చెప్పారు. జెసి సానుకూలంగా స్పందించినట్లు ఆయన రైతులకు తెలియజేశారు.

శ్రీకాకుళం వార్త 25



మంగళవారం, 24 జనవరి 2023

# వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులు





కోటబొమ్మాళి, జనవరి 23 ప్రభాతవార్త :

వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకుని సోమవారం తన స్వగ్రామం నిమ్మాడలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కోసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర యువగళం పేరుతో ఈ నెల 27న కుప్పం నుంచి ప్రారంభం జరుగుతుందని అప్పుడే వైసిపి నాయకులు సిఎం జగన్మోహన్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు ఎవరైనా చేపట్టవచ్చునని సాక్షాత్తు వైఎస్ జయమ్మ అన్న మాటలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతరం యువగళం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపి రామ్మోహన్‌నాయుడు, తెలుగు యువత నాయకులు మెండ దాసునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, పినకాన అజయ్ కుమార్, బగాది శేషగిరిరావు, మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొత్తపేటలో కొత్తమ్మతల్లి ఆలయంలో పూజలు :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి కృష్ణవర్ధన్ (కిట్టు) ఆధ్వర్యంలో కొత్తపేట కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాము, గంగులు, కింజరాపు యువసేన కొత్తపేట సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు దగ్గరగా స్పందన

# అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

## – సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి



మెళియాపుట్టి, జనవరి 23 ప్రభాతవార్త :

మారుమూల గ్రామాల్లో సైతం ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వారికి దగ్గరగా అధికారులు వెళ్లాలని ఉద్దేశంతోనే ప్రత్యేక స్పందన నిర్వహిస్తున్నట్లు టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నేలబొంతు గ్రామంలో డివిజనల్‌స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెళియాపుట్టి మండలంలోని అంపురం, కేరాసింగి రహదారి నిర్మాణాలు చేపట్టాలని సర్పంచ్ ఆదిలక్ష్మి కోరారు. పెంగువాడ గ్రామానికి చెందిన బందపల్లి ఆదెమ్మతో పాటుగా పలువురు పోడు పట్టాలు కావాలని కోరారు. నేల బొంతు గ్రామంలో గల స్మశాన వాటికకు రహదారి కల్పించాలని గ్రామస్తులు కోరారు. పొగడవెల్లి అంగన్వాడీ కేంద్రంలో ఆయాను నియమించాలని గ్రామస్తులు కోరారు. దీనబందుపురం గ్రామానికి చెందిన సవర వెంకటేష్ ఆర్బికేల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడానికి టార్గెట్‌లు పూర్తి అవ్వడం వల్ల కొంత మంది రైతులు ధాన్యం అమ్ముడుపోలేదని టార్గెట్లు పెంచాలని కోరారు. అదే విధంగా కొత్తూరు మండలానికి చెందిన దిమిలి గ్రామస్తులు పలువురు పోడుపట్టాలిప్పించాలని వినతిపత్రం అందించారు. అనంతరం సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవాడనికి వారికి దగ్గరగా కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని, డివిజన్‌స్థాయి అధికారులు సైతం ప్రజలకు దగ్గర కావాలని అన్నారు. ప్రతి సోమవారం ఏదో మారుమూల గ్రామంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఎల్‌డిఓ అలివేలు మంగమ్మ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌బాబు, వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల మధు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ లక్ష్మీ, తులసి, మెళియాపుట్టి తహశీల్దార్ సరోజిని, ఎంపిడిఓ చంద్రకుమారి, జెడ్పీటిసి గూడ ఎండయ్య, ఎంపిపి ప్రతినిధి ఉదయ్‌కుమార్, పలువురు డివిజన్‌స్థాయి అధికారులు మండలస్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కూల్చివేసిన కల్వర్టుకు మహర్దశ



కొత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త :

బత్తిలి–అలికాం ప్రధాన రహదారి మార్గంలోని కొత్తూరు మండలం పారాపురం గ్రామ శివారున సందెమ్మతల్లి గుడి వద్దనున్న కల్వర్టును గత కొన్నేళ్ల క్రితం ప్రధాన రహదారి రోడ్డు మార్గం వెడల్పు చేయడంలో భాగంగా కల్వర్టును కూల్చివేసిన సంగతి అందరికీ తెల్సిందే. నాటి నుంచి నేటి వరకూ కల్వర్టు పనులు పూర్తిచేయక వాహన చోదకులు విద్యార్థులు పాదచారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పడ్డ రహదారి కష్టాలు వర్ణణాతీతం. ప్రధానంగా వర్షం పడిన రోజుల్లో ప్రయాణీకులు అనేక అవస్థలకు గురై ప్రమాదాలకు నోచుకున్న ఘటనలు కోకొల్లలు. పలుమార్లు ఆర్టీసీ బస్సులు హెవీ వాహనాలు, ఇసుక లారీలు, బియ్యం, ధాన్యం లారీలు గోతుల్లో దిగిపోయి గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయిన సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో.. అయితే పలుమార్లు ఆర్అండ్‌బి అధికారుల దృష్టికి రోడ్డు గుత్తేదారు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం మాత్రం శూన్యం. ఇదిలా ఉండగా ఎట్టకేలకు సోమవారం ఆర్అండ్‌బి జెఇ తోలేటి కిరణ్‌కుమార్ గతంలో కూల్చివేసిన పాత కల్వర్టు ప్రాంతంలో ఉన్న పెద్ద గుంతలో ఉన్న నీటిని చెత్తను జెసిబి సాయంతో తొలగింపు పనులు ప్రారంభించారు. ప్రధాన రహదారి మార్గంలో ఆర్అండ్‌బి అధికారులు చేపడుతున్న కల్వర్టు పనులను చేసి పలువురు ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రయాణీకులు పడుతున్న కష్టాలను చూసి కనికరం కలిగి కల్వర్టు పనులు ప్రారంభించారని సంతోషాన్ని వ్యక్తం చేయడం గమనార్హం. ఇదే విషయమై ప్రభాతవార్త ప్రతినిధి ఆర్అండ్‌బి జెఇ లోతేతి కిరణ్‌కుమార్‌ను సంప్రదించి కల్వర్టు పనులు విషయమై అడగగా ప్రధాన రహదారి మార్గంలోని పాత కల్వర్టు ప్రాంతాన్ని ముందుగా మట్టితో పూర్తి పూడ్చివేసి రెండు నెలల తర్వాత రోడ్డు వేస్తున్నట్లు వివరాలు తెలిపారు. ఏది ఏమైనా ఇన్నాళ్లకు కూల్చివేసిన కల్వర్టుకు మహర్దశ వచ్చిందని దీంతో ప్రయాణీకులు రహదారి కష్టాలు తీరినట్లేనని పలువురు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారుల చొరవకు ప్రయాణీకుల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది.

## బైచుంగ్ భూటియా అకాడమీ ఆధ్వర్యంలో

# వైజాగ్‌లో ఫుట్‌బాల్ ట్రయల్స్ నిర్వహణ

అరసవల్లి, జనవరి 23 ప్రభాతవార్త :

బైచుంగ్ భూటియా అకాడమీ ఆధ్వర్యంలో వైజాగ్‌లో ఫుట్‌బాల్ ట్రయల్స్ నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ఎంజోగో, బైచుంగ్ భూటియా ఫుట్‌బాల్‌పాఠశాలల సహ వ్యవస్థాపకుడు, సీఈఓ కిషోర్ టైడ్ తెలిపారు. ఈ నెల 29న దాకమర్రిలోని కందుకూరి క్రికెట్ అకాడమీలో రెసిడెన్షియల్ అకాడమీలకు ఫుట్‌బాల్ శిక్షణతో కూడిన బోర్డింగ్ స్కూల్స్ ట్రయల్స్ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. జనవరి 1, 2006 నుంచి 31 డిసెంబర్ 2013 మధ్య జన్మించిన క్రీడాకారులు ట్రయల్స్‌లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఫుట్‌బాల్ క్రీడాకారులు తప్పనిసరిగా వారి కిట్‌లు, ప్రభుత్వ ఐడీని తప్పనిసరిగా తీసుకు రావాలన్నారు. రూ.100లు రిజిస్ట్రేషన్ ఫీజు వర్తిస్తుందన్నారు.

# వరల్డ్ కప్ టైంలో ఆ తప్పు రిపీట్ చేయొద్దు

## మాజీ లెజెండ్ గవాస్కర్ వార్నింగ్

**న్యూఢిల్లీ:** ఈ యేడాదిలో వన్డే వరల్డ్‌కప్ ఉన్న నేపథ్యంలో బిసిసిఐకి మాజీ లెజెండ్ వార్నింగ్ ఇచ్చాడు. గత వన్డే వరల్డ్‌కప్‌లో చేసిన పొరపాటు ఈ సారి చేయొద్దని గట్టిగానే చెప్పాడు. గత వరల్డ్ కప్ టైంలో అనవసర గణాంకాలు చూసి సత్తా నిరూపించుకున్న ఆటగాడిని కాదని, కొత్త వారికి చోటిస్తే జరిగిన నష్టం గుర్తు చేసుకోవాలన్నాడు. ఈ వ్యాఖ్యలు చేసింది మరెవరో కాదు. టీమిండియా మాజీ లెజెండ్ సునీల్ గవాస్కర్. ఏ జట్టు అయినా వరల్డ్ కప్ వంటి టోర్నీలో రాణించాలంటే సెలక్షన్ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. సరైన జట్టును ఎంపిక చేయకపోతే అది జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపుతుంది.



ఇదే విషయంపై మాట్లాడిన గవాస్కర్. మన మీడియా వాళ్లు వెళ్లి విదేశీ నిపుణుల అభిప్రాయాలు తీసుకోకపోతే చాలు. వాళ్లు తమ తమ దేశాలకు అనుకూలంగానే అభిప్రాయాలు చెప్తారు. చివరి వన్డే వరల్డ్ కప్‌లో అదే జరిగింది కదా. ఆ యేడాది ఐపిఎల్‌లో ఆడాడని కొత్త కుర్రాడి పేరును విదేశీ నిపుణులు గట్టిగా పుష్ చేశారు. చివరకు సత్తా నిరూపించుకున్న ఆటగాడిని కాదని, కొత్త వాడిని ఎంపిక చేశారు. అతను కూడా ఆడింది తక్కువే అని గవాస్కర్ చెప్పాడు. భారత జట్టుకు ఆడగలిగే సత్తా లేని ఆటగాళ్ల గురించి మరీ ఎక్కువగా పదే పదే చూపించడం వల్ల కలిగే లాభం ఉండదని, సదరు ఆటగాడి వల్ల నిజంగా విలువైన ఆటగాడి అవకాశాలు దెబ్బతింటాయని అన్నాడు. గవాస్కర్ ఎవరి పేరూ చెప్పకపోయినా అతను ఎవరి గురించి అన్నాడో అందరికీ అర్థమైపోయింది.

గత వన్డే వరల్డ్‌కప్‌లో నాలుగు స్థానంలో అంబటిరాయుడును ఆడించాలని టీం మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. దాదాపు ఏడాది పాటు అతన్ని ఆ స్థానంలో ఆడించింది కూడా. కానీ చివర్లో జట్టును ప్రకటించినప్పుడు అతనికి అవకాశం దక్కలేదు. ఐపిఎల్‌లో ఫర్వాలేదనిపించిన విజయ్ శంకర్‌ను ఎంపి చేశారు. అతనో 3డి ప్లేయర్ అంటూ సెలెక్టర్లు కామెంట్ చేయడం అప్పట్లో పెద్ద దుమారమే రేపింది. ఆల్‌రౌండర్ అయిన అతను భారత్ తరఫున మూడు మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో కేవలం 58 పరుగులు చేసి రెండంటే రెండు వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత కాలికి గాయం అవడంతో ఇక ఏ మ్యాచ్ ఆడలేదు. ఇప్పుడు కూడా సెటెక్టర్లు అలాంటి పొరపాటే చేస్తే జట్టుకు తీవ్రమైన నష్టం తప్పదని సునీల్ గవాస్కర్ గుర్తుచేశాడు.




## అత్యుత్తమ టీ20 జట్టుని ప్రకటించిన ఐసిసి

# భారత్ నుంచి ముగ్గురి ఎంపిక

**దుబాయ్:** గతేడాది టి20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ బెస్ట్ ఎలెవన్‌ను ఎంపిక చేసింది. 2022లో బ్యాట్, బంతితోపాటు ఆల్‌రౌండర్ ప్రదర్శన కనబరిచిన బెస్ట్ ప్లేయర్‌లకు ఈ టీమ్‌లో అవకాశం ఇచ్చింది. భారత్ నుంచి మొత్తం ముగ్గురు ఆటగాళ్లు ఈ అత్యుత్తమ జట్టులో చోటు దక్కించుకున్నారు. విశ్వవిజేతగా నిలిచిన ఇంగ్లండ్ నుంచి ఇద్దరు ఆటగాళ్లు ఎంపికవగా రన్నరప్ పాకిస్థాన్ నుంచి కూడా ఇద్దరు ప్లేయర్లు ఎంపికయ్యారు. శ్రీలంక, న్యూజిలాండ్, జింబాబ్వే, ఐర్లాండ్‌ల నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. గతేడాది దారుణంగా విఫలమైన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఈ జట్టులో చోటు దక్కలేదు. భారత్ నుంచి టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి, 360 ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈజట్టులో చోటు దక్కించుకున్నాడు. ఆసియాకప్ 2022తో పాటు టీ20 ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లి పరుగుల మోత మోగించిన విషయం తెలి సిందే. ఆసియాకప్‌లో అయిదు ఇన్నింగ్స్‌ల్లో 276 పరుగులు చేసిన విరాట్ కోహ్లి సెంచరీలనిరీక్షణకు కూడా తెరదించాడు. ఇక టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై 82 నాటౌట్‌తో అసాధారణ ఇన్నింగ్స్ ఆడిన విరాట్ మొత్తం 296 పరుగులతో హయ్యెస్ట్ రన్నర్‌గా నిలిచాడు. ఇందులో నాలుగుహాఫ్ సెంచరీలున్నాయి. గతేడాది టీ20 ఫార్మాట్‌లో సూర్యకుమార్ యాదవ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. నెంబర్ టీ20 బ్యాటర్‌గా నిలిచాడు. అసాధారణ బ్యాటింగ్‌తో ఒకే క్యాలండర్ ఇయర్‌లో 1000 కంటే ఎక్కువ పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. 1164 రన్స్‌తో గతేడాది అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. ఇందులో 2 సెంచరీలతో పాటు 9 హాఫ్ సెంచరీలున్నాయి. స్ట్రైకరేట్ 187.43గా ఉండటం విశేషం. టీ20 ప్రపంచ కప్‌లోనూ సూర్య సత్తా చాటాడు. 189.68 స్ట్రైకరేట్‌తో 239 రన్స్ చేశాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించి పునరాగమనం చేసిన హార్దిక్ పాండ్యా దుమ్ము రేపాడు. బ్యాట్‌తో పాటు బంతితోనూ సత్తా చాటాడు. గతేడాది 607 పరుగులు చేయడంతో పాటు 20 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లి ఆడిన అసాధారణ ఇన్నింగ్స్‌కు మరో ఎండ్‌లో పాండ్యానే సహకారం అందించాడు. ఇంగ్లండ్‌తో సెమీఫైనల్లో 33 బంతుల్లో 63 పరుగులు చేసాడు. కానీ భారత్‌కు అనుకూల ఫలితం దక్కలేదు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లతో ఎంపిక చేసిన జట్టులో ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ కెప్టెన్ కమ్ ఓపెనర్, వికెట్‌కీపర్‌గా ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. మరో ఓపెనర్‌గా పాక్ ప్లేయర్ మహమ్మద్ రిజ్వాన్ ఎంపికవ్వగా 3,4 స్థానాలను కోహ్లి, సూర్య కైవసం చేసుకున్నారు. న్యూజిలాండ్ విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ ఫిలిప్స్ అయిదో స్థానంలో ఎంపికవ్వగా జింబాబ్వే స్పిన్ ఆల్‌రౌండర్ సికిందర్ రాజా ఆరో స్థానంలో చోటు దక్కించుకున్నాడు. ఏడో స్థానంలో హార్దిక్ పాండ్యా, 8వ స్థానంలో సామ్‌కరణ్ పేస్ ఆల్‌రౌండర్లుగా ఎంపికయ్యారు. 9వ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వానిందు హసరంగా, హారీస్‌రౌఫ్, జోష్ లిటిల్‌లు ప్రధాన పేసర్లుగా చోటు దక్కించుకున్నారు. జోస్ బట్లర్, మహమ్మద్ రిజ్వాన్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, గ్లేన్ ఫిలిప్స్, సికిందర్‌రాజా, హార్దిక్ పాండ్యా, సామ్‌కరన్, వానిందు హసరంగా, హారీస్ రౌఫ్, జోష్ లిటిల్‌లు ఉన్నారు.

## మేరీకోమ్ కమిటీకే రెజ్లింగ్ సమాఖ్య బాధ్యతలు



**న్యూఢిల్లీ:** మహిళా రెజ్లర్లపై వేధింపుల ఆరోపణల విషయంలో కీలక నిర్ణయం వెలువడింది. లైంగిక వేధింపుల ఆరోపణలను నిగ్గు తేల్చేందుకు కేంద్రం పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేసింది. ప్రముఖ బాక్సర్, రాజ్యసభ మాజీ సభ్యురాలు మేరికోమ్ నేతృత్వంలో అయిదుగురు సభ్యుల కమిటీని నియమించింది. ఇకనుంచి నెల రోజుల భారత రెజ్లింగ్ సమాఖ్య రోజువారి వ్యవహారాలను ఈ కమిటీ చూసుకుంటుంది. అధ్యక్షుడితో పాటు సమాఖ్యపై వివిధ ఆరోపణలు చేస్తూ దేశ అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 3రోజుల పాటు ధర్నా చేయడం సంచలనంగా మారింది. క్రీడల మంత్రితో జరిపిన చర్చల అనంతరం రెజ్లర్లు ఆందోళన విరమించారు. ఇదిలా ఉంటే భారత రెజ్లింగ్ సమాఖ్య నిర్వహించతలపెట్టిన అత్యవసర సర్వసభ్య మండలి సమావేశం రద్దయింది. విచారణ ముగిసేంతవరకు సమాఖ్య కార్యకలాపాలను కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ నిషేధించిన సంగతి తెలిసిందే. విచారణ ముగిసేంతవరకు ఈ వ్యవహారాలకు దూరంగా ఉండాలని భూషణ్‌ను ఆదేశించింది. కానీ యూపిలోని నందిని నగర్‌లో రెజ్లింగ్ పోటీలకు అతను హాజరు కావడం గమనార్హం. ఇదిలా ఉంటే ఈ ఆరోపణలపై దర్యాప్తుజరిపేందుకు భారతఒలింపిక్ అసోసియేషన్ ఏడుగురు సభ్యులతో ఇదివరకే కమిటీని ఏర్పాటు చేసింది.ఇందులో మేరీకోమ్‌తో పాటు డోలిబెనర్జీ, అలక్ నంద, అశోక్, యోగేశ్వర్ దత్, సహదేవ్ యాదవ్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.

## రిషబ్ పంత్ కోలుకోవాలని క్రికెటర్ల పూజలు



**ఉజ్జయిని:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీమిండియా క్రికెటర్ రిషబ్‌పంత్ కోసం తోటి ఆటగాళ్లు సూర్యకుమార్‌యాదవ్, కుల్‌దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ పూజలు చేశారు. పంత్ త్వరగా కోలుకోవాలని మధ్యప్రదేశ్‌లోని ప్రఖ్యాత ఉజ్జయిని ఆలయంలో వీరంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యూజిలాండ్‌తో మూడో వన్డే నిమిత్తం టీమిండియా జట్టు మధ్యప్రదేశ్ చేరుకుంది. ఈ సందర్భంగా సోమవారం తెల్లవారుఝామున సూర్యకుమార్, కుల్‌దీప్, సుందర్‌తో పాటు భారత క్రికెట్ జట్టు స్టాఫ్ ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయాన్ని దర్శించుకున్నారు. పరమశివుడికి భస్మా హారతి సమర్పించారు.

ఈ సందర్భంగా సూర్యకుమార్ మాట్లాడుతూ రిషబ్‌పంత్ త్వరగా కోలుకోవాలని మేం ఆ భగవంతుడిని ప్రార్థించాం. అతడు జట్టులోకి తిరిగిరావడం టీమిండియాకు చాలా ముఖ్యం అని తెలిపారు. ఇక న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ను ఇప్పటికే తాము గెలుచుకున్నామని, మూడో వన్డేలో గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలని ఆశిస్తున్నట్లు స్కై చెప్పాడు. ఇండోర్ వేదికగా భారత్, కివీస్ మధ్య మంగళవారం చివరి వన్డే జరగనుంది. గతేడాది డిసెంబరు 30న రిషబ్‌పంత్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అతడు కోలుకుంటున్నాడు.



# సచిన్, కోహ్లి ఎవరు గొప్ప?

## 'యార్కర్'లా కపిల్‌దేవ్ స్పందన

**న్యూఢిల్లీ:** బ్రాడ్‌మన్, సచిన్‌లలో ఎవరు గొప్ప బ్యాట్స్‌మన్? దశాబ్దం కిందటి వరకు ఎక్కువగా వినిపించిన ప్రశ్న ఇది. సచిన్, కోహ్లిలలో ఎవరు బెస్ట్ బ్యాటర్? ఇది ఇప్పుడు తరచూ ఎదురవుతున్న ప్రశ్న. గల్ఫ్ న్యూస్‌తో ఇంటర్వ్యూ సందర్భంగా టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్‌కు ఇదే ప్రశ్న ఎదురైంది. అసలే యార్కర్లు సంధించిన వెటరన్ కదా టిపికల్ కపిల్ నుంచి సమాధానం కూడా యార్కర్‌లానే వచ్చింది. మీరు ఒకరు లేదా ఇద్దరు ఆటగాళ్లను ఎంపిక చేయలేరు. 11 మంది కలిస్తేనే జట్టు. అందుకే ఒక్క ఆటగాడి గురించే ప్రత్యేకంగా చెప్పలేం. నాకు సొంతంగా ఇష్టాలు, అయిష్టాలు ఉండవచ్చు. ప్రతి తరం మెరుగవుతూనే ఉంటుంది. మా కాలంలో సునీల్ గవాస్కర్, తర్వాత రాహుల్ ద్రవిడ్, సచిన్ టెండూల్కర్, వీరేందర్ సెహ్వాగ్. ప్రస్తుత తరంలో రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లి ఉన్నారు. తర్వాతి తరంలో మనం మరింత మంది అత్యుత్తమ ఆటగాళ్లను చూస్తాం. వారి నుంచి మంచి ప్రదర్శనను వీక్షిస్తాం అని ఈ క్రికెట్ లెజెండ్ చెప్పుకొచ్చారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 23:** అంతర్జాతీయ సానుకూల సంకేతాల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 60,876.01 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 319.90 పాయింట్లు పుంజుకొని 60,941.67 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా చివరికి 90.90 పాయింట్లు పెరిగి 18,118.55 పాయింట్ల వద్ద ముగిసింది. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, ఎల్అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్ కంపెనీ, మారుతీ సుజుకీ, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐసిఐసిఐబ్యాంకు త్రైమాసిక ఫలితాలు కూడా అంచనాలకు అనుగుణంగా ఉండడంతో కంపెనీ షేరు సోమవారం ఉదయం ఒకశాతానికిపైగా పెరిగింది. చివరికి 0.15శాతం పుంజుకొని రూ.872.05 వద్ద నిలిచింది. ఎస్ బ్యాంకు షేర్లు ఇంట్రాడేలో 12శాతానికిపైగా నష్టపోయింది. చివరికి 8.10 శాతం క్షీణించి రూ.18.15 వద్ద నిలిచింది. ఇటీవల ప్రకటించిన పర్సిస్టెంట్ సిస్టమ్స్ ఫలితాలు అనుకున్న స్థాయిలో ఉండడంతో ఈ షేరు సోమవారం ర్యాలీ చేసింది. గత మూడు రోజుల్లో 15శాతానికి పైగా పెరిగి 9 నెలల గరిష్టానికి చేరింది.



# సహారా చీఫ్ సహా 22 మందిపై మరో కేసు!

**ముంబై, జనవరి 23:** సహారా కంపెనీలో జరిగిన కుంభకోణం చాలా మంది జీవితాల్లో చీకటిని నింపింది. అది జరిగి యేళ్లు గడుస్తున్నా, ప్రజలు వాటి నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నారు. మరి కొందరైతే ప్రాణహానితో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సహారా ఇండియా కంపెనీ చీఫ్ సుబ్రతా రాయ్ ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో ఆయనకు మరిన్ని ఇబ్బందులు పెరుగుతున్నాయి. గతంలో సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు సెబి నోటీసులు పంపింది. 15 రోజుల్లోగా రూ.6.48 కోట్లను డిపాజిట్ చేయాలని అందులో ఆదేశించింది. దీనిని మరువక ముందే కంపెనీ యాజమాన్యంతో పాటు 22 మందిపై తాజాగా మరో కేసు నమోదైంది. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో సుబ్రతా రాయ్‌తో సహా 22 మందిపై ఒక మహిళ కేసు నమోదు చేసింది. ఆర్తీ అగర్వాల్ రాయ్ అనే మహిళ విజయ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. ఈమె గతంలో కంపెనీ సీనియర్ మోటివేటర్‌గా సహారా గ్రూప్‌లో పనిచేసింది. ఆ సమయంలో మొత్తం 2.5 కోట్ల రూపాయను డిపాజిట్ చేయించింది. సహారా స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసిన ఈ డబ్బు తిరిగి రాకపోవడంతో ఆర్తి యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేసింది. తెలిసిన వారు, కుటుంబ సభ్యులను సహారాలో పెట్టుబడులు పెట్టేలా ఆర్తీ అప్పట్లో ఒప్పించింది. పిల్లల చదువులు, కూతురి పెళ్లి, సొంతింటి కల అంటూ అనేక చిన్నచిన్న లక్ష్యాల కోసం ఇందులో పొదుపు చేసిన డబ్బు తిరిగి రాకపోవడంతో ఇన్వెస్ట్ చేసిన వారు ఆర్తీ కుటుంబంపై బెదిరింపులకు దిగారు. తమ డబ్బు ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి చెల్లించాలంటూ వారు ఆమెపై ఒత్తిడి చేయడం ప్రారంభించారు. దీంతో కుటుంబానికి బెదిరింపులు పెరిగాయి. తనకు ప్రాణహాని ఉందంటూ సదరు మహిళ పోలీసులను ఆశ్రయించింది. దీంతో పోలీసులు కంపెనీ యజమాని సహా 22 మందిపై 13 సెక్షన్ల కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది.




# రికార్డు సృష్టించిన విస్తారా ఎయిర్‌వేస్

**ముంబై, జనవరి 23:** విస్తారా తన వ్యాపార ప్రస్తానాన్ని భారత దేశంలో ప్రారంభించిన తర్వాత సోమవారం అతిపెద్ద ప్రకటన చేసింది. డిజిసిఎ గణాంకాల ప్రకారం అక్టోబరు-డిసెంబర్ త్రైమాసికంలో విస్తారా 33.06 లక్షల మంది ప్రయాణికులతో 9.2శాతం మార్కెట్ వాటాను సంపాదించింది. అలా కంపెనీ తన బిలియన్ డాలర్ల ఆదాయ మార్కును అధిగమించింది. దీంతో కంపెనీ తన ప్రస్థానం మొదలుపెట్టిన తర్వాత డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో లాభాలను ఆర్జించింది. గణనీయమైన నెట్‌వర్క్, ఫ్లీట్ విస్తరణతో పాటు గత కొన్ని నెలలుగా స్థిరమైన వృద్ధితో సంస్థ ముందుకు సాగుతోందని సిఇఒ వినోద్ కన్నన్ తెలిపారు. ఆర్థిక పనితీరు పరంగా 2022 విస్తారాకు అద్భుతమైన సంవత్సరమని ఆయన తెలిపారు. విస్తారా తన అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను 2022లో 180శాతానికి పైగా పెంచుకుంది. కొత్త అంతర్జాతీయ, దేశీయ రూట్లలో సేవలను విస్తరించి నెట్‌వర్క్‌ను మరింతగా పెంచుకుంది. తొలిసారి లాభాలను నమోదు చేసిన కంపెనీ రానున్న కాలానికి మరిన్ని పెద్ద గోల్స్ పెట్టుకుంది. ప్రస్తుం ఈ విజయంతో కంపెనీ తన తర్వాత ఫేజ్ గ్రోత్ జర్నీని ప్రారంభిస్తుందని కంపెనీ భావిస్తోంది. అయితే మూడవ త్రైమాసికంలో మంచి ఫలితాలను సాధించామని వెల్లడించిన విస్తారా, ఎంత లాభాన్ని ఆర్జించిందనే సంఖ్యలను మాత్రం విడుదల చేయలేదు. ఈ ఫలితాలు మార్కెట్‌వర్గాల్లో సంతోషాన్ని నింపుతున్నాయి.



# 15వేల కోట్ల ఎఫ్‌పిఐ నిధులు వెనక్కి

**ముంబై, జనవరి 23:** ప్రస్తుత నెలలో విదేశీ పెట్టుబడిదారులు ఇప్పటి వరకూ రూ.15,236 కోట్ల విలువైన నిధులను భారత్ ఈక్విటీ మార్కెట్ల నుంచి ఉపసంహరించుకున్నారు. చైనా మార్కెట్లలో సానుకూల పరిణామాలు చోటు చేసుకోవడం, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళ్లనుందనే సంకేతాల మధ్య విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)లు నిధులను వెనక్కి తీసుకున్నారు. అయితే గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో తిరిగి నిధులను పెట్టుబడిగా పెట్టడం కొంత ఊరట నిచ్చే అంశం. గత నెలలో ఎఫ్‌పిఐలు రూ.11,119 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఈ నెలలో అమ్మకాలు ఉన్నప్పటికీ అంతకు ముందు నవంబర్ నెలలో వెనక్కి వెళ్లిన రూ.36 వేల కోట్లతో పోలిస్తే నిధుల ఉపసంహరణ తగ్గిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, అంతర్జాతీయంగా వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను పెంచడం, ముడి చమురు ధరల్లో హెచ్చుతగ్గులు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, సరఫరా సమస్యల కారణంగా 2022లో భారత ఈక్విటీల నుంచి ఎఫ్‌పిఐలు రూ.1.21 లక్షల కోట్ల విలువైన నిధులను ఉపసంహరించుకున్నారు.



# హ్యుండాయ్ నుంచి కొత్త వెర్షన్ 'ఆరా'

**న్యూఢిల్లీ, జనవరి 23:** దేశీయ రెండవ అతిపెద్ద కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా తన కాంపాక్ట్ సెడాన్ మోడల్ 'ఆరా' సరికొత్త వెర్షన్‌ను సోమవారం మార్కెట్లో విడుదల చేసింది. దీని ప్రారంభం ధర రూ.6.29 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. అప్‌డెట్ వెర్షన్ కారులో కంపెనీ 30కిపైగా భద్రతా ఫీచర్లను అమర్చామని చెబుతోంది. అందులో స్టాండర్డ్‌గా నాలుగు ఎయిర్‌బ్యాగులు ఉంటాయని, వినియోగదారులు అవసరమనుకుంటే 6 ఎయిర్ బ్యాగులను అమర్చుకోవచ్చని కంపెనీ తెలిపింది. ఈ బడ్జెట్ ధరలో ఇతర కార్ల కంటే అత్యంత మెరుగైన సామర్థ్యాన్ని ఆరా మోడల్ కలిగి ఉంది. ఇది పెట్రోల్‌తో పాటు సిఎన్‌జి ట్రిమ్‌లలో అందుబాటులో ఉంది. ఇదివరకు ఉన్న డీజిల్ వేరియంట్లను నిలిపివేస్తున్నట్లు కూడా సంస్థ పేర్కొంది. ప్రస్తుతం మార్కెట్లో సెడాన్ విభాగంలో ఆరా మోడల్‌కు మారుతీ సుజుకి డిజైర్, హోండా అమేజ్, టాటా టిగోర్‌లు పోటీనిస్తున్నాయి. హ్యుండాయ్ ఆరా 2023 వెర్షన్ కావాలనుకుంటే వినియోగదారులు రూ.11వేలు చెల్లించి ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని, ఇందులో ఐదు వేరియంట్లు అందుబాటులో ఉన్నట్లు కంపెనీ వివరించింది. కొత్త వెర్షన్‌లో కారు ముందు భాగాన్ని రీడిజైన్, ఫ్రంట్ బంపర్ డిజైన్ అప్‌డేట్ చేశారు. భద్రతాపరంగా టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ, వెహికల్ స్టెబిలిటీ మేనేజ్‌మెంట్, హిల్‌స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్, ఆటోమెటిక్ హెడ్‌ల్యాంప్‌లను అందించినట్లు కంపెనీ పేర్కొంది.



# వాణిజ్యం

## చైనాకు ఆపిల్ ఝలక్!

**చైనా, జనవరి 23:** దిగ్గజ మొబైల్స్, తయారీ సంస్థ ఆపిల్, చైనాకు గుడ్‌బై చెప్పనుందా? ఐఫోన్స్ తయారీ హబ్‌గా భారత్‌వైపు చూస్తోందా అంటే అవుననే అంటున్నారు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్. ప్రస్తుతం దేశంలో ఆపిల్ ఉత్పత్తుల తయారీ 5-7శాతంగా ఉంది. దీన్ని 25 శాతానికి పెంచాలని అనుకుంటోంది ఆపిల్ కంపెనీ. సోమవారం జరిగిన వాణిజ్య సదస్సులో ఈ విషయాన్ని వెల్లడించారు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్. పోటీ ప్రపంచంలో తయారీ రంగానికి భారత్ గమ్యస్థానమన్నారు పీయూష్. కాలిఫోర్నియాకు చెందిన ఆపిల్ 2017లో విస్ట్రాన్ ద్వారా, ఆ తర్వాత ఫాక్స్‌కాన్‌తో కలిసి దేశంలో ఐఫోన్స్‌ను తయారు చేస్తోంది. ఇటీవలే దేశీయంగా తయారైన 14 సిరీస్ ఐఫోన్స్‌కు విడుదల చేసింది. ఇన్నాళ్లు ఆపిల్ సంస్థకు అతిపెద్దతయారీ కేంద్రంగా ఉంది చైనా. అయితే కరోనా విజృంభణ, ఆంక్షలు, లాక్‌డౌన్స్ బీజింగ్- వాషింగ్టన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు వంటి కారణాలతో చైనాకు గుడ్‌బై చెప్పాలకుంటోంది ఆపిల్ సంస్థ. 2025 నాటికి చైనా వెలుపల 25శాతం ఉత్పత్తులను తయారుచేయాలని ఆపిల్ సంస్థ నిర్ణయించుకున్నట్లు ఆర్థిక విశేషకులు జెపి మోర్గాన్ వెల్లడించారు. ప్రస్తుతం ఇది 5శాతంగా ఉంది.

## 47% తగ్గిన ఫిన్‌టెక్ స్టార్టప్‌ల పెట్టుబడులు

**ముంబై, జనవరి 23:** భారత్‌లోని ఫిన్‌టెక్ స్టార్టప్‌లు 2022లో మొత్తం రూ.45.75 వేల కోట్లు అంటే 5.65 బిలియన్ డాలర్లు సేకరించాయి. ఇది 2021తో పోలిస్తే నిధులు 47శాతం పడిపోయాయి. సంఖ్యాపరంగా గతేడాది మొత్తం 390 ఒప్పందాలు జరగ్గా, అంతకుముందు యేడాది కంటే 29శాతం క్షీణించాయి. ప్రముఖ మార్కెట్ పరిశోధన సంస్థ ట్రాక్షన్ తాజా నివేదిక ప్రకారం, ఇప్పటి వరకు దేశంలో 9,154 ఫిన్‌టెక్ కంపెనీలు ఉండగా, ఇది గత రెండేళ్ల కాలంలో రూ.1.34 లక్షల కోట్ల విలువైన నిధులను సేకరించాయి. అలాగే ఫిన్‌టెక్ రంగంలో మొత్తం 36 కంపెనీలు ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్‌కు వచ్చాయి. గతేడాది క్షీణతకు ప్రధానంగా చివరి దశలో నిధుల సేకరణ తగ్గిపోవడమే కారణమని నివేదిక తెలిపింది. 2021లో చివరి దశలో 67.21 వేల కోట్ల రూపాయలు రాగా, గతేడాది ఏకంగా 56 శాతం పడిపోయి రూ.29,96 వేల కోట్లు మాత్రమే వచ్చాయని నివేదిక పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.